24-04Pg1exHMNWJQE:Layout 1 4/24/23 12:25 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM .VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-4-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 83, పేజీలు : 10+6 వెల : 6.50

**దేశాభివృద్ధిలో సివిల్ సర్వీసెస్ అధికారులదే కీలకపాత్ర: వెంకయ్య నాయుడు** 13లో

**జి20 శిఖరాగ్ర సదస్సుకోసం భారత్‌కు జో బైడెన్**


ఆదివారం చేవెళ్ల బిజెపి బహిరంగ సభలో ప్రసంగిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# వచ్చేది బిజెపి ప్రభుత్వమే

## సిఎం కెసిఆర్‌ను జైలుకు పంపిస్తాం

### తెలంగాణలో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం: అమిత్‌షా

**చేవెళ్ల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** చేవెళ్ల సభ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తామని అన్నారు. వాటిని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయిస్తామని చెప్పారు. ఓవైసీ అజెండాపై సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారన్న అమిత్ షా కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని విమర్శించారు. మజ్లీస్ అంటే తమకు భయం లేదని, కాంగ్రెస్‌తో కలిసేందుకు బిఆర్‌ఎస్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో కెవిఆర్ గ్రౌండ్‌లో బిజెపి చేవెళ్ల లోక్ సభ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్, కెసిఆర్‌పై తీవ్ర విమర్శలు ≫2

# ఎస్సీ, ఎస్టీ చట్టాలు మరింత కఠినం

## హత్యాచార బాధిత కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం, రూ. 10 లక్షల పరిహారం

### జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ, ఏప్రిల్23 , ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్టీ,ఎస్సీ అత్యాచార నిరోధక చట్ట పరిధిలో కేసుల విచారణ వేగవంతంగా జరగాలని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరగాలన్నారు. ఎస్సీ.ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు, ఆయా ఫిర్యాదుల పరిష్కారంలో సాధిస్తున్న ఫలితాలపై సిఎం జగన్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నత పోలీసు అధికారులకు కీలకమార్గ దర్శకాలు జారీ చేసారు. ఎస్టీ, ఎస్టీ వర్గాలకు సంబంధించి వచ్చిన అత్యాచార ఘటనలు, ఇతర అంశాలపై ఫిర్యాదులపై అధికారులు స్పందించాలని ఈ సందర్భంగా సిఎం జగన్ స్పష్టం చేసారు. ఈ కేసుల్లో ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత ఫిర్యాదుదారుల పట్ల పోలీసు స్టేషన్‌లో మానవతాదృక్పథంతో వ్యవహరించాలన్నారు. ఫిర్యాదు స్వీకరణస్థాయిలో తమకు పోలీసు అండగా నిలవడం లేదనే అభిప్రాయం రాకూడదన్నారు. తమ హక్కుల రక్షణకు పోలీసులు, ఇతర యంత్రాంగం అండగా నిలుస్తాయనే నమ్మకం ఎస్సీ, ఎస్టీ వర్గాల ఫిర్యాదుదారులకు కలగాలన్నారు. తద్వారా ప్రభుత్వం తమ సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యల పట్ల విశ్వసనీయత కలగాలన్నారు.

ప్రత్యేక కోర్టులపైనా, ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా, బాధితులకు అందాల్సి న సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు. అణగారిన వర్గాలకు మంచి జరగాలన్నారు. ఆ ఉద్దేశంతో హోంమంత్రి మంత్రి పదవిని మళ్లీ ఏస్సీ మహిళ తానేటి వనితకు ఇచ్చామన్నారు. అణగారిన వర్గాలకు అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతోనే, వారికి కంఫర్ట్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. పట్టణాభివృద్ధి, పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు సరేష్‌ను నియమించామన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు. ఎస్సీ, ఎస్టీల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు. అయితే తమ ప్రభుత్వం ఇకపై ఈ శోచనీయ పరిస్థితులుండవన్నారు. జరిగిందేదో జరిగిపోయిందన్నారు. ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ఇప్పటికి విపక్షం బుద్ధి మారలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సిఐడిలోని ఎస్సీ, ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తువింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్ఒపి పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్రక్రియను అనుసరిస్తున్నారా, లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సి వుందన్నారు. లోటు పాట్లును మూడు నెలల్లో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒకసారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేసామన్నారు. ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలు కలిసి ఎస్టీ, ఎస్సీ కాలనీల్లోకి వెళ్లాలన్నారు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న నేరాల్లో బాధితులకు రూ.10లక్షల నష్టపరిహారంఇస్తున్న ఎకైక ప్రభుత్వం దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ అని ప్రశంసించారు. ఆరేళ్ల డేటాను చూస్తే 2021లో ఎస్సీ, ఎస్టీల హత్య కేసుల్లో భారీ తగ్గుదల ≫2

## ఇకపై 8 యేళ్లవరకు ప్రైవేటు విద్యాసంస్థలకు

# గుర్తింపు

### రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,ఏప్రిల్23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యా హక్కు చట్టాన్ని సవరించింది. ఇప్పటి వరకు ప్రైవేటు పాఠశాలల గుర్తింపు మూడేళ్లవరకు ఉంది. ఇకపై ప్రైవేటు పాఠశాలలకు గుర్తింపును ఎనిమిదేళ్లకు పొడిగించింది. ఆ మేరకు ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎంఎల్‌సీలు కల్పలతారెడ్డి, ఎంవీ రామచంద్రారెడ్డి, చంద్రశేఖర రెడ్డిలతో పాటు ప్రైవేటు పాఠశాలల యాజమానులు ప్రభుత్వానికి ఈ విషయంలో వినతి పత్రాన్ని అందించారు. ఆ వినతి పత్రానికి స్పందించి ప్రైవేటు పాఠశాలల గుర్తింపును పెంచినట్లు ప్రభుత్వం తన ఉత్తర్వులో ప్రత్యేకంగా ప్రస్తావించింది. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ప్రతి ఏటా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు స్వయం ధృవీకరణ పత్రాలు సమర్పించేందుకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ప్రత్యేక పోర్టల్‌ను రూపొందించాల్సి ఉంటుంది. ఇందులో అగ్ని మాపక, శానిటరీ, ఆడిట్, తనిఖీల నివేదికలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఏదైనా పాఠశాలలో మూడేళ్లు వరుసగా 20 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత శాతం ≫2

# 40 కోట్ల సుపారీపై ఆరా

## 5వ రోజు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిల విచారణ

### అవినాష్ రెడ్డి విచారణకు సిబిఐ చిన్న బ్రేక్





**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి మాజీమంత్రి వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సిబిఐ విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు వరుసగా ఐదవ రోజు ఆదివారం కస్టడీలోకి తీసుకుని విచారించారు. చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న వీరిని ఉదయం పది గంటల సమయంలో కస్టడీలోకి తీసుకుని వైద్య పరీక్షల తరువాత నేరుగా కోఠిలోని సిబిఐ కార్యాలయానికి తరలించి అక్కడ సాయంత్రం నాలుగు గంటల వరకు భిన్న కోణాల్లో ప్రశ్నించారు. వీరి కస్టడీ సోమవారంతో ముగియనుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి వీలైనంత ఎక్కువ సమాచారం భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిల నుంచి సేకరించాలని భావిస్తున్న సిబిఐ అధికారులు వారిని వరుసగా ప్రశ్నించారు. ఈ కేసులో 40 కోట్ల సుపారి ఇచ్చింది ఎవరు? ఈ నిధుల్లో ఎవరెవరికి ఎంత ముట్టాయి...? వివేకా హత్య జరిగిన రోజున నిం దితులు మీ ఇంట్లో ఎందుకు వున్నారు? వివేకా హత్య కేసులో కీలకనిందితుడైన సునీల్ యాదవ్‌కు కోటి రూపాయలు బదిలీ చేసింది ఎవరు? ఈ డబ్బులు అప్పటికప్పుడు ఎవరు సమకూర్చారు? అని ఇద్దరిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమాచారం.

ఇదే సమయంలో వివేకా హత్య జరిగిన రోజున మీ రెండు సెల్‌పోన్లు ఎందుకు స్విచాఫ్ చేశారని భాస్కర్ రెడ్డిని ప్రశ్నించారని సమాచారం. ఇదే ప్రశ్న ఇంతకు ముందు కూడా భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు పలుమార్లు అడగడం గమనార్హం. వివేకా హత్య కేసులో నిందితుడుగా వున్న ఉదయ్ కుమార్ రెడ్డితో మీకున్న సంబంధాలు ఏమిటీ? అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. దీంతో పాటు వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వుండి అప్రూవర్‌గామారిన దస్తగిరి వాంగ్మూలం గురించి సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డి, ≫2


సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

## సిఎం భోగాపురం పర్యటనకు

# సర్వం సిద్ధం

### ముఖ్యమంత్రి సభాస్థలి ఖరారు

### ఏర్పాట్లు ప్రారంభించిన యంత్రాంగం

**విజయనగరం, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి బహిరంగ సభ నిర్వహించే ప్రదేశం ఖరారయ్యింది. మే 3న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి, భోగాపురం మండలం ఎ.రాయవలససవరవిల్లి గ్రామాల వద్ద సిఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం అక్కడ బహిరంగ సభను నిర్వహిస్తారు. ఇక్కడినుంచే చింతపల్లి జెట్టీ నిర్మాణం, తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు పెండింగ్ పనులను ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగసభ స్థలాన్ని, సిఎం కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నెల్లిమర్ల ఎంఎల్‌ఏ ≫2

## ఒక్క రోజులో

# 10,112 కరోనా కేసులు

### 29 మంది మృతి

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23:** భారత్‌లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 10,112 కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. దీనితో క్రియాశీల కేసులు దేశం మొత్తం మీద ఇపుడు 67,806కి పెరిగాయి. కొవిడ్‌కేసుల పరంగా మొత్తం ఇపుడు 4,48,91,989మందికిపెరిగారు. మరణాలు కూడా 29 సంభవించడంతో మొత్తం మృతుల సంఖ్య దేశంలో 5,31,329కి పెరిగింది. ఇక రోజువారి పాజిటివిటీరేటు 7.03శాతంగా ఉంది. వారం ప్రాతిపదికన చూస్తే 5.43 శాతంగా ఉన్నట్లు వెల్లడి అయింది. క్రియాశీల కేసులు మొత్తం వైరస్ కేసుల్లో 67,806కి పెరిగాయి. అంటే 0.15శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.66శాతంగా ఉంది. అలాగే మరణాలరేటు కూడా 1.18శాతంగా ఉంది. ఇప్పటివరకూ దేశంలో రికవరీలు 4,42,92,854 మంది కోటుకు న్నట్లు బులిటెన్‌లో వెల్లడించింది.



## ఖలిస్థాన్ నేత

# అమృత్‌పాల్ అరెస్టు


### మోగా జిల్లాలోని గురుద్వారాలో లొంగుబాటు

### అసోంలోని డిబ్రూగర్ జైలుకు తరలింపు

**చండీగఢ్, ఏప్రిల్ 23:** ఖలిస్థానీ వేర్పాటువాద నేత, 'వారిస్ పంజాబ్ దె' చీఫ్ అమృత్‌పాల్‌సింగ్‌ను పంజాబ్‌లోని మోగా జిల్లాలో పోలీసులు ఆదివారం ఉదయం అరెస్ట్ చేశారు. రోడె గ్రామంలోని ఓ గురుద్వారాలో ఉదయం 7 గంటలసమయంలో అమృత్‌పాల్ లొంగిపోయాడని ట్విట్టర్ వేదిక ద్వారా పంజాబ్ పోలీసులు వెల్లడించారు. భద్రతా కారణాలరీత్యా అమృత్‌పాల్‌ను అసోంలోని డిబ్రూగఢ్ జైలుకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ అనంతరం అమృత్‌పాల్‌ను మొదట బఠిండా వాయుసేన కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో డిబ్రూగఢ్‌కు తరలించారు. ప్రస్తుతం అదే జైలులో అతడి అనుచరులు కూడా ఉన్నారు.

అరెస్ట్‌కు ముందు అమృత్‌పాల్ గురుద్వారాలో ప్రసంగించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సందర్భంగా 'ఇది ముగింపు కాదు' అని అతడు వ్యాఖ్యా నించినట్లు తెలుస్తోంది. అమృత్ ≫2

# చందనోత్సవం ఏర్పాట్లు అస్తవ్యస్తం



### నిజరూప దర్శనానికి పోటెత్తిన భక్తులు

### అంతరాలయం దర్శనాల్లో ఇబ్బందులు

### ఏర్పాట్లపై శారదా పీఠాధిపతి ఆగ్రహం

**సింహాచలం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** వైశాఖ శుక్ల పక్ష తదియ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి వారి నిజరూప దర్శనం సింహగిరిపై అంగరంగ వైభవంగా జరిగింది. సుమారు లక్షలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. సింహగిరిపై శనివారం అర్ధరాత్రి నుంచే ఆలయంలో వైదిక కార్యక్రమాలను అర్చకులు ప్రారంభించారు. తెల్లవారుజామున ఒంటి గంటకు స్వామికి సుప్రభాతసేవ నిర్వహించి మేల్కొలుపుతారు. అనంతరం 1.30 గంటల నుంచి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం పూజలు నిర్వహించారు. రుత్విగ్వరుటణము, పంచ కలశ అవాహనం అనంతరం స్వామి దేహంపై నుంచి చందనాన్ని వెండి బొరిగెల సాయంతో వేరుచేస్తారు. చందనోత్సవం పూర్తిచేసి నిజరూపంలోని స్వామికి ఆరాధన నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున 2.30 నిమిషాలకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు స్వామి తొలిదర్శనం చేసుకున్నారు. 3.30 గంటల నుంచి 4గంటల వరకు దేవదాయశాఖనుంచి, ప్రభుత్వం తరపున నుంచి పట్టు వస్త్రాలు దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ స్వామివారికి సమర్పించారు. ప్రతిఏటా ఆలయ సంప్రదాయం ప్రకారం అనువంశిక ధర్మకర్తలైన పివిజి.రాజు వారుసులు తొలిపూజలు నిర్వహించారు. అనంతరంబోర్డు సభ్యులు, మంత్రులు, శాసనసభ్యులు, కలెక్టరు, న్యాయమూర్తులు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు దర్శించుకున్నారు. సాధారణంగా చందనోత్సవం సింహాద్రి అప్పన్నకు పెద్ద పండుగ ఈ రోజు కోసం సంవత్సరం తరబడి భక్తులు ఎదురు చూస్తుంటారు. మంత్రులు, శాసనసభ్యులు కూడా ప్రత్యేక దర్శనం పాసుల కోసం తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చారు. ఎన్ఎడి జంక్షన్ నుంచి పోలీసు పహరా కాశారు. సాహస్ర ఘటాభిషేకంతో చందనోత్సవం ముగిసింది.

**ఆచారాన్ని మంటగలిపేశారు. : శారదాపీఠాధిపతి**

ఇటువంటి చందనోత్సవం నా జీవితంలో చూడలేదు... విశాఖ శారదా పీఠాధిపతి శ్రీస్వరూపనందేంద్ర సరస్వతి శ్రీవరహలక్ష్మి నృసింహస్వామి వారిని చందన స్వామిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నా జీవితంలో ఇలాంటి చందనోత్సవం చూడలేదని పూర్తిగా సంప్రదాయన్ని మంటగలిపారు అని అన్నారు. భక్తులు పడరాని కష్టాలు పడ్డారని తనే స్వయంగా గంటల సమయం, ఇబ్బంది పడ్డారని స్వామిజీ ఆవేదన వ్యక్తం చేశారు. సింహాద్రినాధుని దర్శనానికి వచ్చిన స్వరూపనంద, స్వాత్మనంద సర్వసతి స్వాములకు ఘట్‌రోడ్డు నుంచి ఆలయంలోకి వేళ్లేవరకు అష్టకష్టాలు పడ్డారు. సింహగిరి చేరడానికి గంటన్నర సమయం పట్టింది. సింహచలంకి దేవాల ≫2

**పూంఛ్‌లో సైనిక వాహనంపై ఉగ్రవాదుల మెరుపుదాడి** 13లో



తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బిజెపి బహిరంగసభలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తదితరులు

# 40 కోట్ల సుపారీపై ఆరా

>>ఉదయ్ కుమార్ రెడ్డిలను మరోమారు ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. వివేకా హ త్యకు గురికాగా ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఎందుకు చెప్పాల్సి వచ్చిందని, నిజం చెబితే పులివెందులలో ఘర్షణలు చెలరేగే ప్రమాదం వుందని మీరు చెప్పిన మాటలు నిజమేనా? అని భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. దీంతో పాటు వివేకా హత్య జరిగిన ముందు రోజున శివ శంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డిలు, సునీల్ యాదవ్‌లు మీ ఇంట్లో ఎందుకు వున్నారు.? అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు మరోమారు ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ కేసులో కీలక నిందితుడుగా వున్న ఉదయ్ కుమార్ రెడ్డితో మీకు ఎంతకాలం నుంచి సంబంధాలు వున్నాయి? ఈ సంబంధాలు ఏమిటీ...? అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమాచారం. ఇదే విషయమై ఉదయ్ కుమార్ రెడ్డిని కూడా సిబిఐ అధికారులు ప్రశ్నించి సమాధానాలు రాబట్టినట్లు సమాచారం. అప్పట్లో ఆయన హత్యకు ఆర్థిక లావాదేవీలు, కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాల గురించి మాట్లాడని మీరు ఇప్పుడు వీటి గురించి పదే పదే మాట్లాడం వెనుక గల కారణాలు ఏమిటీ...? అని సిబిఐ అధి కారులు భాస్కర్ రెడ్డిని, సిబిఐ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. మీరుచెబితేనే వివేకానంద రెడ్డినిహత్య చేసినట్లు దస్తగిరి చెబుతున్నాడు? ఇది నిజంకాదా?అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమాచారం. వివేకానంద రెడ్డి హత్య తరువాత అరెస్టయిన వారంతా ఆ తరువాత మీతో పలుమార్లు ఎందుకు భేటీ అయ్యారు? ఇందుకు గల కారణాలు ఏమిటీ? అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమా చారం. కాగా ఆదివారం నాడు సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డిని విచారించలేదు. శనివారం కూడా ఆయనను విచారించని సంగతి తెలిసిందే. కాగా భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిల కస్టడీ సోమవారంతో ముగియనుండడంతో చివరి రోజున అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు విచారించే వీలుందని తెలుస్తోంది. ముగ్గురిని కలిపి మరోదఫా విచారించే వీలుందని సమాచారం. సోమవారం నాడు అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ చేయనుండడం, మంగళవారం నాడు హైకోర్టు కూడా తీర్పు వెల్లడించనుండడం విదితమే.

## విద్యాసంస్థలకు గుర్తింపు

>>ఉంటే కచ్చితంగా ఆ స్కూల్‌ను మూసివేయాలి. ఒక పాఠశాల అయిదేళ్లు వరుసగా మూసేసి ఉంటే దాన్ని పునఃప్రారంభించేందుకు కొత్త అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రతి పాఠశాల అడ్మినిస్ట్రేషన్,ఆడిట్ నివేదికలను సెప్టెంబరు 30లోపు సంబంధిత అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. పాఠశాల భవనం ఆరు మీటర్ల కంటే తక్కువ ఎత్తు ఉంటే అగ్నిమాపకశాఖ అనుమతులు అవసరంలేదు.ఇసుక బకెట్, నీళ్ల బకెట్ లాంటి వాటిని తప్పని సరిగా అందుబాటులో ఉంచుకోవాలని ఉత్తర్వుల్లో నిర్దేశించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా అర్హత కలిగిన సిబ్బందిని నియమించుకోవాలని ప్రభుత్వం తన ఉత్తర్వులో స్పష్టం చేసింది.

# ఎస్సీ, ఎస్టీ చట్టాలు మరింత కఠినం

>> కన్పించిందన్నారు.అత్యాచార కేసుల్లో(376ఐపిసి) 17శాతం తగ్గుదల కన్పించిందన్నారు.ఆస్తులకు నిప్పుపెట్టిన కేసుల్లో 46శాతానికిపైగాఇతర ఐపీసీ కేసుల్లో 11శాతంపైగా ఎస్సీ,ఎస్టీ 18శాతం పైగా తగ్గుదల కన్పించిందన్నారు.ఈ పరిధిలో కేసులను అత్యంత వేగవంతంగా పరిష్కరిస్తున్నామన్నారు.విజయవాడలో దివ్యాంగురాలైన యువతిపై అత్యాచార ఘటనలో నిందితులకు దిశ చట్టపరిధిలో అతివేగంగా శిక్షలు పడే విధంగా చేసిన అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎస్టీ,ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు. తప్పుచేసిన వారు తమ వారైనా సరే. సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు.అణగారిన వర్గాలు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచారం, హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందన్నారు.ఎస్సీలకు,ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు.కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు.అయితే తమ ప్రభుత్వం బలహీన,బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు.వారి పట్ల ఎవ్వరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సహించమన్నారు..చట్టానికి ఎవ్వరు అతీతులు కారనే దృక్పథానికి అనుగుణంగా నియమ,నిబంధనలను ప్రకారం చర్యలు తీసుకుంటున్నారన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా,కఠినంగా వ్యవహరిస్తోందని స్పష్టం చేసారు.ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు,సూచనలపై తీసుకోవాలి న్న చర్యలపై అధికారులు పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి ఆలోచన చేయాలన్నారు.ఈ అంశంపై స్పష్టమైన విధి,విధానాలతో కార్యచరణకు దిగాలన్నారు.అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై.వీటిపై మరోసారి చర్చించాలన్నారు.ఎస్సీ, ఎస్టీలపై దాడులకు వ్యతిరేకంగా రూపొందించిన చట్టంపై ప్రజలం దరికి, కీలకంగా దళిత, గిరిజన, ఆదివాసీ వర్గాలకు విస్తృత ప్రచారంద్వారా అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను అడ్డుకునేందుకు యత్నించే అరాచక శక్తులను అత్యంత కఠినంగా అణచివేసేందుకు పూర్తి స్థాయి నిఘాను ఏర్పాటు చేసింది.ఎస్టీ.,ఎస్సీ అత్యాచార చట్టాల పరిధిలో ఏ కేసు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలకు తీసుకోవాలని నిర్ణయించారు. ఎస్టీ,ఎస్సీ వర్గాలకు చెందిన బాలికలపై లైంగిక వేధింపులు,దాడులు,అత్యాచార ఘటనల్లో దోషులను నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని నిర్ణయం తీసుకుంది.అంతేకాకుండా ఈ కుటుంబాలకు తక్షణం నష్టపరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అన్ని సందర్భాల్లో అండగా నిలిచేందుకు వీలుగా అత్యాచార నిరోధక చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎస్టీ,ఎస్సీ వర్గాల హక్కులకు భంగం వాటిల్లితే సహించేది లేదన్నారు. దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై, సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు, హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు, రూ.10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తామన్నారు. జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశంకావాలన్నారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు.

# వచ్చేది బిజెపి ప్రభుత్వమే

>> చేశారు. ప్రధాని కావాలని సిఎం కెసిఆర్ కలలు కంటున్నారు కానీ ఢిల్లీలో ప్రధాని కుర్చీ ఖాళీగా లేదన్న విషయాన్ని కెసిఆర్ గుర్తించుకోవాలని సూచించారు. వచ్చే ఇన్నికల్లో మళ్లీ బిజెపినే గెలుస్తుందని,దేశానికి ప్రధానిగా మోడీనే బాధ్యతలు చేపడుతారని తెలిపారు. కెసిఆర్ ముందు తన సిఎం సీటును కాపాడుకుంటే చాలని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని, బిజెపి సర్కార్ రావాలా? వద్దా? ఢిల్లీలోని ప్రధాని మోడీకి వినపడేలా ప్రజలు నినందించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. 9 ఏళ్ళుగా తెలంగాణలో అవినీతి పాలన సాగుతుందని, బిఆర్ఎస్ అవినీతి పాలనను చరమగీతం పాడి బిజెపి పాలనను తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలన్నారు. తెలంగాణలో అవినీతితో కూడిన కుటుంబ పాలనకు అంతం చేయాలని, అవినితికి పాల్పడుతున్న వారెంతటి వారైనా ఊరుకునేదిలేదని,రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కుతగిన గుణపాఠం చెప్పాలన్నారు. సిఎం కెసిఆర్ చేస్తున్న అవినతిని కేంద్ర ప్రభుత్వం గమనిస్తుందని, త్వరలో కెసిఆర్‌ను జైలుకు పంపిస్తామన్నారు. పేపర్ లీకెజీలపై ప్రశ్నించిన రాష్ట్ర అధ్యక్షుడు బంది సంజయ్‌ను అరెస్ట్ చేస్తారా?ఎం తప్పు చేశాడని అరెస్ట్ చేశారు?అని ప్రశ్నించారు. అక్రమ అరెస్ట్‌లకు బిజెపి నాయకులు కార్యకర్తలు ఎప్పుడు భయపడరని, బిజెపి నాయకులకు అండగా ఉంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం అరెస్ట్‌లు చేయడం మొదులపెడితె సిఎం కెసిఆర్ ఇంట్లోఎవరు కూడ మిగులరన్నారు. తెలంగాణలో యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, యువత అందోళన చేందుతుంటే ప్రభుత్వంకు చీమకుట్టినట్లు కూడ ఖావడంలేదన్నారు. పేపర్ లీక్ ఘటనలపై సిఎం కెసిఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉద్యోగాలో కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తి చేయాడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్రంలో అమలు కానివ్వడంలేదని, కెసిఆర్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలను మోడీ సర్కార్‌నుండి దూరం చేయాలేవన్నారు. బిఆర్ఎస్ పెట్టి సిఎం కెసిఆర్ ప్రధాని కావాలని చూస్తున్నారని, పిఎం కూర్చి ఖాళీగా లేదని,పగటి కలలు కంటున్న సిఎంకు తగిన గుణపాఠం చేప్పాలన్నారు.రానున్న ఎన్నికల్లో కేంద్రంలో మూడవ సారి కూడ ప్రధానిగా మోడీనే ప్రమాణం స్వీకారం చేస్తాడన్నారు.



ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో ఆదివారం నిరసన ప్రదర్శన కొనసాగిస్తున్న రెజ్లర్లు బజ్‌రంగ్ పునియా, వినేష్ ఫొగట్ తదితరులు

# చందనోత్సవం ఏర్పాట్లు అస్తవ్యస్తం

>>యానికి శాశ్వత ఇఒని నియమించకపోవడంపై ప్రభుత్వ తీరును స్వామిజీ తప్పుబట్టారు. పోలీసుల వ్యవహారశైలిని స్వామిజీ తప్పుబట్టారు. అంతరాలయంలోకి విచ్చలవిడిగా భక్తులు, పోలీసులు తిరగడం స్వామిజీ ఆవేదన వ్యక్తం చేశారు.

**చందనోత్సవం ఏర్పాట్లు పై గందరగోళం**

సింహాద్రినాథుని నిజరూప దర్శనంలో భక్తులు అసహనం వ్యక్తం చేశారు. దేవదాయశాఖ మంత్రి, కలెక్టరు, పోలీసు కమిషనర్ స్వయంగా సింహగిరిపైన ఉన్నప్పటికి పరిస్థితి గందరగోళంగా మారిపోవడం గమనార్హం. సి.ఎం. పాటు ప్రభుత్వ పెద్దలందరిని నిందిస్తూ భక్తులు నినాదాలు చేశారు. క్యూలైన్లులో భక్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. భక్తులు తమకు కేటాయించిన సమయానికి రాలేదని, అందరూ ఒకేసారి వచ్చేయడంతో ఈ పరిస్థితి ఎదురైందని మంత్రి మీడియాకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

**ప్రోటోకాల్ టికెట్ ఇష్టారాజ్యంగా ....**

1500 రూపాయలు టికెట్లు భారీగాసంఖ్యలో ఇవ్వడంతోవారంతా ఒక్కసారిగా వచ్చి పడ్డారు. అధికారులు ప్రకటించడానికి భిన్నంగా పరిస్థితులు నెలకొన్నాయి. నిజమైన ప్రోటోకాల్ భక్తులు గంటలు తరబడి రద్దీలో ఉండిపోయారు. కలెక్టర్, పోలీసు, ఉన్నతాధికారులు సైతం నియంత్రించే ప్రయత్నం చేసినప్పటికి పరిస్థితి అదుపు తప్పింది. 1000, 300 ఉచిత దర్శనం క్యూలోని భక్తులకు లోపలకు వెళ్తున్న భక్తులు తలకాయలు తప్ప ఏమి కనిపించలేదు. ఈ నేపథ్యంలో భక్తులు గట్టిగా కేకలు వేశారు. ఘట్‌రోడ్డులో ఆర్.టి.సి.బస్సు మెరాయించడంతో తీవ్ర అంతరాయం ఏర్పడింది. చాలా మంది ప్రముఖులు వాహనాలు ఘట్‌రోడ్డు ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయాయి. మెట్లమార్గం కూడా ఖాళీ లేని పరిస్థితి నెలకొంది. మెట్ల మార్గం కూడా బాగులేక భక్తులు తీవ్ర ఇబ్బందికి గురి అయ్యాయి. ఇంజనీరింగ్ అధికారలు పూర్తిగా విఫలమయ్యారని భక్తులు వాపోయారు.

**అందరూ వివిఐపిలే ....**

చందనోత్స వం దర్శనానికి వచ్చినవారు అంతా వివిఐపిలే దానికి కారణంగా అధికారులు ఇచ్చిన 1500 రూపాయలు ప్రోటోకాల్ టికెట్ అని చెప్పాలి. ముందుగా ఎమ్మెల్యే అన్న మంత్రులకు 6 టికెట్‌లే అన్న ఇఒ వందల సంఖ్యలో పాసులు ఇచ్చేసి సామాన్య భక్తుల ఉసురు పోసుకున్నారు. ఒక మంత్రి దాదాపు, నాలుగు వందల టికెట్‌లకు పైగా పట్టుకుపోయారట. మరో మాజీ మంత్రి రెండు వందల టికెట్లు ఎగరేసుకు పోయారట. తెలంగాణ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల పేర్లతో వేలాది టికెట్లు బయటికి వచ్చేశాయి. దీంతో అందరు వివిఐపిలే అయిపోవడంతో గందరగోళం పరిస్థితి ఏర్పడింది.

# అమృత్‌పాల్ అరెస్టు

>> పాల్ అరెస్టయింది ఖలిస్థాన్ వేర్పాటువాది జర్నైల్‌సింగ్ భింద్రన్‌వాలే స్వగ్రాయం కావడం గమనార్హం. మార్చి 18నుంచిదాదాపు నెలరోజులకుపైగా అమృత్‌పాల్ కోసం పంజాబ్ పోలీసులు గాలిస్తున్నారు. అమృత్‌పాల్‌పై నేషనల్ సెక్యూర్టీ యాక్ట్‌ను మోపారు. అమృత్‌పాల్ భార్య కిరణ్‌దీప్ కౌర్‌ను అరెస్ట్ చేసిన కొన్నిరోజులకే అతడిని కూడా అరెస్ట్ చేయడం గమనార్హం. అమృత్‌సర్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆమెను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. లండన్‌వెళ్లేందుకు విమానాశ్రయానికిచేరుకోగా, కౌర్‌నుగుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

**ముందే సమాచారమిచ్చాడా..?**

అమృత్‌పాల్ అరెస్ట్ విషయంలో రోడె గ్రామంలోని గురుద్వారాకు చెందిన జ్ఞానీ జస్బీర్‌సింగ్ చెబుతున్న కథనం ప్రకారం అతడు పోలీసులకు లొంగిపోతానని ముందే సమాచారమిచ్చాడు. శనివారం రాత్రే గురుద్వారాకు చేరుకున్నాడు. తాను ఎక్కడ ఉన్నదీ తెలియజేస్తూ ఫోన్ చేసి ముందే చెప్పాడు. దాంతో, ఇంటెలిజెన్స్ ఐజి నేతృత్వంలోని పోలీసులు అక్కడకు చేరురొని అరెస్ట్‌చేసి తీసుకెళ్లారని జస్బీర్ సింగ్ తెలిపారు.

**పంజాబ్‌లో భద్రతా చర్యలు**

అమృత్‌పాల్ అరెస్ట్‌తో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పంజాబ్ పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం, అకాల్‌తక్త్‌తోపాటు, అమృత్‌పాల్ స్వగ్రామం జల్లపూర్‌ఖేదాలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితిని ఎప్పటికపుడు పర్యవేక్షించాలని పోలీస్ కమిషనర్లు, ఎస్ఎస్‌పిలను పంజాబ్ ప్రభుత్వం ఆదేశించింది.

**అన్ని దారులూ మూసేశాం: ఐజిపి సుఖ్‌చైన్‌సింగ్‌గిల్**

అమృత్‌పాల్‌పై జారీ చేసిన నేషనల్ సెక్యూరిటీ యాక్ట్ వారెంట్‌ను ఆదివారం ఉదయం అమలు చేశామని పంజాబ్ ఐజిపి సుఖ్‌చైన్‌సింగ్‌గిల్ తెలిపారు. ఉదయం 6..45 సమయంలో రోడె గ్రామంలోని గురుద్వారాలో అరెస్ట్ చేశామని తెలిపారు. అతని అరెస్ట్ కోసం పంజాబ్ పోలీసులతో ఇంటెలిజెన్స్ విభాగం సంయుక్త ఆపరేషన్ చేపట్టిందన్నారు. పంజాబ్ పోలీసులకు వచ్చిన ముందస్తు సమాచారం ఆధారంగానే అరెస్ట్ జరిగిందన్నారు.

### వారం - వర్జ్యం

24-4-2023 సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె అశ్వని
చవితి ఉ.08-34; మృగశిర రా.02-13
వర్జ్యం ఉ.06-42 ల 08-23
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

# సర్వం సిద్ధం

>> బడుకొండ అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్, ఎస్పి దీపిక ఆదివారం ఉదయం పరిశీలించారు. సభా వేదిక, విఐపి గ్యాలరీ, హెలీప్యాడ్, పైలాన్ ఏర్పాటు, వాహనాలకు పార్కింగ్ తదితర అంశాలపై చర్చించి ఖరారు చేశారు. హెలీప్యాడ్ కోసం ఏ రాయవలస వద్దనున్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఆమోదించారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, ఆర్ అండ్‌బి ఎస్ఈ జయశ్రీ, ఇఇ రమణ, తాశిల్దార్ కె.శ్రీనివాసరావు, ఎయిర్‌పోర్ట్ భూసేకరణ సమన్వయాధికారి అప్పలనాయుడు, జిఎంఆర్ సిఈఓ మణ్మయ్, ప్రాజెక్టు మేనేజర్ రామరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**ఉత్తరాంధ్రకు తలమానికం : జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు తలమానికమని, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, మే 3న శంకుస్థాపన చేయడం ద్వారా, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కలను ముఖ్యమంత్రి నెరవేర్చనున్నారని అన్నారు. ఇటీవలే శ్రీకాకుళం జిల్లాలో మూలపేట సీ పోర్టుకు సిఎం శంకుస్థాపన చేశారని, విశాఖపట్నం కార్యనిర్వాహక రాజధానిగా ప్రకటించారని, ఇప్పుడు జిల్లాలో ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేయడం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని, ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. అందువల్ల ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని, విజయవంతం చేయాలని ఆయన జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.

**సభను విజయవంతం చేయాలి:ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు**

మే 3న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన చేయనున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లిమర్ల ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయం కేవలం తమ నియోజకవర్గానికే కాకుండా, ఉత్తరాంధ్ర జిల్లాలకే ఎంతో ప్రతిష్టాత్మకమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం భూసేకరణ చేయకుండానే, ఎన్నికల ముందు హడివిడిగా ఉత్తుత్తి శంకుస్థాపన చేసిందని విమర్శించారు. నిర్వాసితులు, నాయకులపై 18 కేసులు నమోదు చేసి, వారిని ఎన్నోరకాలుగా ఇబ్బంది పెట్టిందన్నారు. దాదాపు నాలుగేళ్లపాటు తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసి, భూ సేకరణను పూర్తి చేసి, నిర్వాసితులకు న్యాయం చేసి, వారికి పూర్తిగా పునరావాసం కల్పించిన తరువాతే, శంకుస్థాపన చేస్తున్నామని చెప్పారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే, వాటిని సిఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంఎల్‌ఏ హామీ ఇచ్చారు.

### వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగులకు ప్రతికూలతలు ఉంటాయి. వృథా ఖర్చులుంటాయి.

**వృషభం:** మనోవేదనకు లోనవుతారు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**మిథునం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి.

**కన్య:** శారీరక, మానసిక శ్రమకు లోనవుతారు. ఉద్యోగులకు పదోన్నతి.

**తుల:** ఖర్చులు అధికంగా ఉంటాయి. అనుకున్న పనులు పూర్తి చేయలేరు.

**వృశ్చికం:** ఖర్చులు అధికంగా ఉంటాయి. ఓర్పుతో వ్యవహరించండి.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**మకరం:** వ్యాపారులకు లాభాలుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కుంభం:** వాహన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఆరోగ్యం బాగుంటుంది. స్త్రీలకు శుభ యోగం. ఆకస్మిక ప్రయాణ సూచన.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:23/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 786332
2nd Prize Rs.7000/- 60124
3rd Prize Rs.3500/-
04029 13419 25760 29467 63588
67835 82150 85494 89410 97727
4th Prize Rs.200/-
0431 0482 2553 3154 5123 5690 5814
6538 8815 9988
5th Prize Rs.100/-
0372 1821 2397 3845 3924 4872 5300
6511 6636 9943
6th Prize Rs.50/-
0053 1410 2577 5452 6422 7459 8770
0130 1453 2602 5456 6445 7597 8787
0268 1483 2808 5611 6602 7621 8808
0324 1664 3020 5717 6696 7683 9169
0423 1666 3063 5726 6821 7985 9208
0585 1693 3114 5761 6829 7992 9625
0679 1858 3349 5858 6936 8167 9705
0798 1877 3400 5878 6978 8185 9839
0866 1911 3487 5897 7080 8380 9898
1027 2079 3555 5926 7205 8431 9954
1135 2108 4139 5964 7310 8449
1199 2164 4166 6001 7367 8462
1348 2396 4244 6093 7388 8549
1391 2458 4374 6207 7400 8575
1402 2546 5301 6274 7422 8596

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 366794
2nd Prize Rs.7000/- 24170
3rd Prize Rs.3500/-
05620 12922 39703 41879 63935
71765 74547 85098 86162 88892
4th Prize Rs.200/-
0509 1529 2946 3245 4273 4720 5139
7678 8895 9888
5th Prize Rs.100/-
0390 1418 4781 6436 7323 7460 8502
8647 8806 9394
6th Prize Rs.50/-
0013 1116 2732 3861 5372 6516 9198
0100 1132 2765 3957 5588 6670 9437
0208 1260 2799 4019 5782 6795 9463
0446 1508 3065 4027 5802 6886 9503
0478 1514 3229 4179 5804 6963 9538
0604 1518 3337 4242 6072 6994 9788
0688 1673 3398 4758 6084 7742 9838
0721 1675 3457 4780 6126 8262 9865
0753 1787 3500 4860 6185 8281 9878
0782 2003 3580 4928 6233 8283 9955
0834 2146 3621 5030 6262 8449
0917 2345 3769 5208 6303 8507
0920 2513 3787 5326 6346 8805
1017 2611 3807 5351 6356 9032
1076 2639 3813 5360 6498 9162

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:23/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 739826
2nd Prize Rs.7000/- 50651
3rd Prize Rs.3500/-
02471 23484 24514 35129 39524
46412 52496 53886 62632 90997
4th Prize Rs.200/-
0182 0702 0961 1881 2185 3491 4536
6209 6228 6266
5th Prize Rs.100/-
0181 0188 0988 1127 2233 2907 4202
6655 8167 8832
6th Prize Rs.50/-
0032 1044 2507 4280 6205 7947 9424
0038 1212 2565 4306 6282 8027 9491
0143 1244 2613 4307 6526 8166 9497
0162 1301 2664 4349 6548 8300 9522
0169 1382 2715 4355 6605 8517 9579
0228 1400 2777 4550 6699 8540 9636
0259 1836 2802 4634 6792 8856 9683
0364 1849 2995 4636 6794 8880 9746
0429 1875 3117 4696 6951 8935 9856
0435 1956 3224 4842 6958 8971 9995
0562 2011 3341 5325 7031 9020
0700 2046 3372 5460 7256 9047
0859 2338 3578 5510 7534 9093
0953 2394 3891 5703 7703 9197
0980 2415 4113 5749 7865 9243

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 546235
2nd Prize Rs.7000/- 92612
3rd Prize Rs.3500/-
05972 21888 22887 27471 29140
32010 73980 78037 81460 84045
4th Prize Rs.200/-
0817 1480 1772 2021 2296 2933 5505
6712 8266 9148
5th Prize Rs.100/-
0145 1909 2185 2267 2284 5284 7974
8107 8334 9406
6th Prize Rs.50/-
0087 1869 2926 5010 6360 7241 8958
0110 1895 2998 5124 6407 7255 9027
0515 2118 3164 5315 6442 7349 9080
0546 2177 3166 5356 6574 7866 9340
0675 2231 3184 5371 6591 8111 9379
0732 2244 3407 5547 6695 8194 9727
0824 2584 3561 5687 6801 8294 9773
0945 2607 3620 5757 6903 8388 9809
0975 2611 3691 5854 6926 8415 9844
1215 2624 3738 5911 6927 8463 9944
1325 2625 3748 5924 6980 8497
1403 2705 4399 6056 6998 8725
1445 2845 4643 6074 7053 8737
1573 2850 4671 6097 7183 8846
1846 2867 4883 6190 7225 8937

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:23/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 414271
2nd Prize Rs.7000/- 60535
3rd Prize Rs.3500/-
10256 21892 29622 43012 43328
58587 67053 88203 88975 94814
4th Prize Rs.200/-
1024 2110 3166 3216 5000 7714 7815
7937 9022 9071
5th Prize Rs.100/-
1112 1414 2283 2847 3471 3479 7154
7594 7724 7749
6th Prize Rs.50/-
0059 0856 2417 4139 5856 6686 8197
0113 0924 2619 4144 5876 6695 8318
0114 1074 2665 4272 5879 6765 8655
0237 1223 2720 4575 6086 6781 8793
0255 1263 2954 4649 6127 6832 8915
0314 1271 3009 4730 6164 6878 9170
0398 1307 3039 4803 6276 6958 9278
0412 1314 3062 5070 6284 6965 9326
0507 1465 3278 5353 6302 7259 9481
0514 1529 3300 5367 6340 7475 9773
0601 1636 3474 5680 6351 7623
0649 1795 3535 5698 6364 7630
0691 2167 3556 5780 6395 7785
0788 2235 3634 5787 6521 7941
0820 2284 3876 5847 6552 8013

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 173748
2nd Prize Rs.7000/- 14641
3rd Prize Rs.3500/-
19569 19651 27773 34655 43505
49867 83042 85525 91298 93470
4th Prize Rs.200/-
0760 0817 0976 1305 3673 4673 7406
8538 9309 9407
5th Prize Rs.100/-
1157 1427 2251 2462 2791 5225 5724
5873 6707 8845
6th Prize Rs.50/-
0354 1471 3522 4947 6458 7895 9444
0488 1525 3545 4981 6626 7983 9457
0598 1576 3592 5051 6645 8112 9490
0625 1608 3622 5277 6670 8342 9510
0799 1818 3867 5338 6716 8444 9557
0819 1867 3895 5521 6932 8459 9610
0848 2594 3938 5759 6995 8460 9677
0850 2624 3957 5866 7029 8769 9782
0936 2785 4168 5945 7071 8784 9835
1010 2813 4212 5968 7106 9020 9896
1136 2830 4285 5971 7129 9052
1193 3102 4311 6267 7428 9071
1217 3162 4406 6297 7433 9076
1242 3193 4614 6374 7546 9413
1361 3445 4678 6397 7834 9417

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:23/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 462939
2nd Prize Rs.7000/- 68520
3rd Prize Rs.3500/-
04366 09945 18091 39066 56643
71352 80417 81924 82228 93732
4th Prize Rs.200/-
0123 1310 1889 4175 5663 7482 8306
8760 9769 9900
5th Prize Rs.100/-
0620 2675 2776 3559 5142 5260 5490
5502 6674 6726
6th Prize Rs.50/-
0010 1513 2649 5052 6336 7414 8769
0074 1515 3029 5091 6436 7435 8881
0241 1527 3203 5126 6492 7676 8925
0283 1607 3449 5270 6567 7860 9130
0304 1742 3774 5310 6623 7935 9143
0314 1869 3954 5439 6846 8034 9152
0566 1987 4012 5641 6865 8068 9670
0708 2013 4131 5675 6889 8120 9785
0737 2020 4143 5742 6895 8123 9893
0802 2067 4269 5814 6917 8496 9928
0872 2085 4375 5869 6954 8541
0928 2243 4661 5876 7016 8635
0966 2351 4692 6044 7022 8697
1119 2412 4965 6155 7146 8706
1174 2509 5013 6275 7275 8754

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 679638
2nd Prize Rs.7000/- 16962
3rd Prize Rs.3500/-
02179 07918 21041 26055 48680
62020 62503 77456 78467 79593
4th Prize Rs.200/-
1548 1633 3730 4351 6202 6211 7587
8036 8166 8333
5th Prize Rs.100/-
0590 0724 0971 1482 1970 3772 4047
4249 4559 8367
6th Prize Rs.50/-
0165 1511 2468 3621 5248 7041 9296
0238 1579 2500 3750 5401 7072 9380
0304 1604 2533 3791 5472 7097 9514
0322 1647 2575 3842 5728 7106 9587
0332 1914 2733 4014 6056 7291 9642
0504 1948 2784 4020 6074 7473 9725
0572 1988 2882 4522 6306 7515 9879
0819 1993 2886 4545 6309 7673 9886
0832 2007 3019 4923 6428 7735 9966
0953 2056 3052 5049 6451 7882 9973
1223 2121 3204 5055 6491 8021
1248 2181 3267 5180 6519 8650
1269 2208 3400 5190 6528 9164
1305 2224 3551 5224 6755 9180
1431 2271 3616 5238 6782 9295

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:23/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 135205
2nd Prize Rs.7000/- 47622
3rd Prize Rs.3500/-
00551 03112 10377 21408 37288
45986 49900 56743 72816 87010
4th Prize Rs.200/-
0058 1205 1500 3973 4029 5156 7160
7908 9038 9061
5th Prize Rs.100/-
0527 1469 2302 3145 3206 3614 5932
6476 8220 9333
6th Prize Rs.50/-
0207 1981 3009 4942 5729 7036 9121
0352 2037 3020 5002 5759 7220 9175
0513 2096 3625 5045 5841 7335 9216
0812 2172 3807 5147 6223 7441 9296
0988 2174 3963 5196 6244 7602 9321
1000 2206 4232 5272 6307 7636 9431
1118 2232 4233 5300 6313 7839 9635
1129 2321 4273 5319 6365 8086 9730
1358 2367 4355 5365 6424 8097 9907
1361 2370 4362 5494 6628 8149 9985
1431 2714 4461 5501 6757 8688
1442 2904 4582 5555 6804 8703
1465 2917 4791 5635 6851 8884
1531 2920 4798 5643 6881 9020
1927 2990 4802 5697 7012 9098

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 353201
2nd Prize Rs.7000/- 58304
3rd Prize Rs.3500/-
18042 35522 42322 49417 60703
78498 83735 84666 97411 99345
4th Prize Rs.200/-
0272 0615 1017 2542 3830 4521 8458
8679 8771 9351
5th Prize Rs.100/-
0134 1374 1707 2336 3429 5717 7222
8885 8964 9284
6th Prize Rs.50/-
0100 1754 3545 5214 6508 7762 9296
0150 1917 3885 5255 6666 7766 9312
0154 2144 3921 5315 6758 7894 9615
0156 2632 3945 5585 6882 7959 9620
0331 2748 4025 5671 6954 8174 9638
0452 2749 4127 5674 6969 8197 9641
0460 2753 4164 5684 6987 8431 9753
0490 2856 4173 5701 7044 8435 9836
0702 2943 4294 5949 7122 8441 9856
0931 2950 4346 6061 7235 8526 9935
0964 3027 4360 6099 7273 8575
1020 3097 4398 6130 7313 8761
1081 3118 4559 6393 7367 8844
1212 3176 4677 6418 7569 8916
1235 3350 5178 6457 7606 8985

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:23/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 795113
2nd Prize Rs.7000/- 62681
3rd Prize Rs.3500/-
16732 27519 38200 49413 51151
73317 73949 84803 95321 95846
4th Prize Rs.200/-
0268 1067 2216 2377 4546 6492 7982
8052 8882 9956
5th Prize Rs.100/-
1116 3918 5359 6347 6705 6759 6800
8592 8765 9757
6th Prize Rs.50/-
0008 1322 2666 4339 6085 7340 8519
0053 1538 2753 4506 6087 7358 8522
0143 1826 2868 4962 6206 7364 8825
0322 1829 2968 5041 6234 7423 8905
0703 1848 3053 5069 6297 7497 8930
0827 1899 3082 5074 6329 7530 9156
0850 2055 3170 5340 6489 7628 9521
0863 2191 3344 5367 6506 7657 9686
0868 2260 3431 5429 6558 7683 9958
0909 2270 3583 5440 6588 7699 9960
0913 2288 3605 5488 6915 7740
0948 2446 3688 5527 6967 7778
1029 2569 3841 5839 7210 7974
1140 2582 3896 6042 7304 8367
1296 2585 3952 6079 7329 8398

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 126858
2nd Prize Rs.7000/- 59264
3rd Prize Rs.3500/-
15476 26236 48191 48985 59583
61202 61874 72918 83604 94316
4th Prize Rs.200/-
0562 1865 2420 3334 3387 4308 6102
6897 7259 8241
5th Prize Rs.100/-
0077 1034 3116 3775 4235 5095 5292
6341 8348 8456
6th Prize Rs.50/-
0007 0953 2586 5116 6509 7710 8953
0009 1029 2749 5142 6751 7744 9204
0066 1179 2781 5215 6817 7844 9242
0072 1363 2866 5241 6835 7971 9466
0135 1383 2956 5281 6851 8029 9489
0179 1462 3066 5346 6877 8039 9579
0211 1464 3450 5504 7070 8044 9693
0298 1666 3528 5636 7113 8138 9700
0320 1750 3700 5908 7140 8401 9789
0437 2029 3842 5990 7203 8450 9810
0481 2124 4164 6136 7437 8466
0736 2233 4537 6169 7476 8513
0836 2267 4755 6215 7494 8525
0935 2356 4880 6250 7608 8538
0952 2456 5043 6462 7660 8548

24-04Pg3exHMNWJQE:Layout 1 4/24/23 12:27 AM Page 1



# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర



శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్యూలైన్లను పరిశీలిస్తున్న ఇఒ

## వసతి సదుపాయం లేక తిప్పలు

### ఇఒ స్వీయ పరిశీలనలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు. రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిటలాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగలగొడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు. ఓ వైపు వారాంతపు రద్దీ మరో వైపు గురుగ్రహం రాశిమారిన సందర్భంగా గురుదక్షిణామూర్తి పూజలకోసం తమిళ నాడు, కర్నాటకల నుంచి తండోపతండాలుగా కదలి వచ్చారు.

**బస సదుపాయం ఓ సమస్య:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని, ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్ బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శనివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది. తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీపెరిగింది. ఓవైపు బస్సులు, మరో రైళ్లలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలు మార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**తండోపతండాలుగా భక్తులు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తులకు సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. ముఖ్యంగా శని, ఆదివారం రాత్రి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఇక్కడి లాడ్జి యజమానులు రేట్లు ఖరారుచేస్తున్నారు. వారంలో ఐదు రోజుల పాటు ఇక్కడి ప్రైవేటు లాడ్జిల గదులను 'బ్రోకర్లు నింపుతారు.' అయితే శని, ఆది వారాల్లో బ్రోకర్లకు కూడా యజమానులు అవకాశం ఇవ్వటం లేదు. వారే గదులను బ్లాక్ చేసి వ్యాపారం చేస్తున్నారు. సింగిల్ గది కూడా రూ.2500లు వసూలు చేసుకుంటున్నారంటే ఇక్కడి లాడ్జిల యజమానుల దోపిడి అర్థమౌతుంది. ఈ దోపిడికి సంబంధించి ఇటీవల ఇక్కడ మీ ఎస్‌పితో మీ స్పందన కార్యక్రమంలో భక్తులను లాడ్జిల యజమానులు ఎలా దోపిడీ చేస్తున్నారో కొందరు వివరించారు. ఈ అంశం తమ పరిధిలో లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తెస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అయితే ఈ దోపిడిని ప్రశ్నించే పోలీసుల్లేరు. కారణం వారికి నెలనెలా గుట్టు చప్పుడు కాకుండా మామూళ్లు అందుతాయి. ఇక్కడి లాడ్జిలకు ఎక్కడా పార్కింగ్ సదుపాయం లేదు. రోడ్ల మీదనే వాహనాలు పార్కింగ్ చేస్తారు. అయినా పోలీసులు పట్టించుకోరు. కారణం వారికి గదుల కేటాయింపు, మామూళ్లను అందజేస్తారు కాబట్టి ఏవీ అడ్డం ఉండవు.

**పార్కింగ్ కోసం తిప్పలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలు కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. శనివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం. ఒక దశలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు ట్రాపిక్ ఎఎస్‌ఐలు రియాజ్‌బాషా, జనార్థన్ నాయుడు స్వర్ణముఖి నదిలోకి కొన్ని వాహనాలను పంపారు. ఆలయం నుంచిసుమారురెండు కిలో మీటర్ల దూరంలోని శుకబ్రహ్మాశ్రమం వరకు కార్లుబారులు తీరాయి.



## మేనెల 4నుంచి ఢిల్లీలోని టిటిడి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** దేశరాజధాని కొత్తఢిల్లీనగరంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మేనెల 4వతేదీ నుంచి 12వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా జరిపించేందుకు టిటిడి సన్నద్ధమైంది. మే 3వతేదీ సాయంత్రం అంకురార్పణతో మొదలవుతాయి. బ్రహ్మోత్సవాలకు ముందు ఈనెల 25వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు.
మే 4వతేదీ ఉదయం 8.30గంటల నుంచి 9.30గంటల వరకు వృషభలగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్స వాల్లో ఉదయం 8గంటల నుంచి 9గంటల వరకు ,రాత్రి 7.30గంటల నుంచి 8.30గంటల వరకు స్వామివారి వాహనసేవలు జరగనున్నాయి. మే 13వతేదీ సాయంత్రం 6గంటల నుంచి 8గంటల వరకు పుష్పయాగం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలు మే 4వతేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనం, 5వతేదీ ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి హంసవాహనం, 6వతేదీ ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపు పందిరివాహనం, 7న ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాలవాహనం, 8న ఉదయం మోహినీఅవతారం సాయంత్రం కల్యాణోత్సవం, రాత్రి గరుడవాహనం, 9వతేదీ ఉదయం హనుమంతవాహనం, రాత్రి గజవాహనం, 10న ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 11న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 12వతేదీ చివరగా ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం జరుగుతుంది.



## సింహాచలం నరసింహా స్వామికి పట్టువస్త్రాలు

### సమర్పించిన వైవిసుబ్బారెడ్డి దంపతులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి వారి నిజరూప దర్శనం, చందనోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయానికి విచ్చేసిన టిటిడి చైర్మన్, మూడు జిల్లాల ఇంచార్జి వై.వి.సుబ్బారెడ్డి దంపతులు శ్రీ వరహా నరసింహ స్వామి చందనోత్సవం సందర్భంగా పట్టువస్త్రాలు, పండ్లు, పూలు హిందు సాంప్రదాయపద్దతిలో స్వామివారికి సమర్పించారు.

## ఎయిర్‌అంబులెన్స్‌లో శ్రీకాకుళం నుంచి తిరుపతికి చేరిన గుండె

**తిరుపతి,ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పద్మావతి చిన్నపిల్లల గుండెశస్త్రచికిత్సల ఆస్పత్రిలో ప్రాణాపాయస్థితిలో ఉన్న చిన్నారికి గుండె మార్పిడి చేయడానికి అవసరమైన అవయవదానం శ్రీకాకుళంలో చేయడంతో విశాఖపట్నం మీదుగా తిరుపతికి ఎయిర్‌అంబులెన్స్ ద్వారా తరలించారు. ఆదివారం సాయంత్రం విమానంలో చేరుకున్న గుండెను రేణిగుంట విమానాశ్రయ నుంచి తిరుపతి పద్మావతికి గ్రీన్‌ఛానెల్‌ద్వారా పోలీసులు సకాలంలో చేర్చారు. శ్రీకాకుళంలో పదవతరగతి విద్యార్థి బ్రెయిన్‌డెడ్ కావడంతో ఆ గుండెను తిరుపతిలో చిన్నారికి దానం చేయడానికి కుటుంబసభ్యులు ముందుకు వచ్చారు. దీంతో ఆదివారం మధ్యాహ్నం విశాఖపట్నం నుంచి ఎయిర్ అంబులెన్స్‌లో తీసుకు వచ్చారు.

## మరణిస్తూ మరో ఐదుగురికి ప్రాణదానం



అవయవదానం చేసిన కిరణ్ చంద్ భౌతికకాయానికి నివాళలర్పిస్తున్న దృశ్యం

### 10వ తరగతి విద్యార్థి బ్రెయిన్ డెడ్

### చివరి పరీక్ష రోజే బ్రెయిన్‌లో బ్లడ్‌క్లాట్స్

**శ్రీకాకుళం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** చదువుతున్నది పదో తరగతి. ఫైనల్ ఎగ్జామ్స్ కావడంతో పరీక్షకు సిద్ధమవుతున్నాడు. ఇంతలోనే తీవ్రమైన తలనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత శ్రీకాకుళంలో జెమ్స్ మెడికల్ కాలేజ్‌లోని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్న తరుణంలో బ్రెయిన్ డెడ్‌తో మరణించి ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచాడు. అయినా కానీ ఆ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో ఉన్నా వారు తీసుకున్న నిర్ణయం ఇతరుల కుటుంబాల్లో వెలుగులు నింపింది. అంతే కాకుండా అవయవ దానంతో సమాజానికి మార్గదర్శకంగా నిలిచింది.
వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం జిల్లా సోంపేట గీతామందిర్ కాలనీకి చెందిన మల్లారెడ్డి మోహనరావు, గిరిజ కళ్యాణిల కుమారుడు కిరణ్‌చంద్ (15) స్థానికంగా ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 15వ తేదీన చివరి పరీక్ష కావడంతో చదువుతున్న సమయంలో తీవ్రమైన తలనొప్పి వచ్చింది. దీంతో తల్లిదండ్రులు స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చూపించగా మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం తీసుకెళ్లాలని సూచించారు. దీంతో వారు విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ కూడా పరిస్థితి ఏ మాత్రం మెరుగు కాకపోవడంతో తిరిగి శ్రీకాకుళంలోని జెమ్స్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అతనిని రక్షించడానికి వైద్యులు ఐదు రోజుల పాటు ఎంతో శ్రమించారు. కానీ దురదృష్ట వశాత్తు ఆదివారం ఉదయం బ్రెయిన్ డెడ్ అయ్యారు. ఆ తర్వాత అవయవ దానంపై ఆర్గాన్ డోనేషన్ సమన్వయకర్తలు, మృతుడి కుటుంబ సభ్యులకు బంధువులకు అవగాహన కల్పించారు. అనంతరం మృతుడి తల్లిదండ్రుల అంగీకారంతో గుండె, కళ్లు, కిడ్నీలు, లివర్ దానం చేశారు. చనిపోతూ మరో ఐదుగురి జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఏపీ జీవన్‌ధాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రీన్ ఛానెల్ ద్వారా అవసరం ఉన్న చోటుకి అవయవాలను తరలించారని జీవన్‌దాన్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోనే ఇది మొట్టమొదటి అవయవదానం. ప్రతి ఒక్కరూ కూడా అవయదానం పట్ల అవగాహన పెంచుకోవాలని ఏపీ జీవన్ దాన్ ప్రకటనలో తెలిపింది.



## పిఎసి 1వద్ద ఇక భక్తులకు అన్నప్రసాదాలు

**తిరుమల,ఏప్రిల్ 23ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరుని దర్శనార్థం పలు రకాలుగా తిరుమలకు చేరుకుంటున్న భక్తులకు నిరంతరాయంగా రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వితరణ చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆదివారం యాత్రికుల వసతి సముదాయం (పిఎసి1)వద్ద అన్నప్రసాద వితరణశాలను ప్రారంభించారు. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతుండటంతో అన్నప్రసాదం భవనంలో వేచివుండకుండా భక్తులకు సుల భంగా రద్దీ ఉన్నచోట్లలో అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. ఇప్పటికే దీనిపై సమాలోచనలు చేసిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు వీలుగా పిఎసి 1వద్ద ఆదివారం అన్నప్రసాద వితరణశాలను ప్రారంభించారు. ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు, తిరిగి సాయంత్రం 6.30గంటల నుంచి రాత్రి 9.30గంటల వరకు అన్నప్రసాదాలు పంపిణీ ఉంటుంది. టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, అన్నదానం ప్రత్యేక అధికారి జిఎల్‌ఎన్ శాస్త్రి భక్తులకు పులిహోరను తొలిరోజు పంపిణీ చేశారు. గతంలో ఉన్న ఈ విధానాన్ని కరోనాతో నిలుపుదలచేశారు. మళ్లీ ఆదివారం నుంచి ప్రారంభించి నిరంతరాయంగా కొనసాగించేలా చూస్తామని డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ తెలిపారు. తిరుమలలో ప్రస్తుతం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, పిఎసి 2,రాంభగీచా బస్టాండ్, సిఆర్‌ఒ వద్ద ఉన్నాయి.



## జోరువానలో మొదటి ఘాట్‌లో కారు బోల్తా

**తిరుమల,ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి వెళుతున్న ఓ భక్తుల కారు జోరువానతో మొదటిఘాట్‌లో అదుపుతప్పి పిట్టగోడను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కర్నాటకకు చెందిన భక్తులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. కారు పిట్టగోడను ఢీకొని పక్కనే ఉన్న అటవీప్రాంతంలోకి దూసుకెళ్ళింది. వెంకన్న దర్శనానంతరం కర్నాటక భక్తులు కారులో తిరుగుప్రయాణమయ్యారు. ఆదివారం సాయంత్రం జోరువాన కురుస్తుండటంతో కారు 30వ మలుపు వద్ద అదుపుతప్పింది. డ్రైవర్ సమయస్ఫూర్తితో కుడివైపుకు తిప్పడంతో కారు చెట్లలోకి దూసుకెళ్ళి బోల్తా పడింది. ఈ ప్రమాదంతో తోటి యాత్రికులు 108కు సమాచారం అందించారు. తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## 19 మంది గంజాయి విక్రేతల నగర బహిష్కరణ

**విజయవాడ,ఏప్రిల్23, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరం నుంచి ఒక మహిళా గంజాయి విక్రేత సారమ్మను పోలీసులు బహిష్కరించారు. ఆమెతో కలిపి మొత్తం 19మంది గంజాయి విక్రేతలను నగరం నుంచి బహిష్కరించారు. నగరం నుంచి నేరస్తురాలైన ఒక మహిళను బహిష్కరించడం ఇదే తొలిసారి. నగరంలో గంజాయి విక్రయాలు అధికంగా జరుగుతున్నాయనే అభియోగాల నేపథ్యంలో విజయవాడ పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటా గంజాయి విక్రయాలను నియంత్రించే దిశలో చర్యలు తీసుకున్నారు. పలు ప్రాంతాల్లో దాడులు జరిపి పలువురు నిందితులపై కేసులు పెట్టి రిమాండ్‌కు తరలించారు. అనంతర వారిలో పలువురి కౌన్సిలింగ్ ఇచ్చి సాధారణ జీవితంలో పంపించారు. నగరంలోని అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్‌పరిదిలో గంజాయి విక్రయాలు ముమ్మరంగా జరుపుతున్న సారమ్మను అదుపులోకి తీసుకుని కేసులు పెట్టి రిమాండ్‌కు పంపించారు. అయితే ఆమె జైలు నుంచి తిరిగి వచ్చిన తరువాత తిరిగి గంజాయి విక్రయాలు కొనసాగిస్తోంది. ఏకంగా ఆమెపై 13 కేసులు అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్‌లో నమోదయ్యాయి. ఆమెకు అనేక పర్యాయాలు కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికి ప్రయోజనం లేకుండాపోయింది. దాంతో శారమ్మను నగరం నుంచి బహిష్కరించాలని సిపి కాంతిరాణా టాటా నిర్ణయించారు. ఆమెకు నగరంలో ప్రవేశం లేకుండా ఉత్తర్వులు జారీచేసారు. ఇదే దిశలో పలు పర్యాయాలు గంజాయి విక్రయిస్తూ పట్టుబడ్డ మరో 18 మందిని నగరం నుంచి సిపి బహిష్కరించారు. సారమ్మతో సహామిగిలిన 18 మంది నగర బహిష్కృతులు విజయవాడలో అడుగు పెట్టినా, ఇక్కడ పరోక్షంగా గంజాయి విక్ర యాలను ప్రోత్సహించినా తీవ్ర స్థాయిలో చర్యలు తీసుకుంటామని సిపి కాంతిరాణా టాటా హెచ్చరించారు.

# రాశిమారిన గురువు:దక్షిణామూర్తికి పూజలు



గురుగ్రహం రాశిమారిన సందర్భంగా దక్షిణామూర్తికి షోడషాభిషేకాల దృశ్యం

## భక్తి శ్రద్ధలతో గురు సంక్రమణ పూజలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం గురు గ్రహం రాశి మారిన సందర్భంగా గురు దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆదివారం రోహిణి నక్షత్రం రోజు మీనరాశి నుంచి మేషరాశిలోకి మారినసందర్భంగా భక్తి శ్రద్దలతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొనగా పూజలను సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఆలయ ఇఒ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆయన తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి హాజరు కాగా ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలు నిర్వహించారు. అంతేకాక రెండేళ్ళుగా ధర్మకర్తల మండలి ఉండటంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. భక్తులు కూడా భారీ ఎత్తున స్వామి అభిషేకాలకు సుమారు వేయ్యి లీటర్లపాలను అందించారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్ పర్యవేక్షణలో గురు సంక్రమణ సంబరాలను ఘనంగా నిర్వహించారు.
ఆదివారం నవగ్రహాల్లో పంచమ గ్రహమైన గురు గ్రహం, మీన రాశి నుంచి మేష రాశిలోకి ప్రవేశించు శుభ సమయాన దక్షిణామూర్తి ఆలయం వద్ద ఉదయం 9గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ సారధ్యంలో ఆలయ పౌరోహితులు అర్థగిరి వేదమంత్రాలను పఠిస్తుండగా ఇక్కడి సంప్రదాయం మేరకు పూజలు ప్రారంభమయ్యాయి. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయంఎదురుగా మొదట కలశాలను ఏర్పాటు చేసి ఆవాహన గావించారు. తరువాత హోమాలను ఏర్పాటుచేసారు. ఇక ఇక్కడ 108 శంఖాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. కరుణాకర్ గురుకుల్ ఆలయ ఇఒ దంపతులు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయుడు, ఆకర్షరెడ్డిచే సంకల్పం చేయించారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుంగా డాక్టర్ స్వామి నాథన్ గురుకుల్ శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించారు. రెండేళ్లుగా ఏకాంతంగా భక్తులకు ప్రవేశం లేకుండా నిర్వహించిన పూజలకు భక్తులను అనుమతించటంతో ఆలయ ఆవరణచాలలేదు. దాంతో భక్తులు కిటకిటలాడారు. ఈ కార్యక్రమా లకు శ్రీకాళహస్తి ఆర్‌డిఒ కెయస్‌రామారావు హాజరయ్యారు.

**అభిషేకాలతో పునీతం:**
ఇక్కడి ఆలయంలో గురు రాశి మారే సమయంలో గురుదక్షిణామూర్తికి నిర్వహించే పూజలకు భక్తులు విశేషసంఖ్యలో హాజరై భాగస్వా ములౌతారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాటి కార్యక్రమాలకు భక్తులు వేయి లీటర్లకు పైగా పాలు అందించారు. ఆ పాలతో దక్షిణామూర్తికి అభిషేకిం చారు. అభిషేకాలను అర్చకులు కరుణాకర్, సూరి, నిరంజన్ శ్రీనివాసులు నిర్వహించారు. తరువాత స్వామికి షోఢషాభిషేకాలు నిర్వహించారు. నైవేద్యం, దీపారాధన, మంత్రపుష్పం నిర్వహించారు. సాయంత్రం 7గంటలకు చందనపు అలంకారం, సాయంత్రం నాలుగుమాడావీధుల్లో ఉత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు పాల్గొన్నారు. ఉత్సవాల నిర్వహణలో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేకచొరవ చూపుతున్నారు. దాంతో వచ్చిన భక్తులనుంచి విశేష స్పందన వస్తుంది. ఆదివారం ఓ వైపు వారపు రద్దీ భక్తులుమరో వైపు గురువు రాశిమారిన సందర్భంగా హాజరైన భక్తులతో ఆలయం కిటకిట లాడింది. వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

### బిఏ ఓరియంటల్ లాంగ్వేజ్ పట్టభద్రులకు

## బిఇడి ప్రవేశపరీక్షలకు అవకాశం

### ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత విద్యామండలి

**విజయవాడ,ఏప్రిల్23,ప్రభాతవార్తప్రతినిధి:** బిఎ ఓరియంటల్ లాంగ్వేజ్(ఓఎల్) పూర్తి చేసిన వారికి ఎపి ప్రభుత్వం శుభవార్త తెలిపింది. వారికి బీఈడీలో ప్రవేశానికి అవకాశం కల్పిస్తూ ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకుంది. బిఎ ఓరియంటల్ లాంగ్వేజ్(ఓఎల్) పట్టభద్రులకు బీఈడీ ప్రవేశ పరీక్షల్లో ఉన్నత విద్యామండలి అవకాశం కల్పించడం లేదు. సాంకేతిక పరమైన అంశాలను ఇందుకు కారణాలుగా చూపారు.
ఈ దశలో బీఏ ఓరియంటల్ లాంగ్వేజ్ పట్టభద్రులు, పలు ఉపాధ్యాయ సంఘాలు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. సిఎం జగన్ ఈ విషయంపై సానుకూలరీతిలో స్పందించి, విద్యాశాఖా మంత్రిని, ఉన్నత విద్యామండలిని తగిన చర్యలు తీసుకోవాలని కీలకాదేశాలు జారీ చేసారు. దీనిపై బిఎ ఓరియంటల్ లాంగ్వేజ్(ఓఎల్) పట్టభద్రులను బీఈడీ ప్రవేశ పరీక్షకు అనుమతించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. బీఈడీ సోషల్ స్టడీస్ మెథడాలజీలోకి వీరికి ప్రవేశం కల్పించేందుకు వీలుగా ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఈ అర్హత ఉన్న అభ్యర్థుల కోసం ఎపిఎడ్‌సెట్ దరఖాస్తు గడువును మే 15 వరకు పొడిగించింది. జూన్ మూడో వారంలో ఈ ప్రవేశపరీక్షను నిర్వహిస్తారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాలు హర్షం ప్రకటించాయి.
బిఎ ఓరియంటల్ ల్యాంగ్వేజ్ పూర్తి చేసిన వారికి బీఈడీలో ప్రవేశానికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్, ఓరియంటల్ విద్యార్థుల అభ్యర్ధనకు సానుకూలరీతిలో స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాణకు, ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిఎ ఓరియంటల్ లాంగ్వేజ్ పట్ట భద్రులకు బీఈడీలో ప్రవేశాన్ని కల్పించడం పట్ల సిఎం జగన్‌కు రాష్ట్ర పండిట్‌పరిషత్ నాయకులు జోశ్యుల లక్ష్మీకాంతశర్మ ధన్యవాదాలు తెలిపారు.

24-4Pg4 :Layout 1 4/24/23 12:27 AM Page 1



వార్త

మనుషుల్ని, పక్షుల్ని, జంతువుల్ని బాగా ప్రేమించే వాడే బాగా ప్రార్థన చేయగలుగుతాడు.

-కోలరిడ్జ్

# సుప్రీం అధికారాల కుదింపుపై రాజముద్ర

ఏదేశంలో అయిన చట్టాన్ని సైతం అవసరమైతే నిలిపివేసే అధికారాలు ఒక్క న్యాయవ్యవస్థకే ఉన్నాయి. భారత్‌తో సహా ఇతర ప్రపంచ దేశాలన్నింటిలోనూ ఇదేవ్యవస్థ కొనసాగుతోంది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ కొనసాగిన కాలంలో కూడా ఫెడరల్ న్యాయవ్యవస్థ ట్రంప్ చేసిన అనేక బిల్లులు, చట్టాలను నిలిపివేసింది. అలాగే భారత్ అత్యున్నత న్యాయస్థానాల్లో కూడా ఇలా నిలిపివేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. సుప్రీం పరిధి, అధికారాలను కుదించాలన్న యోచన ఈ నాటిదేకాదు పార్లమెంటరీ వ్యవస్థలో జోక్యం తగ్గించేందుకుగాను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ఈ వ్యవస్థకున్న అధికారాలను పరిమితం చేసేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇజ్రాయిల్‌లోని బెంజమిన్ నెతన్యాహు ఆధ్వర్యంలోని ప్రభుత్వం కూడా సుప్రీం న్యాయవ్యవస్థ పరిధి అధికారాలను కుదించేందుకు శతవిధాలుగా కసరత్తులు చేసింది. నెతన్యాహుపై ఉన్న అవినీతి ఆరోపణలు,ఇతరత్రా ఉన్న అభియోగాలను విచారించేందుకు సుప్రీంసర్వోన్నత న్యాయస్థానం ఉపక్రమించడంవల్ల కూడా నెతన్యాహూ ప్రయత్నాలకు ఆజ్యంపోసింది.ఇపుడు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో కూడా సుప్రీం ప్రధాన న్యాయమూర్తికి ఉన్న అధికారాలను కుదిస్తూ నేషనల్ అసెంబ్లీ,సెనేట్‌లు రెండూ ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తే ఇప్పటికి రెండు పర్యాయాలు వెనక్కి తిరిగి వచ్చింది. అధ్యక్షుడు ఆరిఫ్ ఆల్వికి సుప్రీం అధికారాలను కుదించడం సుతరాము ఇష్టం లేకపోవడంవల్లనే ఈ బిల్లు వెనక్కివచ్చింది. అయితే రాజ్యాంగంలోని 75వ అధికరణం (2) ఉపసెక్షన్ ప్రకారంసుప్రీంకోర్టు ప్రాక్టీస్ అండ్‌ప్రొసీజర్‌చట్టం2023ను చట్టరూపంలోకి తీసుకువచ్చేందుకు గజిట్ నోటిఫికేషన్‌ను కూడా పాక్ ప్రభుత్వం జారీచేసింది. ఈ వివాదాస్పద చట్టంతో అత్యంత సీనియర్ న్యాయమూర్తులు సర్వోన్నత న్యాయవ్యవస్థలో ఉన్నవారు పార్లమెంటరీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి పరిమితులు విధిస్తుంది. గతంలో సుప్రీం చీఫ్‌జస్టిస్ ప్రజాప్రయోజన నిర్ణయాల్లో సుమోటోగా కూడా స్వీకరించి విచారణ జరిపి తీర్పులు వెలువరించేవారు. ఇపుడు ఆప్రకారం చేయకుండా నిర్దిష్టమైన పరిమితులు విధించింది.ఇకపై న్యాయమూర్తులు ఈతరహా కేసులు విచారించాలంటే ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన చీఫ్‌జస్టిస్ ధర్మాసనం ఈ వ్యవహారాలను విచారించాల్సి ఉంటుంది. ప్రతికేసులో కూడా ఇదేవిధానంలో వ్యవహరించాల్సి ఉంటుందని, సర్వోన్నత న్యాయస్థానానికి వచ్చే ఏఒక్క అప్పీలు కేసు అయినా సరే ఇదే విధానంలో విచారించాల్సి ఉంటుంది. ఇకపై సుమోటో వ్యవస్థకుపాక్‌లోని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం మంగళం పాడుతున్నట్లు ప్రకటించింది. నేషనల్ అసెంబ్లీ, సెనేట్‌లు గతనెలలోనే ఈబిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపించాయి. పంజాబ్, ఖైబర్ ఫక్తూన్‌క్వాలో జరిగే ఎన్నికల సందర్భంగా చెలరేగిన వివాదాలకు అనుగుణంగా ఈ చట్టం ప్రయోగించడంతో మొత్తం న్యాయవ్యవస్థపరిధినే కుదించేందుకు పాక్‌ప్రభుత్వం తలపెట్టింది.అంటే పార్లమెంటరీ వ్యవస్థలోను, శాసన వ్యవస్థలోనూ సుప్రీం జోక్యం పరిమితంగానే ఉంటుంది. ఇప్పటికే షెహబాజ్ షరీఫ్ గజిట్ నోటిఫికేషన్‌కు ఆమోదించింది. నేషనల్ అసెంబ్లీ కార్యదర్శి ప్రింటింగ్ కార్పొరేషన్‌కు సైతం గజిట్ నోటిఫికేషన్ కోసం ఈ సవరణ చట్టాన్ని పంపించినట్లు వెల్లడించారు. సుప్రీంకోర్టు ప్రాక్టీస్ అండ్‌ప్రొసీజర్ బిల్లు ఇకపై చట్టరూపంలో అమలుకు వచ్చినట్లేనని నేషనల్ అసెంబ్లీ కార్యదర్శి వెల్లడించారు.ప్రజాప్రయోజన వ్యాజ్యాల పరంగాను, అవినీతి కేసుల విచారణలోను పాకిస్థాన్‌లో సుప్రీం న్యాయవ్యవస్థవల్లనే ఎందరో పదవులకు ఎసరు వచ్చింది. అప్పటి న్యాయవ్యవస్థ తీర్పుల కారణంగా నవాజ్‌షరీఫ్,పర్వేజ్ ముషారఫ్ వంటి నేతలకు సైతం చిక్కులు తప్పలేదు. అదేవిధంగా మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌సైతం తోషాఖానా కేసు విచారణను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే.పనామా పత్రాల కేసులో నవాజ్‌షరీఫ్‌ను న్యాయపరంగానే అప్పటి పిటిఐ అధినేత పోరాడి పదవినుంచి దించేసారు. పర్వేజ్‌ముషారఫ్ హయాంలో న్యాయవ్యవస్థనుసైతం తన గుప్పిట్లోకి తీసుకునేవిధంగా వ్యవహరించి చివరకు ఉద్వాసనకు గురై సౌదీ అరేబియాలో ఆశ్రయం పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఇదే క్రమంలో ప్రపంచంలోని ఎందరో నేతలు న్యాయవ్యవస్థ తీర్పుల కారణంగా ఉద్వాసనకు గురై జైలుపాలైన సంగతి తెలియంది కాదు. ఇపుడు ప్రభుత్వాలు స్థిరత్వం కోల్పోతున్నాయన్న భయాందోళనలకు లోనవుతు ఏకంగాఅత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంను సైతం తమ గుప్పిట్లోకి తీసుకునే సాహస ప్రక్రియను చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఇపుడు పాకిస్థాన్ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తుల అధికారాలను కుదిస్తూ ముగ్గురుసభ్యుల ఏకైక ధర్మాసనం పరిధిలోకి తెచ్చారు. ఏ అప్పీలును అయినా, ఏ సంక్లిష్ట కేసునుఅయినా సుమోటోగా విచారణకాకుండా ఈ ధర్మాసనానికి బదిలీ అవుతుంది. అప్పుడే విచారణకు స్వీకరించాలా? లేక తిరస్కరించవచ్చా?తిరస్కరణకు ఉన్న అంశాలేమిటి? విచారణకు ఆధారాలేమిటి?అన్న అంశాలను ఇపుడు ఈధర్మాసనం మాత్రమే పరిశీలనచేస్తుంది.ఏది ఏమైనా రాజ్యాంగ వ్యవస్థలో సర్వోన్నత వ్యవస్థగా కొనసాగుతున్న న్యాయవ్యవస్థ స్వయంప్రతిపత్తిని కుదించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతైనా శ్రేయస్కరంకాదు. గతంలో ఈ ప్రయత్నాలుచేసిన ప్రభుత్వాలు పేకమేడల్లా కూలిపోయాయి. అటు అమెరికాలోని ట్రంప్ ప్రభుత్వం కానీ, ఇటు ఇజ్రాయిల్‌లోని నెతన్యాహుప్రభుత్వంకానీ ఈవ్యవస్థను కుదించేందుకు చేసినయత్నాలతోనే వారికి అక్కడి ప్రజలు ఉద్వాసన పలికారు.ఇపుడు పాకిస్థాన్‌లో సైతం షరీఫ్ ప్రభుత్వం ఈ దుస్సాహసానికి ఒడిగట్టి చిక్కులు తెచ్చుకుంటున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

ఒక విషయాన్ని గురించి తెలిసినా, తెలియకపోయినా ఫ్రెంచి పౌరుడు ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటాడు. ఆంగ్లేయుడు తనకు తెలియని విషయాన్ని గురించి మౌనం వహిస్తాడు.



శామ్యూల్ జాన్సన్

పంచదార పేరు చెప్పినంత మాత్రాన నాలుకకు దాని రుచి తగలదు. కనుక దైవానుభవం లేకుండానే నానా ప్రసంగాలు చేయకూడదు.



తుకారాం

## ప్రజావాక్కు



### టోల్‌ప్లాజాల రుసుము

దేశంలో రోడ్లు నిర్మించినందుకు తిరిగి రావలసిన పెట్టుబడిని లాభంతోసహారాబట్టుకోవడానికి టోల్‌పన్నులను వసూలు చేసే విధానంలో భాగంగా వాహనాల నుండి టోల్ పన్ను వసూలు చేస్తున్నాయి.అయితే ఈఏప్రిల్‌నుండి దేశంలో అన్ని టోల్‌ప్లాజాల రుసుము 20శాతం పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం అసమంజసంగాఉంది. ఇందువలన అన్ని వాహనసర్వీసుల ధరలు పెరిగి, పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. వాస్తవానికి రోడ్డు,మౌలికసదుపాయాల అభివృద్ధి సెస్ పేరుతో ప్రతి లీటర్ పెట్రోల్‌పైన రూ.5, ప్రతి లీటరు డీజిల్‌పైన రూ.2అదనంగా వసూలు చేస్తున్నారు. మౌలిక వసతులు అభివృద్ధి సెస్ వసూలుచేసిన తర్వాత మరలా టోల్‌పన్నువసూలు చేయడంఏవిధంగా న్యాయమో అర్థంకావడం లేదు.ఎన్ని సంవత్సరాలు లాభంతో కూడిన పెట్టుబడిని టోల్ పన్ను ద్వారా తిరిగి వసూలు చేసుకోవాలిఅన్న అంచనావేసి టోల్‌చార్జీలు నిర్ణ యించాలి.నిర్దిష్ట కాలపరిమితి తర్వాత వసూళ్లను నిలిపివేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మాదక ద్రవ్యాలను నిషేధించాలి

రాష్ట్రంలో గంజాయి, తదితర మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం రాష్ట్రమంతా శరవేగంగా విస్తరిస్తున్న వైనం సభ్య సమాజానికి విస్తుగొలుపుతున్నది. విశ్వవిద్యాలయాల నుంచి పాఠశాలలవరకు, నగరాలనుంచి పల్లెలకు ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగుతున్నది.పోలీసులు కూడారాజకీయ జోక్యంతో ఏమీచేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. మీడియాలో విస్తృతంగా ప్రచారమైన సందర్భాలలో నామమాత్రపు కేసులతో ముక్తాయిస్తున్నారు.ప్రపంచమంతా మనవైపు చూసే మాటే మోగాని రాష్ట్రం మొత్తం గంజాయివైపు చూసే పరిస్థితి తీసుకొచ్చారు. దీనిని నిషేధించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### మూఢనమ్మకాలను నియంత్రించాలి

దేశవ్యాప్తంగా పటిష్టమైన మూఢనమ్మకాల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని సైన్స్ ప్రచార సంస్థలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తూనే ఉన్నా ప్రభుత్వాల నుండి ఆశించిన విధంగా సానుకూల స్పందన రాకపోవడం దురదృష్టకరం. ప్రపంచవ్యాప్తంగా సాంకేతికపరిజ్ఞానం పెరిగిన ఈరోజుల్లోనూ మూఢనమ్మకాలు కూడా అదేవిధంగా రోజురోజుకూ పెరుగుతున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న మూఢనమ్మకాలని నియంత్రణ చేయాలంటే పటిష్టమైన నియంత్రణ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలి.

-కె.రామస్వామి, నల్గొండ

### మందుల ధరలను తగ్గించాలి

కొవిడ్ తర్వాత నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకేలా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు దుర్భరమవుతున్నాయి. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన మొన్న ఏప్రిల్ ఒకటినుంచి మందుల ధరలు ఏకంగా 12.12 శాతం పెరగటం మరింత బాధాకరం.ఏకంగా 800 మందుల ధరలు పెరిగాయి. పెరిగిన పట్టికలో జ్వరం, ఇన్ఫెక్షన్లు, గుండె జబ్బులు, బిపి, చర్మవ్యాధులు, అనీమియా తదితర చికిత్సల్లో వినియోగించే మందులతోపాటు పెయిన్‌కిల్లర్లు, యాంటిబయాటిక్స్, యాంటీ ఇన్ఫెక్టివ్స్ కూడా ఉన్నాయి.విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ముడిపదార్థాలు ప్రధానంగా ఈ ధరల పెంపునకు కారణమని జాతీయ ఔషధ మండలి ప్రకటించింది. అయినా ధరల పెరుగుదలను నియంత్రించడం లేదా ప్రభుత్వమే భరించడం చేయాలి కానీ ప్రజలపై భారం మోపడం భావ్యంకాదు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### పాల కేంద్రాల్లో తనిఖీలు చేపట్టాలి

పాలను ఎక్కువకాలం నిలువ ఉంచేందుకు శవాలకు ఉపయోగించే ఫార్మాల్డిహైడ్‌ను అందులో వాడుతున్నట్టు ఇటీవలే ఆహార భద్రత అధికారులు గుర్తించడం యథేచ్ఛగా జరుగుతున్న పాల దందాకు నిదర్శనం.యాదాద్రి జిల్లా కొండమడుగులో అధికారుల తనిఖీల్లో బండారం బయటపడింది. ఇలాంటి కల్తీ ఘటనలు గతంలో వెలుగు చూశాయి. ఈ జిల్లాలోని పల్లెల నుంచి పట్నానికి అత్యధిక పాల సరఫరా జరుగుతుంది. ఇలా జరగడం ప్రజలఆరోగ్యం,ఆర్థికవ్యవస్థను దెబ్బతీస్తుంది. రాష్ట్రంలోని ప్రతి పాలసేకరణ, శుద్ధి కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలుచేపట్టి చర్యలు తీసుకోవాలి. వాటి అనుమతులు రద్దు చేసి భారీగా జరిమానా విధించాలి. నెలలో కనీసం రెండుసార్లు చేపట్టాలి. ఒక చోట నుంచి మరోచోటికి పాలు సరఫరా చేసే వాహనాలను దారుల్లో పోలీసులు, విజిలెన్స్ అధికారులు తనిఖీ నిర్వహించాలి.

-టి. గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### పదవులు పోయాక..

పదవుల్లో ఉండగా మూగనోము పాటించే నాయకులు, అధికారులు తమ పదవీకాలం ముగిసిన తరువాత తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వాలు చేసిన తప్పుల గురించి నోరు విప్పడం చాలా విచిత్రంగా ఉంటుంది. ప్రజలకు నిజాలు తెలియచేయాల్సిన బాధ్యత తమపై ఉందంటూ అందుకే తాము నేడు ఇలామీడియా ముందుకు వస్తున్నామంటూ చేస్తున్న వారి ప్రకటనలు వారి నిజాయితీకి దర్పణం పడుతున్నాయి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

# బిఆర్ఎస్ విస్తరణకు మహారాష్ట్రలో పునాదులు?

**తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్ర మీదుగా తనవిస్తరణ ప్రణాళికలను రచిస్తుంది. ఇప్పటికే మహారాష్ట్రలో నాందేడ్ లోహాలో భారీ బహిరంగ భలు నిర్వ హించి ఔరంగాబాద్ సోలాపూర్‌లలో కూడా బహిరంగ సభలు నిర్వహించడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతుంది. రైతు అజెండాతో దళితబంధు పథకంతో దళితుల మద్దతు పొంది మహారాష్ట్రలోని మొత్తం 36జిల్లాల్లో 15 నుండి 16 జిల్లాల్లో విస్తరించ వచ్చని కెసిఆర్ నమ్ముతున్నారు. అదే నిజమైతే స్థానిక సంస్థల ఎన్నికలలో తన బలాన్ని నిరూపించుకుని దేశ జనాభాలో రెండవ అతిపెద్ద రాష్ట్రమైన మహా రాష్ట్ర రాజకీయాలపై టిఆర్ఎస్ తనదైన ముద్రవేసుకునే అవకాశం కనబడుతుంది.**



డాక్టర్ తిరునహరి శేషు

రెండువేల ఇరవైనాలుగులో జరిగే లోక్‌సభ ఎన్నికలకు మరొక సంవత్సరం ఉండగానే దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికలకు సమాయత్తమవుతున్నట్టుగా కనిపిస్తుంది. గత లోక్‌సభ ఎన్నికలలో 303 లోక్‌సభ స్థానాలు గెలిచి వరుసగా రెండవసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి బలమైన రాజకీయశక్తిగా ఎదిగిన బిజెపిని ఓడించాలనే వ్యూహాలకు విపక్షాలు పదునుపెడుతున్నాయి. మిగతా విపక్షాలకు భిన్నంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు అబ్ కీ బార్‌కిసాన్ సర్కార్ నినాదంతో దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఎదుర్కోటానికి 22 సంవత్సరాల క్రితం రాష్ట్రసాధన కోసం ఏర్పాటు చేసిన తన పార్టీ పేరుని భారత రాష్ట్రసమితిగా మార్చి ముందుకు కదలబోతున్న నేపథ్యంలో పార్టీవిస్తరణకి మహారాష్ట్రను వేదికగా మలచబోతున్న ఛాయలు కనపడుతున్నాయి. బిఆర్ఎస్ విస్తరణకి బలపేతానికి కెసిఆర్ ఒకవైపు రైతు కార్మిక సంఘాలతో విషయ నిపుణులతో మేధావులతో చర్చలు జరుపుతూ మరొకవైపు వివిధ రాష్ట్రాల్లోని రాజకీయంగా బలమైన నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తూ ముందుకెళుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తన మొదటి రాష్ట్రశాఖను మరొక తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించింది.అలాగే ఒరిస్సా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ అతని అనుచరులు బిఆర్ఎస్‌లో చేరటంతో ఒడిశాలో కూడా బిఆర్ఎస్‌కి కొంత పట్టు దొరికినట్లుగానే కనబడుతుంది. కానీ తెలంగాణ తరువాత మహారాష్ట్రలో బలమైన పునాదులు నిర్మించుకునే దిశగా బిఆర్ఎస్ అడుగులు వేస్తుంది. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు అయిన తరువాత సమైక్యాంధ్రప్రదేశ్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే తెలంగాణ ప్రాంతంలో తన బలాన్ని నిరూపించుకుంది. ఆ ఎన్నికలు టిఆర్ఎస్ సంస్థాగతంగా బలపడటానికి ఉపయోగపడినాయి.కాబట్టి అదేతరహా రాజకీయ వ్యూహంతో మహారాష్ట్రలో జరగబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడం ద్వారా ఆ రాష్ట్రంలో బిఆర్ఎస్ విస్తరణకి తన బలాన్ని అంచనా వేసుకోవడానికి కెసిఆర్‌కి ఒక అవకాశం దొరుకుతుంది. కెసిఆర్ దేశ రాజకీయాలను ప్రభావితం చేయడానికి ప్రత్యామ్నాయ జాతీయ రాజకీయ శక్తిని ఏర్పాటు చేసే క్రమంలో దేశ రాజకీయాలలో నిలదొక్కుకోగలడా, అన్ని రాష్ట్రాలలో పోటీ చేస్తాడా లాంటి అనేక రకాలైన ప్రశ్నలు ఎదురైనాయి. కానీ కెసిఆర్ రాజకీయాలలో ఓనమాలు నేర్చుకుంటున్న వ్యక్తికాదు. రాజకీయ ఎత్తుగడలలో వ్యూహాలలో అందవేసిన చేయి కాబట్టే కాంగ్రెస్, బిజెపిల మధ్యపోటీ నెలకొన్న కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల నుండి తప్పుకొని అనుకూలత అవకాశాలు ఉన్న మహారాష్ట్ర నుండి బిఆర్ఎస్ విస్తరణకి నడుం బిగించినట్లుగా కనిపిస్తుంది. తెలంగాణతో సరిహద్దు గల ప్రాంతాలతోపాటు తెలుగువారు అధికంగా ఉన్న లాతూర్ నాందేడ్ యావత్ కాల చంద్రపూర్ సోలాపూర్ ఔరంగాబాద్ ఉస్మానాబాద్, బీడ్ నాసిక్ లాంటి ప్రాంతాలపై దృష్టిపెట్టి మరోకవైపు పెద్దఎత్తున రాజకీయ పలుకుబడి కలిగిన నేతలను చేర్చుకోవడం ద్వారా విస్తరణ అవకాశాలకు పదునుపెడుతున్నారు. ఇప్పటికే రైతు ఉద్యమనేత శరద్‌జోషి అభయ్ కైలాస్ రావు, దిలీప్‌గోరి, సయ్యద్ అబ్దుల్ ఖలీల్, మౌలానా శంకరన్న డొంగే, సంగీత బొంబల్ ఔరంగాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ ఫిరోజ్‌ఖాన్‌తోపాటు మరికొంతమంది ద్వితీయశ్రేణి




నాయకులు గ్రామపంచాయతీ ప్రెసిడెంట్‌లు టిఆర్ఎస్‌లో చేరటం ప్రతిరోజు మహారాష్ట్ర నుండి బిఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతుండడంతో బిఆర్ఎస్ రాజకీయంగా బలపడుతున్నట్లుగానే కనపడుతుంది. మహారాష్ట్రలో టిఆర్ఎస్ బలపడటానికి ఆప్ కీ బార్ కిసాన్ సర్కార్. రైతు అజెండా ఉపయోగపడుతుందని కెసిఆర్ గాఢంగా విశ్వసిస్తున్నారు. దీనిని బలపరిచే విధంగానే షెట్కార్ రైతు ఉద్యమ నాయకుడైన శరత్‌జోషి బిఆర్ఎస్ పార్టీలో చేరటం మహారాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు కెసిఆర్ పరిష్కారం చూపించగలుగుతారనే నమ్మకం రైతు సంఘాలకు, నాయకులకు, రైతులకు కలిగే విధంగా కెసిఆర్ ప్రతిపాదిస్తున్న అజెండా ఉండటం బిఆర్ఎస్‌కి సానుకూలమైన రాజకీయ వాతావరణాన్ని ఏర్పరుస్తుంది. మార్చి నెలలో వేలాది మంది రైతులు భారత్ కిసాన్ సంఘ, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్‌మార్క్సిస్టు ఆధ్వర్యంలో రైతు రుణాలు మాఫీ చేయాలని విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, ఉల్లికి కనీస మద్దతు ధర కల్పించాలని పంట నష్టపరిహారం చెల్లించాలని నాసిక్ నుండి ముంబై వరకు లాంగ్ మార్చి నిర్వహించారు. 2018లో కూడా మహారాష్ట్రలో రైతులు సమస్యల పరిష్కారం కోసం ఇదే విధమైన లాంగ్ మార్చి నిర్వహించారు. కాబట్టి మహారాష్ట్రలోరైతులు వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సమస్యలను కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ పరిష్కారం చూపించగలుగుతుందనే నమ్మకం కల్పించడం ద్వారా మహారాష్ట్రలో విస్తరించడానికి బిఆర్ఎస్ బలమైన ప్రయత్నాలు చేస్తుంది. రైతుబంధు రైతులకు ఉచిత విద్యుత్ రైతు బీమా పథకాలతో రైతులను ఆకర్షించాలనేది కెసిఆర్ ఎత్తుగడగా కనిపిస్తుంది. మహారాష్ట్రలో సహకార చక్కెర ఫ్యాక్టరీలు ఇచ్చిన మద్దతులో మరాఠా యోధుడు శరత్‌పవార్ మహారాష్ట్ర రాజకీయాలను శాసించేవిధంగా ఎదిగిన క్రమంలోనే రైతు అజెండాతో మహారాష్ట్ర రాజకీయ చిత్రపటంపై బలమైన పునాదులను నిర్మించుకోవాలనేది కెసిఆర్ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. మహారాష్ట్రలో బిఆర్ఎస్ విస్తరించడానికి బలపడటానికి ఉన్న రాజకీయ పరిణామాలు రాజకీయ అస్థిరత రాజకీయ కూటములు కలిసివస్తాయని కెసిఆర్ భావిస్తున్నారు. 1995 తర్వాత మహారాష్ట్రలో ఏ పార్టీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే 144 శాసనసభ స్థానాలలో గెలవలేకపోతుంది. బిజెపి, శివసేన సంకీర్ణ ప్రభుత్వం లేదా కాంగ్రెస్, ఎన్‌సిపిల సంకీర్ణ ప్రభుత్వాలే మహారాష్ట్రలో ఏర్పాటు అవుతున్నాయి. 2019లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కూడా ఏ పార్టీకి మెజార్టీ రానిపక్షంలో ఇప్పటికే ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటుతో మహా ఆగాడి కూటమి ప్రభుత్వం కూలిపోయి మూడవ ప్రభుత్వం ఏర్పాటైన రాజకీయ అస్థిర పరిస్థితులలో భవిష్యత్తులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో మూడో కూటమి ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిఆర్ఎస్ ఎంఐఎం మహారాష్ట్ర నవనిర్మాణ సేన సమాజ్ వాది పార్టీ ప్రకాశం అంబేద్కర్‌పార్టీ వామపక్షాలు మూడవ కూటమిగా ఏర్పడి మహారాష్ట్ర రాజకీయాలపై తమ బలాన్ని చూపెట్టే అవకాశాలు లేకపోలేదు. కెసిఆర్‌కి ఉద్ధవ్ ఠాక్రే శరత్‌పవర్‌లతో ఉన్న సాన్నిహిత్యంతో మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను బిజెపి ఒంటరి చేసే అవకాశం కూడా ఉందనేది రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆమ్ ఆద్మీపార్టీ తన రాజకీయ ప్రస్థానాన్ని ఢిల్లీనుండి ప్రారంభించి పంజాబ్ మీదుగా గోవా, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్‌లకి విస్తరించి జాతీయపార్టీగా గుర్తింపు పొందిన విధంగానే బిఆర్ఎస్ కూడా తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్ర మీదుగా తనవిస్తరణ ప్రణాళికలను రచిస్తుంది. ఇప్పటికే మహారాష్ట్రలో నాందేడ్ లోహాలో భారీ బహిరంగ భలు నిర్వహించి ఔరంగాబాద్ సోలాపూర్‌లలో కూడా బహిరంగ సభలు నిర్వహించడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతుంది. రైతు అజెండాతో దళితబంధు పథకంతో దళితుల మద్దతు పొంది మహారాష్ట్రలోని మొత్తం 36 జిల్లాల్లో 15 నుండి 16 జిల్లాల్లో విస్తరించ వచ్చని కెసిఆర్ నమ్ముతున్నారు. అదే నిజమైతే స్థానిక సంస్థల ఎన్నికలలో తన బలాన్ని నిరూపించుకుని దేశ జనాభాలో రెండవ అతిపెద్ద రాష్ట్రమైన మహా రాష్ట్ర రాజకీయాలపై టిఆర్ఎస్ తనదైన ముద్రవేసుకునే అవకాశం కనబడుతుంది. ●

# తెలంగాణ విద్యుత్ దేశానికి రోల్ మోడల్!

మోటె చిరంజీవి

తెలంగాణ ఒక రాష్ట్రంగా ఏర్పడితే అంధకారం అవుతుందని, తెలంగాణవస్తే విద్యుత్ ఎక్కడి నుండి వస్తుందన్న ప్రశ్నలు. విద్యుత్ వ్యవస్థలు కుప్పకూలుతాయనిజోస్యాలు. కాని ఇవేవీ నిజం కాదని ఏడేళ్లలో తెలంగాణ రాష్ట్రం నిరూపించింది. ఏడేళ్లలో అనేక ఇబ్బందులు ఎదురైనా, అవన్నీ ఎదుర్కొని ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ విద్యుత్ రంగం అద్భుత ప్రగతిని సాధించింది.తెలంగాణ ఏర్పడితే చీకటే అన్న వారి జోస్యం తప్పని నిరూపిస్తూ తెలంగాణ అంతటా విద్యుత్ వెలుగులు నింపుతోంది విద్యుత్ శాఖ. 2014 నాటి పరిస్థితులు ఓసారి అవలోకనం చేసుకుంటే విద్యుత్ కొరత ప్రధాన సమస్య. ఈ కోతలతో రైతులు, పరిశ్రమలు, గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గల్లీ నుండి అసెంబ్లీ వరకు విద్యుత్ కోతలపై చర్చలు, రోడ్లపై ధర్నాలు, పొలాలు ఎండిపోయి, బోర్లలో నీరు ఇంకిపోయి రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యంగా ఉండేవి. రాష్ట్రం ఏర్పడే నాటికి పీక్ డిమాండ్‌కి 2,700 మెగావాట్లు విద్యుత్ లోటు ఉండేది. రోజుకు నాలుగు నుంచి 8 గంటల వరకు గృహ అవసరాలతోపాటు, ఇతర వినియోగదారులకు కోతలు తప్పనిసరి. పరిశ్రమలకు వారంలో రెండు రోజులు పవర్ హాలిడే ప్రకటించే పరిస్థితులు ఉండేవి. వ్యవసాయ రంగానికి నాలుగు నుంచి ఆరు గంటల విద్యుత్ అందించడం కష్టంగా ఉండేది. అదీనాణ్యమైన విద్యుత్ అందించలేని పరిస్థితి. మోటార్లు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం వంటి సంఘటనలు తరచూ జరుగుతుండేవి. పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యల వార్తలు ప్రతీరోజు పత్రికల్లో ప్రధానంగా కనిపించే పరిస్థితులు ఉండేవి. రాత్రిపూట విద్యుత్ ఇవ్వడంవల్ల రైతులు కరెంట్ షాక్ తగిలి చనిపోవడం, పాము కాటుకు గురై రైతులు చనిపోయిన సంఘటనలు కోకొల్లలు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి తీవ్ర విద్యుత్ సంక్షోభం ఉంది. నిత్యం కరెంట్ కోతలు, పవర్‌హాలిడేలు విధించేవారు.హైదరాబాద్ నగరంలో రోజురెండు నుంచి నాలుగు గంటలు, పట్టణాల్లో ఆరు గంటలు, గ్రామాల్లో 12 గంటలు విద్యుత్ కోతలు అమలు అయ్యేవి. పరిశ్రమలకు వారానికి రెండు రోజులు పవర్‌హాలిడేలు ఉండేవి. కావలసినంత కరెంటు లేకపోవడంతో పరిశ్రమలు పెద్దఎత్తున మూతపడ్డాయి. వ్యవసాయానికి రెండు,మూడు గంటలు కరెంటు కూడా అందకపోవడంతో పంటలు ఎండిపోయేవి. భూగర్భంలో నీళ్లు ఉన్నా తోడుకునేందుకు కరెంటు లేక చేతికి వచ్చిన పంట కళ్లెదుటే నాశనం అయ్యేది. లోవోల్టేజి సమస్యల వల్ల నిత్యం మోటార్లు కాలిపోయేవి. నష్టపోయిన రైతులు ఆత్మహత్యలుచేసుకునేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో కూడా ఈ దుస్థితి కొనసాగింది. విభజనచట్టంలో ఇవ్వాల్సిన కరెంటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వలేదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి అనేక సవాళ్లను ముఖ్యమంత్రి మొదటగా స్వీకరించారు.లోటువిద్యుత్ కలిగిన రాష్ట్రాన్ని, మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చాలని ప్రణాళికలు వేశారు. ముందుగా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచారు. సరఫరాలో పంపిణీలో కలుగుతున్న నష్టాలను బాగా తగ్గించుకోగలిగారు. తెలంగాణలో పరిశ్రమలకు, వ్యవసాయానికి విద్యుత్ అవసరం కాబట్టి ఎంత ఖర్చు అయినా వెనుకాడకుండా ఎక్కడ కరెంటు అందుబాటులో ఉంటే అక్కడ నుంచి తీసుకున్నారు. ఉత్తరాది నుంచి కరెంటు పొందడానికి వీలుగా ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకొని పిసిసిఎల్ ద్వారా కొత్త లైన్ నిర్మాణం చేయించారు. కొత్తవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రూపకల్పనచేశారు.ప్రధానసమస్య విద్యుత్ కనుకప్రభుత్వం వ్యవసాయానికి 2018 జనవరి 1 నుంచి రైతులకు 24 గంటల కరెంటు ఉచితంగా అందిస్తున్నది. రాష్ట్రంలోని మొత్తం 24.16 లక్షల వ్యవసాయపంపుసెట్లకు 24 గంటలతోపాటు నిరంతరాయంగా నాణ్యమైన,ఉచిత విద్యుత్ సరఫరాచేస్తున్న ఏకైకరాష్ట్రంగా తెలంగాణరాష్ట్రం కొత్తచరిత్ర లిఖించింది. తీవ్రమైన విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న 16 రాష్ట్రాల్లో సగానికిపైగా బిజెపి పాలిత రాష్ట్రాలే.తెలంగాణలో అప్పుడప్పుడు ట్రిప్పింగ్ ట్రాన్స్మిషన్‌తో చిన్నపాటి అంతరాయాలు మినహా పెద్దగా కరెంటు సమస్యలేదు. సరైన ప్రణాళిక బొగ్గు వనరులు సమర్థవంతమైన నిర్వహణ కారణంగామాత్రమే తెలంగాణ తన గరిష్ట డిమాండ్‌ను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేరుకుంటుంది.తెలంగాణ విషయానికొస్తే రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి 2014లో 7,778 మెగావాట్ల నుంచి2022లో 17,228 మెగావాట్లకు పెరిగింది. సోలార్‌పవర్‌ను 74వాట్ల నుంచి4,512 మెగవాట్లకు పెంచింది ప్రభుత్వం. ఎండాకాలం రావడంతోకొన్ని రోజులుగా విద్యుత్ వినియోగం పెరిగింది. అయినా ఎటువంటిలోటు లేకుండా 204.566 మిలియన్ యూనిట్లు గరిష్ట డిమాండ్‌ను తీర్చింది. ●

# ఎవరు విజేతలు, ఎవరు పరాజితులు?

ముచ్చుకోట సురేష్‌బాబు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ అనేది భారతదేశంలోని ఒక ప్రొఫెషనల్ 20.20 క్రికెట్ లీగ్. ఇది 2008లో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియాచే స్థాపించబడింది. ఇది ప్రపంచంలోని అత్యంత ప్రజాదరణ పొందిన లాభదాయకమైన క్రికెట్ లీగ్‌లలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఈ లీగ్‌లో భారత దేశంలోని ఎనిమిది వేర్వేరు నగరాలకు ప్రాతినిధ్యం వహించే ఎనిమిది జట్లుఉన్నాయి. టోర్నమెంట్ ప్రతి సంవత్సరం మార్చి నుంచి మేవరకు జరుగుతుంది. ఐపిఎల్ ఉద్దేశ్యం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ క్రికెటర్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి వేదికను అందించడం. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ క్రీడను ప్రోత్సహించడం ఈ లీగ్ ముఖ్యఉద్దేశం. ఈ లీగ్ తన ఆటగాళ్లను వేలం ద్వారా ఎంపిక చేస్తుంది. దీనిని ఆటగాళ్ల విక్రయం అని పిలవాలి. ఆటగాళ్లు డబ్బు కోసం ఆడతారు. జట్టు యజమానులు కూడా సంపాదనే లక్ష్యంగా చేసుకుంటారు. నల్లధనం కలిగి ఉన్నారనే ఆరోపణలపై ఐపిఎల్‌కు చెందిన పలువురు యజమానులు, ఆటగాళ్లు అరెస్టయ్యారు. ఈ లీగ్ భారతదేశంలో ప్రతి సంవత్సరం మార్చి నుంచి జూన్ నెలవరకు జరుగుతుంది. ముఖ్యంగా రాజస్థాన్‌లో మండుతున్న ఎండల వేడి కారణంగా క్రీడాకారులు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. సూర్యుడు ఆటగాళ్లకు సాధారణం కంటే ఎక్కువ చెమట పట్టేలా చేస్తుంది. సాయంత్రం మొదలైన వేడి ఎక్కువగా ఉంటుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ఆడాల్సి వస్తుంది. దేశానికి వెన్నెముక విద్యార్థులు, విద్యార్థుల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న తరుణంలో మ్యాచులు జరుగుతుంటాయి. విద్యార్థులు ఏకాగ్రతకు భంగం కలిగించి వీరిని దృష్టి మరల్చడానికి కారణమవుతున్నాయి. ఐపిఎల్ జరిగినప్పుడు తరచుగా అంతర్జాతీయ పర్యటనలు జరుగుతాయి. కాబట్టి అన్ని దేశాల నుండి ప్రజలు పాల్గొనగలరని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఈ షెడ్యూల్ చేయడం లేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రస్తుతం పదిహేను సీజన్లలను పూర్తి చేసుకుంది. ఈ పదిహేను ఏళ్లలో లీగ్ ఫార్మాట్, స్క్వాడ్‌లతోపాటు జట్లు అనుసరించిన వ్యూహాలలో చాలా మార్పులు వచ్చాయి. కొంత మంది ఆటగాళ్ళ, అధికారులు ఫిక్సింగ్ కుంభకోణాలకు పాల్పడిన కారణాల వల్ల ఐపిఎల్ కూడా చాలా దృష్టిని ఆకర్షించింది. అయితే ఈ వివాదాలన్నీ లీగ్‌వృద్ధికి దోహదపడ్డాయి. నిరంతర విమర్శలు ఉన్నప్పటికీ ఇది గరిష్ట సంఖ్యలో వీక్షకులను సంపాదించుకోగలిగింది. 2008లో బిసిసిఐ ప్రారంభించిన క్రికెట్‌లో అత్యధికంగా వీక్షించిన లీగ్ నిస్సందేహంగా క్రికెట్ అభిమానులతో భారీ విజయాన్ని సాధించింది. అయితే అది విజయవంతమైందా? డబ్బు సంపాదించడం ద్వారా లేదా పెరిగిన వీక్షకులను సంపాదించడం ద్వారా జనాదరణను క్యాష్ చేసుకోవడమే విజయం అని భావిస్తారు. కేవలం కొంతమంది పెట్టుబడిదారులు కొద్దికాలంలోనే కోట్లు గడించారు.వ్యాపారస్తులు పోరింగ్ పార్ట్నర్ పేరుతో శీతల పానీయాలు, జంక్‌ఫుడ్, విక్రయాలు జోరందుకున్నాయి. భారతదేశంలో స్పోర్ట్స్ బెట్టింగ్ అనేది గుర్రపు పందెం మీద బెట్టింగ్ చేయడం మినహా చాలా వరకు చట్టవిరుద్ధం. ఇతర అన్ని క్రీడలు బెట్టింగ్ అనేది రాష్ట్రాల చట్టాలపై ఆధారపడి ఉంటుంది. భారతదేశం క్రికెట్‌తో మరే ఇతర దేశంతో పోల్చలేని ప్రేమను కలిగిఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌పై బెట్టింగ్ అన్నింటినీ మించిపోయింది. ఫలితం అనిశ్చితి క్రీడ ఆకర్షణలో ముఖ్యమైన భాగం.ఫలితంగా ముందుగా నిర్ణయించబడితే, క్రీడల సమగ్రత పోతుంది. దానితో ఎక్కువ భాగం అర్థం అభిమానులను ఆకర్షిస్తుంది. కాబట్టి మ్యాచ్ ఫిక్సింగ్ అనేది క్రికెట్ ఆటకు పెద్ద ముప్పుగా తయారైంది. ఆన్‌లైన్‌జూదం ఆగమనం ఆర్థికలాభం కోసం మ్యాచ్ ఫిక్సింగ్ ప్రమాదాన్ని పెంచింది. ప్రపంచ జూదం పరిశ్రమ భారీస్థాయి వ్యవస్థీకృత నేరాలకు ఆకర్షణీయంగా ఉంది. పందెం రకాల పరిధి పెరిగింది. లోపల తప్పుడు సమాచారం. అటువంటి జూదం, ఫిక్సింగ్ కారణంగా అవినీతి పెరిగింది. ఇది వృత్తిపరమైన క్రీడ.భవిష్యత్తుకు ప్రాథమిక ముప్పు.స్పోర్ట్స్ బెట్టింగ్ చట్టం అనేది గందరగోళంగా సంక్లిష్టమైన అంశం ఎందుకంటే ప్రతి దేశానికి స్పోర్ట్స్ బెట్టింగ్‌కు సంబంధించి దాని సొంత చట్టాలున్నాయి.ఈచట్టంలో ఎక్కువభాగం ఖచ్చితంగా ఏది చట్టబద్ధమైనది, ఏది కాదో స్పష్టంచేయడంలో విఫలమైంది. గుర్రపు పందాలపై బెట్టింగ్‌లు మినహా భారతదేశంలో క్రీడలు బెట్టింగ్‌లు ప్రధానంగా చట్టవిరుద్ధం. అన్ని ఇతర క్రీడలు వ్యక్తిగత రాష్ట్రాల చట్టాలు లేదా భారతదేశ సాధారణ చట్టాలపై ఆధారపడి ఉంటాయి. భారతదేశంలో ఎక్కువభాగం పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్. 1867 టెక్నాలజీ యాక్ట్ 2000కిలోబడి ఉంది.ఆ చట్టాల ప్రకారం స్పోర్ట్స్ బెట్టింగ్ అనుమతించబడదు. కానీ ఒక్కో రాష్ట్రానికి వారి సొంత చట్టాలను రూపొందించుకునే హక్కు ఉంటుంది. పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్ ప్రకారం భారతదేశంలో అన్ని రకాల జూదాలు చట్టవిరుద్ధం. భారతీయవ్యవస్థలో ఆన్‌లైన్ జూదాన్ని నిషేధించే నిర్దిష్ట చట్టం ఏదీలేదు. బెట్టింగ్ కంపెనీలు భారతీయులను ప్రతి దానిపై పందెం వేయడానికి ఈ లొసుగులను ఉపయోగించుకుంటున్నాయి. వివిధ రాష్ట్రాల్లో మార్గదర్శకాలు, నియమాలు చాలా కఠినంగా ఉన్నందున భారతదేశంలో బెట్టింగ్ సంక్లిష్టంగా ఉంటుంది. 1867 పబ్లిక్ గ్యాంబ్లింగ్ చట్టం ప్రకారం దేశంలో బెట్టింగ్ లేదా జూద గృహాన్ని నిర్వహించడం చట్టబద్ధంగా పరిగణించబడదు. బెట్టింగ్ చట్టబద్ధత ఉపఖండం అంతటా ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి భిన్నంగా ఉంటుంది. అయినప్పటికీ అవకాశం లేదా అదృష్టం ఆధారిత జూదం నైపుణ్యం ఆధారిత జూదం మధ్య వ్యత్యాసం స్పష్టంగా ఉంది.భారతదేశంలో కొన్ని లాటరీ సందర్భాలు చట్టబద్ధంగా అనుమతించబడతాయి. ప్రతి బెట్టర్ భారీ మొత్తంలో డబ్బు గెలవాలనే ఆశతో పందెం వేస్తాడు. కానీ అదృష్టం ఎల్లప్పుడూ అనుకూలంగా ఉండవలసిన అవసరం లేదు. కొన్నిసార్లు విజయం సాధిస్తారు. చాలాసార్లు వైఫల్యాన్ని ఎదుర్కొంటారు. ఈవాస్తవాన్ని గుర్తించక, ఎలాంటి ప్రణాళిక లేకుండా బెట్టింగ్‌లు కొనసాగిస్తున్నారు. తత్ఫలితంగా వారు బెట్టింగ్‌లను ఓడిపోతూనే ఉంటారు. అందువల్ల భారీ అప్పులు చేసి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. దేశంలో స్పోర్ట్స్ బెట్టింగ్‌లను నిషేధించడానికి ఇది ప్రధాన కారణం.చాలా మందివ్యక్తులు సులభమైన డబ్బును విశ్వసిస్తారు. బెట్టింగ్ అనేది వ్యక్తులు మంచి లాభాలను ఆర్జించగల సత్వరమార్గం. అయితే ఈ విధానం యువతకు రాబోయే తరానికి మంచిదికాదు. ఐపిఎల్ మ్యాచ్‌లో జాతీయత అనేది కనిపించదు. ఒక జట్టులో వివిధ దేశాల నుంచి ఆటగాళ్లను కొనుగోలు చేస్తారు. అన్ని అనర్థాలకు మూలం ఐపిఎల్‌ను ప్రభుత్వం ఎందుకు నిషేధించిందో అర్థంకాదు. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## సింహాచలం చందనోత్సవం ఏర్పాట్లలో ప్రభుత్వం ఘోరంగా విఫలం

**మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

యథా రాజా....తథా ప్రజా. ముఖ్యమంత్రి ఎలానో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కూడా అలాగే తయారయ్యారు. ఏడాదికి ఒక్కరోజు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రశాంత వాతావరణంలో జరగాల్సిన సింహాచలం అప్పన్న నిజరూప దర్శనం చందనోత్సవం సందర్భంగా ఏర్పాట్ల చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని టీడీపీ మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆక్షేపించారు. అడగడుగునా అధికారులు వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపించింది. ఘాట్ రోడ్డుపై వందలాది మిగతా7లో

## మేము నిర్మించిన వాటికి రంగులు వేసుకోవడమేనా మీ అభివృద్ధి

**-టీడీపీ యువనేత నారా లోకేష్ పిలుపు మేరకు సెల్ఫీ ఛాలెంజ్**

**-స్పందించిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మేము నిర్మించిన వాటికి రంగలు వేసుకోవడమేనా మీ అభివృద్ధి తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ పిలుపు మేరకు సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాస్ రావు వైసీపీ నాలుగేళ్ల పాలనలో ఒక్క రేకుల షెడ్డు అయినా నిర్మించారా అని సెల్ఫీ ఛాలెంజ్ విసిరితే నాడు నేడులో భాగంగా మధురానగర్ జివిఎంసీ ఉన్నత పాఠశాల అభివృద్ధి చేసినట్టు ఉత్తర నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మిగతా7లో

# అప్పన్న నిజరూప దర్శనానికి పోటెత్తిన భక్తులు

7లో




















- ▸▸ చందనోత్సవం ఏర్పాట్లు అస్తవ్యస్తం గందరగోళం
- ▸▸ అంతరాలయం దర్శనాలతో సామాన్య భక్తులకు ఇబ్బందులు
- ▸▸ 10 గంటల తరువాత నిలిపివేత
- ▸▸ ఘట్‌రోడ్డు వరకు బారులు తీరిన భక్తులు, అస్తవ్యస్తంగా ట్రాఫిక్
- ▸▸ ఆచారాన్ని మంటగలిపేశారన్న శారదాపీఠాధిపతి స్వామి
- ▸▸ శాశ్వత ఈఓ లేక ఇష్టరాజ్యం

## చిరుధాన్యాల సాగుకు మరింత ప్రోత్సాహం

**1.66 లక్ష హెక్టార్లలో సాగుకు చర్యలు : ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో చిరుధాన్యాల సాగుకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందిస్తోందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. ఈ ఏడాది 1.66 లక్షల హెక్టార్లలో చిరుధాన్యాల పంటలను విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. చిరుధాన్యాల సాగును ప్రోత్సాహించడం ద్వారా ప్రభుత్వం 4.11 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేస్తుందని అన్నారు. ఈ పంటలను పౌరసరఫరాల సంస్థ ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించిందని అందకు ప్రభుత్వం కనీస మద్దతు ధర నిర్ధారించిందని అన్నారు.

**నిషేదిత జాబితా నుంచి 33వేల ఎకరాల భూములను విముక్తి**

నిషేదిత జాబితా నుంచి 33వేల ఎకరాల భూములను విముక్తి లభించిందని గత ప్రభుత్వం నిషేదిత జాబితాలో చేర్చిన 33 వేల ఎకరాల షరతులు గల పట్టా భూములను నిషేదిత జాబితా నుంచి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ తొలగించిందని విజయసాయిరెడ్డి తెలిపారు. బ్రిటీష్ కాలంలో రిజిస్ట్రేషన్లు జరిగిన భూములను 2016లో గత ప్రభుత్వం 22ఏ కేటగిరికి మార్పు చేసిందని ఫలితంగా కొనుగోలు అమ్మకాలు నిలిచిపోయాయని అన్నారు. అసైన్డ్ మిగతా7లో

## రాష్ట్ర ప్రజలకు సింహాద్రినాథుని ఆశీస్సులు ఉండాలి

**రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ ఆకాంక్ష**

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలకు సింహాద్రినాధుని ఆశీస్సులు ఎల్లవేళాలా ఉండాలని ఆ స్వామిని కోరుకున్నానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ చెప్పారు. ఆదివారం జరిగిన సింహాచల చందనోత్సవంలో మంత్రి అమర్నాధ్ పాల్గొని సింహాచలేసుని నిజరూప దర్శనం చేసుకున్నారు. దేవస్థానం అధికారులు మంత్రి అమర్నాధ్‌కు స్వాగతం పలికారు. దర్శనానంతరం బయటికి వచ్చిన ఆయన చందనోత్సవానికి తరలివస్తున్న భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ కోవిడ్ కాలంలో చందన యాత్రలను నిర్వహించుకోలేకపోయామని చెప్పారు. ఈ ఏడాది మెరుగైన పరిస్థితులు ఉండడంతో అప్పన్న స్వామిని దర్శించుకునేందుకు ఉత్తరాంధ్రతో పాటు రెండు తెలుగు రాష్ట్రాలు, ఒడిశా నుంచి లక్షలాదిమంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున మెరుగైన సౌకర్యాలు కల్పించవలసిందిగా అధికారులను ఆదేశించామని చెప్పారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఇప్పటికే అనేక సందర్భాల్లో చెప్పామని మిగతా7లో

## 2 లక్షలు మంది పైగా భక్తులు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు

**-ఎలాంటి అసౌకర్యం కలుగకుండా భక్తులకు ఏర్పాట్లు-రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ**



విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ఆదివారం చందనోత్సవం సందర్భంగా వరహా లక్ష్మీనరసింహా స్వామి వారి నిజరూప దర్శనం 2లక్షలకు పైగా భక్తులు దర్శించుకున్నట్టు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. ఆదివారం సింహాచలం దేవాలయ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంతృప్తి కరమైన స్వామి వారి నిజరూప దర్శనం చేసుకున్నారన్నారు. చందనోత్సవాలపై నెల రోజుల మందు నుండే భక్తులు రాకను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ నగర పోలీసు కమిషనర్, దేవదాయ శాఖ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్ తదితరు అధికారులుతో చర్చించినట్లు పేర్కొన్నారు. ఎవరెవరు ఏ ఏ విధులు నిర్వహించాలో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎండలు తీవ్రతను దృష్టిలో పెట్టుకొని విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ పోలీసు దేవాదాయ శాఖలు మంచి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు మిగతా7లో

## సింహాచలం శ్రీ వరహాలక్ష్మీ నరసింహాస్వామి దివ్యరూపాన్ని దర్శించుకున్న వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త


సింహాచలం పుణ్యక్షేత్రంలో చందనోత్సవం సందర్భంగా ప్రోటోకాల్ సమయంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ దంపతులు శ్రీ వరహాలక్ష్మీ నరసింహాస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్వామివారి నిజరూప దర్శనం చేసుకోవడం మహా పుణ్యఫలంగా భావిస్తూ స్వామి వారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా తగుచర్యలు తీసుకున్న సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ట్రస్ట్ బోర్డు మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం వరహానరసింహా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన వై.వి.సుబ్బారెడ్డి దంపతులు

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

శ్రీవరాహాలక్ష్మీ నరసింహస్వామి వారి నిజరూప దర్శనం, చందనోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయానికి విచ్చేసిన టీటీడీ చైర్మన్, మూడు జిల్లాల ఇంచార్జి వై.వి.సుబ్బారెడ్డి దంపతులు శ్రీ వరహా నరసింహా స్వామి చందనోత్సవం సందర్భంగా పట్టువస్త్రాలు, పండ్లు, పూలు హిందు సాంప్రదాయ పద్ధతిలో శ్రీస్వామి వారికి సమర్పించారు.

# అప్పన్న చందనోత్సవంలో ముత్తంశెట్టి కుటుంబం



విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

విశాఖ సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి చందనోత్సవంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా సింహాద్రి అప్పన్నను దర్శించుకొని భక్తి శ్రద్ధలతో పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగింది.

# 105వ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన బ్రాండెక్స్ ఇండియా అపెరల్ సిటీ

## -బ్రాండిక్స్ రెడ్‌క్రాస్ సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

## -16మంది స్వచ్ఛందంగా రక్తదానం

## -440మందికిపైగా కంటి పరీక్షలు నిర్వహణ

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



బ్రాండెక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 470 మంది హాజరు కాగా 446మందికి కంటిచూపు పరీక్షించారు. ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో 16 మందిరంలో 16మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 295కి ఉచిత అద్దాలను అందించి మిగతా 112 మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 42 మందికి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు



సూచించారు. మిగిలిన వారికి 106వ శిబిరానికి టోకెన్లు ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం శంకర్‌ఫౌండేషన్ విశాఖపట్నం వారితో కలిసి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్క్ సర్ దొరస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా బ్రాండెక్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమంలో బ్రాండెక్స్ కంట్రీ హెడ్ నీలోకసెరో, డిప్యూటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సర్వనన్, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నమాచార్య సంకీర్తనల పోటీల పత్రికను ఆవిష్కరించిన చిన్నజీయర్ స్వామి

జగదాంబ,ఏప్రిల్ 23,ప్రభాతవార్త



శృతిలయ ఆధ్యాత్మిక సాంస్కృతిక సేవాసంస్థ ఆధ్వర్యంలో అన్నమాచార్యుల వారి జయంతి సందర్భంగా మే 7వ తేదీన ఉదయం 9.30 గంటలకు నిర్వహించనున్న అన్నమాచార్య సంకీర్తన పోటీల ఆహ్వాన పత్రికను శ్రీశ్రీశ్రీ త్రిదండిశ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్‌స్వామి ఆదివారం ఉదయం ఎంవీపీ కాలనీ సెక్టార్ 6లో గల నూతన భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంకీర్తన పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించి మంగళాశాసనాలు కృప చేశారు. ఈ కార్యక్రమంలో శృతిలయ అధ్యక్షులు వి.ప్రభాకర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, కొణతాలరాజు, సిహెచ్.వి సత్యనారాయణ, ఎమ్మెస్ మాధవ్, పండరీకుమార్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిష్ణుసహస్రనామంతో విశ్వశాంతి కలుగుతుంది



జగదాంబ, ఏప్రిల్ 23,ప్రభాతవార్త

విశాఖ పన్‌టౌన్ ఫుడ్‌యార్డ్ స్ట్రీట్‌లో గల శ్రీవాసవి కళ్యాణ మండపంలో శ్రీవిష్ణుసహస్రనామ సంకీర్తన సత్సంగం 25వ వార్షికోత్సవం మంగళధ్వని వేద మంత్రాలతో సాంప్రదాయ రీతిలో ఘనంగా జరిగింది. కార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ ఆకొండి సూర్యనారాయణశాస్త్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముందుగా శ్రీవిష్ణుసహస్రనామ సంకీర్తన సత్సంగం (నవెల్ డాక్‌యార్డ్) సభ్యులచే శ్రీవిష్ణుసహస్రనామ పారాయణం జరిగింది. అనంతరం నిర్వహించిన ఆధ్యాత్మిక సభకు ముఖ్యఅతిథిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ హాజరయ్యారు.అనంతరం సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తు విష్ణుసహస్రనామంతో విశ్వశాంతి కలుగుతుందన్నారు. శ్రీవిష్ణుసహస్రనామం పారాయణం చేయడం వల్ల సమస్త కర్మలు తొలగి దైవానుగ్రహం మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రతిరోజు నిర్విరామంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణం చేస్తున్న సంకీర్తన సత్సంగ సభ్యులను ప్రశంసించారు. శ్రీవిష్ణుసహస్రనామ సంకీర్తన సత్సంగం వ్యవస్థాపకులు ఆధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ ఆకొండిసూర్యనారాయణశాస్త్రిని సత్కరించారు కలిసి ఘనంగా సన్మానించి గురుపూజను ఆచరించారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌శ్రీనివాసనారాయణ సేవక సహకరించగా ఎం.సతీష్, ఎం.వెంకటరావు, రమేష్‌బాబు, కలగా మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గోవిందనామస్మరణతో ప్రాంగణం మారుమోగింది.

# నటుడు అల్లు రమేష్ మరణం కళాకారులకు తీరని లోటు

## 'అల్లు' సంతాప సభలో వక్తల నివాళి

జగదాంబ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



రంగస్థల, టివి, సినీ నటుడు అల్లురమేష్ మరణించడం దురదృష్టకరమని మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ విచారం వ్యక్తం చేశారు. బాలవ్యక్షిని రేలంపుట్ సింధూర ఫంక్షన్‌హాల్‌లో ఎపి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, రంగసాయి నాటకసంఘం సంయుక్తంగా ఏర్పాటుచేసిన అల్లురమేష్ సంతాప సభలో దాడి సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు.నాటక దర్శకుడువలసాని కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అల్లురమేష్‌తో వారికున్న జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళారంగ ప్రముఖులు వై.అప్పారావు, బాదంగీర్‌సాయి, యాక్‌కుమార్,ఎ.ఎంప్రసాద్, ఎ.డి.వశేశ్వరరావు, ఇ.నాంచారయ్య, ఎ.సురేష్, సూర్యకళ, చెన్నా తిరుమలరావు, బి.సర్వ, రవితేజ, వరాహం మారుతీప్రసాద్, బ్రహ్మజీ, పూర్ణేశ్, బి.జగదీశ్వరరావు, కళ్యాణ్, జమ్మా చిన్నబాబు తదితరులు పాల్గొని అల్లురమేష్ చేసిన సేవలను కొనియాడారు.

# పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు, ఏప్రిల్ 23,ప్రభాతవార్త



పాడేరు ఎమ్మెల్యే, పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయకమిటీ చైర్‌పర్సన్ కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని ఆదివారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి గర్భగుడిలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేశారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వెంట ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర,ప్రధానకార్యదర్శి నవర కొండబాబు,మాజీ ఎంపిపి వర్తన ముత్యాలమ్మ,ఉప్పల వెంకటరావు, గిడ్డి విజయలక్ష్మి,శివాజీ శ్రీనివాస్‌కుమార్, రాజుబాబు, కొట్టగుళ్లి రామారావు ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ హోమియో వైద్యులు నూతన కార్యవర్గం



విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ విశాఖ జిల్లా శాఖ హోమియో వైద్యులు ఆదివారం సిరిపురం నందలి ఒక హోటల్ బిల్డింగ్‌లో బాయి హాలు నందు సర్వసభ్య సమావేశంలో ఆంధ్రరాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పిబికె సతీష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పి.చంద్రశేఖర్ రావుల సమక్షంలో వైద్యులకు 2023-25 సంవత్సరాలకు గాను ఎన్నికలు నిర్వహించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడుగా డాక్టర్ పి రాఘవేంద్రరావు, కార్యదర్శిగా డాక్టర్ రాజా శ్రీకాంత్, ఉపాధ్యక్షులు డాక్టర్ యమ్ శివకాంతి, నిరంతరం వైద్య విద్యల కన్వీనర్‌గా డా.వి హేమలత కోశాధికారిగా డాక్టర్ యస్ సుధాకర్, సంయుక్త కార్యదర్శులుగా డా. ఆర్ నర్మదా మానస, డా.వి లక్ష్మీపతిరాజు, డా.సిహెచ్ చాందినీ శ్రీ, డా. బి వి అభిలాస్, డా.సౌజన్య లేడి డాక్టర్ల రిప్రజెంటేటివ్ గా డా. బి లిఖితలు ఎన్నికయ్యారు తరువాత నూతన అధ్యక్షుడు డాక్టర్ పి రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఈరెండు సంవత్సరాల కాలవ్యవధిలో ప్రతినెల విశాఖ జిల్లాలోని హోమియో వైద్యుల సర్వసభ్య సమావేశాలు నిరంతరం వైద్య విజ్ఞాన కార్యక్రమాలు మరియు సంస్థ తరపున జిల్లా నలుమూలలా నెలకొక ఉచిత హోమియో వైద్య శిబిరాలు నిర్వహించిన రోగులకు ఉచిత చికిత్సలు మందులు పంపిణీ చేస్తామన్నారు. ఆంధ్ర రాష్ట్ర హోమియో వైద్య విజ్ఞాన సదస్సు ఒకటి నిర్వహిస్తామని అద్యక్ష కార్యదర్శులు డా.పి రాఘవేంద్రరావు, డా.రాజా శ్రీకాంత్ తెలియజేశారు.

# చినగదిలిలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ఆరిలోవ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



చినగదిలి నార్త్ శిరిడి సాయిబాబా ఆలయం వద్ద ఆదివారం సాయిబాబా సేవకులు స్వర్గీయ రామ్ రతన్ జీ జ్ఞాపకార్థం జీవిఎంసీ అధికారి ఆర్.సోమన్నారాయణ, అన్నపూర్ణ పవర్ ప్రాజెక్టు అధినేత ఏడిరెడ్డి శ్రీనివాస్ సహకారంతో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. హెల్త్‌సిటీలో రోగులకు, వారి బంధువులకు, పాదచారులకు దాహార్తి తీర్చడానికి ఈ శిబిరం ఎంతగానో దోహదపడుతుందని ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి ఆర్.ఏ. పాత్రో, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పూర్ణానందశర్మ



అగనంపూడి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అగనంపూడి వైఎస్‌ఆర్సీపీ నాయకులు పూర్ణానంద శర్మను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాజ్యసభ సభ్యులు పెద్దలు విజయసాయిరెడ్డికి రీజనల్ కోఆర్డినేటర్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సబ్బారెడ్డికి విశాఖ ఎంపీ ఎం వి వి సత్యనారాయణకి, అనకాపల్లి ఎంపీ సత్యవతికి, సీతంరాజు సుధాకర్‌కి పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని పూర్ణ అన్నారు. నేను పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈ వదవి నాకు రావడానికి ముందుగా ప్రపోసల పంపిన గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌కి ముఖ్యంగా గాజువాక నియోజకవర్గం ఇంచార్జి దేవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వచ్చే ఎన్నికలలో పార్టీ అధికారం లోనికి తీసుకొని రావడానికి నా వంతు కృషి చేస్తానని పూర్ణ అన్నారు.

# రద్దుచేసిన పథకాలపై ఇప్పటికైనా నోరు విప్పండి

## ఎస్సీ, ఎస్టీ మంత్రులకు విదసం రాష్ట్రసమితి బహిరంగ లేఖ

జగదాంబ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



ఎస్సీ, ఎస్టీ కోటాలో ఎన్నికై పదవులు అనుభవిస్తున్న మంత్రులారా రాజ్యాంగ ధర్మాన్ని నెరవేర్చండి కనీసం మనకోసం ముఖ్యమంత్రి జరిపే సమీక్ష సమావేశంలోనైనా నోరువిప్పి రద్దుచేసిన సంక్షేమ పథకాలు పునరుద్ధరించండని విదసం ఐక్యవేదిక రాష్ట్రకన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు బహిరంగలేఖ ద్వారా డిమాండ్ చేశారు. ఆదివారం విదసం ఐక్య వేదికరాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విశాఖ ఎల్ఐసి అంబేడ్కర్ విగ్రహం వద్ద మీడియా సమక్షంలో లేఖ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బూసి వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీఎస్టీల సంక్షేమ పథకాలు పునరుద్ధరణకు గత మూడేళ్ళుగా విదసం ఐక్య వేదికతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత సంఘాలు, గడప గడపకు ద్వారా దళిత శ్రేణులు పట్టువిడవకుండా విజ్ఞప్తి చేసుత్న నేపథ్యంలో రేపు ముఖ్యమంత్రి క్యాంపు ఆఫీస్‌లో ఎస్సీఎస్టీల సంక్షేమంపై సమీక్ష సమావేశం జరుగుతుందని తెలిసిందని ఈ వేదికపై మంత్రులు కనీస బాధ్యతగా ఈ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తేవాలని డిమాండ్ చేశారు. బేషరతుగా రద్దు చేసిన పథకాలను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు కొట్టివేసిన జిఒ3ని ట్రైబల్ చట్టసవరణ ద్వారా పునరుద్దరించాలని సిఎంని కోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోదదాసి సుధాకర్, ఈతలపాక సుజాత, కోలహరిబాబు, కస్తూరి వెంకటరావు, ఎస్‌నూకరాజు, ఎఎస్‌కె రాజేంద్రప్రసాద్, పి.వెంకట నాంచారయ్య, చాపల కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవాపథకం ప్రత్యేక సేవా శిబిరంలో దత్తత గ్రామాల్లో సామాజిక సమస్యలపై అవగాహన ర్యాలీ



విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

స్థానిక డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరాన్ని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో సామాజిక సమస్యలపై భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు ప్రారంభించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అనేక అంశాలపై తయారు చేసిన ప్లకార్డును పట్టుకొని వీధి వీధికి తిరుగుతూ నినాదాలు చేశారు. అ అంశాల్లో ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, మత్తుమందుల వాడకం, మద్యపాన నిషేధం వంటి వాటిపై నినాదాలతో దత్తత గ్రామాల్లో 200 మంది వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి రత్నభారతి, డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు, డాక్టర్ సుధీర్, డా.టి సామ్యూల్ దేవిడ్‌రాజ్‌లు విద్యార్థులు పోస్టర్స్ స్లోగన్స్ తయారీపై సూచనలు చేశారు.

# స్టీల్‌ప్లాంట్ బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణకై ఈనెల 26న కూర్మన్నపాలెం జంక్షన్‌లో జరుగుతున్న భారీ బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె లోకనాధం పిలుపునిచ్చారు. ఆదివారం డాబాగార్డెన్స్‌లో వున్న అల్లూరి విజ్ఞాన కేంద్రంలో పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు బి జగన్ అద్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి లోకనాధం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కొత్తగా ఒక్క పరిశ్రమను కూడా పెట్టలేదని కానీ ఆంధ్ర రాష్ట్రానికి ఏకైక భారీ పరిశ్రమను కూడా పెట్టలేదని కాని రాష్ట్రానికి ఏకైక భారీ పరిశ్రమమైన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేస్తామని చెప్పి పదే పదే ప్రకటనలు చేయడం సరైనది కాదని అన్నారు. స్టీల్‌ప్లాంట్ అమ్మకాని అడ్డుకోవాలంటే అఖిలపక్ష పార్టీలతో సమావేశం ప్రభుత్వం ఏర్పాటు చేసి అఖిలపక్ష నాయకులను నరేంద్ర మోడీ దగ్గరికి వెళేల విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మరోవైపు స్టీల్‌ప్లాంట్‌పై బీజేపీ చేస్తున్న ప్రకటనల పై కనీసం మాట్లాడటం లేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు, మెట్రో రైలు రైల్వే జోన్ నిధులు వంటివి కేటాయించకుండా రాష్ట్రానికి బిజెపీద్రోహం చేస్తుంటే ప్రాంతీయ పార్టీలు తొత్తుగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న 26న బహిరంగ సభలో ప్రజలు, కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయప్రదం చేరాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎం జగ్గనాయుడు, కార్యదర్శులకు సభ్యులు ఆర్ కె ఎస్ వి కుమార్ జిల్లా కమిటీ సభ్యులు ఎం సుబ్బారావు, పి పైడిరాజు, యు ఎస్ ఎన్ రాజు, వి నరేంద్రకుమార్, బి వెంకటరావు, ఎం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన చింతలవీధి శ్రీమోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు

## ముఖ్యఅతిథిగా హాజరైన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు, ఏప్రిల్ 23,ప్రభాతవార్త



పాడేరు మండలం చింతలవీధి పంచాయితీ కేంద్రంలో నెలకొని ఉన్న శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి.అమ్మవారి ఉత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా ముందుగా చింతలవీధి శ్రీమోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహానికి,ఘటాలకు,పాదాలకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు నీలకంఠం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజలు అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పాదాలను మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,ఘటాన్ని ఉత్సవ కమిటీ అధ్యక్షులు నీలకంఠం శిరస్సు పై పెట్టుకొని ఆలయం నుంచి బయటకు తీసుకువచ్చారు.అక్కడ నుంచి భారీ మందు గుండు సామాగ్రి కాల్చుతూ,డప్పు వాయిద్యాలతో ఆలయం నుంచి చింతలవీధి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సతకంపట్టు వరకూ ఊరేగింపుగా వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,పాదాలను,ఘటాలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,గిడ్డి ఈశ్వరి,నీలకంఠం తదితరులు ప్రతిష్టించారు.ఈ కార్యక్రమంలో చింతలవీధి సర్పంచ్ వంతల సీత,ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు నాగు,ప్రధానకార్యదర్శి సతకశివ, కార్యదర్శి గోవింద్,ఉత్సవ కమిటీ సభ్యులు ఎల్.కృష్ణ,కులాయప్ప, ఉల్లి సింహాచలం, డి.అప్పారావు, కాంతారావు, డి.శ్రీను,అల్లాడ నాగేష్, బ్రహ్మజీ,డి.చిట్టిబాబు,కిముడు సుబ్బారావు,శోభ నూకన్నదొర, ఎం.శ్రీను,పాడేరు మాజీ ఎంపిపి వర్తన ముత్యాలమ్మ,పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర,పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు,చింతలవీధి 16 ఫ్రెండ్స్,ఎంఎం యూత్ అమ్మవారి భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 23,24,25 తేదీల్లో ఘనంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.అలాగే చింతలవీధి జంక్షన్ వద్ద అమ్మవారి ఉత్సవ విగ్రహం, పాదాలు, ఘటాలను ప్రతిష్టించడానికి ప్రత్యేకంగా సతకంపట్టు ఏర్పాటు చేసారు. ఈనెల 23వ తేదీ ఆదివారం చింతలవీధి శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ఉన్న ఉత్సవ విగ్రహాన్ని, పాదాలను,ఘటాలను ఉత్సవ కమిటీ,గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలునిర్వహించి వాటిని బయటకు తీసి శిరస్సు పై పెట్టుకొని చింతలవీధి జంక్షన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సతకంపట్టు వద్దకు మందు గుండు సామాగ్రి కాల్చుతూ డప్పువాయిద్యాలతో భక్తులతో సతకంపట్టు వరకూ వెళ్లి అక్కడ ఉత్సవ విగ్రహాన్ని,పాదాలను,ఘటాలను ప్రతిష్టిస్తారు.దీంతో అమ్మవారి మూడు రోజుల ఉత్సవాలు ప్రారంభం అయినట్టు.చింతలవీధి అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నీలకంఠం మాట్లాడుతూ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ఉత్సవాలు మూలు రోజులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసామన్నారు.అలాగే ఈ ఏడాది తలారిసింగి గ్రామం నుంచి చింతలవీధి సతకం పట్టు వరకూ భారీ విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అమ్మవారి ఆలయానికి ప్రత్యేక రంగులతో ఆకర్షణీయంగా చేసి ప్రత్యేక విద్యుత్ దీపాలతో అలంకరించడం జరిగిందన్నారు.అమ్మవారి ఉత్సవాలు మూడు రోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేస్తున్నామని అధ్యక్షులు నీలకంఠం తెలిపారు.ఈ నెల 23వ తేదీ ఖదివారం శ్రీను ఈవెంట్ డ్యాన్స్ బేబీ డ్యాన్స్ 24వ తేదీన నాగేష్-రామ్ ఈవెంట్, 24వ తేదీ మంగళవారం ఉత్సవాలు చివరి రోజు అనకాపల్లి వారితే చందూ ఎంటర్‌టైనర్ వారిచే డ్యాన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేసామని అధ్యక్షులు నీలకంఠం తెలిపారు.మంగళవారం చివరి రోజు నేలవేషాలు,మందు గుండు సామాగ్రి కాల్చుతూ సతకం పట్టు వద్ద కొలువుదీరి ఉన్న శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, పాదాలను, ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి సతకంపట్టు వద్ద నుంచి అమ్మవారి ఆలయం వరకూ భారీ ఊరేగింపుగా వచ్చి ఆలయంలో ఉత్సవ విగ్రహాన్ని, ఘటాలను, పాదాలను ఉంచడంతో అమ్మవారి ఉత్సవాలు ముగింపు జరుగుతుందని కావునా అధిక సంఖ్యలో భక్తులు హాజరై చింతలవీది అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు నీలకంఠం విజ్ఞప్తి చేశారు.



# ఏజెన్సీలో గంజాయి ఘుమఘుమలు

## వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న గంజాయి మాఫియా- కంచె చేనుమేసిందిలా తయారైంది పోలీసుల తీరు- నెల్లూరులో పట్టుబడ్డ గంజాయితో గుప్పుమన్న వార్త- అధికారుల అండతో మదమెక్కిన అక్రమార్కులు- ప్రైవేటు వ్యక్తులతో పోలీసులకు గంజాయి లింకులు

చింతూరు/మోతుగూడెం ఏప్రిల్ 23 ప్రభాతవార్త



చింతూరు ఏజెన్సీలో మళ్ళి గంజాయి ఘుమఘుమలాడుతుంది. గంజాయి అక్రమ వ్యాపారాన్ని అడ్డుకట్టవేయాల్సిన పోలీసులే కాసులకు కక్కుర్తిపడి, గంజాయి అక్రమ రవాణాకు కొమ్ము కాస్తున్నారన్న విషయం నెల్లూరులో యస్ఇబి అధికారులకు పట్టుబడ్డ గంజాయి కారుతో తేటతెల్లమైంది. నెల్లూరులో తీగలాగితె మోతుగూడెం పోలీసు స్టేషన్ నుండి డొంకకదులుతుంది. పోలీసు ఉన్నతాధికారులు గంజాయి అక్రమ రవాణా వెనుక మోతుగూడెం యస్.ఐ.తో పాటు ఎవరెవరి ప్రమేయం ఉంది అనే కోణంలో విచారణ చేపట్టారు. ఈనెల 20వ తేదిన నెల్లూరులో యస్ఇబి అధికారులు రూ॥15లక్షల83వేల రూపాయల విలువైన గంజాయితో పాటు మారుతికారును సీజ్ చేశారు. ఈ ఘటనలో సుమారు 11 మందిని అరెస్టు చేయగా ,వారిని విచారించగా మోతుగూడెం యస్.ఐకి గంజాయి అక్రమ రవాణాతో సంబంధం ఉన్నట్టు బయటపడిందని వినికిడి.ఉన్నతాధికారులు మోతుగూడెం యస్.ఐ.ను రంపచోడవరంలో విచారించాల్సి ఉండగా అక్కడ నుండి యస్.ఐ.పారిపోవటం గమనార్హం.అదే మోతుగూడెం పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న ముగ్గురు సిబ్బందితో పాటు మోతుగూడెం పోలీసు స్టేషన్‌కు ఎదురుగా బిరియాని పాయింట్ నడుపుతున్న వ్యక్తికి సైతం సంబంధం ఉందన్న కోణంలో చింతూరు పోలీసు స్టేషన్‌లో విచారణ కొనసాగుతుంది.మోతుగూడెం యస్.ఐ.కొందరు ప్రవేటు వ్యక్తులతో టీం ఏర్పాటు చేసుకోని రాత్రులు దారికాసి వాహనాల తనిఖీచేయటం,గంజాయి వాహనాలు దొరికితె బేరాలాడటం వంటి కార్యక్రమాలకు ప్రవేటు వ్యక్తులను వాడుకోవటంతో పాటు అనేక మంది ప్రవేటు వ్యక్తుల అకౌంట్‌లో గంజాయి స్మగర్లు డబ్బును ట్రాన్‌ఫర్‌చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అయితె జరిగిన ఘటనపై కూపిలాగుతున్న పోలీసులు అసలు మోతుగూడెం యస్.ఐ.పాత్ర ఉందా?లేదా?ఎవరెవరి ప్రమేయం ఉంది అనే విషయాన్ని మాత్రం బయటకు రానీయటం లేదు.గోప్యంగా విచారణ కొనసాగిస్తున్నారు.అయితె చింతూరు పోలీసు స్టేషన్‌లో మొత్తం ఆరుగురిమీద కేసు నమోదు అయినట్టు తెలిసింది.విచారణ పూర్తి అయితె తప్ప గంజాయి అక్రమ రవాణాలో మోతుగూడెం పోలీసుల పాత్ర ఏమేరకు ఉందో తెలిసేది.అప్పటివరకు వేచిఉండాల్సిందే.ఇది తాజా పరిస్థితి.



### దశాబ్దాలుగా అడ్డుకట్టపడని గంజాయి రవాణా:

అంగ, అర్ధబలంతో మెదమెక్కిన అక్రమార్కులు, గంజాయి స్మగర్లు వ్యవస్థలను మేనేజ్ చేస్తూ చాపక్రింద నీరులా తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. దశాబ్దాలుగా ఒరిస్సాతో పాటు సీలేరునది సరిహద్దులను ఆనుకొని ఉన్న ఎపిలోని దట్టమైన అడవులు, కొండల్లో వేలాది ఎకరాల్లో గంజాయిని సాగుచేయిస్తూ, అత్యంత పడగ్బందిగా వాటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ కోట్లు గడిస్తున్నారు.వ్యవస్థలో ఉన్న లోపాలు, దీర్ఘకాలంగా పనిచేస్తున్న అధికారులను మచ్చిక చేసుకునే నేర్పరితనంతో పాటు డబ్బును ఎరగా వేసి అధికారులను తమవైపు తిప్పుకుంటున్న స్మగర్లు తమ వ్యాపారాన్ని గుట్టుచప్పుడు కాకుండా కొనసాగిస్తున్నారు. సీలేరు,డొంకరాయి, మోతుగూడెం, చింతూరు,మారేడుమిల్లి,రంపచోడవరం పోలీసు స్టేషనుల్లో గతం నుండి గంజాయితో పట్టుబడ్డ వందలాది వాహనాలను చూడవచ్చు.ఏ స్థాయిలో గంజాయి రవాణా అవుతుంటె ఆ స్థాయిలో వాహనాలు పట్టుబడి ఉంటాయో ఇట్టే అర్ధం చేసుకోవచ్చు.అయినా నిత్యం ఈ ప్రాంతం నుండి పోలీసుల కళ్ళుగప్పి కొందరు,పోలీసులతో చేతులు కలిపి కొందరు గంజాయితో తరలిపోతుంటె వాటిలో మచ్చుకు ఒకటి .రెండు ఎక్కడో పట్టుబడితె తప్ప వాటిగురించి పెద్దగా ఎవరు పట్టించుకోవటం లేదు.గంజాయి ప్రభావిత ప్రాంతాల్లోని పోలీసు స్టేషన్లలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది వచ్చిన కొత్తలో హడావిడి చేసినా అక్కడ పనిచేస్తున్న వారిలో ఎవరో ఒకరికి ఉన్న పాత పరిచయాలు,ఆర్ధిక లావాదేవీలతో కొంతకాలం తరువాత కొత్తగా వచ్చిన అధికారులు సైతం వాటిని పూసుకోవటం, డబ్బు ఎవరికి చేదుకాదు అనే నానుడిని నిజం చేస్తూ అక్రమార్జనకు తెరలేపటంతో స్మగర్ల ఆటలు కొనసాగుతున్నాయి.గంజాయి ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసిన చాలామంది అధికారులు గంజాయి స్మగర్లకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు, ఆర్ధిక లావాదేవీల కారణంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపురించింది.చింతూరు సబ్‌డివిజన్ పరిధిలోని మోతుగూడెం యస్.ఐ.,కొందరు సిబ్బంది,వారికి బినామీలుగా మారిన కొందరు ప్రవేటు వ్యక్తులు ఆ కోవకు చెందినవారే.గతంలో మోతుగూడెం, డొంకరాయి పోలీసు స్టేషనుల్లో పనిచేసిన కొందరు అధికారులు గంజాయి కేసుల్లో ఇరుక్కున్న సందర్భాలు ఉన్నాయి.ఇంత జరుగుతున్నా గంజాయిని పూర్తి స్థాయిలో అరికట్టడంతో అధికారులు నూటికి నూరుశాతం విజయం సాధించలేకపోతున్నారు అనేది నిత్య సత్యం.నేటి ఆధునిక యుగంలో అందరికి అందుబాటులోకి వచ్చిన సిసి కెమెరాలను వాడుకోవటంలో అధికారులు విఫలం అవతున్నారా? లేక కావాలనే వాటిని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకోలేకపోతున్నారా అనేది ప్రశ్నార్ధకంగా మారింది.చెక్‌పోస్టుల్లో నిఘాను పెట్టి అటుగా వెళ్ళే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీచేయటం,తనిఖీలేని సమయంలో అటుగా వెళ్ళే వాహనాలపై సిసి కెమెరాలతో డేగకన్ను పెట్టగలగాలి.మోతుగూడెం పోలీసు స్టేషన్ వద్ద చెక్‌పోస్టు,తులసిపాక అటవిశాఖ చెక్‌పోస్టు వద్ద, చింతూరు శబరి వంతెన వద్ద చెక్‌పాయింట్,కూనవరం వద్ద శబరి వంతెన వద్ద చెక్‌పోస్టు,ఇడిపల్లి ఎవోపి వద్ద చెక్‌పోస్టు ఏర్పాటుతో పాటు అన్ని వైపుల సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలి. ఇలా ఏర్పాటు చేయగలిగితె గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవచ్చు.దాంతో పాటు గంజాయి ప్రభావిత పోలీసు స్టేషన్ల పరిధిలో యస్.ఐ.తో పాటు కిందిస్థాయి సిబ్బందిని తక్కువ కాలం పనిచేసేలా మార్పులు, చేర్పులు చేయగలిగితె కొంత ఫలితం ఉంటుంది.కంచె చేను మేయకుండా అడ్డుకట్ట వేయవచ్చు.ఇవన్ని ఉన్నతాధికారుల మదిలో ఉన్నా వాటిని ఆచణలో పెట్టడం కొంత కష్టమైన విషయమే. అయినా గంజాయి అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలంటె వ్యవస్థలో సమూల మార్పులకు ఉన్నస్థాయిలో అధికారులు చర్యలు చేపట్టగలిగితె గంజాయి సాగు, అక్రమ రవాణాను కూకటి వేళ్ళతో పెకిలించవచ్చు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ కధనం.

# గంజాయి కేసులో విచారణ వేగవంతం

చింతూరు/మోతుగూడెం ఏప్రిల్ 23 ప్రభాతవార్త

గంజాయి అక్రమ రవాణా కేసులో విచారణ వేగవంతం చేసినట్టు చింతూరు ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.మోతుగూడెం యస్.ఐ.సత్తిబాబుతో పాటు సారపాకకు చెందిన బాలమురళీ క్రిష్ణ,సురేష్‌లపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.పారిపోయిన యస్.ఐ.సత్తిబాబు కోసం ఆరు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టినట్టు తెలిపారు.

# అప్పన్న నిజరూప దర్శనానికి పోటెత్తిన భక్తులు

(సింహాచలం, ప్రభాతవార్త)



వైశాఖ శుక్ల పక్ష తదియ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి వారి నిజరూప దర్శనం సింహగిరిపై అంగరంగ వైభవంగా జరిగింది. సుమారు లక్షలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. సింహగిరిపై శనివారం అర్ధరాత్రి నుంచే ఆలయంలో వైదిక కార్యక్రమాలను అర్చకులు ప్రారంభించారు. తెల్లవారుజామున ఒంటి గంటకు స్వామికి సుప్రభాతసేవ నిర్వహించి మేల్కొలుపుతారు. అనంతరం 1.30 గంటల నుంచి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహావచనం పూజలు నిర్వహించారు. రుత్విగ్వరుటణము, పంచ కలశ అవాహనం అనంతరం స్వామి దేహంపై నుంచి చందనాన్ని వెండి బొరిగెల సాయంతో వేరుచేస్తారు. చందనోత్సవం పూర్తిచేసి నిజరూపంలోని స్వామికి ఆరాధన నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున 2.30 నిమిషాలకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు స్వామి తొలిదర్శనం చేసుకున్నారు. 3.30 గంటల నుంచి 4 గంటల వరకు దేవదాయశాఖ నుంచి, ప్రభుత్వం తరపున నుంచి పట్టు వస్త్రాలు దేవదాయశాఖ మంత్రి కోట్టు సత్యనారాయణ స్వామివారికి సమర్పించారు. ప్రతిఏటా ఆలయ సంప్రదాయం ప్రకారం అనువంశిక ధర్మకర్తలైన పివిజి.రాజు వారుసులు తొలిపూజలు నిర్వహించారు.



అనంతరం బోర్డు సభ్యులు, మంత్రులు, శాసనసభ్యులు, కలెక్టరు, న్యాయమూర్తులు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు దర్శించుకున్నారు. సాధారణంగా చందనోత్సవం సింహాద్రి అప్పన్నకు పెద్ద పండుగ ఈ రోజు కోసం సంవత్సరం తరబడి భక్తులు ఎదురు చూస్తుంటారు. మంత్రులు, శాసనసభ్యులు కూడా ప్రత్యేక దర్శనం పాసుల కోసం తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చారు. ఎన్ఎడి జంక్షన్ నుంచి పోలీసు పహారా కాశారు. సాహస్ర ఘటాభిషేకంతో చందనోత్సవం ముగిసింది.

### ఆచారాన్ని మంటగలిపేశారు. : శారదాపీఠాధిపతి స్వరూపనందేంద్ర సరస్వతి ..

ఇటువంటి చందనోత్సవం నా జీవితంలో చూడలేదు... విశాఖ శారదా పీఠాధిపతి శ్రీస్వరూపనందేంద్ర సరస్వతి స్వామి శ్రీవరహలక్ష్మి నృసింహస్వామి వారిని చందనస్వామిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నా జీవితంలో ఇలాంటి చందనోత్సవం చూడలేదని పూర్తిగా సంప్రదాయన్ని మంట గలిపారు అని అన్నారు. భక్తులు పడరాని కష్టాలు పడ్డారని తనే స్వయంగా గంటల సమయం, ఇబ్బంది పడ్డారని స్వామిజీ ఆవేదన వ్యక్తం చేశారు. సింహాద్రినాధుని దర్శనానికి వచ్చిన స్వరూపనంద, స్వాత్మనంద సర్వసతి స్వాములకు ఘట్‌రోడ్డు నుంచి ఆలయంలోకి వేళ్ళే వరకు అష్టకష్టాలు పడ్డారు. సింహగిరి చేరడానికి గంటన్నర సమయం పట్టింది. సింహచలంకి దేవాలయానికి శాశ్వత ఈఓని నియమించకపోవడంపై ప్రభుత్వ తీనురు స్వామిజీ తప్పుబట్టారు. పోలీసులు వ్యవహారశైలిని స్వామిజీ తప్పుబట్టారు. అంతరాలయంలోకి విచ్చలవిడిగా భక్తులు, పోలీసులు తిరగడం స్వామిజీ ఆవేదన వ్యక్తం చేశారు.

### చందనోత్సవం ఏర్పాట్లు పై గందరగోళం

సింహాద్రినాధుని నిజరూప దర్శనంలో భక్తులు అసహనం వ్యక్తం చేశారు. దేవదాయశాఖ మంత్రి, కలెక్టరు, పోలీసు కమిషనర్ స్వయంగా సింహగిరిపైన ఉన్నప్పటికి పరిస్థితి గందరగోళంగా మారిపోవడం గమనార్హం. సి.ఎం. పాటు ప్రభుత్వ పెద్దలందరిని నిందిస్తూ భక్తులు నినాదాలు చేశారు. క్యూలైన్లులో భక్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. భక్తులు తమకు కేటాయించిన సమయానికి రాలేదని, అందరూ ఒకేసారి వచ్చేయడంతో ఈ పరిస్థితి ఎదురైందని మంత్రి మీడియాకు సర్ధిచెప్పె ప్రయత్నం చేశారు.

### ప్రోటోకాల్ టికెట్ ఇష్టారాజ్యంగా ....

1500 రూపాయలు టికెట్లు భారీగా సంఖ్యలో ఇవ్వడంతో వారంతా ఒక్కసారిగా వచ్చి పడ్డారు. అధికారులు ప్రకటించడానికి భిన్నంగా పరిస్థితులు నెలకొన్నాయి. నిజమైన ప్రోటోకాల్ భక్తులు గంటలు తరబడి రద్దీలో ఉండిపోయారు. కలెక్టర్, పోలీసు, ఉన్నతాధికారులు సైతం నియంత్రించే ప్రయత్నం చేసినప్పటికి పరిస్థితి అదుపు తప్పింది. 1000, 300 ఉచిత దర్శనం క్యూలోని భక్తులకు లోపలకు వెళ్తున్న భక్తులు తలకాయలు తప్ప ఏమి కనిపించలేదు. ఈ నేపధ్యంలో భక్తులు గట్టిగా కేకులు వేశారు. ఘట్‌రోడ్డులో ఆర్.టి.సి. బస్సు మెరాయించడంతో తీవ్ర అంతరాలయం ఏర్పడింది. చాలామంది ప్రముఖులు వాహనాలు ఘాట్‌రోడ్డు ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయాయి. మెట్లమార్గం కూడా ఖాళీ లేని పరిస్థితి నెలకొంది. మెట్ల మార్గం కూడా బాగులేక భక్తులు తీవ్ర ఇబ్బందికి గురిఅయ్యాయి. ఇంజనీరింగ్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని భక్తులు వాపోయారు.

# చిరుధాన్యాల సాగుకు మరింత ప్రోత్సాహం

5వ పేజీ తరువాయి

భూముల చట్టం ప్రకారం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆ భూములను నిషేదిత జాబితా నుంచి తొలగించి విముక్తి కల్పించిందని అన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి కు రుణపడి ఉంటామని పలువురు రైతులు కృతజ్ఞతలు తెలుపుతూ భావోద్వేగానికి గురయ్యారని అన్నారు.

### ఏపీలో ఏర్పాటు కానున్న నాలుగు ఫుడ్ స్ట్రీట్‌లు

శుభ్రమైన సురక్షితమైన ఆహార పద్దతులు ప్రోత్సహించేందుకు దేశ వ్యాప్తంగా 100ఫుడ్ స్ట్రీట్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు తాను పూర్తి మద్దతు తెలుపుతున్నానని విజయసాయరెడ్డి అన్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో 4ఫుడ్ స్ట్రీట్ లు ఏర్పాటు కానున్నట్లు ఆయన తెలిపారు. సురక్షితమైన ఆహార పద్ధతులు పాటించడం ద్వారా పర్యాటకం ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. ఒక్కో ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటుకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర పాలిత ప్రాంతాలకు కోటి రూపాయలు ఆర్థిక సహకారం అందించనుందని అన్నారు. స్ట్రీట్ ఫుడ్స్ ద్వారా ప్రజలకు అందుబాటు ధరల్లో నిత్యం సురక్షింతమైన ఆహారం అందించనున్నట్లు తెలిపారు. అలాగే అనేక మందికి ఉపాధి కూడా లభిస్తుందని అన్నారు. ఈట్ రైట్ కా ్యంపెయిన్ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# రాష్ట్ర ప్రజలకు సింహాద్రినాథుని ఆశీస్సులు ఉండాలి

5వ పేజీ తరువాయి

అమర్నాధ్ వివరించారు. తెల్లవారుజాము మూడు గంటల నుంచి సుమారు 20 గంటల పాటు భక్తులకు స్వామి దర్శనం లభిస్తుందని ఆయన చెప్పారు. తెలుగు ప్రజల ఇలవేల్పు ఆయిన సింహాచలేసుని ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కూడా ఆ స్వామి కరుణాకటాక్షాలు ఉండాలని కోరుకున్నట్టు మంత్రి అమర్నాధ్ చెప్పారు.

# 2 లక్షలు మంది పైగా భక్తులు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు

5వ పేజీ తరువాయి

తెలిపారు. ఘాట్‌రోడ్డులో ఒక వాహనం మరమ్మత్తులకు గురి కావడం వలన ట్రాఫిక్ రాకపోకలకు చిన్న పాటి అంతరాయం కలిగిందని, సెలవు దినాలు కావడంతో భక్తులు రద్దీ పెరిగిందన్నారు. రెండు మూడు స్లాట్ లలో టిక్కెట్లు పొందిన భక్తులు ఒకేసారి దర్శనానికి రావడంతో రద్దీ ఏర్పడినట్లు వివరించారు. ఏ సంవత్సరం చేయని విధంగా ఈ ఏడాది ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.భక్తులు సంతృప్తి కరంగా స్వామి వారిని దర్శించుకున్నారన్నారు. ఈ సమావేశంలో దేవదాయశాఖ కమిషనర్ సీర సత్యనారాయణ, చందనోత్సావాల ప్రత్యేక అధికారి ఆజాద్, ఆలయ ఈవో త్రినాధ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మేము నిర్మించిన వాటికి రంగులు వేసుకోవడమేనా మీ అభివృద్ధి

5వ పేజీ తరువాయి

కె కె రాజు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఆ పాఠశాలను నిర్మించింది మీరు కాదు ఎప్పుడో మేము నిర్మించిన వాటికి రంగులు వేసి మీరేదో అభివృద్ధి చేసినట్టు సెల్ఫీ ఛాలెంజ్ చేయడం సిగ్గుచేటు గంటా శ్రీనివాసరావు ఒక్క రేకుల షెడ్డు అయినా నిరి ్మంచారా అని అడిగితే సమాధానం చెప్పడానికి చెప్పలేక పాతవాటికి రంగులు వేసి సెల్ఫీలు దిగడం చాలా జుగుప్సాకరంగా ఉందని అన్నారు. ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టి ప్రారంభం చేసిన అభివృద్ధి సెల్ఫీలు పెట్టి చూపించగలరా ఎక్కడా చూసినా ఏముంది గర్వకారణం అన్నట్టు రంగులు తప్ప అభివృద్ధి శూన్యం అనే చెప్పాలి ఇక నుంచి మీరు ఎప్పుడైనా సెల్ఫీలు దిగితే మీ హయాంలో కట్టి ప్రారంభించిన వాటి సెల్ఫీలు పెడితే మంచిది అని హితవు పలుకుతున్నాం అని అన్నారు.

# సింహాచలం చందనోత్సవం ఏర్పాట్లలో ప్రభుత్వం ఘోరంగా విఫలం

5వ పేజీ తరువాయి

కార్లు గంగలకొద్దీ నిలిచిపోతే పట్టించుకునే దిక్కులేదని అందరూ వాపోతున్నారు. ప్రొటోకాల్ క్యూలైన్‌లలో విశాఖ మేయర్, విశాఖ, అనకాపల్లి, ఎంపీలు, రెండు గంటల పాటు ఇరుక్కుపోయారు. సామాన్య భక్తులను మంచి నీళ్ళు మరుగుదొడ్లు లేకుండా ఐదు కిలోమీటర్ల మేర క్యూలైన్లలో తిప్పుతున్నారు. ఒక్కరోజు కార్యక్రమాన్ని సరిగ్గా నిర్వహించడం చేతకాని వాళ్ళు రాష్ట్రాన్ని ఏం పాలిస్తారు అని అన్నారు. సింహాద్రి అప్పన్న నే తన భక్తులను కాపాడుకోవాల్సిన దుస్థితి ప్రస్తుతం భక్తులందరూ సంయమనం పాటించి దర్శనాలు చేసుకోవాలని కోరారని అన్నారు.

# 13వ వార్డులో ఉచిత వైద్యశిబిరం



ఆరిలోవ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవకాలనీలో ఉన్న వైఎస్సార్ పార్టీ కార్యలయంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో జిజె ఆసుపత్రి యాజమన్యం సహాకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 98 మంది రోగులకు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలతో పాటు వివిధ పరీక్షలు నిర్వహించి రోగులకు వ్యాధికి తగ్గట్టుగా ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ శివ, ఆసుపత్రి మేనేజర్ ఎల్ అరుణ్‌కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభిమానాన్ని మర్చిపోను.. రుణంతీర్చుకోక ఊరుకోను

## 'బర్త్‌డే'లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సమేతంగా ఎంపి మాధవి చీరల పంపిణీ

కొయ్యూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



అందలంకన్నా అభిమానం గొప్పదని, ప్రజాభిమానంకన్నా తన పదవి చాలాచిన్నదని, తనపట్ల,తన కుటుంబంపట్ల ప్రజలుచూపిస్తున్న అభిమానాన్ని ఎన్నటికీ మర్చిపోనని, చేతనైనంత సేవచేసి రుణం తీర్చుకుంటానని అరకుఎంపి గొడ్డేటిమాధవి అన్నారు. ఆదివారం ఎంపి మాధవి జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు ఆమెకు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలపగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగు రమేష్, చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గాడినాగమణి, పలువురునేతలు ఆమె స్వగ్రామం వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా 600నిరుపేదమహిళలకు చేపట్టిన చీరలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగురమేష్ తదితరులంతా పాల్గొన్నారు. ఎంపి మాధవి మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు,నేతలు ఆకాంక్షించారు. ఈ సంధర్భంగా ఎంపి మాధవి మాట్లాడుతూ తన తండ్రి దివంగత మాజీఎమ్మెల్యే గొడ్డేటిదేముడును, అటుపై తనను ప్రజలు ఎంతగానో అభిమానిస్తున్నారని, ప్రజలు తమపట్ల చూపిస్తున్న అభిమానంకారణంగానే తమకు పదవులు వరిస్తున్నాయన్నారు. అటువంటి ప్రజలకు చేతనైన సేవచేయడానికి శక్తిఉన్నమేర వెనకాడబోమన్నారు. తనకు ప్రజలతో పాటు ఎర్రగొండమ్మతల్లి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ధీమావ్యక్తంచేస్తూ, ఈనెల 23 నుంచి 25 వరకు జరగనున్న ఎర్రగొండమ్మ తీర్ధమహోత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ఎమ్మెల్యేభాగ్యలక్ష్మితో కలిసి ఉత్సవాల ప్రారంభకార్యక్రమాల్లో పాల్గొని తిలకించారు. కార్యక్రమంలో ఎంపిభర్త 'నేనుసైతం'శివప్రసాద్, వైఎస్ఆర్‌సిపి గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షులు గొడ్డేటిమహేష్, శరభన్నపాలెంఎంపిటిసి సోమగాంధీ, సర్పంచ్ కిముడుసత్యనారాయణ, ఆంతాడసర్పంచ్ సుర్లచంద్రరావు, కాళ్లవనంబాబు తదితరనేతలు, పెద్దఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

# ఈదురుగాలులకు ఎగిరిపోయిన రేకులిల్లుపైకప్పు

కొయ్యూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీ పలకజీడిలో ఈనెల 22న వీచిన ఈదురుగాలులకు గ్రామానికిచెందిన ఒంటరిమహిళ పల్లాల లక్ష్మమ్మ యొక్క రేకులిల్లు పైకప్పు పూర్తిగా ఎగిరిపోయింది. దీనితో పల్లాల లక్ష్మమ్మ నిరాశ్రయురాలుగా మానిపోయింది. విషయం తెలుసుకున్న ఉపసర్పంచ్ చిరంజీవి సంఘటనాస్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు తెలియజేసారు. సర్పంచ్ దడాలరమేష్ సహకారంతో బాధితులరాలు పల్లాల లక్ష్మమ్మకు ప్రభుత్వం ద్వారా తగిన ఆర్థికసాయమందేలా తనవంతు కృషిచేస్తానని ఉపసర్పంచ్ చిరంజీవి బాధిత మహిళకు భరోసానిచ్చారు. తనకు ప్రభుత్వం త్వరితగతిన పునరావాసం కల్పించి ఆదుకోవాలని బాధితురాలు కోరుతోంది.

# శ్రీఎర్రగొండమ్మతల్లి సన్నిధిలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



కొయ్యూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

అరకు ఎంపి గొడ్డేటిమాధవి జన్మదినంవేడుకల్లో పాల్గొనేందుకు ఆదివారం మండలంలోని శరభన్నపాలెం విచ్చేసిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అటుపై నడింపాలెం శ్రీశ్రీశ్రీ ఎర్రగొండమ్మతల్లిని దర్శించుకున్నారు. ఈనెల 23 నుండి 25 వరకు ఎర్రగొండమ్మతల్లి తీర్ధమహోత్సవాల భారీనిర్వహణకు ఇప్పటికే భారీ ఏర్పాట్లు సాగుతున్న దరిమిలా తీర్ధం జరుగుతీరును, కార్యక్రమాలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి మాట్లాడుతూ-గిరిజనులు తమ ఆరాధ్యదైవంగాభావించే ఎర్రగొండమ్మతల్లి ఆశీస్సులు ఎప్పుడూ ప్రజలకు ఉండాలని కోరుకున్నారు. తీర్థమహోత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లపై ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సంతృప్తి వ్యక్తంచేసారు. ఇదిలా ఉండగా ఆదివారం ఎర్రగొండమ్మ తల్లి తీర్థమహోత్సవాలు తప్పెటగుళ్లు, ధింసానృత్యాలు, కోలాటాలతో ఘనంగా ప్రారంభమయ్యాయి.కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గాడినాగమణి, పలువురునేతలు పాల్గొన్నారు.

# నేడు కన్నూరు, మడకపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

పరవాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం మండలంలో గల కన్నూరు, మడకపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ముఖ్య అతిధిలుగా హాజరు కానున్నారని తెలిపారు. గడప గడపలో పాల్గొని అనంతరం 76 లక్షల రూపాయాలతో చేపట్టబోయే మంత్రిపాలెం నుంచి మడకపాలెం రహదారిలో బిటి రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. మడకపాలెంలో 8.5 లక్షల రూపాయాలతో అభివృద్ది చేసిన అంగనవాడి సెంటర్ భవనాన్ని ప్రారంభించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపి సత్యవతి, జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు తదితరులు హాజరు కానున్నారని అన్నారు. రాష్ట్ర మంత్రి ఎమ్మెల్యేల కార్యక్రమాల్లో పాల్గొనడానికి మండలంలో గల వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరు కావాలని కోరుతున్నానని అన్నారు.

# ఆచార్య రవ్వశ్రీహరి మృతి విద్యాలోకానికి తీరని లోటు

జగదాంబ,ఏప్రిల్ 23,ప్రభాతవార్త

ఆచార్య రవ్వశ్రీహరి మృతి దిగ్రా ్భంతి కల్గిఇంచిందని ద్రావిడ విశ్వఇద్యాలయం మాజీ వైస్ చాన్సలర్ ఆచార్య కె.ఎస్.చలం అన్నారు. మిత్రులు ద్రావిడ విశ్వఇద్యాలయం నా మునుపటి వైస్‌చాన్సలర్‌గా వారి నుండే తాను చార్జితీసుకున్నానన్నారు. అంతకు ముందు నుండి వారితో పరిచయం ఉందని, సంస్కృత పండితుడు, నిఘంటవుల నిర్మాతగా పేరు పొందారన్నారు. ఆయన మృతి విద్యాలోకానికి తీరని లోటని ఆచార్య కెఎస్ చలం ఆవేదనను వ్యక్తం చేసారు.

# గుడ్‌విల్ పేరుతో పంచాయితీ షాపులు అమ్మకం

## - నిబంధనలను అతిక్రమిస్తున్న వ్యాపారులు - పట్టించుకోని పంచాయితీ అధికారులు

పాయకరావుపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



నిబందనలకు విరుద్దంగా గుడ్‌విల్‌పేరుతో పాయకరావుపేట పంచాయితీకి చెందిన షాపింగ్ కాంప్లెక్సులో షాపులు అమ్మేస్తున్నారు. అలా చేయడం నిభందనలకు విరుద్దం అనితెలిసినా అధికారులు లంచాలు దిగమ్రింగి ఏమీ మాట్లాడటంలేదు. గుడ్‌విల్‌కు షాపులు కొనుగోలు చేసిన వ్యక్తి కూడా పంచాయితీ విదించిన అద్దె అందరిలాగే యధావిదిగా చెల్లించాలి. పాయకరావుపేట పంచాయితీకి చెందిన షాపులు స్థానిక గౌతమ్‌దియేటర్ సెంటర్లో సుమారు 15కు పైగా ఉన్నాయి. ఈ షాపులన్నీ అప్పటి నిభందనల ప్రకారం ఆక్షన్ నిర్వహించి షాపులు కేటాయించారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి షాపుదారులు పంచాయితీద్వారా రెన్యువల్ చేయించుకోవాలి. ఇందులో భాగంగా పంచాయితీ నిభందనల ప్రకారం పెంచిన సొమ్ముకట్టేందుకు అంగీకరిస్తూ షాపు కేటాయించినప్పుడే షాపుదారుడు దగ్గర్నుంచి పంచాయితీ నిభందనలతో కూడిన సంతకం తీసుకుంటుంది. పంచాయితీ నిభందనల ప్రకారం షాపునడపలేని వ్యక్తి లేదా అద్దెచెల్లించలేని వ్యక్తి షాపును పంచాయితీకి తిరిగి ఇచ్చెయ్యాలి. మళ్ళీపంచాయితీ నిభందనల ప్రకారం ఆక్షన్ నిర్వహించి కొత్తవారికి షాపు కేటాయిస్తుంది. కానీ పంచాయితీ పరిధిలో సుమారు 40ఏళ్ళ క్రితం నిర్మించిన సుమారు 6 షాపులతో కూడిన షాపింగ్ కాంప్లెక్సులో అప్పటి పంచాయితీ ఆక్షన్ నిర్వహించిన ఒకరిద్దరు వ్యాపారులు మినహా ఎవరూ లేరు. మిగిలిన వారంతా ఆయా సంవత్సరాలలో అప్పటి డిమాండ్లను బట్టి గుడ్‌విల్‌కు షాపులు అమ్మేసారు. అయితే ఇందులో కొంతమంది పంచాయితీకి లంచాలు ఎరచూపి గుడ్‌విల్‌పేరుతో కొనుగోలు చేసిన షాపులు తమపేరుమీద మార్చివేసుకున్నారు. మిగిలినవారు పాతషాపు యజమాని పేరుతోనే షాపులను నడుపుతున్నారు. సుమారు 10 ఏళ్ళక్రితం షాపింగ్ కాంప్లెక్సులో నిర్మించిన షాపులు పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. ఇటీవల పాతషాపింగ్ కాంప్లెక్సులో ఒకషాపును గుడ్‌విల్‌కు కొనుగోలు చేసిన ఒకవ్యక్తి మళ్ళీ అదేషాపును 8 లక్షల గుడ్‌విల్‌కు అమ్మివేసినట్టు తెలిసింది. అమ్మే హక్కుగాని కొనేహక్కుగాని వీరెవరికి లేనప్పటికీ పంచాయితీ అధికారులు కడుపునిండా నోట్లకట్టలు కుక్కి తమపని చేయించుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు ప్రక్షాళన దిశగా అడుగులు వేసి షాపుల రికార్డులను పరిశీలించి షాపులను కేటాయించింది ఎవరికి అనుభవిస్తుంది ఎవరు అనేవిషయాలు తేల్చి గుడ్‌విల్‌పేరుతో షాపులు కొనుగోలు చేసిన వారిని పంచాయితీ నిభందనల ప్రకారం ఏమిచేయాలో ఆలోచించి తదనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని కోరుతున్నారు. పంచాయితీ ఆదాయం పెంచాలని పలువురు భావిస్తున్నారు.

# పుస్తకం తలదించుకొని చదివితే పుస్తకం తలెత్తుకునేలా చేస్తుంది- కె.జనార్ధన్

నక్కపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



పుస్తకం మంచినేస్తం ఒమంచి పుస్తకం చదవడంలో ఉన్న ఆ ఆనందం అనుభవించేవాళ్ళకే తెలుస్తుందని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి వారు చూపెట్టే సాధనం పుస్తకమే అని చెప్పవచ్చునని గ్రంధలయాధికారి కెజనార్ధన్ తెలియచేసారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో ఆదివారం ప్రపంచపుస్తకదినోత్సవ కార్యక్రమాన్ని గ్రంధాలయాధికారి జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పటినుంచి పిల్లల్లో కథలు పుస్తకాలు చదివే అలవాటు చేస్తే అదేఅలవాటుగా మారి యువతరం పోటీపడే మంచి భవిష్యత్ కలుగుతుందని పుస్తకం తలదించుకుకొని చదివితే పుస్తకం తలెత్తుకునేలా చేస్తుందన్నారు. ధనసంపదకన్నా జ్ఞానసంపద మిన్న అని అన్నారు. వివిధపాఠశాలల విద్యార్ధులతో కథల పుస్తకాలను చదివించారు. ఈ కార్యక్రమంలో గ్రంధలయ అభివృద్ధి కమిటీచైర్మన్ అప్పలరాజు, సిబ్బంది విరమణమ్మ, విద్యార్ధులు పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో డాక్టర్ బంగారయ్య వైద్యసేవలు



నక్కపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

అడ్డురోడ్డు తిమ్మాపురం గ్రామంలో ఆదివారం వ్యాధిగ్రస్తులకు అవసరార్ధులకు డాక్టర్ బంగారయ్య వైద్యసేవలు అందచేసారు. ప్రతి ఆదివారం డాక్టర్ బంగారయ్య ప్రత్యేకంగా వైద్యసేవలు అందించేందుకు తమవిలువైన సమయాన్ని అందిస్తున్నారు. బిపి, షుగర్. జ్వరాలు దగ్గు తదితర వ్యాదులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందచేసారు. అలాగే వ్యాదిగ్రస్తులకు తగిన విధంగా సూచనలు సలహాలు ఇచ్చారు. డాక్టర్ బంగారయ్య సేవలు బహుపరాక్ అంటూ అంతా అభినందిస్తున్నారు.

# మెరుస్తున్న పాండురంగని ఆలయం

## దాత ఆర్ధికసహాయంతో..

పాయకరావుపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ నడిబొడ్డున గల ప్రసిద్ధిచెందిన పాండు రంగస్వామి ఆలయం రంగులతో మెరుస్తుంది. సుమారు 6ఏళ్ళక్రితం నూతనంగా పాండు రంగస్వామి ఆలయాన్ని సుమారు రూ40 లక్షల వ్యయంతో భక్తుల ఆర్ధికసహాయంతో ఈ ఆలయాన్ని నిర్మించారు. ప్రభుత్వంకూడా ఈ ఆలయనిర్మాణానికి సహాయసహకారాలు అందించింది. పట్టణంలో ఉన్న అతిపెద్దఆలయాలలో పాండురంగస్వామి ఆలయం ఒకటి. ఈ ఆలయానికి సుమారు రూ25 లక్షలు పైనే సంవత్సర ఆదాయం వస్తుందని అంచనా. ఈ ఆలయం 2015 తర్వాత అప్పటి చైర్మన్ యాళ్ళవరహాలబాబు తన పలుకుబడిని అంతా ఉపయోగించి శిదిలమైన ఆలయాన్ని పగలకొట్టించి ఆస్థానంలో పాయకరావుపేట, తుని భక్తుల ఆర్ధికసహాయంతలో ఆలయాన్ని ఎంతో అందంగా తీర్చిదిద్దారు. ఆలయాన్ని అయితే నిర్మించారు కానీ రంగులు మాత్రం వేయలేదు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత పాండురంగ దేవస్థానానికి ట్రస్టుబోర్డులను నియమించకపోవడంతో ఎవరూ ఆలయ అభివృద్ధికి సహకరించలేదు. కొత్తగా వచ్చిన ఈవో వెంకటాద్రి కొంతమంది భక్తుల ఆర్ధికసహాయంతో పాండురంగస్వామి ఆలయానికి, ఆలయ శిఖరాలకు ముఖద్వారానికి అందమైన రంగులు వేసారు. దీంతో పాండురంగడు ఆలయం కొత్తరంగులతో కళకళలాడిపోతుంది. ఈ సందర్భంగా ఈవో వెంకటాద్రి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిధులు ఇచ్చేవారు ఎవరైనా ఉంటే పాండురంగస్వామి ఆలయాన్ని సంప్రదించాలని అన్నారు. దేవస్థానం నిబంధనల ప్రకారం పాయకరావుపేట, తునిలో ఉన్న పాండురంగస్వామి షాపింగ్‌కాంప్లెక్సులు నిభందనల ప్రకారం నడుచుకుంటున్నాయని అన్నారు. ఎవరైనా దేవస్థానం నిభందనలను అతిక్రమించి షాపులు ఇష్టం వచ్చినట్లు మార్పులుచేస్తే వారికి నోటీసులు జారీచేసి దేవస్థానం నిభందనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈవో వెంకటాద్రి అన్నారు.

# స్వయంభూ ఆలయ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీ



చోడవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 17వ రోజు మజ్జి పంపిణీలో భాగంగా కేశవరపు బాలాజీ ముంజి గణేష్, కే.గణేష్ పెయింటర్ బాబు, జయరాం వారి ఆర్థిక సహాయంతో మానవసేవయే మాధవ సేవ అను శుభసంకల్పంతో బాటసారులకు భక్తులకు సాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వడ్డాది నరసింహామూర్తి పంతులు, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభూ విఘ్నేశ్వరాలయంలో లక్ష్మీగణపతి హోమం

చోడవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో వైశాఖ శుద్ధ చవితి ఆదివారం సందర్భంగా సామూహిక శ్రీ లక్ష్మీ గణపతి హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, దవల ప్రసాద్, మహేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 25 నుంచి గోవాడ వేంకన్న కల్యాణోత్సవం

చోడవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మండలందలో గోవాడ షుగర్స్ ఆవరణంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో 51వ అధ్యయన తిరుకల్యాణ మహోత్సవాలు ఈ నెల 25 నుంచి ప్రారంభమవుతాయని ఆలయ ప్రధాన అర్చకులు గోడవర్తి తిరువెంగళాచార్యులు తెలిపారు. వీటికి సంబంధించిన కరపత్రాలను ఆలయ ప్రాంగణంలో గోవాడ షుగర్స్ ఎండీ సన్యాసినాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ ఏటా ఆనవాయితీగా నిర్వహించే కల్యాణోత్సవాలకు షుగర్స్ యాజమాన్యం సహకారం అందిస్తుందన్నారు. ఆలయ అర్చకులు గోడవర్తి తిరువెంకగళాచార్యులు మాట్లాడుతూ ఈనెల 25 నుంచి వచ్చేనెల 6వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఈనెల 26న కల్యాణరాట సాంప్రదాయబద్దంగా వేస్తామని మే 1న రాత్రి 8గంటల నుంచి కల్యాణం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రూ.1116 చెల్లిస్తే గోత్రనామాలతో పూజలు చేస్తారన్నారు. 6వ తేదీ ఉత్సవాలు ముగింపు రోజున అన్న సమారాధన నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సీఈ ప్రసాద్, సీఏవో సత్యనారాయణ, ఓఎం శ్రీనివాసరాజు, పీఏ రవి, ఆలయం ఇన్‌చార్జి ప్రసాద్‌రాజు పాల్గొన్నారు.

## ఎన్జీవో భవనంపై కూలిన భారీ చెట్టు

చింతపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఆదివారం తెల్లవారు జామున ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. సుమారుగా గంటసేపు కురిసిన ఈ వర్షానికి నాన్ గజిటెడ్ ఉద్యోగ భవనం వద్దనున్న భారీ వృక్షం భవనంపై పడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. భవనానికి ఆనుకొని దుకోణాలు ఉన్నాయి. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

## డా.బిఆర్.అంబేద్కర్ గురుకులాల్లో అడ్మిషన్ కొరకు ప్రవేశ పరీక్ష



పీఎం పాలెం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో ఉన్నటువంటి డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో 2023–24 విద్యాసంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు ఉమ్మడి జిల్లాల్లోని 11 కేంద్రాలలో 5వ తరగతి ప్రవేశపరీక్ష ఉదయం 10లనుండి మధ్యాహ్నం 12ని.ల వరకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశపరీక్ష మద్యాహ్నం 2ని.ల నుండి సాయంత్రం 4.30ని.ల వరకు సజావుగా జరిగింది. విశాఖపట్నం జిల్లాలో గల పాఠశాలలకు 5వ తరగతికి మొత్తం 749 అప్లికేషన్లు రాగా 553 మంది అనగా మొత్తం 75% శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయినారు. అనకాపల్లి జిల్లాలో పాఠశాలలకు 5వ తరగతికి మొత్తం 2746 అప్లికేషన్లు రాగా 2297 మంది అనగా మొత్తం 83% శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయినారు. విశాఖపట్నం జిల్లాలో గల పాఠశాలలు, కళాశాలలకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంనకు మొత్తం 452 అప్లికేషన్లు రాగా 334 మంది అనగా మొత్తం 75% శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయినారు. అనకాపల్లి. జిల్లాలో పాఠశాల, కళాశాలలకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంనకు మొత్తం 1517 అప్లికేషన్లు రాగా 1166 మంది అనగా మొత్తం 79% శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయినారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు కానీ తల్లిదండ్రులకు కానీ ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటి సౌకర్యం, టెంట్లు వేసి తల్లిదండ్రులకు నీడ అలాగే నిరంతరాయమైనటువంటి విద్యుత్తు సరఫరా అన్ని ఏర్పాట్లు కూడా బాగా చేసి ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా పరీక్షలు జరిగాయి. కలెక్టర్ ఆదేశాలమేరకు ఎంఆర్వో, ఎంఈఓ, పోలీస్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ప్రత్యేక అధికారుల నడుమ చాలా పగడ్బందిగా పరీక్ష నిర్వహించడం జరిగింది జిల్లా సమన్వయకర్త ఎస్.రూపవతి తెలిపారు. జిల్లాల్లోని కొత్తిరపల్లి, తాళ్లపాలెం, సబ్బవరం, మేఘాద్రిగెడ్డ, శ్రీకృష్ణాపురం, సీఓఈ మధురవాడ పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష జరిగే విధానలను పరిశీలించి నియమ నిబంధనలను సమర్థవంతంగా పాటించడం పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు.

## యలమంచిలి పట్టణంలో వ్యక్తి మృతి

యలమంచిలి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

యలమంచిలి టౌన్ ఎస్సై పాపి నాయుడు తెలిపిన ప్రకారం యలమంచిలి పట్టణంలో రామచంద్రమ్మ గుడి సమీపంలో నివాసముంటున్న జంగారు సూకరాజు (39) గత కొద్దికాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ ఆదివారం పురుగుల మందు సేవించాడు. వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు తెలిపారు.

## ఏజెన్సీలో క్షయ నిర్మూలనకు ప్రకృతి సంస్థ కృషి


రంపచోడవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



ఏజెన్సీ ఏడు మండలాల్లో క్షయవ్యాధి (టీబీ) నిర్మూలనకు ప్రకృతి స్వచ్ఛంధ సంస్థ రెండేళ్ల కాలం నుంచి క్షేత్రస్థాయిలో పనిచేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2030 సంవత్సరం నాటికి ప్రపంచంలో క్షయను పూర్తిగా నిర్మూలించాలన్న దానిలో భాగంగానే ఈ కార్యక్రమంలో స్టాపెటి వారి సహకారంలో ప్రకృతి సంస్థ ఈ కార్యక్రమా లను చేపట్టింది. భారత ప్రభుత్వం అదే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 2030 నాటికి క్షయవ్యాధి పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశంతి పలు కార్యక్రమాలు విస్తృత స్థాయిలో చేయడం జరుగుతుంది. అం చనా ప్రకారం భారతదేశంలో ప్రతి లక్ష నుండి జనాభాకు 168 మంది క్షయ వ్యాధికి గురవుతున్నట్లు తెలుస్తుంది. భారతదేశంలో 25 లక్షల 95 వేల మంది క్షయవ్యాధిగ్రస్తులు ఉన్నారు. అదేవిధంగా ఏదీలో సంవత్సరానికి దాదాపుగా 60 వేల మంది క్షయ వ్యాధి బారిన పడుతున్నారని ఒక అంచనా క్షయవ్యాధి గణాంకాలు పరిశీలిస్తే సంఖ్యా వరంగా భారతదేశం ప్రపంచ దేశాలతో పోల్చితే 35వ స్థానంలో ఉంది. క్షయ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి పరీక్షలు చేయించి క్షయ ఉన్నట్లు (పాజిటివ్) నిర్ధారణ అయితే క్షయ అధికారుల సమన్వయంతో వారితో మందులు వాడించడం జరుగుతుంది. ఏజెన్సీ ఏడు మండలాల్లో దాదాపుగా 400 క్షయవ్యాధి బారిన పడ్డారు. చాపకింద నీరులా వ్యాప్తి చెందుతున్న క్షయ వ్యాధిపై ప్రకృతి స్వచ్ఛంద సంస్థ ఈ ఏడాది పంచాయితీ స్థాయిలో సర్పంచ్లు, వార్డు మెంబర్లుతో కలిసి క్షయ నిర్మూలనకు వంచేస్తున్నాము. ఏజెన్సీ ప్రాంతంలో వైద్యం కోసం ప్రజలు వనమూలిక వైద్యులు, అల ఎంపీలపై, మందులు కోసం మెడికల్ షాపులపై ఆధారపడుతున్నారు. ప్రకృతి సంస్థ వీరికి ఐటీడీఏ పరిధిలో వనమూలిక వైద్యం చేస్తున్న వైద్యులను 150 నుందిని గుర్తించి వారికి క్షయవ్యాధిపై అవగాహన కల్పించి, మూడు వారాలు మించి జ్వరం వచ్చిన, వారిని మా కార్యకర్తలకు తెలియచేస్తే, వారి వద్ద నుంచి నూటమ్ కలెక్ట్ చేసి దానిని పరీక్ష చేయింది, పాజిటివ్ ఉంటే వారిని ప్రభుత్వ క్షయ నిర్మూలన అధికారులకు అనుసంధానం చేయడం సమాజంలో మార్పు రావడానికి మహిళాల పాత్ర వహిస్తారని ఏజెన్సీలో ఉన్న ప్రతి గ్రామం నుంచి ఇద్దరు మహిళాలను యాక్టివిస్టులుగా గుర్తించి వారికి క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ మరియు ఏజెన్సీలో పనిచేస్తున్న ఆం ఎంపీ డాక్టర్స్కు, మెడికల్ షాపుల వద్ద క్షయవ్యాధిపై వారికి పూర్తిగా అవగాహన కల్పించి, వ్యాధిగ్రస్తులను టెస్టులు చేయించుకునే విధంగా ప్రోత్సాహించాలని తెలియజేయడం, ఈ అవగాహన మంచి ఫలితాలు రావడంతో చాలా మంది పరీక్షలు చేయించుకోవడం జరిగింది. క్షయవ్యాధిగ్రస్తులకు ఉన్న హక్కులను వారు కాపాడుకునే విధంగా వారికి పూర్తిగా అవగాహన కల్పించడంతో పాటుగా ఏజెన్సీ ప్రాంతంలో వారికి ఉన్న సమస్యలపై సమగ్రమైన సర్వేను పూర్తి చేసి ఒక నివేదికను ప్రకృతి సంస్థ ఆధ్వర్యంలో తయారు చేసి వాటిని మళ్లీ ప్రజలకు అందజేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్షయవ్యాధి బాధితుల వేదికలపై ఈ నివేదికను పంచుకోవడం జరుగుతుంది. ఏజెన్సీ ఏడు మండలాల్లో నిజంగా ఎంత మంది క్షయవ్యాధి బాధితులు ఉన్నారనే డేటా ఖచ్చితంగా సమాచారం లేకపోవడం వలన కూడా నిర్మూలనకు తగిన కార్యక్రమాలు రూపొందించడానికి ఇబ్బందిగా ఉంది. ప్రతి మండలంలో ఎంత మంది ఉన్నారనేది గుర్తించి వారి టీవీ చికిత్స కోసం చేయించేందుకు చర్యలు తీసుకోవాలి. దీనిలో భాగంగా ప్రతి పంచాయితీ నుంచి తమ పంచాయితీని క్షయరహిత పంచాయితీగా తీర్చిదిద్దుతామని తీర్మానం తీసుకోవడం జరిగింది. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ఏడు మండలాల్లో 120 పంచాయితీలు ఉండగా ఇప్పటికి సుమారుగా 35 పంచాయితీల్లో ఈ కార్యక్రమం పూర్తి చేశాము. సర్పంచ్లు, వార్డు మెంబర్లు, ప్రతి రోజు స్థానికులతో సంబంధాలు కలిగి ఉంటారు. దీంతో వారి ద్వారా ఆ గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాము. క్షయ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నదే మా లక్ష్యం అని క్షయ అంటు వ్యాధి కావడంతో ప్రభుకుండా చూడాలని క్షయతో బాధ పడుతున్న వ్యక్తి ద్వారా పది మందికి వ్యాప్తి చెందే అవకాశం ఉంది. గత ఏడాది ప్రకృతి సంస్థ మండల కోఆర్డినేటర్లు ద్వారా క్షయ లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు చేయించడం జరిగింది. క్షయ లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు చేయించుకునే విధంగా అవగాహన కల్పించడం మందులు వాడటం. ద్వారా క్షయ పూర్తిగా నయం అవుతుంది. క్షయ వ్యాధిగ్రస్తులకు ఉన్న హక్కులు వారికి 25 రకాల హక్కులు ఉన్నాయి. వాటిపై అవగాహన కల్పించేందుకు కరపత్రాలు, ప్రచురించి అందజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ప్రకృతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ జి సుబ్బరాజు ఏపీ తెలంగాణ ఎస్టాప్ కన్సల్టెంట్ కాశీ అప్పన్ నెంబర్ భాజాపల్లి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్యకు వికలాంగులు అర్హులా..కాదా?

మాడుగుల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



ప్రభుత్వ పథకంలో ఒకటైన మిషన్ వాత్సల్య ఈ ప్రోగ్రాంలో వికలాంగుల అర్హులో కాదో తెలి యడం లేదని వికలాంగుల సంక్షేమ సంఘం ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఇచ్చిన జీవో ప్రకారం పోషించలేని వికలాంగులు తల్లిదండ్రులుగా ఉంటే వికలాంగుల పిల్లలకి ఈ మిషన్ వాత్సల్య స్కీమ్ వర్తిస్తుందని ఉంది అయితే ఈ విషయమై అంగన వాడి టీచర్ని సంప్రదించగా వారు దరఖాస్తు ఇస్తున్నారు కానీ స్పష్టత ఇవ్వడం లేదని వికలాంగుల సం క్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలలో కొన్ని మండలాల్లో అంగన్వాడీ టీచర్లు వికలాంగులు అర్హులని దరఖాస్తులు తీసుకుంటున్నారని, కొన్ని మండలాల్లో వికలాంగుల అర్హులు కాదని అంగన్వాడీ టీచర్లు అధికారులు చెబుతున్నారు. దీనికోసమై ప్రభుత్వ అధికారులు కూడా సంప్రదించగా వాళ్లు కూడా సరియైన వివరణ ఇవ్వలేదని చెబుతున్నారు. ఇంకా ఎవరిని అడగాలో తెలియటం లేదనీ కాబట్టి సంబంధిత అధికారులు ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలని వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోడవలం దుగ్గిరాల వెంకట రవికుమార్, సభ్యులు సింగంపల్లి అనంతరావు సరకడం నాగభూషణం తదితరులు కోరుతున్నారు.

## 25న విశాఖ కలెక్టరేట్ వద్ద ధర్నా

పీఎం పాలెం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని, అలాగే అవుట్సోర్సింగ్ ఉద్యోగాలకు సమానపనికి సమానవేతనం ఇస్తూ జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని 25న విశాఖ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ఏపి కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసి సుమన్ జిల్లా ఇన్చార్జ్ పల్లి మోహన్, నాయకులు సురేష్, బ్రహ్మం, గోపి, సాయి గౌతమ, జయ శాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నాకు జిల్లాలోని అన్ని డిపార్ట్మెంట్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు హాజరు కావాలని కోరారు.

## శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవం విజయవంతం చేయండి

### గోడ పత్రికను విడుదల చేసిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ ఏప్రిల్ 23, ప్రభాతవార్త



అరకులోయ పట్టణంలో మే 1,2,3 తేదీలలో జరగనున్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కోరారు. కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన గోడపత్రికను దేవాలయం ఆలయ, ఉత్సవ కమిటీల చైర్మన్లు సమర్థి రఘునాద్, శీలం అప్పల రాం, కమిటీల గౌరవ అధ్యక్షులు, గౌరవ సలహాదారులు, ఇతర నాయకులు సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలను తిలకించడానికి అల్లూరి జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు తరలివస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేయాలన్నారు. వైభవోపేతంగా జరిగే స్వామివారి కళ్యాణ మహో త్సవాల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్ శీలం అప్పల రాము, ఆలయ కమిటీ చైర్మన్ సమర్థి రఘు నాథ్, ఉపాధ్యక్షులు యు రంగరాజు, దేవభక్తు ల వెంకట రావు, ప్రధాన కార్యదర్శి అర్జున్, సహాయ కార్యదర్శి పాంగి మోహన్ రావు, గౌరవ సలహాదారులు గెద్దం నరసింగరావు, కొల్లా రమేష్, లక్కి డాపు పైడిరాజు, కోశాధికారి కొర్రా రామారావు, అప్పన్న (అప్పు), కామేష్, గెమ్మెలి బాబురావు, మాట్లాడుతూ వెంకన్న కళ్యాణ మహోత్సవాలు ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా స్థానిక శాసనసభ్యులు చెట్టి పాల్గుణ, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు సహకారంతో, ప్రజల భాగస్వామ్యంతో స్వామి వారి వేడుకను అంగరంగ వైభవంగా జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారి దేవాలయం నుండి ఆర్ అండ్ బి కార్యాలయం, అలాగే సెరికల్చర్ కార్యాలయం వరకు ఇరువైపులా విద్యుత్ దీపాలంకరణ కు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మే 1వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుండి స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, బాలరాజు, మల్లేష్ నాయక్, ఆలయ ఉత్సవ కమిటీ, నాయకులు సభ్యులు రమేష్, బషీర్, నాని, ఎల్లారి తదితరులు పాల్గొన్నారు.

## ఫిలిం క్లబ్‌లో తంబోలా పోటీలు

భీమునిపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



బీచ్ రోడ్ తిమ్మాపురంలోని వైజాగ్ ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులకు తంబొలా పోటీలు ఆదివారం సాయింత్రం జరిగాయి. ఈ పోటీల్లో విజేతగా నిలిచిన విశాఖకు చెందిన సునీత దుగ్గల్ మనోజ్‌లకు హీరో ప్లెజర్ వాహనాన్ని బహుమతిగా అందించారు. విఎఫ్ఎన్‌సిసి కోశాధికారి గోపీనాథ్ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ విభాగం అధ్యక్షులు కంటిపూడి వెంకటేశ్వరరావు, శ్రీ హర్ష మోటార్స్ డైరెక్టర్ సురేష్ కోట పాటి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి హోమం



చోడవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో వైశాఖ శుద్ధ చవితి పురస్కరించుకొని ఆదివారం స్వామివారి సన్నిధిలో సామూహిక శ్రీ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ఆలయ అర్చకుడు పరమాంజలి చలపతి ఆధ్వర్యంలో అర్చక బృందం హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీ మోద కొండమ్మవారి మాలధారణ కార్యక్రమం

భీమునిపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



ప్రతి ఏడాదీ వలె ఈ ఏడాది కూడా ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం మాడుగుల గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మవారి మాలధారణ కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పుల్లేటి కుర్తి శ్రీనివాసరావు చేతులు మీదుగా ఆలయంలో జరిగిన కార్యక్రమంలో భక్తులు అమ్మవారి మాలలు ధరించారు. వైశాఖ మాసం కావడంతో తెల్లవారు జామున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 30 ఏళ్ల కిందట రిటైర్డ్ ఉద్యోగి కీర్తి శేషులు గన్నంరాజు సుబ్బారావు మాస్టారు ప్రారంభించిన ఈ మాల ధారణకు రోజు రోజుకు ఆదరణ పెరుగుతుంది. ఈ ప్రాంతీయులే కాకుండా పట్టణ వాసులు కూడా మోదకొండమ్మ తల్లి మాలల ధరించి వారి వారి భక్తి భావాన్ని చాటుకుంటున్నారు. ఆదివారం ప్రారంభమైన అమ్మవారి దీక్షలు అమ్మవారి దీక్షలు 41 రోజులు చేపట్టి దీక్ష విరమిస్తారు. వచ్చే నెలలో అమ్మవారి కొలువు ప్రారంభించి జూన్ మొదటి వారంలో పండుగ నిర్వహిస్తారు. అప్పటివరకు దీక్షలు కొనసాగించి అనంతరం విరమిస్తారని గురుమాతలు పల్లా సత్తిబాబు, గండి రామకృష్ణ, కొమ్మన పల్లి కొండబాబు, గండి రామకృష్ణ తెలిపారు.

## నేడు సచివాలయ భవనం ప్రారంభం

మాడుగుల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మాడుగుల మండలం సాగరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సోమవారం ప్రారంభించినట్లు ఎంపీపీవీ రామధర్మజ ఆదివారం తెలిపారు. అనంతరం సాగరం గ్రామంలో జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని చెప్పారు. అలాగే ఈనెల 25న ఢీ గుడివాడ గ్రామంలో కూడా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు చెప్పారు.

## అప్పన్న దర్శనం అద్భుతం

### ఏర్పాట్లు అట్టర్ ఫ్లాప్ -మంత్రులకు, అధికారులకు నిరశన సెగ


విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో భక్తుల అవస్థలు వర్ణనాతీతం. అధికారుల ఏర్పాట్లు చేయడంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1500 వివిఐపి టికెట్లను నియంత్రించకపోవడం దీనికి ప్రధాన కారణమని భక్తులు మండిపడుతున్నారు. ఈఓ డౌన్ డౌన్ అంటూ క్యూలైన్లలో ఉన్న భక్తులు నినాదాలు చేశారు. దర్శనానికి వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యన్నారాయణ, బొత్సా సత్య నారాయణ, ఇతర అధికారులను నిలదీశారు. భక్తులకు ఎటువంటి మంచినీటి సౌకర్యం కల్పించక పోవ డంపై కళ్లు తిరిగిపడిపోయిన సందర్భం చోటుచేసుకుంది. విశాఖ శారద పీఠాధిపతులు స్వరూపానంద స్వామి, స్వత్మానంద స్వాములు స్వామి వారి దర్శనం అనంతరం చందనోత్సవం ఏర్పాట్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు చందనోత్సవం జరిగినట్లు ఎప్పుడూ జరగలేదని గర్భాలయంలో పోలీ సులు జులుం ఎక్కువయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులకు ఎటువంటి సౌకర్యాలు లేకపోగా దేవస్థానం అధికారులు, పోలీసుల ఇష్టారాజ్యంగా అయ్యిపోయిందన్నారు. ఆరు నెలలుగా దేవాలయానికి ఈఓ లేకుండా ఇన్‌చార్జ్‌తో నడపడం దారుణమని గర్భాలయంలో ఆచారం మడి సంప్రదాయం లేకుండా పోలీసుల మయం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింహాచలం చరిత్రలో ఈరోజు దుర్మార్గమైన రోజని లైన్లలో ఉన్న భక్తులను చూస్తే కళ్ళలో నీళ్ళు వస్తున్నాయని అసలు దర్శనానికి ఎందుకు వచ్చానని అనిపించిందని ఆవేదన చెందారు. ఈ వీఐపిల దర్శన మేమిటి, అప్పన్న స్వామి పేదల దేముడని ధనవంతుడు దేముడు కాదని స్వామీజీ అన్నారు.

## ఉచితంగా మజ్జిగ పంపిణీ

పీఎం పాలెం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



విశాఖపట్నం నాయుడుతోట దరి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సిబ్బంది చందనోత్సవం భక్తులకు ఉచితంగా చల్లని మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. సుమారు 12 వేల మజ్జిగ ప్యాకెట్లు, మంచినీరును భక్తులకు ఉచితంగా పంపిణీ చేసి భక్తుల మన్ననలను పొందారు. ఎండ వేడిమికి తట్టుకొని భక్తులకు ఉచితంగా మజ్జిగ, మంచినీరును పంపిణీ చేయడం పట్ల భక్తులు శంకర్ ఫౌండేషన్ సిబ్బందిని ఎంతగానో కొనియాడారు. కంటి వైద్యంలో నాణ్యమైన సేవలందిస్తున్న శంకరం ఫౌండేషనం ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల భక్తులు, అధికారులు, ఎంతగానో ప్రశంసించారు. శంకర్ ఫౌండేషన్ సిబ్బంది వినోద్‌కుమార్, పద్మ, లక్ష్మి, సుధారాణి, శాస్త్రి, మూర్తి, చంద్రశేఖర్, లంకా శ్రీనివాస్, శివ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దూకుడు పెంచిన సిబిఐ

### వైఎస్ వివేకా, వైఎస్ అవినాష్‌ల ఇళ్లు పరిశీలన

### వివేకా కంప్యూటరు ఆపరేటరు ఇనయతుల్లాను విచారించిన సిబిఐ

**పులివెందుల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ దూకుడు పెంచింది. ఆదివారం సీబీఐ అధికారులు సీన్ రీకన్‌స్ట్రక్షన్‌లో భాగంగా పులివెందులలోని వైఎస్ వివేకానందరెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల ఇళ్లను మరోమారు పరిశీలించారు. వీరి ఇళ్ల మధ్య దూరాన్ని కూడా కొలిచారు. అలాగే వివేకా హత్యకు ముందు, తరువాత హంతకులు వెళ్లిన ప్రదేశాలను పరిశీలించారు. వివేకా కంప్యూటరు ఆపరేటరు ఇనయతుల్లాను కారులో ఎక్కించుకుని విచారిస్తూ అవినాష్‌రెడ్డి ఇంటికి తీసుకువెళ్లారు. వివేకా హత్య జరిగిన రోజున వివేకా భౌతికకాయాన్ని ఇనయతుల్లా ఫోటోలు, వీడియోలు తీసి వివేకా కుటుంబ సభ్యులకు పంపించారు. ఉదయం సమయంలో, సాక్షాలను తుడిచే సమయంలో అక్కడ ఎవరెవరు ఉన్నారు, వాళ్లు ఏమి సూచనలు చేశారు.. అనే విషయం మీద కూడా విచారించి అతను చెప్పిన విషయాలను నమోదు చేసుకున్నారు. అలాగే ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి రమణారెడ్డిని రింగ్ రోడ్డులో ఉన్న శ్రీకృష్ణ దేవాలయం దగ్గర విచారించారు.

## ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** వార్త జాతీయ దినపత్రిక ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ గౌరవ్ సంఘీ పుట్టినరోజు పురస్కరించుకుని ఆదివారం మధ్యాహ్నం అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం మేయర్ వసీం హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయిట్రస్ట్ సిబ్బంది, వార్త సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన ఈకార్యక్రమంలో వార్త మేనేజర్ మధుసూదన్, బ్యూరో ఇన్‌చార్జ్ భోగేశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీధర్, వార్త రిపోర్టర్లు రమణ, మల్లేష్, వెంకటరెడ్డి, సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వార్త ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ గౌరవ్ సంఘీ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం అభినందనీయమని, వైద్య సేవల కోసం వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చే రోగులకు వారి సహాయకులకు అన్నదానం చేయడం దాతలకు స్ఫూర్తిదాయకమన్నారు.

## జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం

### అర్హతే ప్రామాణికంగా పథకాల లబ్ధి: ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**సంబేపల్లె, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** జగనన్న పాలనలో సంక్షేమం విప్లవం కొనసాగుతోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామంలో ఉదయం 6 గంటలకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కడియాలవాండ్లపల్లె, కె.కె.హరిజనవాడ, చిన్నబిడికి, మొరంవడ్డెపలెన్ల, బండకాడపల్లె, రాజువారిపల్లె హరిజనవాడ, పెద్ద బిడికి, పరకలబండ, బిడికి, బురుజుకాడ హరిజన వాడలలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణు వర్ధన్‌రెడ్డి, ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రారెడ్డి, జడ్పీటీసీ గొర్ల కవిత, గొర్ల రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ వెంకట రమణ నాయక్, లయన్ ఎర్రపురెడ్డి బ్రహ్మానందరెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, వాయల్పాటి ఆనందకుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, శివారెడ్డిలతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటా ఎకాంత్‌రెడ్డి పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరిస్తూ ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ ప్రజలతో మమేకమయ్యారు. కడియాలవాండ్లపల్లెలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్రనాయుడులు ఎమ్మెల్యేని దుశ్శాలు వాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మహేశ్వరి, ఎంపీడీవో నరసిం హులు, రాష్ట్ర కార్యదర్శి జేసీఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీపీ నాగిరెడ్డి, కిశోర్‌రెడ్డి, మాధవయ్య, ఎంఎస్ వెంకటరమణ నాయుడు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ బుల్లి వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ శివయ్య, రమణారెడ్డి, లాయర్ శ్రీనివాసులురెడ్డి, శంకరయ్య నాయుడు, తిరుపాల్ నాయక్, డీలర్ వెంకటేశ్వర నాయుడు, జనార్ధన్ నాయుడు, ఉమా మహేశ్వరనాయుడు, మహేశ్వర, పెరుమాళ్, సోని నాయక్, వెంకటేశ్వరనాయుడు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించిన యువతిపై పైశాచికత్వం ప్రదర్శించిన ఘనుడు

### ఇంజినీరింగ్ విద్యార్థినిపై వేడినూనె పోసిన ప్రబుద్ధుడు

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రేమించి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి ఒక యువతిని గదిలో నిర్బంధించి లైంగిక వేధింపులకు గురిచేయడమే కాకుండా తన పైశాచికత్వంతో ఏకంగా ఆ యువతి శరీరంపై వేడినూనె పోసి తీవ్రంగా గాయపర్చిన సంఘటన దుగ్గిరాల గ్రామంలో చోటు చేసుకుంది. సభ్య సమాజం తలదించుకునేలా జరిగిన ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది. రాష్ట్రంలో యువతులపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్న తరుణంలో అందుకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం దిశ వంటి పటిష్ట చట్టాలు తీసుకువచ్చి అమలు చేస్తున్నప్పటికీ దాడులు కొనసాగుతూనే వున్నాయి. దుగ్గిరాల గ్రామంలో చోటు చేసుకున్న ఈ సంఘటనలకు సంబంధించి బాధితురాలు తెలిపిన లు ఇలా వున్నాయి. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలంలోని దుగ్గిరాల గ్రామానికి చెందిన కంచర్ల ప్రియాంక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కాకినాడ నగరంలో గల జెఎన్‌టియు కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తుంది. అయితే ఈమెను గత కొంతకాలంగా దుగ్గిరాల గ్రామంలోని జోసెఫ్ నగర్‌కు చెందిన సదర్ల అనుదీప్ అనే యువకుడు ప్రేమిస్తున్నానని వెంట పడ్డాడు. అయితే ఆ కుర్రవాడి మాటలు నమ్మిన ఆ యువతి అతనితో చనువుగా వుండసాగింది. ఇదే అదునుగా చూసుకున్న అనుదీప్ ఈ నెల 10వ తేదీన కాకినాడ వెళ్ళి ప్రియాంకను ఈస్టర్ సెలవులకు ఏలూరు తీసుకువచ్చి ఒక ఇంట్లో వుంచాడు. ప్రియాంకను మాయమాటలతో లోబర్చుకుని లైంగికంగా వేధింపులకు గురిచేయడం ప్రారంభించాడు. అయితే ప్రియాంక తనను పెళ్ళి చేసుకోవాలని అడగటంతో కోపోద్రిక్తుడైన అనుదీప్ విచక్షణ కోల్పోయాడు. ఈ నెల 22వ తేదీ రాత్రి పూటుగా మద్యం సేవించి వచ్చిన అనుదీప్ ప్రియాంక కాళ్ళు, చేతులు కట్టివేసి నూనె వేడి చేసి ఆమె కాళ్ళు, చేతులపై పోశాడు. శరీరంపై బొబ్బలు వచ్చిన ప్రయాంక కన్నీటి పర్యంతమవుతుండగానే ఆమెను మరోసారి లైంగిక వేధింపులకు గురిచేశాడు. దీంతో ప్రియాంక కేకలు వేస్తుండగా అనుదీప్ ఆమె తలను గోడకేసి బలంగా కొట్టే ప్రయత్నం చేయడంతో వెంటనే ప్రియాంక అతనిని తోసివేసి తప్పించుకుని బయటకు వచ్చేసింది. అనంతరం జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే హుటాహుటిన తల్లిదండ్రులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రియాంకను చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రియాంకను పరీక్షించిన వైద్యులు ఆమె ఆరోగ్యం నిలకడగానే వుందని చెప్పారు.

కేసును త్రీ టౌన్ సిఐ వరప్రసాద్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని ప్రియాంకను, ఆమె తల్లిదండ్రులను పరామర్శించారు. జరిగిన విషయం అడిగి తెలుసుకుని ఆసుపత్రి వైద్యులతో ప్రియాంక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రియాంకకు మెరుగైన వైద్యం అందించాలని సూచించడంతో పాటు ఆసుపత్రిలో సౌకర్యాలపై వైద్యాధికారులను ప్రశ్నించారు.

## పట్టాల చట్టాలను సవరించే ఆలోచనలో సర్కార్

### కంపెనీ భూములకూ దస్తావేజులు : రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన

**నరసాపురం - ప్రభాతవార్త :** రాష్ట్రంలో 25 సంవత్సరాలుగా పట్టాలు పొంది అనుభవిస్తున్న ఆస్తుల విషయమై పట్టాల చట్టాలను సవరించి వారు కూడా ఆ ఆస్థులను అమ్ముకునేందుకు వీలుగా చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని రాష్ట్ర రెవెన్యూ అండ్ రిజిస్ట్రేషన్ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. దర్బరేవులో 1754 ఎకరాల కంపెనీ భూములను 1602 మంది రైతులకు దస్తావేజులుగా పట్టాలనుమార్చి వాటిని ఆదివారం జరిగిన బహిరంగ సభలో రైతులకు అందజేసారు. నిరుపేదలకు పట్టాలివ్వడంలో భూమిని పంపిణీచేయడంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆ తరువాత ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల హృదయాల్లో ఎంతో గొప్పస్థానాన్ని పొందారన్నారు. పేదలకు భూపంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. చిన్న గ్రామంలో 1754 ఎకరాల భూమిని 1602 మంది రైతులకు ఇవ్వడం సామాన్య విషయం కాదన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని సాధించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అభినందనీయులని ఈ కృషి ఆయనకే దక్కుతుందన్నారు. ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమన్నారు. నరసాపురం నియోజకవర్గంలో 20 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని రైతులు లీజుకు తీసుకుని సాగుచేస్తూ వారికి న్యాయంగా రావాల్సిన రాయితీలు అందక ఇబ్బందిపడుతున్నారని అది గుర్తించి చట్టాలను సవరించి అనధికార భూమిని జిరాయితీ భూమిగా మార్చి కేవలం ఒకే ఒక్క వంద రూపాయల ఖర్చుతో ప్రభుత్వమే రిజిస్ట్రేషన్‌చేసి వారికి డాక్యుమెంట్ అందించిన ఘనత ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. గొప్ప పారద ర్శకతతో ఈ పనిచేయడం జరిగిందన్నారు. కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్, సబ్‌కలెక్టర్ ఎం. సూర్య తేజ, పి.డి. రాజు, చైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకట రమణ, ఎంపిపి మైలాబత్తుల సోని, ఎఎంసి చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, బొక్కా రాధాకృష్ణ, తహశీల్దారు ఎస్.ఎం.ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు. తొలుత మంత్రి రైతులకు దస్తావేజులు పంపిణీచేసారు.

# ముఖ్యమంత్రి సభాస్థలి ఖరారు

## – ఏర్పాట్లు ప్రారంభించిన యంత్రాంగం



**భోగాపురం, ఏప్రిల్ 23 (ప్రభాత వార్త) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి బహిరంగ సభ నిర్వహించే ప్రదేశం ఖరారయ్యింది. మే 3న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి, భోగాపురం మండలం ఎ.రాయవలససవరవిల్లి గ్రామాల వద్ద సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం అక్కడ బహిరంగ సభను నిర్వహిస్తారు. ఇక్కడినుంచే చింతపల్లి జెట్టీ నిర్మాణం, తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు పెండింగ్ పనులను ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభ స్థలాన్ని, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నెల్లిమర్ల ఎంఎల్ఏ బడుకొండ అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్, ఎస్‌పి దీపిక ఆదివారం ఉదయం పరిశీలించారు. సభా వేదిక, విఐపి గ్యాలరీ, హెలీప్యాడ్, పైలాన్ ఏర్పాటు, వాహనాలకు పార్కింగ్ తదితర అంశాలపై చర్చించి ఖరారు చేశారు. హెలీప్యాడ్ కోసం ఏ రాయవలస వద్దనున్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఆమోదించారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, ఆర్ అండ్‌బి ఎస్ఈ జయశ్రీ, ఇఇ రమణ, తాశిల్దార్ కె.శ్రీనివాసరావు, ఎయిర్‌పోర్ట్ భూసేకరణ సమన్వయాధికారి అప్పలనాయుడు, జిఎంఆర్ సిఈఓ మణ్మయ్, ప్రాజెక్టు మేనేజర్ రామరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**ఉత్తరాంధ్రకు తలమానికం : జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు :**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు తలమానికమని, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, మే 3న శంకుస్థాపన చేయడం ద్వారా, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కలను ముఖ్యమంత్రి నెరవేర్చనున్నారని అన్నారు. ఇటీవలే శ్రీకాకుళం జిల్లాలో మూలపేట సీ పోర్టుకు సిఎం శంకుస్థాపన చేశారని, విశాఖపట్నం కార్యనిర్వాహక రాజధానిగా ప్రకటించారని, ఇప్పుడు జిల్లాలో ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేయడం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని, ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. అందువల్ల ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని, విజయవంతం చేయాలని ఆయన జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.

**సభను విజయవంతం చేయాలి : ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పనాయుడు :**

మే 3న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన చేయనున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లిమర్ల ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయం కేవలం తమ నియోజకవర్గానికే కాకుండా, ఉత్తరాంధ్ర జిల్లాలకే ఎంతో ప్రతిష్టాత్మక మని పేర్కొన్నారు. గత ప్రభుత్వం భూసేకరణ చేయకుండానే, ఎన్నికల ముందు హడివిడిగా ఉత్తుత్తి శంకుస్థాపన చేసిందని విమర్శించారు. నిర్వాసితులు, నాయకులపై 18 కేసులు నమోదు చేసి, వారిని ఎన్నోరకాలుగా ఇబ్బంది పెట్టిందన్నారు. దాదాపు నాలుగేళ్లపాటు తమ ప్రభుత్వం ఎంత గానో కృషి చేసి, భూ సేకరణను పూర్తి చేసి, నిర్వాసితులకు న్యాయం చేసి, వారికి పూర్తిగా పునరా వాసం కల్పించిన తరువాతే, శంకుస్థాపన చేస్తున్నామని చెప్పారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే, వాటిని సిఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంఎల్ఏ హామీ ఇచ్చారు.

# వైసీపీ పాలనలో అన్ని అక్రమాలే : మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని వైసీపీ పాలనలో అన్ని అక్రమాలే చోటుచేసుకుంటు న్నాయని ధనార్జనే ధ్యేయంగా నాయకులు పరిపాలన సాగిస్తు న్నారని ఎస్.కోట టీడీపీపార్టీ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. ఆదివారం జామి మండలం జాగరంలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైసీపీ పాలనలో గడచిన నాలుగేళ్ళలో ఈరోజు ఇటు కూలీ అటు పేదవాడు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదల, కరెంటు చార్జీలు, పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు ఇలా అన్ని రకాలుగా వైసీపీ ప్రభుత్వం ప్రజలపై భారం మోపింద న్నారు. ఇక ఉద్యోగవకాశాలు లేక యువత భవిష్యత్తును నాశనం చేశారని ఆరోపించారు. సంక్షేమ పథకాలు పేరుతో ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారని రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల్లో ముంచేరాని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం జరగాలంటే దేశంలోనే ఒకేఒక్కడు చంద్రబాబు తోనే సాధ్యమని ఆమె తెలిపారు. మరి ఇప్పటికే యువనేత లోకేష్ బాబు పాదయాత్రతో ప్రజలు నుంచి వస్తున్న స్పందన చూసి వైసీపీ పార్టీలో వణుకు మొదలైందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లి టీడీపీ పార్టీ అధికారం చేపడుతుందని వైసీపీ అవినీతి అక్రమాలను బయటకు తీస్తామని ఆమె చాలెంజ్ విసిరారు. ఈకార్యక్రమంలో జామి మండలపార్టీ మాజీ అధ్యక్షుడు గనివాడ ఎర్నినాయుడు, మండల ప్రధాన కార్యదర్శి వర్రి రమణ, మాజీ సర్పంచ్ రాము, యూనిట్ ఇన్‌ఛార్జ్ సన్యాసిరావు పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలో ప్రపంచ పుస్తక దినోత్సవ వేడుక



**సాలూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

సాలూరు పట్టణ కోటవీధిలో ఉన్న వెంకట విద్యాగిరి పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ కోడూరి సాయి శ్రీనివాస్ మాస్టర్ ఆధ్వ ర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం పిల్లల మధ్య ఘనంగా నిర్వహిం చారు. ఆదివారం ఉదయం ఈ కార్యక్రమంలో ముందుగా సాయి మాస్టర్ సరస్వతిమాత చిత్రపటం దగ్గర జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు 1995 ప్యారిస్ సమావేశంలో పుస్తకాలుకు, రచయితలకు గౌరవ సమర్పణ చేయాలనే నిర్ణయాన్ని చేపట్టిందన్నారు. యువతరాన్ని చదువు వైపునకు ఆకర్షించే ఉద్దేశంతో, ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన రచయితలు జన్మించిన తేదీలు అదే విధంగా మరణించిన తేదీలు ఏప్రిల్ 23న ఎక్కువగా ఉండటం చేత ఇదే రోజున ప్రపంచ పుస్తక దినోత్సవంగా జరపడానికి నిర్ణయించా రని స్పష్టం చేశారు. పిల్లలంతా చిన్నప్పటి నుండే నిరంతరం పుస్తకాలను చదవడం అలవాటుగా చేసుకోవాలని సాయిమాస్టర్ తెలియజేసారు.

# అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు



**విజయనగరం, ఏప్రిల్ 23 (ప్రభాత వార్త) :**

అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కామాక్షి నగర్, అయ్యన్న పేట జంక్షన్ వద్ద ఎస్సీ, బీసీ కోలనీలో క్లబ్ వ్యవ స్థాపకధ్యక్షుడు, విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) మజ్జిగ చలివేంద్రాన్ని నిర్వహించారు. ఈ చలివేంద్రానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ క్రోతు సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో దాహార్తిని ప్రజలకు తీర్చడం వెలకట్టలేని పుణ్యకార్యమని, స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్ క్లబ్బులు ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగ పడాలన్నారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన ప్రజలంతా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. క్లబ్ అధ్యక్షుడు బాలు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో రెండు నెలలు పాటు క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాస్టారు, క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతిరావు, క్లబ్ ఉపాధ్యక్షుడు పిడుగు సతీష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి లోపింటి కళ్యాణ్, డిస్ట్రిక్ట్ 102 క్యాబినెట్ కార్యదర్శి త్యాడ చిరంజీవి రావు, క్యాబినెట్ కోశాధికారి కె.వి.రమణ మూర్తి, డిప్యూటీ గవర్నర్ ఈపు విజయ్ కుమార్ మాస్టారు, శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు (సి.హెచ్.రమణ) ఫ్రెండ్స్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పప్పు విశ్వనాథం, తోషిని వాలా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు డి.సన్యాసిరాజు, శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ సభ్యులు వై.నలమారాజు, శ్రీనివాస్ మాస్టారు, పైడయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి తెలుగుదేశం హయాంలోనే : కిమిడి



**గరివిడి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

చీపురుపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కిమిడి మృణాళిని హయాంలోనే అభివృద్ధి జరిగిందని జిల్లా టీడీసీ పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున స్పష్టం చేశారు. ఈ మేరకు టీడీపీ హయాంలో చీపురు పల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులకి సంబంధించిన సెల్ఫీ చిత్రాలను ఆయన ప్రదర్శిం చారు. చీపురుపల్లిలో ప్రభుత్వ ఆసుపత్రి, గరివిడి మోడల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు మృణాళిని హయాంలోనే ఏరాపటు జరిగాయని, కోట్ల రూపాయల నిధులు మంజూరు నిర్మిత భవనాలు చిత్రాలను ఆయన వివరించారు. టీడీపీ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమమని ఆయన స్పష్టీకరించారు. ఈ సెల్ఫీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపిపి పైల బలరాం, రౌతు కామునాయుడు, సారేపాక సురేష్, ఆరతిసాహు, గరిడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా రంగంపై మక్కువతో కొత్త సినిమా



**విజయనగరం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

స్థానిక దాసన్నపేట కాళికాదేవి ఆలయంలో కొత్త సినిమా స్క్రిప్ట్‌ను సినిమా దర్శకుడు, ఔత్సాహిక దర్శకుడు బీటెక్ రాంబాబు (రాము) ఆధ్వర్యంలో అమ్మవారికి సమర్పణ కార్యక్రమం జరిగింది. అనంతరం దర్శకులు మీడియాతో మాట్లాడుతూ నేను విజయనగరం జిల్లా పిన వేమలికి చెందిన వాడినని సినిమా రంగంపై మక్కువతో గత కొన్నేళ్లుగా సినిమా రంగంలో వివిధ విభాగాల్లో అనుభవం సంపాదించి ఇప్పుడు స్వయంగా తెలుగు సినిమాకి దర్శకత్వం వహించే అవకాశం వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. లక్ష్మి బ్యానర్‌పై జాన్ రమేష్ హీరోగా, కన్నడ హీరోయిన్ శాంతిక హీరోయిన్‌గా ఈ సినిమాలో నటిస్తున్నారని దర్శకుడు వెల్లడించారు. స్థానిక కాళికాదేవి ఆలయంలో ముందుగా సినిమా స్క్రిప్ట్‌ను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించామని అనంతరం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. సినిమాకు ఆనందతీరం అనే టైటిల్ రిజిష్టర్ చేసటినట్లు దర్శకుడు స్పష్టం చేశారు. ఈ సినిమాకు కాపు శైలజ నిర్మాతగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడితో పాటు క్యారెక్టర్ ఆర్టిస్టు సన్యాసిరావు, లక్ష్మి, ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకం మనిషి యొక్క ఆలోచన శక్తిని పెంచుతుంది



**విజయనగరం టౌన్, ఏప్రిల్23 (ప్రభాత వార్త) :**

పుస్తకం మనిషి ఆలోచన శక్తిని పెంచుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎన్.లలిత కొనియారు. ఆదివారం ముందుగా ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా విజయనగరం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో విలువలు ఉన్న వ్యక్తులుగా జీవించడానికి పుస్తకాలు ఉపయోగపడతాయని తెలిపారు. రచయితలు, పబ్లిషర్స్, పుస్తకాల ఆవశ్యకతను యునెస్కో గుర్తిస్తూ 1955లో ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవంగా గుర్తించారని తెలియజేశారు. పుస్తకం చదవడం ద్వారా మానసిక ఉల్లాసం, ఆలోచన శక్తి పెరుగుతుందని తెలిపారు. పుస్తకం అందించే సమాచారం శాశ్వతంగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ పిల్లలకు పుస్తకం పఠనం అలవాటు చేయాలన్నారు. చరవాణికి పిల్లలను దూరంగా ఉంచాలని కోరారు. అనంతరం గ్రంథాలయంలో చదువుకుంటున్న పాఠకులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథాలయ అధికారి బి.లక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

# మన పరిసరాలు మనమే శుభ్రపరుచుకోవాలి



**శృంగవరపుకోట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

మన పరిసరాలను మనమే శుభ్రం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇటీవలే గోపాలపల్లిలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ రఘురాజు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ మేరకు పాఠశాలలో పేరుకు పోయిన చెత్త, చెదారం, పిచ్చిమొక్కలను చూసి ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పాఠశాలలో పరిసర ప్రాంతాల్లో శుభ్రం చేసకోవాలని సూచించారు. దీంతో పాఠశాల విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ విద్యార్థులను అభినందించారు.

# ప్రతీ ఒక్కరికీ ఆంగ్ల భాష అవసరం

## – ప్రిన్సిపాల్ కేశవరావు




**శృంగవరపుకోట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

ప్రతీ ఒక్కరికీ ఆంగ్లభాష అవసరమని ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. కేశవరావు తెలిపారు. ఆదివారం కళాశాలలో ప్రపంచ ఆంగ్లభాష దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కేశవరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో ఆంగ్ల భాష నైపుణ్యాలు ప్రతీ ఒక్కరికీ అవసరమని ఆంగ్లభాష పరిజ్ఞానం ఉన్నవాడు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా నెగ్గుకు రాగలడని తెలిపారు. ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ సీవిఎస్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఆంగ్ల భాష ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలలో విస్తరించి ఉందన్నారు. శాస్త్రం సాంకేతిక రంగాల్లో వాణిజ్య, టూరిజం, ఇంటర్నెట్ ఇలా అన్ని రంగాల్లో ఆంగ్ల భాష మిగిలిన అన్ని బాషలలో అత్యధిక శాతం వినియోగంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేష్ కుమార్, అధ్యాపకులు వాసుదేవరావు, వీరన్న, వలీఖాన్, భాస్కర్, సంధ్యారాణి, శ్రీలక్ష్మి పలువురు విధ్యారులు పాల్గొన్నారు.

# చోరీ జరిగింది... దొంగ దొరికాడు..



**గరుగుబిల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

రావివలస గ్రామంలో ఐదు రోజుల క్రితం పిడిమి సింహాచలం అనే ఆమె ఇంటిలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించి ఆమె మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు పుస్తెలతాడు తెంపికెళ్ళి పోయాడు. దీనిపై గరుగుబిల్లి పోలీసువారికి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసును చాలెంజ్‌గా తీసుకుని పార్వతీపురం ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి, సదరు నేరానికి పాల్పడినటువంటి వారు సంతకవిటి మండలం తాలాడ గ్రామానికి చెందిన కుప్పిలి మురళి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి నేరం చేసి దొంగలించిన రెండుతులాల బంగారు పుస్తెలతాడు స్వాదీనం చేసుకోవడం జరిగింది. అతనిని రిమాండ్‌కు తరలించడం జరుగుతుందని ఎస్.ఐ రాజేష్ తెలిపారు. గ్రామాల్లో ప్రజలందరూ కూడా ఎండకాలంలో బయట పడుకునే వారు అప్రమత్తంగా ఉండి ఇంటికి తాళాలు వేసుకుని జాగ్రత్తగా ఉండాలని పోలీఉ వారి తరపున తమందరికీ విజ్ఞప్తి చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎవరైన ఇటువంటి నేరాలకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ రాజేష్ తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
సోమవారం, 24 ఏప్రిల్ 2023

# జనసేనతోనే సామాజిక న్యాయం

## – జనసేన నాయకులు గురాన అయ్యలు





**విజయనగరంటౌన్, ఏప్రిల్23 (ప్రభాత వార్త) :**

జనసేనతోనే సామాజిక న్యాయం జరుగుతుందని జనసేన నాయకులు గురాన అయ్యలు పేర్కొన్నారు. ఇంటింటికి జనసేన కార్యక్రమాన్ని ఆదివారం నెల్లిమర్ల నియోజకవర్గంలోని సారిపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన సిద్ధాంతాలను ప్రజలందరికీ వివరించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ నాయకత్వంలోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రానున్న కాలంలో జనసేన అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ప్రజలపై నమ్మకం లేకనే వైసీపీ ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అంటించుకుంటోందని ఎద్దేవా చేశారు. ఎన్ని స్టిక్కర్లు వేసుకున్నా వైసీపీ పనై పోయిందన్నారు. రాష్ట్రంలో ఉన్న యువత రాజకీయాల్లో మార్పు కోరుకుం టుందని, యువకులు ఏవిధమైన మార్పు కోరుకుంటున్నారో అది జనసేన పార్టీతోనే సాధ్యమని గురాన అయ్యలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఆదాడ మోహన్‌రావు, తుమ్మి అప్పలరాజుదొర, తుమ్మి లక్ష్మి, నెల్లిమర్ల మండల పార్టీ అధ్యక్షుడు పతివాడ అచ్చెన్నాయుడు, పూసపాటి రేగ మండల పార్టీ అధ్యక్షుడు జలపారి శివ, డెంకాడ మండల పార్టీ అధ్యక్షరాలు పతివాడ కృష్ణ వేణి, జనసైనికులు బి.రామారావు, పి.రాజారావు, బి.విజయ శంకర్, డి.శేఖర్, యు.సంతోష్, సుర్య ప్రకాష్, కె.అప్పలరాజు, ఎ.వెంకటేష్, ఆర్.రమణ, పి.భానుజీ, ఎంటి రాజేష్, ఎం.పవన్ కుమార్, భార్గవ్, వంశీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం కోసం దగ్గరి బంధువే చంపేసాడు



## జిల్లా ఎస్పీ ఎం.దీపిక

**విజయనగరంక్రైం, ఏప్రిల్23 (ప్రభాత వార్త) :**

జిల్లాలోని కొత్తవలస మండలం చింతలదిమ్మ గ్రామంలో ఏప్రిల్ 15న జరిగిన లాభాపేక్ష హత్య కేసును ఛేదించి, నిందితుడిని అరెస్టు చేసి, అతడి వద్ద నుండి దొచుకున్న బంగారం (34.495 గ్రాముల) బంగారు వస్తువులను రికవరీ చేసినట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ కొత్తవలస కుమ్మరివీధికి చెందిన నిందితుడు మాదాబత్తుల అలియాస్ మాదాబత్తుని కృష్ణ (34 సం.లు) ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడేందుకు తన దగ్గరి బంధువు (పెద్దమ్మ) ఇంటికే కన్నం వేయాలని చూసాడు. ఇందులో భాగంగా కొత్తవలస మండలం చింతల దిమ్మ గ్రామంకు ఏప్రిల్ 15న చేరుకొని, అతనిని ఎవ్వరూ గుర్తించకుండా ఉండేందుకు ముఖానికి కర్చీఫ్ కట్టుకొని, తలకు టోపి పెట్టుకొని అతని పెద్దమ్మ అయిన మాదాబత్తుల సూర్య కాంతం ఇంటిలోకి చొరబడ్డాడు. ఇంటిలో ఇతర కుటుంబ సభ్యులెవ్వరూ లేకపోవడంతో సూర్య కాంతం మెడలో గల రెండు పేటల బంగారు పుస్తుల త్రాడును త్రెంపేందుకు ప్రయత్నించగా, సూర్యకాంతం అతడిని ప్రతిఘటించి, అతని ముఖానికి ఉన్న కర్చీఫ్‌ను తొలగించి, అతడి వారి బంధువు మాదాబత్తుల కృష్ణ (వరుసకు కుమారుడు)గా గుర్తించింది. అతడిని ఎందుకు ఈ దుర్మార్గానికి పాల్పడతున్నావని, అతడితో పెనుగులాటలు ఆడుతుండగా, నిందితుడు కృష్ణ ఆమెను వంట ఇంటిలో గల కత్తిపీటతో ఆమె తలపైన విచక్షణారహితంగా కొట్టడంతో ఆమె రక్తపు మడుగులో పడి పోయింది. సంఘటనా స్థలంలో ఆనవాళ్ళు లేకుండాను, పోలీసు జాగిలాలు నిందితుడి ఆచూకీని గుర్తించకుండా ఉండేందుకుగాను వంటగదిలోని కారం తీసి, సంఘటనా స్థలంలో జల్లి, రక్తపు మడుగులో పడిపోయిన సూర్యకాంతం మెడలోని పుస్తుల త్రాడు, ఒక చెవికిగల ఎత్తు గొలుసును నిందితుడు మాదాబత్తుల కృష్ణ తీసుకొని అక్కడ నుండి పరారయ్యాడు. అనంతరం, సదరు నగలను విశాఖపట్నం గోపాలపట్నంలోని అటికా గోల్డ్ లోను సంస్థలో తన ఆధార్ కార్డును గుర్తింపుగా ఇచ్చి, దొచుకున్న బంగారాన్ని తాకట్టు పెట్టగా, అతని బ్యాంకు అకౌంట్‌కు రూ.1.48 లక్షలు జమయ్యాయన్నారు. అనంతరం పిల్లల స్కూలు ఫీజులు, ఇంటికి సంబంధించిన కొన్ని వస్తువులను, పిల్లలకు బట్టలను కొనుగోలు చేసేందుకు కొంత నగదును ఖర్చు చేసాడు. అనంతరం, నిందితుడు తన భార్య పిల్లలతో అత్తవారింటికి వెళ్ళి, అక్కడ నుండి విజయవాడ వెళ్ళి, తల నీలాలు సమర్పించి, అమ్మవారిని దర్శించుకొని, కూలీ పనుల నిమిత్తం కర్నాటక రాష్ట్రం కొప్పల్‌కు వెళ్ళిపోయాడు. నిందితుడు భార్య ఫోను చేసి, మాదాబత్తుల సూర్యకాంతం చికిత్స నిమిత్తం కింగ్ జార్జ్ ఆసుపత్రిలో చేరి, చనిపోయినట్లు, తన పిల్లలకు కూడా ఆరోగ్యం బాగులేదని, రమ్మనమని కోరగా ఎల్.కోట మండలం జమ్మాదేవీపేట రాగా, పోలీసులు అతడిని అరెస్టు చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. ఈ కేసులో ఎటువంటి ఆధారాలు లేనప్పటికీ, కొత్తవలస సిఐ ఎస్.బాల సూర్యారావు, సిసిఎస్ సిఐ ఎం.బుచ్చిరాజు సాంకేతిక ఆధారాలను సేకరించి, లాభాపేక్ష హత్యకు పాల్పడిన నిందితడిగా మాదాబత్తుల కృష్ణను గుర్తించి, అరెస్టు చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన సిఐలు ఎస్.బాలసూర్యారావు, ఎం.బుచ్చిరాజు, ఎస్ఐలు వై.వి.జనార్ధన్, హేమంత్ కుమార్, సాగర్‌బాబు, సిసిఎస్ పోలీసులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయనగరం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, కొత్తవలస సిఐ ఎస్.బాలసూర్యారావు, ఎస్బీ సిఐ జి.రాంబాబు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో రాజ్యాంగానికి తూట్లు




**గజపతినగరం, ఏప్రిల్23 (ప్రభాత వార్త) :**

మోడీ పాలనలో రాజ్యాంగా నికి తూట్లు పొడుస్తున్నారని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు తమ్మినేని సూర్యనారాయణ, ఒమ్మి రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార భేరిలో భాగంగా ఆదివారం గజపతినగరంలోని ఎన్‌జిఒ హోంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.లక్ష్మి అధ్యక్షతన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ మోడీ సర్కారు.. ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ, ప్రజలపై భారాలు మోపుతూ ఇబ్బందుల పాల్జేస్తోందని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి అదానీ, అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులకు ప్రజాసంపదను కట్టబెడుతోందని దుయ్యబట్టారు. మరోవైపు కార్మిక హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్లు తెచ్చారని, రైతాంగం నడ్డి విడిచారని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నారని విరుచుకుపడ్డారు. మహిళా హక్కులపై దాడి చేస్తున్నారని ధ్వజమెత్తారు. మతతత్వాన్ని రెచ్చగొట్టి ప్రజల్ని చీల్చి హక్కులపై దాడి చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా తీవ్ర ద్రోహం చేశారన్నారు. మోడీని వెంటనే గద్దించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ ప్రజలు కరోనాతో ఇబ్బందులు పడుతుంటే రక్షించాల్సిన మోడీ ధరలు పెంచి మోసం చేశారని విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చారని, ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసగించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాస్, సిపిఎం మెంటాడ మండల కార్యదర్శి రాకోటి రాములు, సిపిఐ నాయకులు గేదెల రామనాయుడు, నూకరాజు, రాము, గురువులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లోనూ వైఎస్ఆర్‌సీపీదే అధికారం

## కార్యకర్తలు, నాయకులేనా బలం : ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం, ఏప్రిల్ 23 (ప్రభాత వార్త) :** రాబోయే ఎన్నికల్లోనూ వైఎస్ ఆర్‌సీపీ అధికారంలోకి రావడం తథ్యమని.. మనమంతా కలిసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిని చేద్దామని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. వైఎస్‌ఆర్‌సీపీ నగర యువజన విభాగ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం సాయంత్రం కోలగట్ల నివాసంలో నిర్వహించారు. నగరం నలు మూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను కళ్ళారా చూసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి.. అనేక హామీలు ఇచ్చి, వాటిని అమలు చేస్తూ మాట తప్పని నేతగా నిరూపించుకున్నారని చెప్పారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ నేడు దేశానికే ఆదర్శమన్నారు. నేడు గడపగడపకు తాము వెళుతున్న సమయంలో ప్రజలంతా ఈ ప్రభుత్వ హయాంలో ఆనందంగా ఉన్నామని చెబుతుండడం గర్వంగా ఉందన్నారు. 24 సంవత్సరాల వయసులోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని, 28 ఏళ్లకే ప్రధాన పార్టీకి పట్టణ అధ్యక్షుడిగా నియమితులయ్యానని.. తన పనితీరు గుర్తించే ఆ పదవిని ఇచ్చారని గుర్తు చేశారు. ఓడినా, గెలిచినా తాను ఎప్పటికీ ప్రజల మనిషినే అని చెప్పారు. పేరుకు ఎమ్మెల్యేని అయినా, అందరికీ స్వామి అన్నయ్యగానే అభిమానం సంపాదిం చుకున్నానని తెలిపారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా మీ అన్నయ్యగా వెన్నంటే ఉంటాడన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. కార్యకర్తలు, నాయకులే తన బలమని.. వారి అండ దండలతోనే రాజకీయాలు చేస్తున్నానని తెలిపారు. యువజన విభాగం బలోపేతం కావాలన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. అవినీతి, లంచగొండితనం లేని పాలన జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమన్నారు. చేసిన పనికి తాము గొప్పలు చెప్పుకోబోమని, అభివృద్ధి తమ ధ్యేయమన్నారు. విజయనగరం కార్పొరేషన్ హోదా దక్కించుకున్న తరువాత రూపురేఖలు ఎంత మారాయో.. నేడు ప్రధాన కూడళ్లలో అంతా సెల్ఫీలు దిగడమే నిదర్శనమన్నారు. ప్రధాన కూడళ్ళు, పార్కులు అభివృద్ధి చేశామని.. ప్రజల ఆరోగ్యం కోసం నడక ట్రాకులు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఎక్కడా మంచినీటి సమస్య లేదన్నారు. మహిళల కోసమే ప్రత్యేకంగా రాష్ట్రంలోనే తొలి మహిళా పార్కును నిర్మించామన్నారు. జాతీయ ప్రాజెక్టును వారి గొప్పతనంగా సెల్ఫీలు తీసుకొని ప్రకటించుకున్న వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అవసరం ఉంటేనే బయటికి వస్తారని అశోక్‌ను ఉద్దేశించి విమర్శించారు. విజయనగరానికి జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, మెడికల్ కళాశాల తామే తెచ్చామని, జెఎన్‌టియును తీసుకురావడంతో పాటు యూనివర్సిటీ గానూ మార్పు చేశామని.. వాటి దగ్గర తాము సెల్ఫీలు తీసుకోలేమా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు, జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సంగంరెడ్డి బంగారునాయుడు, నగర అధ్యక్షులు అల్లు చాణక్య, రాష్ట్ర కార్యదర్శి జి.వి.రంగారావు, జిల్లా యువజన విభాగం నాయకులు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, జోనల్ ఇన్‌ఛార్జులు, కార్పొరేటర్లు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరామలింగేశ్వర జై సంతోషిమాత వార్షికోత్సవ వేడుకలు



**సంతకవిటి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** వైభవంగా శ్రీరామలింగేశ్వర జై సంతోషిమాత 28వ వార్షికోత్సవాలు' మండలం కాకరపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ రామలింగేశ్వర శ్రీ సంతోషిమాత నవగ్రహ శ్రీ నాగబంద సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కాలియాలో ఒకేచోట ఉండడం 28వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే అర్చకులు ప్రసాదు శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భవానీ దేవికి ప్రీతిగా భావించే స్త్రీలచే విఘ్నేశ్వర పూజ, కుంకమ పూజలు అర్చనలు, గోపూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బండార రామకృష్ణ, బండారు పద్మావతి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాకరపల్లి మందరాడ, అక్కరాపల్లి, చెన్నయ్యపేట, సంతకవిటి, మల్లయ్యపేట, గోవిందపురం, ముకుందపురం, మోదుగులపేట తదితర గ్రామాల నుంచి భక్తుల దంపతుల హాజరై ఈ వార్షికోత్సవంలో పూజలు జరుపుకున్నారు. అనంతరం భక్తులకు గ్రామాలలోని వచ్చే ప్రజలకు 3000 మందికి ఉచిత అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మందారడ గ్రామంలో వెళ్తున్న శ్రీ సంతోషి మాత ఆలయ వార్షికోత్సవం కూడా ఇదే రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూడా భక్తులు కుంకుమ పూజలు పూజా కార్యక్రమాలు అర్చనలు జరుపుకున్నారు.

# చిన్న జీయర్ స్వామితో సత్కారం



**వంగర, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** ప్రకృతి సేద్యం రైతు పెంకి గౌరిశ్వరరావును శనివారం రాత్రి విశాఖపట్నం ఏయుకన్వెంక్షన్ సెంటర్‌లో వికాశతరంగణి ఆధ్వర్యంలో శ్రీ చిన్నజీయర్‌స్వామి ఘనంగా సత్కరించారు. ఈ నెల 22వ తేదీన ధరిత్రి దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 6గురు ప్రకృతి సేద్యం రైతులను, జె.డి. లక్ష్మీనారాయణతో పాటు, గౌరీశ్వరరావును సత్కరించారు. గౌరిశ్వరరావు గత పది సంవత్సరాలుగా మండలంలో కొత్తవలస గ్రామ పరిధిలో 4ఎకరాలలో మామిడి జీడి తోటలు,రెండు ఎకరాలలో దేశవాళీ వరి ధాన్యం పండిస్తున్నారు.రసాయన ఎరువులు,రసాయన పురుగులు మందులు జోలికి పోకుండా,దేశవాళీ జీవామృతం, గోబాణం,బ్రహ్మాస్త్రం,వింగువ ద్రవకాయం వంటివి సొంతంగా తయారు చేసి పంటలకు వేసి పెసర,మినుములు,నువ్వులు, అంతర,మిశ్రమ పంటలుగా పండిస్తున్నారు. రసాయన ఎరువులు ఎక్కువగా వాడితే ,అవే పంటలు మనం తింటే భూమి మీద ఆరోగ్యకరమైన మనిషి కనబడడన్నారు. ఈ కార్యక్రమంలో వికాసతరంగణి అధ్యక్షుడు టిటివి రమణ మూర్తి, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రసాద్‌రెడ్డి, పెంకి చైతన్య కుమార్, విశ్వవిద్యాలయ ప్రొఫెసరు, విద్యార్థులు రసాయన ఎరువులు వాడమని,ప్రకృతి వ్యవసాయం చేసి ఈ భూమిని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.



# పిడుగు పడి వ్యక్తి మృతి

**శృంగవరపుకోట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన బొంగరాల అప్పారావు(45) ఇటుకలు బట్టివద్ద పనులు నిర్వహిస్తుండగా ఉరుములు మెరుపులుతో భారీవర్షం కురిసిన నేపథ్యంలో ఒక్కసారిగా అప్పారావుపై పిడుగు పడడంతో అతను అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతుడు అప్పారావుకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య లక్షణమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి నుంచి యధావిధిగా తాగునీటి సరఫరా



**వీరఘట్టం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** వీరఘట్టం మేజర్ పంచాయతీలో సోమవారం నుంచి యధావిధిగా అన్ని వీధులకు పైపులైన్ ద్వారా త్రాగునీరు సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. వీరఘట్టం వైఎస్సార్ కూడలిలో మరమ్మతులకు గురైన పైపులైన్‌ను ఆదివారం మెకానిక్ అంబల్ల గోపికృష్ణ బాగుచేశారు. సోమవారం నుంచి యధావిధిగా పైపులైన్ ద్వారా రక్షిత మంచినీరు సరఫరా అవుతుందని ఈఓ రామచంద్రరావు తెలిపారు.

# చేనేత కార్మికులకు అండగా న్యూహోప్ ఫౌండేషన్

## వ్యవస్థాపకురాలు ఎం.నాగమల్లేశ్వరి





**విజయనగరం, ఏప్రిల్23 (ప్రభాత వార్త) :** చేనేత కార్మికులను ప్రోత్సహించే దిశగా న్యూహోప్ ఫౌండేషన్ కృషి చేస్తోందని న్యూహోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఎం.నాగమల్లేశ్వరి అన్నారు. ఆదివారం నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో న్యూహోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిస్ ఎండ్ మిస్సెస్ ఉత్తరాంధ్ర-2023 పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు విశేషమైన స్పందన లభించింది. యువతి రాంప్ వాక్ చేస్తూ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూహోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఎం.నాగ మల్లేశ్వరి మాట్లాడుతూ చేనేత కార్మికులను ప్రోత్సహించే దిశగా ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం, పెద్దలను గౌరవించడం, సంప్రదాయాలను భావితరాలకు అందజేయడమే లక్ష్యంగా తమ ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. మానవతా విలువలు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చేనేత కార్మికులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వారు నేసిన చీరలతో మన ఫైనలిస్టులు అందరూ వైజాగ్‌లో పార్టిసిపేట్ చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా క్రిందటి నెల విశాఖపట్నంలో ఆడిషన్స్ కంప్లీట్ చేసుకున్నామని, ఇవాళ విజయనగరం ఆడిషన్స్ పూర్తి అయ్యాయని, త్వరలో శ్రీకాకుళంలో కూడా ఆడిషన్స్ కంప్లీట్ చేస్తామన్నారు. విశాఖపట్నంలో గ్రాండ్ ఫినాలే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వస్తున్నటువంటి ప్రతి ఒక్క పార్టిస్పెండర్ మేము చేనేత కార్మికులకు సపోర్ట్ చేస్తున్నామనే ఉద్దేశ్యంతో ముందుకు తీసుకెళ్లాలన్నారు. మన సాంప్రదాయాన్ని కూడా ముందు తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే ఇది కంప్లీట్ ట్రెడిషనల్ ఈవెంట్ అని అన్నారు. అందం అనేది శారీలోనే ఉంటుంది తప్ప స్కిన్, రాంప్ షో బట్టి కాదని వ్యాఖ్యానించారు. కాక పోతే సాంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లాలనే ఒక ఉద్దేశంతో చేనేత కార్మికులకు అండగా ఉండడం కోసం తాము చేస్తున్నటువంటి ఓ అద్భుతమైన కార్యక్రమం ఇదని అన్నారు. ఈ షోలో గెలుపొందిన మహిళలు ఉత్తరాంధ్ర జిల్లా, అన్ని జిల్లాల్లో కలిపి ఇన్స్పిరేషన్‌గా నిలబడాలని ఫౌండేషన్ మనస్ఫూర్తిగా కోరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యూస్‌హోప్ డైరెక్టం సురేష్ నాయుడు, ఉత్తరాంధ్ర-2022 విన్నర్ భాగ్యలక్ష్మి, వినోద్, రామకృష్ణ కళ్యాణి, న్యూహోప్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వీరఘట్టం గ్రామదేవత పండుగకు గట్టి బందోబస్తు



**వీరఘట్టం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** ఈ నెల 30 నుంచి మే 10వ తేదీ వరకు జరగనున్న వీరఘట్టం గ్రామదేవత పైడితల్లి అమ్మవారి పండుగకు గట్టిబందోబస్తు ఏర్పాటు చేయేనున్నట్లు పాలకొండ డిఎస్పీ జీవీ కృష్ణారావు తెలిపారు. ఆదివారం పైడితల్లి అమ్మవారి ఆలయంలో యజ్ఞకర్త ఎస్‌విఎల్‌ఎన్ శర్మయాజీ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీతో ఆయన సమావేశమయ్యారు. అంతకు ముందు సీఐ మురళీధర్‌తో కలిసి ఆయన పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. వీరితో పాటు ఎస్ఐ కిషోర్ వర్మ ఉన్నారు.

## సామాజిక భద్రత కలిగిన

# గ్రామ పంచాయతీగా రామభద్రపురం

**రామభద్రపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** నేషనల్ పంచాయతీ రాజ్ డే సెలబ్రేషన్‌లో భాగంగా రామభద్రపురం గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయిలో సామాజిక భద్రత కలిగిన గ్రామ పంచాయతీగా ఎంపికైంది. కొంపల్లి గ్రామ పంచాయతీ మండలస్థాయిలో పోవర్టీ ఫ్రీ విలేజ్‌గా ఎంపికైంది. కాబట్టి రొంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి ఈ సందర్భంగా ఆదివారం సచివాలయం-2లో గల ఆర్‌బికెలో సత్కార కార్యక్రమం మండల స్థాయి కార్యక్రమం జరుగుతుంది.

# జనసేన కార్యకర్తలపై దాడి అమానుషం

## - జనసేన నాయకుడు గురాన అయ్యలు



**విజయనగరం, ఏప్రిల్23 (ప్రభాత వార్త) :** చీపురపల్లి నియోజకవర్గంలో బెవరపేటలో జనసేన కార్యకర్తలపై దాడి అమానుషమని జనసేన నాయకులు గురాన అయ్యలు అన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. విజయనగరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. పార్టీ అండగా వుంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ జగనన్న భవిష్యత్తు స్టిక్కర్లు అంటించొద్దు అన్నందుకు జన సేన కార్యకర్తలపై వైసీపీ నేతలు దాడులు చేయడం అమానుషమన్నారు. అధికార పార్టీ నాయకులు దాడులకు తెగబడి ప్రాణాలు హరించాలని చూడడం దుర్మార్గపు చర్య అని మండి పడ్డారు. జనసేన పార్టీ శ్రేణులపై వైకాపా నాయకులు దాడులు చేస్తే సహించేది లేదన్నారు. బాధితు లకు మెరుగైన వైద్యం అందించాలని, దాడిచేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసు శాఖ నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి కేసులు నమోదు చేయని పక్షంలో జనసేన పార్టీ చట్టబద్ధంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య రీతిలో అంబేద్కర్ అందించిన రాజ్యాంగ విలువల ప్రకారం పోరాటానికి సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆదాడ మోహన్ రావు, రాజేంద్ర, ఎంటి రాజేష్, భార్గవ్, ఎం.పవన్ కుమార్, సురేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమం



**రేగిడి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిధిలో గల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ కాశీవిశ్వనాధరావు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎంపీడీఓ కార్యాలయంలో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమాలు మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించడం జరుగుతుందని అలాగే ఈ కార్యక్రమం అనంతరం సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# జగన్ రెడ్డి రాక్షస పాలనకు చరమగీతం పాడాలి



**విజయనగరం టౌన్, ఏప్రిల్23 (ప్రభాత వార్త) :** పట్టణంలోని స్థానిక 10వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆదివారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ టీడీపీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారరు. జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడాలని కోరారు.

# సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

## సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం, ఏప్రిల్23 (ప్రభాత వార్త) :** ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ ఆదేశించారు. మే 3న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సీఎం శంకు స్థాపన చేయనున్న నేపథ్యంలో పర్యటనా ఏర్పాట్లపై కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భోగాపురం అంతర్జాతీ విమానాశ్రయం ప్రభుత్వానికి ఎంతో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. సమావేశానికి హాజరైన ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా, సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులంతా తమకు అప్పగించిన విధులను సక్రమంగా, పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఉదయం 10 గంటలకు సిఎం కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. బహిరంగ సభ, ఆడియన్స్ గ్యాలరీ, పార్కింగ్ తదితర ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ఎండ తీవ్రత బాగా ఉన్నందున ప్రజలు ఇబ్బంది పడకుండా త్రాగునీరు, మజ్జిగ పంపిణీ చేయాలన్నారు. ఆనారోగ్యంతో ఉన్నవారిని సభకు తీసుకురావద్దని సూచించారు. జిల్లా ఎస్‌పి దీపిక మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కార్యక్రమానికి పటిష్ట బందొబస్తును ఏర్పాటు చేస్తామని చెప్పారు. సభకు వచ్చేవారు ఇబ్బంది పడకుండా, వీలైనంత వరకు సభా ప్రాంగణానికి సమీపంలోనే పార్కింగ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జెసి మయూర్ అశోక్, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తాడికొండలో మెగా వైద్య శిబిరం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మండలంలోని తాడికొండ పంచాయతీ కేంద్రంలో ఆదివారం రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో సుమారు 300 మందికి ఉచిత వైద్యం అందించే మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యాదికారి పి.జగన్నాథరావు 150 మంది నిరుపేదలకు వంట పాత్రలు వ్యక్తిగత శుభ్రత కిట్లను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో తాడికొండ, లప్పటి, ఎగువ తాడికొండ, లుబంఎసు, కప్పకళ్ళు, ఒడ్రుజంగి, వామాసి, ఇరిడి, తోలుకర్జ, మంగళాపురం తదితర గిరిజన గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్‌క్రాస్ సంస్థ వైస్ చైర్మన్ జగన్మోహనరావు పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ మంచిపల్లి శ్రీరాములు, కార్యదర్శి బి.ఎస్.బి.రావు, రెడ్‌క్రాస్ సభ్యులు పి.కొండలరావు, గ్రామ సర్పంచ్ టి.జగ్గారావు, మాజీ సర్పంచ్ అడ్డాకు గంగరాజు, జడ్పీటీసీ ఎం.రాధిక, రైతు సంఘం సలహా మండలి అధ్యక్షులు అడ్డాకులు చిన్నారావు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న గుర్రాల పరుగు ప్రదర్శన




**వేపాడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మండలంలోని నీలకంఠరాజ పురం పంచాయతీ పెదగుడిపాల గ్రామంలో ఆదివారం నిర్వహించిన గుర్రాల పరుగు ప్రదర్శన పోటీలు ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. ఈ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవం గ్రామస్తులు అత్యంత వైభవంగా జరిపించారు. అనంతరం నిర్వహించిన గుర్రాల పరుగుప్రదర్శనలో పది గ్రామాల పాల్గొన్నాయి. వీటిలో విజేతగా నిలిచి ప్రథమ బహుమతి సాదించిన రామన్నపాలెంకు చెందిన విక్రం గుర్రం యజమానికి పది వేల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. అలాగే దేవరాపల్లికి చెందిన నవీన్ చెర్రీ యజమానికి ద్వితీయ బహుమతిగా ఎనిమిది వేల రూపాయలు, మాధురి గుర్రం యజమానికి తృతీయ బహుమతిగా ఆరు వేల రూపాయలు, వివాఖకు చెంది అబ్బాస్ గుర్రం యజమానికి నాలుగో బహుమతిగా నాలుగు వేల రూపాయలు, ఐదో బహుమతిగా రామన్నపాలెం తాగూరు గుర్రం యజమానికి రెండు వేలు నగదు బహుమతులను అందజేశారు. అలాగే మిగిలిన ఐదు గుర్రాల యజమానులకు ప్రోత్సహక బహుమతిగా ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున అందజేసినట్లు కమిటీ సభ్యులు గండి కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకటచినరామునాయుడు, ఎఎంసి చైర్మన్ మూకల కస్తూరి, పలువురు గ్రామ పెద్దలు పాల్గొని విజేతలకు నగదు బహుమతులను అందజేశారు.

# బడుగుల పక్షాన నిలిచిన మలిచర్ల దుర్గారావు



**విజయనగరం కలెక్టరేట్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** బీసీల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన మలిచర్ల దుర్గారావు కృషి చిరస్మరణీయమని పలువురు బీసీ సంఘాల నేతలు అన్నారు. ఇటీవల మృతి చెందిన బీసీ సంఘ జిల్లా నాయకులు,రజక సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మలిచర్ల దుర్గారావు సంస్మరణ సభ ఆదివారం ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసారు. ఈ సభలో జిల్లా బీసీ సంఘాల నాయకులు పాల్గొని దుర్గారావు చేసిన సేవలను స్మరించుకున్నారు. జిల్లాలో పేదల పక్షాన, ఎస్సీ, ఎస్టీ, బీసీలు పక్షాన,రజకుల పక్షాన పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మలిచర్ల దుర్గారావు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ అన్నారు. పేదలకు గృహాల మంజూరు,రేషన్ కార్డులు,పెన్షన్లు మంజూరు వంటి సామాజిక సంక్షేమ కార్యక్రమాలే కాకుండా సామాజిక వివక్షత జరిగినప్పుడు ముందు నిలిచేవారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముదిలి నాగభూషణం,ఉపాధ్యక్షులు రామేశ్వరపు రామారావు, రజక సంఘ నాయకులు తంగేడు భాస్కరరావు,పందిరి లక్ష్మారెడ్డి,టిపీ దుర్గారావు, దిమలి పైడిరాజు, షణ్ముఖరావు,ఈఎస్ఎం రాజు,కెల్ల సత్యం ,సత్యనారాయణ, చిన్నారావు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా తెదేపా కార్యాలయ కార్యదర్శిగా పి.జె.జె.దేవ వర్మ




**విజయనగరంటౌన్, ఏప్రిల్23 (ప్రభాత వార్త) :** జిల్లా తెదేపా కార్యాలయ కార్యదర్శిగా జోన్నవలస గ్రామానికి చెందిన పి.జె.జె.దేవ వర్మ (రాజేష్ బాబు) నియమితులయ్యారు. నియమాకపత్రాలను మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాలాజీ జ్ఞాపకార్థంగా గాంధీజీ విగ్రహం ఆవిష్కరణ



**చీపురుపల్లి, ఏప్రిల్23 (ప్రభాత వార్త) :** చీపురుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, ఏపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి జమ్ము ఆదినారాయణ చిన్న కుమారుడు కతీర్తిశేషులు జమ్ము బాలాజీ నాయుడు 23వ పుట్టినరోజు పురస్కరించుకొని బాలాజీ జ్ఞాప కార్థంగా గరివిడి మండలం కొండపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జమ్ము ఆదినారాయణ తన సొంత ఖర్చుతో గాంధీజీ విగ్రహాన్ని నిర్మించారు. ఆదివారం జమ్ము ఆదినారాయణ, ఆయన సతీమణి రాజేశ్వరి చేతుల మీదగా గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ గాంధీజీ స్ఫూర్తితో ఆయన ఆలోచనలు, ఆశయాలను తగ్గట్టుగా విద్య బుద్ధులు నేర్చుకుని, ఉన్నత చదువులను చదివి రేపటి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.

# అప్పన్న నిజరూపదర్శనం చేసుకున్న ప్రముఖులు















## నర్సీపట్నంలో తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా వర్క్ షాప్
### ముఖ్య అతిథిగా మహాసేన రాజేష్



నర్సీపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నంలోని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా వర్క్ షాప్ మాజీమంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పెద్ద బొడ్డేపల్లిలో పద్మావతి ఆధ్వర్యంలో కళ్యాణ మండపం నందు మహాసేన రాజేష్ ముఖ్యఅతిథిగా నిర్వహించడం జరిగింది. క్రమశిక్షణ, నిబద్ధత, విలువలు, సోషల్ మీడియాలో పార్టీ ప్రచారంలో పాటించాల్సిన మేళకువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించటంపై మహాసేన రాజేష్ నర్సీపట్నంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగమైన సోషల్ మీడియాలో ప్రతి విషయాన్ని ప్రజలకు చేరవేస్తూ వాళ్లకు అవగాహన కలిగిస్తూ ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసే విధంగా చూడాలని అన్నారు. మాజీ మంత్రి చింతకాయలపాత్రుడు మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరిస్తూ వాటిని ఖండించవలసిన అవసరం మన మీద ఉందని దానికి సోషల్ మీడియా వేదిక ఉపయోగించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సోషల్ మీడియా విభాగం ఎంతో బలమైన శక్తిగా ఉందని దాన్ని మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాబోయే కాలంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని చేసుకోవాల్సిన అవసర మనందరి పైన ఉందని దానికి మనం నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి చింతకాయల రాజేష్ నర్సీపట్నం సోషల్ మీడియా సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యన్నకి ఎమ్మెల్యే ఉమా శంకర్ సవాల్



నర్సీపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యేగా తొలిసారిగా గెలిచిన ఐదేళ్లలో అయ్యన్న చేసిన అభివృద్ధి, తాను చేసిన అభివృద్ధిపై చర్చకి సిద్ధమేనా అని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, అయ్యన్నకు సవాల్ విసిరారు. అయ్యన్న మాట్లాడుతున్న భాషపై వ్యతిరేకతతో వైసిపి నాయకులు ఆయన సభను అడ్డుకుంటున్నారని తెలిపారు. నర్సీపట్నం వైసీపీలో గ్రూపు రాజకీయాలకు అవకాశం లేదన్నారు.



## ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం

భీమునిపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

సాయి సంహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధ్యక్షులు రెడ్డిపల్లి అప్పలరాజు సమక్షంలో ప్రపంచ పుస్తక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ పుస్తక దినోత్సవం (ప్రపంచ కాపీ హక్కుల దినోత్సవం) ప్రతి సంవత్సరం ఏప్రిల్ 23న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారని 1995 ఏప్రిల్ 23 నుండి నిర్వహించబడుతున్న ఈ ప్రపంచ పుస్తక దినోత్సవం రోజున పుస్తకం చదవడం, ప్రచురించడం, కాపీ హక్కులు వంటి విషయాలను ప్రోత్సహించి వాటి గురించి విస్తృత ప్రచారం చేయడమే కాకుండా వివిధ రచయితలు చేసిన రచనలను పరిచయం చేయడం ముఖ్య లక్ష్యంగా ఈ పుస్తక దినోత్సవం నిర్వహిస్తున్నారని ఫౌండేషన్ సభ్యులకు తెలిపారు. అనేక ఇతర రచయితల పుట్టిన, మరణించిన తేది ఏప్రిల్ 23వ తేది అవడం వల్ల 1995, ఏప్రిల్ 23న యునెస్కో తొలిసారిగా ప్రపంచ పుస్తక దినోత్సవంను నిర్వహించిందని చెప్పారు. యునెస్కో ప్రతి సంవత్సరం ప్రపంచంలోని ఒక ముఖ్య నగరాన్ని ప్రపంచ పుస్తక రాజధానిగా ప్రకటిస్తుందని 2017లో రిపబ్లిక్ ఆఫ్ గినీలోని కొనాక్రీ సిటీ, 2018లో గ్రీస్‌లోని ఏథెన్స్ నగరాన్ని ప్రపంచ పుస్తక రాజధానులుగా ప్రకటించిందని 2023 సంవత్సరానికి గానూ ఆఫ్రికన్ దేశం ఘనాలోని అక్రా నగరంను ప్రపంచ పుస్తక నగరంగా ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పిన చిరిగిన చొక్కా అయినా తొడుక్కో గాని ఒక మంచి పుస్తకం కొనుక్కో అన్న మంచి మాటను గుర్తు చేశారు. సాయిసంహిత ఫౌండేషన్ మహిళా అధ్యక్షురాలు మద్దిరెడ్డి సంతోషి కుమారి, ఇతర సభ్యులు రెడ్డిపల్లి సన్యాసిరావు, ఆదిలక్ష్మి, సాయి ప్రణీత, జ్ఞాన సంహిత పాల్గొన్నారు.

## జీవీఎంసీ 2వ వార్డులో క్రికెట్ టోర్నమెంట్



భీమునిపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

జీవీఎంసీ 2వ వార్డు రాజలింగం పేట గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ దుర్గలమ్మా తల్లి పండుగ మహోత్సవాలు సందర్భంగా రాజలింగం పేట, చిల్ల పేట, మామిడి పాలెం, దెక్కతి పాలెం, నమ్మివాని పేట, సంగీవలస మొదలగు సుమారు 14 గ్రామాలకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కబడ్డీ తెలుగు టైటాన్స్ సీఈవో జీరు త్రినాథ్ రెడ్డి, 2వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీరెడ్డి, విద్యార్థి విభాగ జిల్లా అధ్యక్షులు నమ్మి లక్ష్మణ్ యాదవ్, యువజన విభాగ అధ్యక్షులు కొండపు సూరిబాబు ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో సుమారు 40 టీమ్స్ పైగా ఆడనున్నాయి. ప్రథమ బహుమతి రూ.15వేలు, 2వ బహుమతి రూ.10వేలు, 3వ బహుమతి రూ.5వేలు అందించానున్నారు. టోర్నమెంట్ సంబంధించిన ఫైనల్స్ 3న భారీ స్థాయిలో నిర్వహించనున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు కర్రీ బుజ్జి, బూర దుర్గరావు, బూర రామశ్రీను, సచివాలయ కన్వీనర్ బూర వెంకటప్పారావు, గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు బూర రామారావు,పీతల రాజారావు, గాండిబోయిన రాము నాయుడు, బూర సురేష్, బూర సురేష్, మాన్యల ఈశ్వరావు, బూర కనకరాజు, పీతల వెంకటేష్, పీతల నరేష్, కొంద్రు చిన్నరమణ, కొంద్రు రామకృష్ణ, గండిబోయిన వెంకట్రావు తదితర స్థానిక యువత పాల్గొన్నారు.

## ఆటిజం లక్షణాలను ఎదుర్కొంటున్న చిన్నారులు : దివీస్ డైరెక్టర్



భీమునిపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్నత శిఖరాలను అందుకుంటున్న నేటి సమాజంలో ప్రతిభా పాఠవాలను సవాలు చేస్తూ నేటి తరంలో అనేక మంది పిల్లలు ఆటిజం లక్షణాలను ఎదుర్కొంటున్నారని దివీస్ డైరెక్టర్ మధుసూదనరావు దివి అన్నారు. చాప కింద నీరులా పెరుగుతున్న ఆటిజంపై అవగాహన పెంపొందించుకోవాలనే సదుద్దేశంతో దివీస్ తమ సంస్థ ఉద్యోగులు సుమారు 400 మందితో కలిసి ఆటిజం అవగాహనా ర్యాలీని నేడు విశాఖపట్నంలో రామకృష్ణ బీచ్ నందు నిర్వహించినట్లు జనరల్ మేనేజర్ వై.ఎస్.కోటేశ్వరరావు తెలిపారు. ఈ ర్యాలీలో ప్రజ్వలవాణి వెల్ఫేర్ సొసైటీ ద్వారా లబ్ది పొందుతున్న 5గురు పిల్లలతో కలిసి సంస్థ ఫౌండర్, ప్రెసిడెంట్ డా.సుచిత్రబాలకృష్ణ పాల్గొన్నారు. 15 వసంతాలకు పైగా తమ సొసైటీ అనేక మంది పిల్లలకు చేయూతగా నిలిచిందని, కానీ ఇటువంటి అవగాహన ర్యాలీని వైజాగ్‌లో ప్రప్రదమంగా దివీస్ సంస్థ మాత్రమే నిర్వహించిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆటిజం పిల్లలకు ఎన్నో సేవలు అందిస్తున్న డా.ప్రేరణా చౌదరి, రెయిన్బో హాస్పిటల్, పాల్గొని మాట్లాడుతూ ఆటిజం లక్షణాలు అవగాహనతో మాత్రమే గుర్తించడం సాధ్యమని తెలిపారు. అటువంటి లక్షణాలు ఉన్నవారిని చిన్న వయసులో గుర్తించి సరైన సహకారం అందిస్తే సమస్య తీవ్రతను చాలా వరకు అరికట్టవచ్చని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని అందుకు సహకారం అందించేందుకు తాను సిద్ధమని తెలియజేస్తూ ఈ ర్యాలీని నిర్వహించిన దివీస్ యాజమాన్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమానికి చేయూత నందించిన అన్ని ప్రభుత్వ శాఖల వారికి, పాత్రికేయ మిత్రులకు దివీస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.దేవేందర్‌రావు ధన్యవాదాలు తెలుపుతూ వారి సహకారంతో భవిష్యత్తులో ఆటిజంపై మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు.

## మద్ది గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గా కాశీ విశ్వేశ్వర దేవాలయ ప్రథమ వార్షికోత్సవం



పద్మనాభం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో ఉన్న మద్ది గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ దుర్గా కాశీ విశ్వేశ్వర దేవాలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగినది. ఈ వార్షికోత్సవానికి దేశం నలుమూల నుండి స్వామీజీలు విచ్చేసి భక్తులకు విశ్వేశ్వర ప్రాచుర్యం గురించి చెప్పి భక్తులను ఆశీర్వదించడం జరిగినది చిత్తూరు జిల్లా గంగాపురంకి చెందిన ఆలయ పీఠాధిపతి శ్రీ ఆచార్య పరమాత్మనంద గిరిస్వామి (మలయాళ స్వామి) విచ్చేసి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో ఉపదేశించారు. ఈ సందర్భంగా భక్తులను ఆశీర్వదించారు. ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా శ్రీశ్రీశ్రీ దుర్గా కాశీ విశ్వేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు ఐదు వేల మందికి అన్నసంతర్పణ భక్తుల సహకారంతో చేశారు.

## మద్యం సీసాలు పట్టుకున్న ఎక్సైజ్ సిబ్బంది



గొలుగొండ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

గొలుగొండ ఎస్ఈబి స్టేషన్ పరిధి లింగంపేటలో అక్రమంగా నిల్వ ఉంచిన వివిధ ప్రాంతాలకు చెందిన ఇరవై మద్యం సీసాలు పట్టుబడినట్లు ఎక్సైజ్ శాఖ సిఐ రాజారావు తెలిపారు. జాయింట్ డైరెక్టర్ అనకాపల్లి వారి ఆదేశాలతో లింగంపేటలో సోదాలు నిర్వహించగా ఇరవై మద్యం పాటలు పట్టుబడ్డాయి అన్నారు. యానం, పుదుచ్చేరి చెందిన వివిధ కంపెనీల మందు బాటిల్‌లు అక్రమంగా నిల్వ ఉంచాలని గుర్తించామన్నారు. లింగంపేట గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తికి తుంపల రత్నబాబు నర్సీపట్నంకు చెందిన వ్యక్తి సరఫరా దారుడిగా ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడిన మద్యం సీసాలను గొలుగొండ ఎస్ఈబి స్టేషన్‌కు తరలించామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ గిరి సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

## అసత్యాలు నిందారోపణలు తగవు
### జట్లమ్మ తల్లి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ ఆర్ఎస్‌సిఎల్ సన్యాసిరాజు



పద్మనాభం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో పాండ్రంగి పంచాయితీ లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ జట్లమ్మ తల్లి దేవాలయం నిర్మాణంలో వస్తున్న ఆరోపణల పై అన్నియు అసత్యాలు నిందారోపణలని జట్లమ్మ తల్లి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ ఆర్ఎస్‌సిఎల్ సన్యాసిరాజు ఆదివారం స్వగృహంలో విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 4వ తేదీ 2021 సంవత్సరంలో దేవాలయ శంకుస్థాపన జరిగిందని ఆగస్టు 31, 2021న ట్రస్ట్ రిజిస్ట్రేషన్ జరిగిందని పున:ప్రతిష్ట 2022 మే నెలలో నాలుగు ఐదు ఆరు తేదీలలో జరిగిందని తెలిపారు. జట్లమ్మ తల్లి దేవాలయంను 26 సెంట్లు తన సొంత స్థలంలో దేవాలయానికి ఉదారంగా ఇచ్చామని విలువ రూ.75 లక్షలు ఉంటుందని విరాళాల రూపంలో పాండ్రంగి పంచాయితీలో ఉన్న పాండ్రంగి కూరపల్లి ఏనుగుల పాలెం మునివానిపాలెం సామయ్య వలస గ్రామాల నుండి రూ.10,92,803ను అలాగే 7,8 జిల్లాల నుండి అనగా దువ్వాడ మెంటాడ సత్తివానిపాలెం గొలగం జొన్నవలస చెల్లూరు విజయనగరం గాజులరేగా మొదలైన ప్రాంతాల నుండి వచ్చిన విరాళాలు రూ.30,61,206ని మొత్తం రూ.41,54,009 వచ్చిందని తెలిపారు. హుండీ ద్వారా దేవాలయం ప్రారంభోత్సవం నాడు రూ.79,857 వచ్చిందని 2022 జూన్ నెల నుండి 2023 ఏప్రిల్ వరకు హుండీ ద్వారా రూ.2,23,738తో రూ.3,03,599 సమకూరిందని తెలిపారు. ఈ ఆదాయాలతో దేవాలయంలో నెల ఖర్చుల కింద దేవాలయ అర్చకులకు రూ.32 వేల ధూప దీప నైవేద్యాలకు రూ.5వేలు దేవాలయంలో శుభ్రం చేయువారికి రూ.5వేలను ఇవ్వడం జరుగుతున్నదని, ఎలక్ట్రికల్ బిల్ కింద రూ.7వేలు ఖర్చు అవుతుందని ఒక్కొక్క నెలలో రూ.15వేలు కూడా వస్తుందని తెలిపారు. 2023 జనవరి నుండి ప్రతి మంగళవారం టిక్కెట్ల ద్వారా సుమారుగా రూ.6వేలు వస్తుందని తెలిపారు. ఈ విరాళాల ద్వారా వచ్చిన డబ్బులతోనే ప్రారంభోత్సవంలో జరిగిన హోమమునకు రూ.ఐదు లక్షలు పందిరిలకు యాగశాలకు ఇతర ఖర్చులకు లక్ష రూపాయలు 7000 మందితో భారీ సంతర్పణ చేసినందుకు స్వచ్ఛంద సంస్థలు విరాళాలు పోను లక్ష రూపాయలు ఖర్చు అయిందని తెలిపారు. దేవాలయం ప్రారంభో సమయంలో అమ్మవారు దేవాలయం దగ్గర నుండి పాండ్రంగి గ్రామం వరకు ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణకు ఏడూ లక్షల రూపాయలు ఖర్చుతోపాటు సాంఘిక నాటకానికి స్టేజ్ షోలకు రూ.2,50,000 కల్చరల్ ప్రోగ్రామ్లకు మరో లక్ష రూపాయలకు ఖర్చయిందని ఈ ఖర్చులన్నీ గ్రామంలో దండోరా వేయించి చందా వివరాలు గ్రామ ప్రజలందరి సమక్షంలో జట్లమ్మ తల్లి ఆలయంలో చెప్పుట జరిగిందని తెలిపారు. ఇవన్నీయు రికార్డెడ్గా ఆధారాలతో సహా పెద్దల సమక్షంలో ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న గ్రామ పెద్దలు చెబుతూ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ఈ సంవత్సరం జరగవలసిన జట్లమ్మ తల్లి పండుగను ఆలయ ట్రస్ట్ చైర్మన్ దేవుడు బాబు చేతుల మీదుగా జరిగితే సహించలేని వీళ్లు అతనిపై అసత్యాలు నిందారోపణలు చేస్తున్నారని ఈ విధమైన తప్పుడు ఆరోపణలు మానుకోవాలని అర్చకులు అమ్మవారి రథాలు నడిపేవారు సినిమాను అధిరోహించేవారు ఘటాలను ఊరేగించేవారు తెలిపారు. పాండ్రంగి గ్రామంలో 100కు 90 మంది గ్రామ పండగ జరగాలని కోరుకుంటే గ్రామంలో ఉన్న నలుగురు వ్యక్తులు ఈ పండుగకు రాజకీయ రంగుపులిమి పండుగను నిలిపివేశారని గ్రామానికి చెందిన కొసర అప్పల నాయుడు మహంతి అప్పల రమణ తెలుపుతూ ఆలయ ట్రస్ట్ చైర్మన్‌పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని ఆలయ ట్రస్ట్ చైర్మన్ ముందుకు రాకపోతే శ్రీ జట్లమ్మ తల్లి దేవాలయం నిర్మాణం జరగదని తెలిపారు. ఈ సమావేశానికి పాండ్రంగి పంచాయితీలో ఉన్న అన్ని గ్రామాల నుండి ప్రజలు వచ్చి పాల్గొన్నారు.

## తిరుమల అవగాహన సదస్సుకు అనూహ్య స్పందన



భీమునిపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

విశాఖపట్టణంలోని తాళ్ళవలస గ్రామంలో తిరుమల విద్యాసంస్థల ప్రాంగణంలో 5,6,7, 8,9,10వ తరగతి పూర్తి చేస్తున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు జీ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ నీట్ పరీక్షలపై జరిగిన అవగాహన సదస్సుకు సుమారు 8000 మంది హజరైనారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి స్కిల్స్ ఉంటాయని, సరైన విద్యను, ప్రోత్సాహన్ని అందిస్తే పిల్లలు విజయానికి చేరువ అవుతారని అదేవిధంగా పిల్లలు మొబైల్ ఫోన్ వినియోగించడం తగ్గించాలని, పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంచుకోవాలని తెలిపారు. నున్న సరోజనీదేవి మాట్లాడుతూ పిల్లల అభివృద్ధికి తల్లిపాత్ర ముఖ్యమని, నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. డైరెక్టర్స్ జె.మృత్యుంజయరావు కెవెన్‌వివి. సత్యనారాయణ, ఎం.సత్యనారాయణ, జి.సతీష్‌బాబు, పేరెంట్స్ రిషికుమార్, విజయనగరం వాసి స్వాతి పాల్గొన్నారు.

## జగనన్న మా భవిష్యత్తు కోటి మంది ఫోన్లు ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు



భీమునిపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి పాలనపై ప్రజలు సంపూర్ణ మద్దతుగా ఉన్నారని కోటి మంది ఫోన్లు చేసి జగనన్న మా భవిష్యత్తు అని చెప్పారు. 2024లో జగన్మోహన్ రెడ్డి మంచి మెజార్టీతో గెలుపు తద్దిమని భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు చెప్పారు. ఆదివారం భీమిలి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 23 సంక్షేమ పథకాలుతో 2 లక్షల 80 వేల కోట్లు పేద ప్రజలు అకౌంట్‌లోకి వేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. రాష్ట్రంలో పేదవాడు ఎంతో సంతోషంగా ఉన్నారని వారి ఆర్థిక పరిస్థితి బాగు పడింది అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల చెంతకు వెళ్లి జగన్మోహన్ రెడ్డిపై ప్రజలు అభిమానం ప్రత్యక్షంగా చూసి నాయకులు, కార్యకర్తలలో ఉత్సాహం వచ్చిందన్నారు. సాధారణంగా నాయకులు ఎన్నికల సమయంలో తిరగడం ప్రజలు చూశారని జగన్మోహన్ రెడ్డి పాలనలో నాలుగు సంవత్సరాలుగా నాయకులు ప్రజలు ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకునే పాలనను జగన్మోహన్ రెడ్డి అందించి కోటి మంది ఫోన్ చేసి తమ సంతృప్తిని చెప్పడం సాధారణ విషయం కాదని చెప్పారు. మాజీమంత్రి బాలరాజు మాట్లాడుతూ ఒక మంచి నాయకుడు కష్టపడి పని చేసే అవంతి శ్రీనివాసరావు మచ్చలేని నాయకుడిగా ప్రజల అభిమానం పొందారని మళ్లీ ఆయనకి భీమిలి ప్రజలు పట్టం కట్టే కార్యక్రమాలు అమలుజరుగుతున్నాయని అన్నారు. ఏ.ఎం.సి.చైర్మన్ ఎల్లమంచి సూర్యానారాయణ, వైస్ ఎమ్.పి.పి. బోని బంగారు నాయుడు, ఆనందపురం మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం, తమ్మిన రామలక్ష్మణ్, అల్లిపల్లి నర్సింగరావు, జి.మధునాయుడు, వాసుపల్లి ఎల్లాజీరావు, కదిరి ఎల్లాజీ, బింగి హరి కిరణ్ రెడ్డి, శిల్లా వంశీరెడ్డి, జి.రోసి రెడ్డి, ప్రమీల, డి.అప్పయమ్మ పాల్గొన్నారు.

## కృష్ణాపురంలో భూలోక అమ్మవారికి పసుపు, కుంకాలు



పద్మనాభం ఏప్రిల్ 23, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో ఉన్న భూలోక అమ్మవారికి ఆదివారం గ్రామస్తులు అందరూ కలిపి తోటలో ఉన్న భూలోకమ్మ పుట్ట వద్దకు వెళ్లి పసుపు కుంకాలు ఇచ్చారు. ఈ పండుగ 12 సం.ల తర్వాత వచ్చేనెల 15, 16వ తేదీలలో జరుగుతున్న సందర్భంగా కృష్ణాపురంలో యువత గ్రామ నాయకులు ఉద్యోగస్తులు కలిసికట్టుగా అమ్మవారి పండుగను జయప్రదం చేసి సాంఘిక నాటకాలను ఏర్పాటు చేయుటకు సిద్ధంగా ఉన్నారు.

## శశి ఇంజనీరింగ్ కళాశాలకు అవిలా యూనివర్శిటీతో ఒప్పందం



భీమునిపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

యునైటెడ్ స్టేట్‌లోని మిస్సోరియాకు చెందిన అవిలా యూనివర్శిటీతో శశి ఇంజనీరింగ్ కళాశాలలో ఎమ్ఓయూ కుదుర్చుకున్నారు. దీని వల్ల అధ్యాపకులు, విద్యార్థులు రీసెర్చ్ పరంగానూ, నాలెడ్జ్ పరంగానూ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు. విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకుంటే అవిలా యూనివర్శిటీ వారికి అవసరమైన సహకారాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శశి విద్యాసంస్థల వైస్ చైర్మన్ మేకా నరేంద్రకృష్ణ, సెక్రటరీ, కరస్పాండెంట్ మేకా క్రాంతి సుధ, అవిలా యూనివర్శిటి ప్రతినిధులు హాజరయ్యారు.

## అన్నదాన ట్రస్ట్‌కు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి
### భాగ్యలక్ష్మి రూ.50 వేలు నగదు విరాళం



పాడేరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోద కిరణ్ మణికంఠ అన్న దాన ట్రస్ట్‌కు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల నిర్వహణలో భాగం గా మూడు రోజులపాటు అమ్మవారి ఆలయం వద్ద భక్తులకు అన్నసంతర్పణ కార్యక్ర మం నిర్వహించడం కోసం పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తనవంతు సాయంగా రూ.50 వేల నగదును అంద జేసినట్లు ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలం నాయుడు, ట్రస్ట్ కార్యదర్శులు బి.ముకుందరావు, సిద్దినాతి కొండలరావు, ఆర్కేరాజు కారం దేవుడు, ఉప్పల వెంకటరత్నం, మాజీ ఎంపిపీ వర్తన ముత్యాలమ్మ, గిడ్డి విజయలక్ష్మి, కర్రీ రమణ, బిఎస్ఆర్ రాంబాబు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్‌కుమార్ మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ అన్న సమారాధన కార్యక్రమానికి భక్తులు విచ్చేసి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఉత్సవాల్లో ఆలయానికి అమ్మవారి దర్శనానికి రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులందరూ తమ ట్రస్ట్ తరఫున నిర్వహిస్తున్న అమ్మవారి అన్న, తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఈ అన్న సమారాధన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ
### ఇంతకు ముందు ఎన్నడూ చూడని విధంగా ఉత్సవాలు : పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పాడేరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఉత్సవాలు మే నెల 14,15,16వ తేదీల్లో జరగనున్న విషయం తెలిసిందే. ఈ సదర్భంగా అమ్మవారి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను పాడేరు శాసనసభ్యులు, మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆదివారం అమ్మవారి ఆలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఉత్సవా లను ఎంతో విజయవంతంగా నిర్వహించేందుకుగాను ఉత్సవ కమిటీ శతవిధాలా ప్రయత్నాలు చేస్తుంద ని తీవ్రంగా శ్రమిస్తుందని ఆమె అన్నారు. ఉత్సవాలకు సంబంధించినటువంటి ఏర్పాట్లలో ఎటువంటి ఇబ్బందులు గాని అవాంతరాలు గాని తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. అమ్మవారి దర్శనానికి సంబంధించి గాని ఉత్సవ ఏర్పాట్లలో భక్తులను సౌకర్యాలు కల్పించిన విషయంలో గానీ ఎక్కడా కూడా ఎటువంటి లోపాలు లేకుండా ఉత్సవ కమిటీ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తుందని భాగ్యలక్ష్మి అన్నారు. ఆలయ కార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలం నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మార్గదర్శనంలో తీసుకొచ్చిన ఈ పోస్టర్‌ను ఆదివారం ఎమ్మెల్యే. కమిటీతో కలిసి ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ద్వారా అమ్మవారి ఉత్సవాలకు సంబంధించినటువంటి ప్రచారం ఉత్తరాంధ్ర మొత్తంలో విస్తృతస్థాయిలో జరిగేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఉత్సవ నిర్వహణ కోసం విరాళాల సేకరణకు ఉత్సవ కమిటీ శ్రమిస్తున్న తీరును ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి అభినందించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు తమర్బ నరసింగరావు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్ళి సింహాచలం నాయుడు, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొట్టగుళ్ళి సుబ్బారావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్య దొర, ప్రధాన కార్యదర్శులు తమర్భ ప్రసాద్ నాయుడు, నవర మోదకొండబాబు, సంయుక్త కార్యదర్శులు లకే నాని పాత్రుడు, యాదగిరి శ్రీను, బోనంగి వెంకటరమణ, మాగపు మోహన్ కొట్టగుళ్ళి రమేష్ నాయుడు, దన్నేటి పలాసి రాము, ఉపాధ్యక్షులు దేశిది బాబూరావు, కొత్తగుళ్ళి రామారావు, వంతినభ రాజుబాబు, మాడగల ధర్మారావు, ఉప సర్పంచ్ భూరెడ్డి రాము నాయుడు, గంగ పూజారి శివకుమార్, ఉప్పల వెంకటరత్నం, మాజీ ఎంపిపి వర్తన ముత్యాలమ్మ, గిడ్డి విజయలక్ష్మి, గుబ్బల సత్యానారాయణ, కోశాధికా రులు కటారి శ్రీనివాస నాయుడు, వెంకట బలరాం మజ్జి, పలాసి బాలన్న కొట్టగుళ్ళి పోతురాజు ఆర్గనై జింగ్ సెక్రటరీలు వంతల సూరిబాబు, సలుగు మోహన్ ప్రసాద్, దాసరి నాగు, కొట్టగుళ్ళి కొండాజి, కొట్టగుళ్ళి నాగేంద్ర, మద్దల కొండబాబు, పుసర్ల గోపి, గూడెపు సూర్య ప్రకాష్, సందడి దామోదరం, పాడి వెంకటరావు, గుజ్జెలి చంద్రశేఖర్, దిలీప్, శ్రీను ఇందాల, శివరాత్రి శ్రీనివాస్ కుమార్, అల్లాడ నాగేష్, సళ్ళా రామ కృష్ణ, కొణతాల ప్రశాంత్,కర్రీ రమణ, విశ్వనాథం పాల్గొన్నారు. అలాగే ఉత్సవ కమిటీ సభ్యులకు ఏర్పాటు చేసిన ఐడెంట్ కార్డులను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు అందజేశారు.

## 28 నుంచి మే 6 వరకు ఎఎస్సార్ జిల్లాలో జేపిసి మండల కమిటీల ఏర్పాటు
### జేపిసి రాష్ట్ర చైర్మన్ డా.టి.బాబురావు నాయుడు జిల్లా కన్వీనర్ రామారావు దొర వెల్లడి



పాడేరు, ఏప్రిల్ 23,ప్రభాతవార్త

బోయ వాల్మీకి బెంతో ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానానికి నిరసనగా గ్రామ స్థాయి నుంచి జాతీయ వరకు చైతన్య వంతమైన ఉద్యమాన్ని నిర్మించాలని ఏపీ ఆదివాసి జేఏసీ రాష్ట్ర చైర్మన్ డా.టి. బాబురావు నాయుడు పిలుపునిచ్చారు. పాడేరు మండలం డోకులూరు కళ్యాణ మండపంలో నిర్వహించిన జేఏసీ ఎఎస్సార్ జిల్లా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న ఎఎస్సార్ జిల్లా కమిటి, అలాగే 29న పార్వతీపురం మన్యం జిల్లా, 30 తారీకున సీతంపేట జిల్లా కమిటీల ఏర్పాటు జరగనుందని బాబురావు నాయుడు తెలిపారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు రెవెన్యూ డివిజన్ 11 మండలాల కమిటీల ఏర్పాటు షెడ్యూలను ఏఎస్ఆర్ జిల్లా కన్వీనర్ రామారావు దొర ప్రకటించారు. మే 5వ తేదీ ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12గం.ల వరకు ముంచంగిపుట్టు మండల కమిటీ ఎన్నిక జరగనుందని, సోమేలి చెల్లయ్య, ముఖి రామకృష్ణలు సమన్వయ కర్తలుగా వ్యవహరిస్తారని అన్నారు. అలాగే ఆరోజు మధ్యాహ్నం 2గం.కు పెదబయలు మండల కమిటీ ఎన్నిక సిహెచ్ బాలకృష్ణ, జి.ప్రసాద్‌లు సమన్వయకర్తలుగా వ్యవహరించునున్నారన్నారు. 2వ తేదీ మధ్యాహ్నం 2గం.ల నుంచి పాడేరు మండల కమిటీ ఎన్నిక, కె.నారాయణ రావు, ఎం.సురేష్ సమన్వయ కర్తలుగా వ్యవహరించునున్నారు. అదే రోజు 3గం.ల నుండి జి.మాడుగుల మండల కమిటీ ఎన్నికకు, కొండపల్లి నారాయణరావు, రేగం కామరాజులు సమన్వయకర్తలుగా వ్యవహరించనున్నారు. చింతపల్లి (2-5-2023 మ.2గం.కు), గూడెం కొత్తవీధి (3-5-2023 ఉదయం 9గం.కు), కొయ్యూరు మండలం ఉదయం 9గం.కు మండల కమిటీ ఎన్నికలు జరగనుండగా రాష్ట్ర వైస్‌చైర్మన్ ముట్టడం రాజబాబుపై మూడు మండలాలకు ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. 4-5-2023 మ.2గం.ల నుండి డుంబ్రిగూడ, హుకుంపేట ఉదయం 9గం.ల నుండి మండల కమిటీల ఎన్నికలు జరగనున్నాయని రామారావు దొర తెలియజేశారు. అనంతగిరి మండల కమిటీ ఎన్నిక సుబ్లారి గురూ దొర, డుంబరి సన్యాసి రావుల పర్యవేక్షణలో మే 5వ తారీకు ఉదయం తొమ్మిది గంటలకు జరగనుండగా, అరకులోయ మండలం కమిటీ ఎన్నిక అదే రోజు పాంగినందు, లకే మహాదేవ్‌ల పర్యవేక్షణలో మధ్యాహ్నం రెండు గంటల నుండి అరకువేలి గిరిజన భవన్‌లో జరగనున్నాయి. నాయకులు కిల్లు గంగన్న పడాల్, మొట్టడం రాజబాబు, వంపురి గంగులయ్య, పలాసి కృష్ణారావు, చెల్లయ్య, సొనాయి గంగరాజు, ముఖీ శేషాద్రి బుర్ర నాగరాజు, చిట్టపులి శ్రీనివాస్ పడాల్, సోమెలి సింహాచలం, బూడిదే సుమన్, మాధవ్ ప్రభాకర్ అనిల్ అనేకమంది పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు ఆధ్వర్యంలో బహిరంగ సభ



చోడవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

చోడవరం లోకాంబిక కళ్యాణ మండపంలో కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో అనకాపల్లి జిల్లా కార్యదర్శి వెంకటరమణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నిరంకుశ తత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని ప్రభుత్వ కర్మాగారాలని ప్రైవేట్‌పరం చేస్తున్నారని కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ము కాస్తున్నారని రానున్న కాలంలో బిజెపికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని చట్టసభల్లో కమ్యూనిస్టు పాత్ర అవసరమని ప్రజలు గుర్తించి రానున్న ఎలక్షన్‌లో బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాం దొరబాబు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజలను విలువల్ల మోసం చేరస్తున్నారని కార్మికుల్ని రోడ్లు పడేస్తున్నారని ముఠా పారిశుద్ధ్య కార్మికులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు ప్రభావతి మాట్లాడుతూ మహిళపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని మహిళలకు రక్షణ కరువైపోతుందని స్కీం వర్కర్ వాళ్లకు నిన్నితమైన జీతం చెల్లించలేదని వెట్టిచాకరి ఎక్కువైపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిల్లి లక్ష్మయ్య, సీత బ్రహ్మనాయుడు, కన్నబాబు, మహిళా సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి కనకమాలక్ష్మి నాగూరు, గుప్తా, కాంతం దేవి సిరసపెల్లి సూరిబాబు సిపిఎం మండల కార్యదర్శి సోమిరెడ్డి నాయుడు డి.వెంకన్న, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



చోడవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

చోడవరం కో-ఆపరేటివ్ కాలనీలో గల ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో కళ్యాణ ఉత్సవ పోస్టర్ను వైఎస్సార్సిపి సీనియర్ నాయకులు జయదేవ్ చేతుల మీదుగా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు శాంతాచార్యులు, జివిఎస్‌విఎల్ఎన్ ఆచార్యులు (వాసు) మాట్లాడుతూ కళ్యాణ ఉత్సవం ఐదు రోజులపాటు నిర్వహిస్తామని, ప్రతిరోజు ఉదయం 5గంటలకు శ్రీనివాస శరణాగతి మండలి వారిచే సుప్రభాత సేవ అనంతరం తోమాల సేవ, అర్చన, సేవా కాలం, తీర్థ గోష్టి, మంగళ శాసనం సాయంత్రం ఐదు గంటలకు లలిత మహిళా మండలి వారిచే శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం వంటి కార్యక్రమాలు జరుగుతాయని అలాగే 26వ తేదీ బుధవారం ఉదయం 11-25 ని.లకు కళ్యాణ ఉత్సవ ఆట వేయడం జరుగుతుందని తెలిపారు. కళ్యాణోత్సవాలను భక్తులు, దేవాదాయ శాఖ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, శ్రీవారి సేవకులు, సహకారాలతో అర్చకులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఆపదహర శ్రీనివాస క్షేత్ర చైర్మన్ కందర్ప గౌరీ శంకర్, ఉప్పల బాబు, ప్రవీణ్, చుండూరు శ్రీరామ మూర్తి, సత్య, పార్వతి, లక్ష్మీ, రజని, కాసులమ్మ, కార్యనిర్వహణ అధికారి ఎస్‌వివి సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన యాదవ సంఘం




యలమంచిలి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మండుతున్న ఎండలకు ప్రజల మంచినీటి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు అవసరమని యాదవ సంఘం అధ్యక్షులు దూళి దేవుళ్ళు, యలమంచిలి మున్సిపాలిటీ లో మెయిన్ రోడ్డు ద్వారకా నగర్ శ్రీకృష్ణ ఆలయం వద్ద కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది ముందుగానే ప్రారంభమైన ఎండల కారణంగా వడగాల్పులు పెరగడంతో ప్రజలకు అవసరమైన మజ్జిగ చలివేంద్రాలు ప్రారంభించి ప్రజలను సేద తీర్చేందుకు ఇలాంటి చదివేంద్రాలు ఉపయోగపడతాయి అన్నారు. ఒకరితోటే కాకుండా అందరూ కలిసి ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఈ కార్యక్రమంలో పాల్గొన్న రేఖ శ్రీనివాస్‌ను అభినందించారు. యాదవ సంఘం కార్యదర్శి వి.గోపి, ఉపాధ్యక్షుడు గొలగాని సన్యాసిబాబు, సిరా అచ్చిబాబు వి.శ్రీను, వి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

24-04Pg5:Layout 1 4/24/23 12:28 AM Page 1



# జి20 శిఖరాగ్ర సమావేశానికి భారత్‌కు జోబైడెన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జి20 శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు భారత్‌కు వస్తున్నారు. వచ్చే సెప్టెంబరులో జరిగే జి20 శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొంటారు. అమెరికా శ్వేతసౌధం అధికారికంగా ప్రకటించింది. అధ్యక్ష హోదాలో తొలిసారిగా బైడెన్ భారత్‌కు వస్తున్నారు. అమెరికా భారత్ సంబంధాల్లో ఇది గొప్ప ఏడాదిగా నిలుస్తుందని అమెరికా విదేశాంగప్రతినిధులు అభివర్ణించారు. జి20 కూటమికి భారత్ అపెక్‌కు అమెరికాలు ఈ ఏడాది నాయకత్వం వహిస్తున్నట్లు తేలింది. తనకు లభించిన జి20 నాయకత్వ అవకాశాన్ని ప్రపంచానికి మంచిచేసే దిశగాభారత్ మరింతగా శక్తివంతంగా మలుచుకుంటోందని అమెరికా విదేశాంగశాఖ దక్షిణ మధ్య ఆసియా వ్యవహారాల సహాయ మంత్రి డోనాల్డ్ లూ ప్రకటించారు. జి20కి భారత్, అపెక్‌కు అమెరికా, జి7కి జపాన్ ఆతిథ్యం ఇస్తోంది. నాయకత్వబాధ్యతలు నిర్వహిస్తోన్న క్వాడ్‌లోని సభ్యులు చాలామంది ఉన్నారు. ఈ ఏడాది మేమంతా ఏదో ఒక ప్రపంచ బాధ్యతల్లో ఉంటూ మరింత సన్నిహితులమయ్యామని కొన్ని నెలల్లోజరిగే భారత్‌పర్యటనకోసం మేమంతా ఉత్సాహంతో ఎదురుచూస్తున్నట్లు లూ తెలిపారు. భారత్ పర్యటనకు వచ్చే బైడెన్ బృందంలో అమెరికా విదేశాంగమంత్రి టోనీ బ్లింకెన్ ఖజానాశాఖ మంత్రి జానెట్ ఎల్లెన్ వాణిజ్యమంత్రి గినా రైమండో ఉంటారు. బైడెన్‌పర్యటనను పురస్కరించుకుని ఇండియా యుఎస్‌ఫోరమ్ ప్రత్యేక కార్యక్రమాలను ఢిల్లీలో ఏర్పాటుచేస్తోంది. జి20 అధ్యక్షుడిగా భారత్ సానుకూల అజెండాను ముందుకు తీసుకెళ్లడంలో ముందుంటుందని డొనాల్డ్ లూ వెల్లడించారు. క్వాడ్ విదేశాంగ మంత్రులతో ఇలాంటి బహిరంగచర్చ జరగడం ఇదే మొదటిసారి. మార్చిలో జైశంకర్ నలుగురు విదేశాంగమంత్రులతోకలిసి అసాధారణ బహిరంగ చర్యలకోసం క్వాడ్‌సభ్యులకు ఆతిథ్యం ఇచ్చారు. ఇండో పసిఫిక్‌ప్రజలకు మద్దతిచ్చేందుకు మన నాలుగుదేశాలు ఎలా కలిసిపోతున్నాయనే విషయాన్ని నిజంగా ముందుకు నడిపించాయని డొనాల్డ్ లూ అన్నారు. ఈనెల చివరినాటికి భారత్‌లో అమెరికా కొత్త రాయబారి ఎరిక్ కార్సెట్టీ నియామకం కానున్నారు. అమెరికా ఎంబసీలోని భారతీయ అమెరికన్ సిబ్బందినుంచి అతనికి ఇప్పటికే ఘనస్వాగతం లభించింది. తన వివరాలను అందించిన తర్వాత భారత్‌లోని మిగిలిన వారితో కలిసేందుకు ఎదురు చూస్తున్నట్లు డొనాల్డ్ లూ స్పష్టం చేసారు.

# జలరవాణాలో మరో ముందడుగు
# కేరళలో వాటర్‌మెట్రో సర్వీసులు



**తిరువనంతపురం, ఏప్రిల్ 23:** దేశంలోనే తొలి వాటర్‌మెట్రో రవాణా ప్రాజెక్టును ప్రధానిమోడీ మంగళవారం కేరళలో ప్రారంభించనున్నారు. కేరళలో సహజవనరులు సమృద్ధిగా ఉన్నాయి. నీటివనరులకు కొదవలేదు. దీనితో ఈ రాష్ట్రానికి వాటర్‌మెట్రో ఎంతో ఉపకరిస్తుందని భావించి వాటర్‌మెట్రో ప్రాజెక్టును ప్రారంభించారు. ఇది కొచ్చి నగరానికి ఎంతోమేలుచేస్తుందని ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు. ప్రయాణంలో సౌకర్యం, సౌలభ్యం, భద్రత సమయపాలన విశ్వసనీయత, పర్యావరణ అనుకూలత ఉంటుందని నిపుణుల అంచనా. ప్రయాణం కూడా సులువుగా ఉంటుందని అంచనా. ముఖ్యంగా కాలుష్యరహిత ప్రయాణాలు ఉంటాయి. ఇక్కడ వాటర్‌మెట్రో సక్సెస్ అయితే ఇతర నగరాలు, రాష్ట్రాల్లో ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై సర్వేలు కూడా నిర్వహిస్తున్నారు. నదీజలాలు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో వివిధ నగరాలమధ్య వాటర్‌మెట్రో ప్రాజెక్టు ఎంతో అనువుగా ఉంటుందని, ముఖ్యంగా కోస్తా తీరం వెంబడి ఉన్న రాష్ట్రాల్లో ఈ వాటర్‌మెట్రో ఎంతో అనువైన లాభదాయక ప్రాజెక్టుగా అమలు చేయవచ్చని ఇప్పటికే పలు ఏజెన్సీలు సర్వేచేసి నివేదికలు రాష్ట్రప్రభుత్వాలకు అందించాయి. వీటి ద్వారా ఇపుడు కేంద్రం కూడా రవాణా అవసరాలను మరింత చేరువచేసేందుకువీలుగా ఈ వాటర్‌మెట్రోవంటి రవాణా మౌలిక సదుపాయాలను మరింతగా కల్పించేందుకు నిర్ణయించింది. తొలుత పైలట్‌ప్రాజెక్టుగా కేరళలో అమలు చేస్తున్నారు. సక్సెస్ అయితే దేశవ్యాప్తంగా ముఖ్యంగా కోస్తాతీరం అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఈ ప్రాజెక్టును ప్రారంభించే అవకాశాలున్నాయి.

# భూమిని తాకనున్న సౌరశకలాలు, విధ్వంసం హెచ్చరికలు

## నాసా పరిశోధకుల అధ్యయన నివేదికల్లో వెల్లడి



**న్యూయార్క్, ఏప్రిల్ 23:** సూర్యుడి ఉపరితలంపై అధికసంఖ్యలో అయస్కాంత తంతువులగురించి ఇటీవలే ఖగోళ శాస్త్రవేత్తలు హెచ్చరికలుచేసారు. ప్లాస్మా అయస్కాంత క్షేత్రాలతో నిండి ఉండేఈ తంతువులు యాదృచ్ఛికంగా సూర్యుని ఉపరితలంపై పెద్ద పేలుళ్లకు కారణమవుతాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 21న తంతువుల్లో ఒకదానిలో భారీ పేలుడును నాసా సోలార్ డైనమిక్స్ అబ్జర్వేటరీ గుర్తించింది. దీనికారణంగా భూమి వైపునకు భారీ కరోనల్ మాస్ ఎజెక్షన్ మేఘాలు కదిలివస్తున్నట్లుకూడా హెచ్చరించింది. దీనిఫలితంగా సౌరతుఫాను అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉంటుందని కూడా సూచించింది. నాసా వెబ్‌సైట్‌లో స్పేస్ వెదర్‌నివేదిక ప్రకారం ఈనెల 21వ తేదీ సూర్యుడి దక్షిణార్ధగోళంలోని విస్ఫోటనం చెందిన ఒక అయస్కాంత తంతువు భూమి వైపునకు కరోనాల్‌మాస్ ఎజెక్షన్‌ను విసిరింది. ఈ పేలుడుతో ఖచ్చితంగా సిఎంఇని భూమివైపునకు పంపింది. ఎస్‌ఒహెచ్‌ఒ ఫోటోలు ఇది నేరుగా మనగ్రహం వైపునకు వస్తున్నట్లు నిర్ధారిస్తున్నాయి. సిఎంఇ బహుశా ఈనెల 24న భూమికి చేరుతుందని, దీనివల్ల జి1నుంచి జి2 క్లాస్ భూ అయస్కాంత తుపానులు వస్తాయని అంచనావేసింది. సౌరకార్యకలాపాలుప్రస్తుతం అత్యధికస్థాయిలో ఉన్నాయి. సూర్యుడు తన 11 ఏళ్ల సౌరచక్రం శిఖరానికి చేరుకోవడంవల్ల సాధారణస్థితికి చేరుకునే ముందు మధ్యలో ఎక్కడోపడిపోతుంది. సూర్యుని ఉపరితలంపై అస్థిర అయస్కాంత క్షేత్రాలను సూచించే సూర్యరశ్మిలు అయస్కాంత తంతువులు ఎక్కువగా ఉండటానికి ఇదే ప్రధానకారణం. తొలుత నాసానుంచి వచ్చిన అంచనాలతో నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్పియరిక్ అడ్మినిస్ట్రేషన్ సౌరతుపాను తీవ్రతపై నమూనాను సిద్ధంచేయడం కొనసాగిస్తోంది. నాసా ప్రకారం సూర్యుడి అయస్కాంత తంతువుల్లో విస్ఫోటనం ఫలితంగా సంభవించే సౌరతుపాను జి2 క్లాస్‌కంటే తీవ్రంగా ఉంటుంది. ఇటువంటి శక్తివంతమైన సౌరతుపానులు సాధారణంగా తీవ్రమైన ఆరోరా ప్రదర్శనతో ఉంటాయి. కానీ వెలుగులు వెదజిమ్మే తరహాలో ఇవి మన మౌలికసదుపాయాలకు పెద్ద స్థాయిలో హానిచేస్తాయని నాసాశాస్త్రవేత్తలు చెపుతున్నారు. ఉపగ్రహాలను దెబ్బతీసి మొబైల్ నెట్‌వర్క్‌లు ఇంటర్నెట్‌సేవలను విచ్ఛిన్నం చేస్తాయని, పవర్‌గ్రిడ్ వైఫల్యాలకు కారణం అవుతాయన్నారు. అంతేకాకుండా సున్నితమైన భూ ఆధారిత ఎలక్ట్రానిక్‌లను నాశనంచేస్తాయని నాసా అంచనా వేసింది. సూర్యుడిపై అధ్యయనానికి నాసా సోలార్ డైనమిక్స్ అబ్జర్వేటరీ పూర్తిస్థాయిలో సౌకర్యాలను కలిగిఉంది. వివిధ సౌర కార్యకలాపాల సమాచార సేకరణకు మూడు చాలాకీలకమైన పరికరాలను ఉపయోగిస్తుంది. మొత్తం కనిపించే సౌర డిస్క్‌పై రేఖాంశ, వెక్టార్ అయస్కాంత క్షేత్రం హై రిజల్యూషన్ తీసుకునే హీలియోసిస్మిక్ అండ్ మాగ్నెటిక్ ఇమేజర్, సూర్యుడి తీవ్రఅతినీలలోహిత వికిరణాన్ని కొలిచే ఎక్స్‌ట్రీమ్ అల్ట్రా వయొలెట్ వేరియబిలిటీ ఎక్స్‌పెరిమెంట్ ఏడు తీవ్ర అతి నీలలోహిత చానెల్‌లలో సౌరక్రోమోస్పియర్‌కరోనా నిరంతర పూర్తి డిస్క్‌పరిశీలనలను అందించే అట్మాస్పియరిక్ ఇమేజింగ్ అసెంబ్లీ వంటివి ఉన్నట్లు నాసా పరిశోధకులు చెపుతున్నారు.

# కొలీజియం ఓ మైండ్‌గేమ్

## ఉన్నత న్యాయమూర్తుల నియామక వ్యవస్థపై కిరణ్‌రిజీజు వ్యాఖ్య లు



**ఇటానగర్, ఏప్రిల్ 23:** సుప్రీంకోర్టుతోపాటు హైకోర్టుల న్యాయమూర్తులను ఎంపిక చేసే కొలీజియం వ్యవస్థ పట్ల తనకున్న వ్యతిరేకతను కేంద్ర న్యాయశాఖమంత్రి మరోసారి బహిర్గతం చేశారు. కొలీజియం గురించి తానిక మాట్లాడను అంటూనే..అదంతా ఓ మైండ్‌గేమ్స్ అంటూ కొలీజియంపట్ల తనకున్న అసంతృప్తినివ్యక్తం చేశారు. దేశంలోని పలు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల నియామకంపై సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులు కేంద్రప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న విషయంపై విలేకరులు ప్రశ్నించగా కొలీజియం అంశం ఓ మైండ్‌గేమ్, దానిని గురించి మాట్లాడదలచుకోలేద్ను అని రిజీజు అన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో 4జి సేవల కోసం నిర్మించిన 254 మొబైల్ టవర్లను ప్రారంభించిన సందర్భంగా సైడ్‌లైన్స్ లో విలేకరులతో మాట్లాడ్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొలీజియం వ్యవస్థ అనేది రాజ్యాం గంలోనే లేదని, న్యాయమూర్తులే న్యాయమూర్తులను ఎంపిక చేసే విధానాన్ని మార్చాలని కిరణ్ రిజీజు గతంలో వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

# దేశాభివృద్ధిలో సివిల్ సర్వీసెస్ అధికారులది కీలకపాత్ర

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు




ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ సివిల్ సర్వీసెస్‌డే వేడుకలలో ప్రసంగిస్తున్న వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మన దేశాభివృద్ధిలో సివిల్ సర్వీసెస్ అధికారులదే కీలకపాత్ర అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కొనియాడారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ సివిల్ సర్వీసెస్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ప్రజలకు నేరుగా లబ్ధి కలుగచేసేది సివిల్ సర్వీస్ అధికారులేనని, అటువంటి అధికారులు నీతి, నిజాయితీలతో వ్యవహరించాలని సూచించారు. అధికారులు అంటే అభివృద్ధికి సారథులు, భవిష్యత్తుకు వారధులు అని కితాబిచ్చారు. అధికారులు ప్రజల సాదకబాధలను ఓర్పుతో, సావధానంగా విని, వారికి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. రాజకీయాల్లో విలువలు పడిపోతున్నాయని, చట్టసభలు కాస్తా కొట్లాడుకునే సభలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, రాజకీయ నాయకులు అవినీతికి పాల్పడటం సిగ్గుచేటని అన్నారు. సివిల్ సర్వీస్ ఆదర్శవంతమైనదని, శాంతికి విఘాతం కలిగించే వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ శక్తివంతమైనదని, సివిల్ సర్వీసెస్‌లో ఉండేవారు తెలివిగా వ్యవహరిం చాలని అన్నారు. మాతృభాషలో చదివితే ఉన్నత స్థానాలకు వెళ్లలేమనేది అపోహ మాత్రమేనని, పరిపాలనా ఉత్తర్వులు మాతృభాషలో ఉండాలని, కోర్టులు సైతం స్థానిక భాషల్లో వాదనలు వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ, ఐపీఎస్ అధికారి అనంత పద్మరావు, ధీరజ్ కుమార్, తరుణ్‌రెడ్డి, ఒయు ఆర్ట్స్ కళాశాల ప్రిన్స్‌పాల్ ప్రొఫెసర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూంచ్‌లో సైనిక వాహనంపై ఉగ్రవాదుల మెరుపుదాడి

## సైనికుల ఆయుధాలతో పరార్

**పూంచ్, ఏప్రిల్ 23:** జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్‌లో సైనిక వాహనంపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేసి సైనికుల ఆయుధాలను ఎత్తుకుపోయారని ఆదివారం అధికారులు తెలిపారు. దాంతో నేరస్తులను పట్టుకోవడానికి గాలింపు చర్యలు ఉధృతం చేశామన్నారు. ఈ ఉగ్రదాడిలో ఐదుగురు సైనికులు మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. భాటా దురియన్‌లోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఓ గ్రామానికి ఇఫ్తార్ విందు సందర్భంగా ఈ సైనిక వాహనంలో తినుభండారాలను తీసుకెళ్తుండగా ఉగ్రవాదులు ఈ నెల 20నదాడిచేసి వాహనంపై బుల్లెట్ల వర్షం కురిపించడంతో అది దగ్ధమైంది. ఈ ప్రాంతంలో ఉగ్రవాదవ్యతిరేక కార్యకలాపాల నిమిత్తం రాష్ట్రీయ రైఫిల్స్ విభాగానికి చెందిన సైన్యాన్ని మోహరించారు. ఘటనాస్థలానికి ఎన్‌ఎస్‌జి, ఎన్‌ఐఎలకు చెందిన నిపుణుల బృందం చేరుకుని పరిశీలించారని అధికారులు తెలిపారు. ఈ దాడికి సంబంధించి ప్రశ్నించడానికి 12మందిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదన్నారు.

# షార్ శాస్త్రవేత్త గోపీకృష్ణకు ఉగాది పురస్కారం



**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ తెలుగు సంస్కృత అకాడమి ప్రకటించిన ఉగాది పురాస్కరాలలో షార్ శాస్త్రవేత్త గోపీకృష్ణ ఎంపికయ్యారు. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాల కేటగిరికి సంబంధించి ఆయన్ను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్)లో ఎంఎస్‌ఎ గ్రూప్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న పి.గోపీకృష్ణకు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం లభించింది. మంగళవారం గుంటూరు నాగార్జున యూనివర్శిటీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ఆయన అందుకోనున్నారు. ఇస్రోలో వివిధ విభాగాలలో పనిచేసి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందిన గోపీకృష్ణ ఇటీవల ఎంఎస్‌ఎ గ్రూప్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆయన శ్రీహరికోటలో జరిగే రాకెట్ ప్రయోగాలు, వివిధ కార్యక్రమాలకు సంబంధించి మీడియా సమన్వయకర్తగా ఉన్నారు. ఇస్రో ఛైర్మన్లు హోదాలో సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయానికి వస్తున్న వారి వెంట ఎప్పుడూ గోపీకృష్ణ ఉంటూ ఆ కార్యక్రమాలను కూడా పర్యవేక్షిస్తూ స్థానికులతోనూ సత్సంబంధాలు కలిగి ఉన్నారు. గోపీకృష్ణ ఈ పురస్కారం ఎంపిక కావడం పట్ల పలువురు అభినందించారు.

# సూడాన్ నుంచి రోడ్డు మార్గంలో భారత పౌరులను తరలించే యోచనలో అధికారులు



**ఖార్తూమ్, ఏప్రిల్ 23:** సూడాన్‌లో సైన్యానికీ.. పారామిలిటరీ దళమైన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస (ఆర్‌ఎస్‌ఎఫ్)కూ మధ్య సాయుధ పోరు భీకర రూపం దాల్చిన విషయం తెలిసిందే. కాగా, పలు దేశాల విజ్ఞప్తి మేరకు పౌరుల సురక్షిత తరలింపునకు వీలు కల్పిస్తామని ఇరు పక్షాలు శుక్రవారం నుంచి 72 గంటల కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈద్ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎఫ్ మొదట ఈ ప్రకటన చేసింది. అయినా, కాల్పుల విరమణ పూర్తిస్థాయిలో అమలు కావడంలేదని పరిశీలకులు చెబుతున్నారు.

ఇప్పటికే ఇరు పక్షాల ఆధిపత్య పోరు కారణంగా ఆ దేశంలోని విమానాశ్రయాలన్నీ మూతపడ్డాయి. దాంతో, అక్కడ చిక్కుకుపోయినభారతీయుల తరలింపు విషయంలో అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. రోడ్డు మార్గంలో సమీపంలోని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు భారత ఎంబసీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భయానక పరిస్థితుల నేపథ్యంలో దౌత్య కార్యాలయంతో టచ్‌లో ఉండాలని భారత పౌరులకు అధికారులు సూచించారు. భారతీయుల తరలింపునకు సహకరించేందుకు వీలుగా భారత దౌత్య సిబ్బంది ప్రస్తుతానికి అక్కడే ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. సూడాన్‌లో జరుగుతున్న ఘర్షణల్లో ఇప్పటికే 420మంది చనిపోగా, 3700మంది గాయపడినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. మృతుల్లో ఓ భారతీయుడు కూడా ఉన్నారన్నది గమనార్హం.

**అమెరికా దౌత్య సిబ్బంది తరలింపు:** వాషింగ్టన్, ఏప్రిల్ 23: తమ దౌత్య సిబ్బందిని తరలించినట్లు అమెరికా ప్రకటించింది. తాత్కాలికంగా ఆ దేశంలో దౌత్య కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. 'నా ఆదేశాలమేరకు అమెరికా సైన్యం ప్రత్యేక ఆపరేషన్‌ను నిర్వహించింది. ఖార్తూమ్‌లో ఉన్న అమెరికా ప్రభుత్వ సిబ్బందిని తరలించాం. తాత్కాలికంగా అక్కడ కార్యకలాపాలు నిలిపివేస్తున్నాం. సూడాన్‌లో ధైర్యంగా విధులు నిర్వర్తించిన మా సిబ్బందని అభినందిస్తున్నా. సూడాన్ ప్రజలతో అమెరికా స్నేహం కొనసాగించడంలో వీరి పాత్ర కీలకమైంద్ని అని అధ్యక్షుడు బైడెన్ ట్వీట్ చేశారు.

## ఎస్‌సిఒ సమావేశాల కోసం
# భారత్ రానున్న చైనా రక్షణమంత్రి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** చైనారక్షణమంత్రి లీషాంగ్‌ఫూ, రష్యా రక్షణమంత్రి సెర్గీ షోయిగుల భారత్ పర్యటన ఖరారైంది. ఈ నెల 27, 28 తేదీల్లో న్యూఢిల్లీలోజరగనున్న షాంఘై సహకార సంస్థ(ఎస్‌సిఒ) రక్షణ మంత్రుల సమావేశంలో వారు పాల్గొననున్నారు. ఈ విషయాన్ని ఆ రెండుదేశాలు ధ్రువీకరించాయి. ఈ సమావేశానికి భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షత వహిస్తారు. ఉగ్రవాదం, ప్రాంతీయ భద్రత, అఫ్ఘానిస్థాన్‌లోని తాజా పరిస్థితిలాంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ సమావేశానికి పాక్ రక్షణమంత్రి ఖ్వాజా అసీఫ్‌ను కూడా భారత్ ఆహ్వానించింది. కానీ, ఇప్పటివరకు పాక్ మంత్రి హాజరుపై ఆ దేశం నుంచి సమాచారం లేదు. ఎస్‌సిఒలో భారత్,రష్యా, చైనా, కిర్గిస్థాన్ రిపబ్లిక్, కజఃస్తాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్థాన్, పాకిస్థాన్ సభ్య దేశాలు.


2020లో గల్వాన్‌లో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణ తర్వాత చైనా రక్షణమంత్రి భారత్‌ను సందర్శించడం ఇదే తొలిసారి కానున్నది. ఇరు దేశాల సరిహద్దుల్లో ఇంకా కొన్ని పాయింట్ల వద్ద విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో లీషాంగ్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించిన తర్వాత రష్యా రక్షణమంత్రి షోయిగు భారత్‌లో పర్యటించడం కూడా ఇదే తొలిసారి కానున్నది. మే 5న ఎస్‌సిఒ విదేశాంగ మంత్రుల సమావేశం కూడా జరగనున్నది. ఆ సమావేశానికి పాక్ విదేశాంగమంత్రి బిలావల్‌భుట్టో జర్దారీ హాజరు కానున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,105, మృతులు 22

## దేశంలో మొత్తం బాధితుల సంఖ్య 4,48,91,989

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,105కేసులు నమోదయ్యాయి. మృతి 22 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,48,91, 989కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,92,854మంది కోలుకోగా 67,806మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,329 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,61,349కి చేరగా,80,06,680మంది వరకు కోలుకున్నారు.1,48,502మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,82,862కి చేరింది.అందులో 67,93,674మంది కోలుకున్నారు. 71,749 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,84,462కి చేరింది. అందులో 40,41,949 మంది కోలుకున్నారు. 40,341మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,05,384కి చేరింది. అందులో 35,63,646మంది కోలుకున్నారు. 38,062 మంది మరణించారు.

# సరస్సులో గల్లంతైన ఇద్దరు భారతీయ విద్యార్థుల మృతదేహాలు లభ్యం



**న్యూయార్క్, ఏప్రిల్ 23:** అమెరికాలో ఇద్దరు భారతీయ విద్యార్థులు సరస్సులో పడిపోయిన ఘటన చివరికి విషాదంగా ముగిసింది. ముమ్మర గాలింపు అనంతరం వారి మృతదేహాలను స్థానిక పోలీసులు గుర్తించారు. ఇండియానా రాష్ట్రంలోని మాన్‌రోయ్ సరస్సులో ఈ నెల 15న ఇద్దరు విద్యార్థులు గల్లంతు కాగా, వారి కోసం చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్‌లో చివరికి వారి మృతదేహాలు దొరికాయి. ఇండియానా యూనివర్సిటీలోని కెల్లీ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో చదువుతున్న సిద్ధాంత్‌షా(19), ఆర్యన్‌వైద్య(20) అనే ఇద్దరు విద్యార్థులు ఈ నెల 15న కొంతమంది స్నేహితులతో కలిసి ఇండియానా పొలిస్‌కు సమీపంలోని మాన్‌రోయ్ సరస్సులో విహారానికి వెళ్లారు. బోటు ప్రయాణం సందర్భంగా వీరిద్దరు ఈత కోసం సరస్సులోకి దూకారు. వారు పైకి తేలకపోయేసరికి తోటి మిత్రులు కాపాడే యత్నం చేశారు. విపత్తు నిర్వహణ బృందానికి సమాచారమందించారు. రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది ముమ్మర గాలింపు చేపట్టింది. అత్యాధునిక సాంకేతికతతో భారీ ఆపరేషన్ చేపట్టింది. చివరికి ఆ ఇద్దరి మృతదేహాలను గుర్తించామని ఇండియానా డిపార్ట్‌మెంట్ ఆఫ్ నేచురల్ రిసోర్సెస్ ప్రతినిధి వెల్లడించారు.

# 300 మంది రోగుల్ని విషపు ఇంజెక్షన్లతో చంపిన నిందితుడి అరెస్ట్

**కొరుక్కుపేట, ఏప్రిల్ 23:** అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చేరిన 300మందిని విషపు ఇంజెక్షన్లతో హత్యగావించిన దారుణం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ దారుణానికి పాల్పడ్డ నిందితుడే స్వయంగా ఆ వివరాలు చెప్పిన వీడియో తమిళనాడులో సంచలం సృష్టించింది. ఆ నిందితుడిని అరెస్ట్ చేసి విచారించిన పోలీసులు అతడు చెప్పింది వాస్తవమేనని నిర్ధారించారు. ఈ దారుణానికి పాల్పడ్డ వ్యక్తిని నామక్కల్ జిల్లా పల్లిపాళయం ప్రభుత్వాస్పత్రి మార్చురీలో పని చేసే ఓ ఉద్యోగికి సహాయకుడిగా ఉన్న మోహన్‌రాజ్(50)గా గుర్తించారు. తాను పెద్దసంఖ్యలో హత్యలకు పాల్పడ్డానంటూ మోహన్‌రాజ్ చెప్పిన వీడియో ఈ నెల 18న వెలుగు చూసింది. వయోభారంతో, తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చేరినవారిని వారి బంధువుల కోరికమేరకు విషపు ఇంజెక్షన్లు ఇచ్చి హత్యగావించినట్లు మోహన్‌రాజ్ ఆ వీడియోలో వెల్లడించాడు. అలా తన చేతిలో హత్యకు గురైనవారి సంఖ్య దాదాపు 300 వరకూ ఉంటుందని అతడు తెలిపాడు. చెన్నై,బెంగళూర్‌ల్లోనూ అక్కడి ఆస్పత్రుల్లో పని చేసినపుడు తాను ఇలాంటి హత్యలకు పాల్పడినట్లు మోహన్‌రాజ్ వివరించాడు. ఒక్కో హత్యకు రూ.5 వేల చొప్పున తీసుకునేవాడినని పేర్కొన్నాడు. ఆ వీడియో ఆధారంగా తాము జరిపిన దర్యాప్తులో మోహన్‌రాజ్ హత్యలకు పాల్పడినట్లు తేలిందని పల్లిపాళయం ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 68.64 కోట్లకు పెరిగిన కేసులు

## 68.64 లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, ఏప్రిల్ 23:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు భారీ సంఖ్యలో నమోదవుతున్నాయి. రోజురోజుకూ రికవరీలకంటే కొత్తకేసుల్లో ఎక్కువ పెరుగుదల నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఆది వారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.64 కోట్ల మందికి వైరస్‌సోకి వారిలో 68.59 లక్షలమంది చనిపోయారు. మరో 39,522 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.86 కోట్లకుపైగా నమోదుకాగా 20.49 లక్షలమంది చనిపోయారు. మరో 6432 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.44 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.21 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కేసులు వెలుగులోకి రాగా వారిలో 16.26 లక్షలమంది చనిపోయారు. మరో 6649 మంది పరిస్థితి ఆం దోళనగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.61 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.62 కోట్లకుపైగా కేసులు వెలుగులోకి రాగా వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,649 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.03 కోట్లకుపైగా ఉంటే మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,155 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదు కాగా మరో 7,15,838 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58, 705 మందిచని పోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,355 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే 1.41 కోట్ల మందికి వైరస్‌సోకి వారిలో 27,076 మంది చని పోయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1.60 లక్షలమంది ఇప్పటికీ ఆందో ళనకర పరిస్థితుల్లోనే ఉన్నట్లు ఆ దేశాలు వేరు వేరుగా హెల్త్ బులిటెన్లు ప్రకటించాయి.

# వరల్డ్‌వైడ్‌గా సాలిడ్ ఓపెనింగ్స్

మెగా సుప్రీం హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా టాలెంటెడ్ హీరోయిన్ సంయుక్త మీనన్ సాలిడ్ రోల్‌లో నటించిన ఇంటెన్స్ థ్రిల్లర్ విరూపాక్ష... మంచి అంచనాల మధ్య వచ్చింది.. ఈచిత్రం మంచి మౌత్ టాక్‌ను సంతరించుకుని ఇపుడు హౌస్‌ఫుల్ రన్‌తో దూసుకెళ్తోంది.. దీంతో తాజాగా వరల్డ్‌వైడ్‌గా రెండో షో నుంచే పుంజుకున్న ఈచిత్రం వరల్డ్‌వైడ్ సాలిడ్ వసూళ్ల నమోదు



చేసినట్టుగా తెలిసింది. మొదటి రోజు ఈచిత్రం 12 కోట్ల గ్రాస్‌ను రాబట్టినట్టుగా తెలుస్తోంది.. దీంతో సాయితేజ్ కెరీర్‌లో ఇది మంచి ఓపెనింగ్‌గా నిలిచింది.. ఇక రెండో రోజు మూడో రోజులు కూడ అదే స్థాయిలో ఉంటాయని ట్రేడ్ టాక్.. ఈ సాలిడ్ థ్రిల్లర్‌ను కొత్త దర్శకుడు కార్తీక్ చందు తెరకెక్కించారు. అజనీష్ లోకనాథ్ సంగీతం అందించారు.. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర భారీ

# 28న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



టాలీవుడ్ దిగ్గజ నటుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నటరత్న ఎన్టీఆర్ తన అద్భుత నటనతోసినిమాల్లో , అలాగే రాజకీయ జీవితంలో, సిఎంగా తిరుగులేని విధంగా దూసుకెళ్లి తెలుగు జాతి ఖ్యాతిని దశదిశలా చాటిన సంగతి విదితమే. ఆయన కుమారుడు బాలకృష్ణ , కుటుంబ సభ్యులు ప్రస్తుతం మంచినటులుగా మంచి క్రేజ్, పేరుతో ఉన్నారు.. విషయం ఏంటంటే ఈనెల 28న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఆరోజు విజయ వాడలోని పోరంకిలో జరిగే కార్యక్రమంలో కోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్ హాజరుకా నున్నారని తెలిసింది.. అలాగే నందమూరి బాలకృష్ణ, తెదేపా అధినేత చంద్రబాబునాయుడు కూడ పాల్గొనబోతున్నారు. ఇదిలా ఉండగా చాలా రోజుల తర్వాత ఇద్దరు సూపర్‌స్టార్స్ రజనీకాంత్, బాలయ్యను ఒకే వేదికపై చూడబోతున్నామనే ఆనందంలో అభిమానులు ఉన్నారు. అయితే ఈ వేడుకకు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# 'ప్రాజెక్టు కే' దర్శకుడికి స్పెషల్ విషెస్





పాన్‌ఇండియాస్టార్ ప్రభాస్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఆదిపురుష్'.. రిలీజ్‌తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈసినిమా తర్వాత ప్రభాస్ హీరోగా నటిస్తున్న చిత్రాల్లో వరల్డ్ లెవల్ ప్రాజెక్టు చిత్రం 'ప్రాజెక్టు కే' తెలిసిందే.. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ మాసివ్ ప్రాజెక్టు శరవేగంగా కంప్లీట్ అవుతూ ఇండియన్ సినిమా వద్ద ప్రస్తుతానికి అత్యంత ఖరీదైన సినిమాగా నిలిచింది.. ఈ సినిమా దర్శకుడు బర్త్‌డే కావటంతో యూనిట్ తమ కెప్టెన్ ఆఫ్‌ది షిప్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అయితే ప్రభాస్ ఇన్‌స్టాలో తన విషెస్ తెలిపారు. మోస్ట్ టాలెంటెడ్ , దయా హృదయం కలిగిన మా దర్శకుడు నాగ్ అశ్విన్‌కు బర్త్‌డే విషెస్ తెలుపుతున్నానని క్రియేషన్‌ను వరల్డ్‌కి చూపించటానికి చాలా ఎగ్జయిటెడ్‌గా ఉన్నానని

# మమ్ముట్టికి మాతృవియోగం



మళయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రస్తుతం మలయాళలంలో హీరోగా పలు సినిమాలు చేస్తున్నారు. రీసెంట్‌గా పలు చిత్రాలు తెలుగులో కూడ డబహ అయ్యాయి.. అయితే యంగ్ టాలెంటెడ్ అఖిల్ అక్కినేని హీరోగా భారీ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఏజెంటలో ఆయన ఓ బలమైన పాత్రలో నటిస్తున్నారు. యూనిట్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఇదిలా ఉండగా మమ్ముట్టికి మాతృవియోగం సంభవించింది. ఆయన మాతృమూర్తిఫాతిమా ఇస్మాయిల్ (93) వయోభార సమస్యలతో కన్నుమూశారు. ఏజెంట్ యూనిట్ విషాదంతో ఆవేదక వ్యక్తం చేసింది.. మమ్ముట్టికి పలువురు సానుభూతి తెలిపారు.

# స్టార్ డైరెక్టర్‌తో హ్యాట్రిక్ మూవీ






కోలీవుడ్ యాక్షన్ హీరో విశాల్ హీరోగా నటించిన తాజా చిత్రం 'లాఠీ'.. విశాల్ తాజాగా తన కెరీర్‌లో34వ చిత్రాన్ని ప్రకటించారు. ఈచిత్రంతో తన కెరీర్‌లో రెండు సాలిడ్ మాస్ యాక్షన్ హిట్ చిత్రాలను ఇచ్చిన స్టార్ దర్శకుడు హరితో విశాల్ కొలాబరేట్ అవుతున్నట్టు తాజా ప్రకటన వచ్చింది.. ఈచిత్రాన్ని కూడ ఓ భారీ యాక్షన్ డ్రామాగా ప్లాన్ చేస్తున్నట్టు పోస్టర్‌ను చూస్తుంటే తెలుస్తోంది. ఇందులో ఓ స్టెతస్కోప్, చుట్టూ కత్తులు అలాగే సంకెళ్లు కన్పిస్తున్నాయి.. మొత్తానికి ఈ కాంబినేషన్ నుంచి మరో సాలిడ్ మాస్ చిత్రం రాబోతోందని తెలుస్తోంది. స్టోన్ బెంచర్స్, జీ

# మహేష్ మూవీ తాజా అప్‌డేట్



సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా శ్రీ లీల, పూజా హెగ్డే హీరోయిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం అందరికీ తెలిసిందే.. త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో హ్యాట్రిక్ మూవీగా చేస్తుం డటంతో దీనిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మహేష్ కెరీర్‌లో 28వ సినిమాగా ఓ సూపర్ మాస్ ఎంటం టైనర్‌గా అయితే మేకర్స్ దీన్ని తెరకెక్కి స్తున్నారు. ఇక ఆల్‌రెడీ పలు షెడ్యూ ల్స్ షూటింగ్‌ను కంప్లీట్ చేసుకున్న ఈచిత్రం ఇపుడు చిన్న బ్రేక్‌లో ఉంది.. ఇక నెక్ట్స్ షెడ్యూల్ అయితే ఈ మే మొదటి వారం నుంచి స్టార్ట్ చేసుకో నున్నట్టుగా తెలుస్తోంది.. అలాగే ఇదే మేనెలలో ఓ బిగ్ అప్‌డేట్‌ను కూడ మేకర్స్ ఆందివ్వనున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు.. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. హారిక సంస్థ నిర్మాణం వహిస్తోంది.




అందాల బొమ్మ జాన్వీకపూర్.. 'అతిలోకసుందరి' శ్రీదేవి కూతురుగా ఇండస్ట్రీకి పరిచయమైంది.. తన టాలెంట్‌తో తనకంటూ ఇక ఇమేజ్‌ను క్రియేట్ చేసుకుంది.. గ్లామర్‌తోపాటు ప్రయోగాత్మక చిత్రాల్లో నటించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధమే అంటూ వ్యవహరిస్తుందనే సంగతి విదితమే. మీరు సినిమా నటి కాకుండా ఉండి ఉంటే అనే ప్రశ్నకు ఆమె సమాధానంగా తనకు రోమింగ్ ఇష్టమని, ఒక ప్రాంతంలో ఉండిపోకుండా, అలా తిరుగుతూ ప్రపంచాన్ని చుట్టేసి దాన్నని, పుస్తకాలు రాసేదాన్ని అని తెలిపింది.. కొత్త వ్యక్తులను కలుసుకునేందుకు తనకున్న ఆసక్తిని చెప్పుకొచ్చింది.. తనకు ఇష్టమైన కారు బెంజ్‌గా చెప్పింది. తనకు నటిచన టూరిజం స్పాట్ మాల్దీవులుగా పేర్కొంది. ప్రశాంతత కోసం మూడు నెలలకు ఒసారైనా తాను అక్కడికి వెళ్తానని తెలిపింది.. ఇంతకీ కాబోయే

## కాబోయే ఆయనలో ఇవి ఉండాల్సిందే...

శ్రీవారు ఎలా ఉండాలన్న రోటీన్ ప్రశ్నకు స్పందిస్తూ. కాన్న భిన్నమైన విషయాలను చెప్పుకొచ్చింది.. తన వృత్తిని గౌరవించే వ్యక్తి లైఫ్‌లోకి రావాలని తాను కోరుకుంటానని చెప్పింది.. మంచి సెన్సాఫ్ హ్యూమర్ ఉండాలని, తెలీని విషయాన్ని నేర్చుకుంటే ఏదో ఒకటి తనకు ఉత్సాహంగా చేర్పించే వ్యక్తి ఉండాలని చెప్పింది. అన్నింటికంటే ముఖ్యంగా తన తండ్రి కంటే ఎక్కువ హైట్ ఉండాలన్న పాయింట్ చెప్పింది.. తననుకేరింగ్‌గా చేసుకునేవాడై ఉండాలని తెలిపింది.. తాను చేసిన సినిమాల్లో అత్యంత కష్టమై పాత్రలను చెబుతూ.. మిలి మూవీలో షూటింగ్‌లో భాగంగా మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌లో సెట్ ఏసిన నిజమైన ఫ్రీజర్ బాక్సుల్లో ఉండాల్సి వచ్చిందని, ఈసినిమా కారణగా తన ఆరోగ్యం దెబ్బతిందని, షూట్ అయ్యాక ఇంటికి వెళ్లినా ఫ్రీజర్‌లో ఉన్నట్టుగా తనకు అన్పించేదని చెప్పింది. గుంజన్ సక్సేనా మూవీలో పైలెట్‌గా కన్పించటం కోసం ఎంతో కష్టపడ్డానని తెలిపింది..హెలికాప్టర్ నడపటం, దానిలోంకి కిందకు దిగటం చాలా భయమేసేవని, కానీ అలాంటి సాహసాలు చేశాకే మనమేంటో మనకు అర్థమవుతుందని చెప్పుకొచ్చింది.. తనకు స్ట్రీట్ ఫుడ్ అంటే ఇష్టమని, ముంబై వీధుల్లో తిరుగుతూ నచ్చిన ఫుడ్ తినేయాలని ఉంటుంది.

# ఓటిటిలోకి 'ధమాకా' హిందీ వెర్షన్



మాస్ మహారాజా రవితేజ హీరోగా త్రినాధరరావు నక్కిన దర్శకత్వంలో తెరకెక్కిన సక్సెస్‌ఫుల్ మూవీ ధమాకా.. శ్రీలీల హీరోయిన్‌గా నటిం చింది.. ఈమూవీకి బీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంస్థలు దీన్ని గ్రాండ్ స్థాయిలో నిర్మించారు.. రవితేజ మార్క్ యాక్షన్ , ఎంటర్‌టైన్ మెంట్ అంశాలతో దర్శకుడు త్రినాధరావు తెరకెక్కించారు. ధమాకా మూవీ రవితేజ కెరీర్‌లోనే అత్యధిక కలెక్షన్స్ సొంతం చేసుకున్న మూవీగా రికార్డు క్రియేట్ చేసింది.. ఇక ఇటీవల ఈ మూవీ ప్రముఖ ఓటిటి మాధ్యమం నెట్‌ఫ్లిక్స్ ద్వారా తెలుగు వెర్షన్ ఆడియెన్స్‌కు అందుబాటులోకి వచ్చింది . మంచి వ్యూస్ రాబట్టు కుంటోంది.. తాజాగా జీ5 ఓటిటి మధ్యం ద్వారా మూవీ హిందీ డబ్బింగ్ వెర్షన్ కూడా అందుబా టులోకి రావటం జరిగింది. ఇక థియేటర్లలో ఆడియెన్స్‌ను ఫ్యాన్‌ను ఆకట్టుకున్న ధమాకా ప్రస్తుతం ఓటిటి ఆడియెన్స్‌ను కూడ అలరిస్తుండటంతో యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది.


# 'వాల్తేరు వీరయ్య' 100 రోజులు

టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన మెగాస్టార్ చిరంజీవి ఇటీవల బాబీ కొల్లి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో నటించిన బ్లాక్ బస్టర్ మూవీ వాల్తేరు వీరయ్య.. శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ చిత్రంలో వీరయ్యగా ఊర మాస్ రోల్‌లో మెగాస్టార్ సూపర్ పెర్ఫామెన్స్ కు అందరి నుంచి మంచి పేరు లభించింది.. రవితేజ ప్రత్యేకపాత్రలో నటించారు.



ఈమూవీలో ప్రకాష్‌రాజ్, బాబీ సింహా, వెన్నెల కిశోర్, రాజేంద్రప్రసాద్, సుబ్బరాజు తదితరులు నటించిన సంగతి తెలిసిందే.ఇటీవల సంక్రాంతి కానుకగా వచ్చి అన్ని ఏరియాల్లో అద్భుత కలెక్షన్స్ రాబట్టుకుంది.. తాజాగా విజయవంతంగా 100 రోజులు పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా తన అధికారిక ట్విట్టర్ అకౌంట్ ద్వారా ఇంత పెద్ద విజయాన్ని తమకు అందించిన ప్రేక్షకులకు, అలాగే తనని తన కథను నమ్మి తనతో సినిమా చేసినందుకు ప్రత్యేకంగా మెగాస్టార్ చిరంజీఇకి, మాస్ మహారాజా రవితేజకు ప్రొడ్యూసర్స్ మైత్రీ మూవీస్‌కు దర్శకుడు బాబీ కృతజ్ఞతలు తెలిపారు. బాబీ పెట్టిన పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# టాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్‌గా 24 ఏళ్లు కంప్లీట్



టాలీవుడ్ సినిమా పరిశ్రమలోని ప్రస్తుతం మంచి క్రేజ్ ఉన్న దర్శకుల్లో త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడ ఉన్నారు. తొలి నుంచి రైటర్‌గా దర్శకుడిగా ఆడియెన్స్‌లో తనకంటూ ప్రత్యేక పేరు, క్రేజ్ ఏర్పరచుకున్నారు. దర్శకుడిగా తొలిసారిగా నువ్వే నువ్వే.. మూవీతో మెగాఫోన్ పట్టారాయన.. అయితే అంతకు ముంద 1999లో వేణు తొట్టెంపూడి, లయ హీరోహీరోయిన్లుగా విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందిన స్వయంవరం మూవీతో రైటర్‌గా టాలీవుడ్‌కుతొలిసారిగా ఎంట్రీ ఇచ్చారు.. అలా రైటర్‌గా తొలి మూవీతోనే మంచి సక్సెస్ అందుకున్న త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆపై పలు చిత్రాలకు పనిచే శారు.. ఆ తర్వాత దర్శకుడిగా తొలి మూవీ నువ్వే నువ్వేతో సక్సెస్ అందుకున్నారు. అనంతరం పలు టాలీవుడ్ అగ్ర హీరోలతో పలు హిట్ చిత్రాలను తెరకెక్కించారు.. కాగా ఆయన రైటర్‌గా పనిచేసిన తొలి సినిమా స్వయంవరం 1999 ఏప్రిల్ 22న విడుదలైంది.. దీంతో ఆయన టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన విజయవంతంగా 24 ఏళ్లు పూర్తయ్యాయి.. పలువురు సినీ ప్రేక్షకులు, త్రివిక్రమ్ అభిమానులు ఆయనకు ప్రత్యేకగా శుభాబినందనలు తెలిపారు. ప్రస్తుతం త్రివిక్రమ్ మహేష్‌బాబుతో ఎస్‌ఎస్‌ఎంబి 28 మూవీని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే.

# శివకార్తికేయన్ 'మహావీరుడు'



వరుస విజయాలతో దూసుకుపోతున్న హీరో శివ కార్తికేయన్ ప్రస్తుతం మడోన్ అశ్విన్ దర్శకత్వంలో చేస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ మహావీరుడు.. ఈచిత్రాన్ని శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మిస్తు న్నారు.. ఈచిత్రంలో శివ కార్తికేయన్‌కు జోడీగా ఆదితి శంకర్ నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది..తాజాగా మేకర్స్ మహావీరుడు రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు.. ఈచిత్రాన్ని ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు అనౌన్స్ చేశారు.. ఈ చిత్రానికి విదు అయ్యన్న సినిమాటోగ్రఫీ అంది స్తుండగా, భరత్ శంకర్ సంగీతం సమ కూరు స్తున్నారు..

# ధనుష్ కెప్టెన్ మిల్లర్‌లో కీలక రోల్




ధనుష్ హీరోగా ఇటీవల వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన 'సార్' మూవీ బాక్సాఫీసు వద్ద మంచి విజయం సొంతం చేసుకుంది.. దీని తర్వాత ధనుష్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లింగ్ డ్రామా మూవీ 'కెప్టెన్ మిల్లర్' 1930-40 మధ్య కాలం నాటి కథగా దర్శకుడు అరుణ్ మాధేశ్వరన్ గ్రాండ్ స్థాయిలో తెరకెక్కిస్తున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ పోస్టర్స్‌తో పాటు ఇటీవల రిలీజ్ అయిన మేకింగ్ వీడియో అందరినీ ఆకట్టుకుని మూవీపై మంచి అంచనాలు ఏర్పరచింది. అయితే విషయం ఏంటంటే ఇటీవల ఆర్‌ఆర్‌ఆర్ మూవీలో ఎడ్వర్డ్‌పాత్రలో కన్పించిన అమెరికన్ యాక్టర్ ఎడ్వర్డ్ సొనెన్ బ్లిక్ కెప్టెన్ మిల్లర్ మూవీలో కీలకపాత్రలో నటించనున్నట్టు మేకర్స్ తాజాగా అధికారికంగా ప్రకటించారు. జి.శరవణన్, సాయి సిద్ధార్థ భారీగా నిర్మిస్తున్న ఈ మూవీ తెలుగు, హిందీ, తమిళ భాషల్లో ఏకకాలంలో రిలీజ్ కానుంది. ఇందులో ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. త్వరలో ఈ మూవీకి సంబంధించి మరింత సమాచారం రానుంది.

## ఠారెత్తిస్తున్న ఎండలు

గార, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో ఎండ తీవ్రత బాగా ఉంది. దీంతో ప్రజలు రోడ్డు మీదకు రావడం కూడా ఇబ్బందిగా ఉంది. ముఖ్యంగా ఉపాధి పనులు వారు, రైతు పనులు చేసుకునేవారికి కూడా ఈ ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పిల్లలు ఈ వేసవి తాపానికి తల్లడిల్లుతున్నారు. ప్రధానంగా రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి.

## సత్యసాయి అనుగ్రహంతో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

నరసన్నపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో ఈ వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చుటకై ప్రతి గురువారంనాడు భగవాన్ శ్రీసత్యసాయి సేవా సమితి మారుతీనగర్ వారు చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం కన్వీనర్ ఎం.ఎల్.నాయుడు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ జరుగుతుంది. ఆదివారం జరిగిన కార్యక్రమంలో సమితి పూర్వపు కన్వీనర్ ప్రముఖ వ్యాపారవేత్త ఊణ్ణ వైకుంఠరావు, ఆర్.అప్పలస్వామి, జె.రామినాయుడు, పాతోజు నాగేశ్వరరావు, రమణమ్మ, సత్యసాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీఆకులమ్మతల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జీడి కొనుగోళ్లు

కొత్తూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



(బ్రెడ్స్) – హెచ్‌సీఎల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కొత్తూరు, పాతపట్నం మండలాలకు చెందిన ప్రాజెక్ట్ పరిధిలో గల మారుమూల గిరిజన ప్రాంతాలు అల్లి కోళ పంచాయతీల్లో జీడిపప్పు ముమ్మరంగా జీడి కొనుగోళ్లు ప్రారంభించింది. ఎఫ్‌పిఓ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కోశాధికారి ఎస్.రాజు, ఎస్.వెంకటరావు, ఎస్.అప్పారావులు సంయుక్తంగా ప్రభాతవార్త ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ మేరకు ప్రాజెక్ట్ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఆర్.హేమలత మాట్లాడుతూ ఈ ఏడాది (బ్రెడ్స్) హెచ్‌సీఎల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీఆకులమ్మతల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ద్వారా (ప్రాజెక్టు ఏరియా కొత్తూరు, పాతపట్నం మండలాల్లో) జీడి కొనుగోళ్లు ప్రారంభించడం ద్వారా దళారీలకు ఆగడాలకు అడ్డుకట్ట వేయనున్నారు. ప్రధానంగా జీడి కొనుగోళ్లలో దళారీదారులు చేస్తున్న ఆగడాలను ఉమ్మడి కొనుగోళ్లు జరుపుతూ జీడికి మార్కెట్ ధర కల్పించడంతో పాటు తూనికల్లో ఎటువంటి మోసాలు లేకుండా డిజిటల్ తూనికలు ద్వారా పారదర్శకంగా కొనుగోళ్లు జరపడమే కాకుండా వెంట వెంటనే నగదు చెల్లింపులు జరపామన్నారు. భవిష్యత్తులో కూడా శ్రీఆకులమ్మతల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్‌తో రెండు ఏరియాల్లో గిరిజన రైతులు పండించిన గిరిజన పంటలు కొనుగోళ్లు జరుపుతూ ఎఫ్‌పిఓ ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా దళారీ వ్యవస్థను నుండి కొంత వరకు కాపాడి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. తద్వారా ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న గిరిజన రైతులు ఆర్థికంగా బలోపేతమయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఇదే విషయమై ప్రభాతవార్త ప్రతినిధి గిరిజన రైతులను అడుగగా శ్రీఆకులమ్మతల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ జరుపుతున్న జీడి కొనుగోళ్ళు ద్వారా రైతులు అనేక రకాలుగా లాభమన్నారు. గిరిజన పంటలకు మార్కెట్ ధర కల్పించి తూనికల్లో మోసాలు లేకుండా చర్యలు చేపడితే దళారీ వ్యవస్థను సమూలంగా రూపు మాపడమే కాకుండా గిరిజన రైతు ఆర్థిక బలోపేతమవుతామన్న ఆశాభావాన్ని గిరిజన రైతులు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎఫ్‌పిఓ బోర్డు సభ్యులు, గిరిజన రైతులు, (బ్రెడ్స్) హెచ్‌సీఎల్ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఆర్.హేమలతలు పాల్గొన్నారు.

## రోడ్డుపైకి మురికినీరు... చోద్యం చూస్తున్న పంచాయతీ సిబ్బంది

సంతబొమ్మాళి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో ప్రధాన రహదారిపైకి మురికి రావడంతో ప్రజలకు, వాహన చోదకులకు ఇబ్బందికరంగా మారింది. ఇదంతా గత 15 రోజులుగా జరుగుతున్నా గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది చోద్యం చూస్తున్నారే తప్పా ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకునే దాఖలాలు లేవు. సంతబొమ్మాళి నుంచి పాలేశ్వరస్వామి ఆలయంకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న మురికి కాలువను మధ్యలో ఇటుకల బట్టీ నిర్వాహకులు మట్టి వేసే క్రమంలో మురికి కాలువను కప్పివేశారు. దీంతో గ్రామంలోని మురికినీరంతా రహదారిపై ప్రవహిస్తోంది. నిత్యము వాహనాలు తిరిగే ఈ రహదారిపై ఇలా మురికినీరు ప్రవహిస్తుండడంతో ఈ దారి వెంబడి వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెద్దపెద్ద వాహనాలు వెళితే మురికినీరు ద్విచక్ర వాహన చోదకులు, ఆలయానికి కాలినడకన వెళ్లే భక్తులపై పడడంతో తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది. ఇప్పటికైనా పంచాయతీ ప్రతినిధులు, అధికారులు చొరవ చూపి మురికి కాలువకు అడ్డంగా మట్టి వేసి రోడ్డుపైకి వచ్చేలా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, యువకులు కోరుతున్నారు.

## మంత్రి డాక్టర్ సీదిరికి కృతజ్ఞతలు తెలిపిన కండ్ర కులస్తులు

పలాస, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ఇటీవల కండ్ర కులస్తులను బిసీ-డి నుంచి బిసి-ఎలోకి చేర్చి రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో దీనికి అమితమైన కృషి చేసిన రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును పలాస ప్రగతి భవన్‌లో కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తూ సన్మానించిన కండ్ర కుల పెద్దలు. ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్ కల్పించినందుకు శ్రీకాకుళం జిల్లా కండ్ర కులస్తులు తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.మోహన్‌బెహరా, హల్లూరావు, త్రినాధ్ బెహరా, గోపినాథ్ బెహరా, రామచంద్ర బెహరా, ఉమాబెహరా, మురా బెహరా తదితరులు పాల్గొన్నారు.

## కణితి విశ్వనాథం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ

పలాస, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఇటీవల మృతి చెందిన శ్రీకాకుళం జిల్లా మాజీ పార్లమెంటు సభ్యులు, పెద్దలు, సీనియర్ రాజకీయ నాయకులు కీ.శే.కణితి విశ్వనాధం కుటుంబాన్ని పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు. పలాస నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌతు శిరీష, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వజ్జ బాబూరావు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు.

## విజేతలో విజయవంతమైన పదవ వార్షికోత్సవం

మందస, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మండలం హరిపురం రగామంలో ప్రసిద్ధి చెందిన ప్రైవేటు విజేత ఐఐటి ఫౌండేషన్ పాఠశాల 10వ వార్షికోత్సవం విజయవంతంగా జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ సార మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి మగ్రిపాటి లక్ష్మణరావు మాట్లాడుతూ విజేత పాఠశాలలో నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు సిబ్బందిని కొనియాడారు. ప్రతి విద్యా సంవత్సరం జవహర్ నవోదయ విద్యాలయ మరియు కోరుకొండ సైనిక్ స్కూల్‌కి సుమారు పది మంది విద్యార్థులు ఈ పాఠశాల నుంచి జిల్లాస్థాయిలో ఎంపిక అవుతున్నారని ఈ విషయంలో విజేత పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని మండల విద్యాశాఖాధికారి తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ మాధవరావు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు అన్ని విధాలుగా కల్పించామని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆదరణతో విజేత విజయపథంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు భోజన వసతులు కల్పించి పలుసాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు ఎంఈఓ లక్ష్మణరావుకి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారితో పాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల్లో ప్రపంచ పుస్తక దినోత్సవం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిధిలోని నౌపడ, సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయాల్లో ఆదివారం ప్రపంచ పుస్తక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ పుస్తక ప్రదర్శనలో రామాయణం, భారతం ఇతిహాసాలు చిన్న పిల్లల కథల పుస్తకాలు, వేమన శతకం, సుమతి శతకం, పెద్దబాలశిక్ష, బాలసాహిత్యం తదితర పుస్తకాలు ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నౌపడ, సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయాల అధికారులు బి.రూపావతి, రామకృష్ణలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, పాఠకుడు గ్రంథాలయానికి వచ్చి నచ్చిన పుస్తకాన్ని చదివి విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగుమహంతిపేటలో దాహం కేకలు

టెక్కలి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

టెక్కలి మండలం సింగుమహంతిపేటలో తాము పడుతున్న తాగునీటి కష్టాలు చూడండి మహప్రభో అంటూ మహిళలు మొర పెట్టుకుంటున్నారు. టెక్కలి నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ కణితి కిరణ్ ఆ గ్రామాన్ని సందర్శించగా మహిళలు, యువకులు తాగునీటి సమస్య ఆయన దృష్టికి తెచ్చి వివరించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కిరణ్ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## అదనపు పరిహారం కోసం వంశధార నిర్వాసిత గ్రామాల్లో బైక్‌ర్యాలీ

కొత్తూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



వంశధార నిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్న అదనపు పరిహారం చెల్లించాలని కోరుతూ ఆదివారం మండలంలోని మెట్టూరు బిట్ 1, 2, 3 గూనభద్ర నిర్వాసిత గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ కార్యదర్శి గంగరావు సింహాచలంలు సంయుక్తంగా బైక్‌ర్యాలీ చేపడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వీరిరువురూ మాట్లాడుతూ వంశధార నిర్వాసితులను ఆదుకునేందుకు అదనపు పరిహారం లక్ష రూపాయలు నేటికి పూర్తిస్థాయిలో చెల్లించకపోవడంతో నిర్వాసితులందరూ ఆందోళన చెందుతున్నారన్నారు. ఇదే విషయమై అనేక పర్యాయాలు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమని ఎద్దేవా చేశారు. అదనపు పరిహారం పూర్తిస్థాయిలో పంపిణీ చేయకుండా అసలు ఇస్తారో ఇవ్వరో చెప్పకుండా కాలయాపన చేయడం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించే వరకు నిర్వాసితులందరూ ఐక్యం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బైక్ ర్యాలీ కార్యక్రమంలో ఇరపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావు, లిమ్మక తవుడు, సంజీవరావు, మీసాల షన్ముఖరావు, గొట్ట మోహన్, పెంటయ్య, కృష్ణప్రసాద్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమార్కుల చెరలో కొండలు పిండి అవుతున్నాయి!

ఆమదాలవలస, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మానవ విజ్ఞానం రోజురోజుకి పెరుగుతున్న తరుణంలో మనిషి అత్యాశకు లోనై అక్రమాలకు ఒడికడుతున్న వైనం బయట పడింది. కొండలను సైతం పిండి చేసి అమ్మేస్తున్నారు. అక్రమార్జనకు పాల్పడుతూ అధికారులను మామూళ్ల మత్తులోకి దింపుతున్నట్లు తెలిసింది. దీనికి సచివాలయ వీఆర్వో సహాయం అందిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని సైలాడ పంచాయతీ పరిధి సర్వే నెంబరు 65లో 523 ఎకరాలు పరిధిలో కొండలున్నాయి. ఇప్పటికే అక్రమార్కులు చెరలో సుమారు 300 ఎకరాలు కొండను చదును చేసి ఆక్రమణదారులకు గుప్పెట్లోకి చేరింది. ఇటీవల దన్నానపేట తెలుగుదేశం నాయకులు ముగ్గురు మూడు జెసిబిలు, ట్రాక్టర్లతో కొండలోని ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఈ అక్రమ తరలింపులకు స్థానిక అధికారి సహకారం ఉన్నట్లు తెలిసింది. కనీస అనుమతులు లేకుండానే మట్టిని తరలించి గాజుల కొల్లివలసలోని ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ పరిధిలో గోతులను పూడ్చేందుకు తరలిస్తున్న కనీస చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారు. వందల ట్రాక్టర్ల ఎర్రమట్టిని బహిరంగంగా తరలిస్తున్నప్పటికీ అక్కడే ఉన్న సచివాలయ సిబ్బంది కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే అన్ని అనుమతులు ఉన్నాయంటూ దబాయిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ స్థానిక అధికారులు వ్యవహరిస్తున్న తీరు స్థానికులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ అక్రమ మైనింగ్‌పై జిల్లా కలెక్టర్ స్పందించాలని, లేకపోతే ఈ కొండ మొత్తం రానున్న రోజుల్లో పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## గిరిజన గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్

కొత్తూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కంఠమానుగూడ మహసింగిగూడ తుమ్మచెట్లుగూడ గిరిజన గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి విస్తృతంగా పర్యటన చేశారు. మా భవిష్యత్తు నువ్వే మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆమె కొత్తూరు మండల స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులతో కలిసి ఆమె కార్యక్రమాన్ని పలు గిరిజన గ్రామాల్లో చేపట్టి ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగనన్న పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే గత ప్రభుత్వ పాలకుల వైఫల్యాలను వివరిస్తూ వారి పాలనకు మరియు ప్రస్తుత మన జగనన్న సంక్షేమ పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు తెలియజేశారు. దీంతో పాటు జగనన్న పాలనపై ప్రజాభిప్రాయాన్ని ప్రజల నుంచి తెలుసుకున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా తిరిగి ప్రమాణ స్వీకారం చేసేది వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనన్న ధీమాను ఆమె వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, బూర్లె శ్రీనివాసరావు, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, గూనభద్ర సర్పంచ్ పెదకోట సాధుబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు లోతుగెడ్డ తిరుపతిరావు, పంకజ్‌దాస్, వరాహలింగం, గ్రామస్తులు, వైకాపా నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

సంతబొమ్మాళి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండలంలోని నౌపడ పోలీస్‌స్టేషన్ పరిధిలో పాలనాయుడుపేట ఉప్పుగల్లు వద్ద ఆదివారం పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న 2600 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై లావణ్య తెలిపారు.

## ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ 16వ వార్షికోత్సవం

కోటబొమ్మాళి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మండలంలోని కురుడు పంచాయతీ పరిధి చౌదరికొత్తూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీఆంజనేయస్వామి ఆలయ 16వ వార్షికోత్సవం ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారిని భక్తులు దర్శించుకోగా వారిచే పురోహితులు శాస్త్రయుక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని వీధుల్లో స్వామివారి తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమం గ్రామానికి చెందిన నాళ్ల ఆదినారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో భక్తుల భాగస్వామ్యంతో మంగళ వాయిద్యాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది.

## అచ్చెన్నాయుడును కలిసిన ఎమ్మెల్సీ వేపాడ


కోటబొమ్మాళి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు సాయంకాలం క్యాంపుకార్యాలయం నిమ్మాడలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల సమస్యలను పరిష్కరించాలని అచ్చెన్నాయుడు వేపాడకు సూచించారు. అలాగే జిల్లా నలుమూలల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు, కార్య కర్తలు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాలు అందజేశారు. పలు సమస్యలపై చర్చించారు.

## అదుపులో లేని నిత్యావసర వస్తువుల ధరలు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ప్రస్తుత ప్రభుత్వంలో నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో లేవని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బోయిన రమేష్, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావులు అన్నారు. ఆదివారం సాయంకాలం మండలంలోని కస్తూరిపాడు, శ్రీజగన్నాధపురం పంచాయతీ పరిధిపొడుగుపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. నిత్యావసర వస్తువులతోపాటు వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోవడం వల్ల మధ్యతరగతి ప్రజల నెత్తిన పెనుభారం పడిందన్నారు. ఈ సందర్భంగా పలు నినాదాలు చేశారు. వైఎస్సార్ ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశంను గెలిపించేందుకు ఎదురు చూస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వెలమల విజయలక్ష్మి, తర్ర రామకృష్ణతో పాటు మాజీ సర్పంచ్‌లు గొండు లక్ష్మణరావు, శిమ్మ నారాయణరావు, నాయకులు సాసుమంతు ఆనందరావు, సనపల కూర్మనాయకులు, కోరాడ గోవిందరావు, దేవాది సింహాద్రి, తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న మంత్రి డాక్టర్ సీదిరి దంపతులు

పలాస, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



విశాఖపట్నం శ్రీసింహాచల దేవస్థానంలో ప్రతీ ఏటా వైభవంగా జరిగే సింహాచలం అప్పన్న చందనోత్సవం కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి శ్రీస్వామి వారి చందనోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఆయన సతీమణి శ్రీదేవి, కుమారులు ఆరవ్‌వర్మ, అర్నవ్‌వర్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏర్పాట్లు చాలా ఘనంగా చేశారని, గతంతో పోలిస్తే ఈసారి జనాభా ఎక్కువ రావడంతో కొద్దిగా ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం, అధికారులు ఏర్పాట్లు చేయడం కారణంగా ఎక్కడా ఏ విధమైన ఆటంకం లేకుండా సంతోషంగా అందరూ స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, సచివాలయ కన్వీనర్ బడగల బల్లయ్య, కోఆప్షన్ సభ్యులు, బమ్మిడి సంతోష్‌కుమార్, కోఆప్షన్ ప్రతినిధి గౌరుత్యాడి, కౌన్సిలర్ జోగి సతీష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## ఉద్దానంలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయండి

మందస, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో రైతులు పండిస్తున్న తెల్ల బంగారంగా పేరుపొందిన జీడి పిక్కలు 80 కేజీల బస్తాకి సుమారు 14 వేలు రూపాయలు రేటు ఫిక్స్ చేయాలని రైతుల తరపున జీడి వ్యాపారస్తులకు కోరుకుంటున్నామని వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ అన్నారు. దళారి వ్యవస్థను నిర్మూలించాలంటే తప్పకుండా మంత్రి అప్పలరాజు ప్రత్యేక దృష్టి పెట్టి కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాము. ఇదే విషయాన్ని గత రెండు సంవత్సరాల క్రితం ఐఎఎస్ అధికారులతో చర్చించినప్పుడు రైతులు తరపున బహిరంగంగా తెలియజేయడం జరిగిందని లక్ష్మణ్ తెలిపారు. వాస్తవానికి ఉద్దానం జీడి రైతులు ఒక్కో ఎకరానికి సాగు చేయడానికి సుమారు 20 నుంచి 25వేలు రూపాయలు (మలుపులు, ఎరువులు, దుక్కులు, రసాయన మందులు) రూపంలో ఖర్చు చేస్తున్నారు. ఇవన్నీ రైతు ఖర్చు చేస్తే 7 లేక 8 బస్తాలు అంటే 560 నుంచి 640 కేజీల పిక్కలు పండుతాయి. ఈ జీడి పిక్కలను ఎండలో ఆరబెట్టి ఇంటిలో నిల్వ ఉంచడానికి సరైన ప్రదేశం లేక ఒక వైపు చీమలు, పురుగులు బెడద మరోవైపు సాహుకారుల దగ్గర వడ్డీ రూపంలో అప్పు తెచ్చిన డబ్బులు కారణంగా రైతులు ఇబ్బందులు పడి కొన్ని సందర్భాల్లో తక్కువ రేటుకి కూడా అమ్మేయడం జరుగుతుంది. కాబట్టి కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉండాలని ప్రభుత్వ అధికారులను కోరుకుంటున్నాము. ఒకసారి పండిన పంట జనవరిలో పూత మొదలై మార్చి, ఏప్రిల్, మే నెల మొదటి వారం వరకు పండే పంటకు కనీసం ఇద్దరు ముగ్గురు రైతులు ఎంతో కష్టపడితే తప్ప లాభం రాదు. ఇదే సందర్భంగా మంత్రి సిఎం ఆశీస్సులతో ఉద్యాన యూనివర్శిటీ బోర్డు మెంబర్ అయినటువంటి సైంటిస్టులను తెప్పించి సరైన సమయంలో రైతులకు అవగాహన కల్పించి క్షేత్రస్థాయిలో జీడితోటల్లో పర్యటించడంతో మంచి రసాయన మందులు వాడడంతో ఈ సంవత్సరం పంట దిగుబడి బాగుందని లక్ష్మణ్ సంతోషం వ్యక్తం చేశారు

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

ఆమదాలవలస, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య అన్నారు. ఆదివారం సాయంత్రం ఆమదాలవలస వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల 38వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో అభ్యసించిన నాడు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తద్వారా పాఠశాలకు, ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుందని, దీనికి ఉపాధ్యాయులు సహకారం విధిగా ఉండాలని సూచించారు. ఈ పాఠశాల ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాలలో ఉద్యోగాలు పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షులుపి.జగన్మోహనరావు, వాణి స్కూల్ కరస్పాండెంట్స్ బి.వెంకటేశ్వరరావు, నారాయణమూర్తి, కె.నందికేశ్వరరావు, జిల్లా రోటరీ ఉపాధ్యక్షులు జె.కె.వెంకటేశ్వరరావులతోపాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## బాధితులకు అండగా జిల్లా అగ్నికులక్షత్రియులు





కవిటి,ఏప్రెల్23ప్రభాతవార్త:

బాధిత కుటుంబాలకు అండగా నిలిచింది జిల్లా అగ్నికులక్షత్రియ సంఘం.ఇటీవలకాలంలో బెజ్జిపుట్టుగ పంచాయితీలో ఎనర్జీ అస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ విది నిర్వహిణలో ప్రమాదానికి గురై మృతిచెందిన కపాస్కుద్ది గ్రామానికి చెందిన శివంగి వాసు కుటుంబానికి ఆదివారంనాడు జిల్లా అగ్నికులక్షత్రియ సంఘం అధ్యక్షులు గొరకల వసంతస్వామి 5వేలరూపాయిల ఆర్థిక సహకారం అందించారు.అలానే బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన బచ్చల శేఖర్ కుటుంబానికి కలిసి వారి కుటుంబానికి వసంతస్వామి 5వేలరూపాయిలు అలానే జిల్లాప్రధానకార్యదర్శి పులకల శ్రీరాములు2వేల రూపాయిలను అందించే కార్యక్రమము చేపట్టారు.ఈ సందర్భముగా జిల్లా అధ్యక్షులు వసంతస్వామి మాట్లాడుతూ మన కులబిడ్డలు ఆపదలో ఉంటే వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.అగ్నికులక్షత్రియులంతా ఐక్యమత్యంతో మన సమస్యలను మనము పరిష్కరించే దిశగా అడుగువేద్దాం అంటూ తెలిపారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ వాసుపల్లి దమయంతి భీమషేను,ప్రతినిధులు కీలు చంద్రశేఖర్,గొరకల ఏకాంబరు,పాతిన వెంకటరావు,పొల్లాయి ఆశోక్,పొల్లాయి సతీష్‌లతోపాటు కపాస్కుద్ది,బల్లిపుట్టుగ గ్రామాలకు చెందిన పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## ఉదారత చాటిన కపాస్కుద్ది సర్పంచ్ దమయంతి

కవిటి,ఏప్రెల్23ప్రభాతవార్త:



మండలం పెద్దకపాస్కుద్ది గ్రామానికి చెందిన పురుషోత్తం ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందాడు.దీంతో ఇద్దరు పిల్లలతో లక్ష్మి అనాదిగా మారింది. సమస్యను గుర్తించిన కపాస్కుద్ది సర్పంచ్ వాసుపల్లి దమయంతి భీమషేనులు ఆకుటుంబానికి ఆదివారంనాడు పరామర్శించి ఓదార్చి ఆ కుటుంబానికి పదివేలరూపాయిల నగదుతోపాటు పిల్లలకు దుస్తులు అందించే కార్యక్రమము చేపట్టి తమ ఉదారతను చాటారు.ఈ కార్యక్రమములో కర్రి బాలయ్య,పాతిన వెంటకటరావు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## అయ్యవారిపేట సామాజిక భవన నిర్మాణానికి భూమిపూజ

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మండలం లొద్దపుట్టి పంచాయతీ అయ్యవారిపేట గ్రామంలో సామాజిక భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ భూమిపూజ చేశారు. 5లక్షల రూపాయల నిధులతో భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ ఆశి సులోచనరెడ్డి, ఎంపీటీసీలు పిట్ట హేమలత, ఆశి మందాకిని, ఉప్పాడ రాజారెడ్డి, పిట్ట ఆనంద్, ఆశి పురుషోత్తంరెడ్డి, ఆశి దాలయ్య, తిప్పన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వీధుల్లో వైభవంగా రథాలు ప్రారంభం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలు దృష్ట్యా పలు వీధుల్లో వైభవంగా రథాలు ప్రారంభోత్సవం జరుగుతోంది. పాత స్టేట్‌బ్యాంక్, బ్రాహ్మణవీధిలో వినాయక రథం ప్రారంభించారు. వీధిప్రజలు పెద్దఎత్తున పాల్గొని మేళతాళాలతో పూజలు నిర్వహించారు. డబ్బీరువీధి జంక్షన్ వద్ద కాళికామాత రథాన్ని అక్కడి కాళిక ఆలయ అభివృద్ధి కమిటీ ప్రారంభించింది. ఈ విగ్రహం అందరినీ ఆకట్టుకుంటుంది. చంద్రానగర్‌లో విజయవాడ కనక దుర్గమ్మ అమ్మవారి రథాన్ని ఏర్పాటు చేశారు. 15 ఇళ్లు కమిటీగా ఏర్పడి కౌన్సిలర్ ప్రతినిధి పిలక విజయ్ తదితరులు కుంకుమపూజలు నిర్వహించారు

## చంద్రబాబుపై దాడి హేయమైన చర్య

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై దాడి హేయమైన చర్య అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్ అన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర కర్నూలు జిల్లా ఆథోని వద్ద వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకోవడంపై శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో 17వ వార్డు ఇన్‌చార్జ్ జన్నెల సంతోష్, పట్టణ ఐటిడిపి అధ్యక్షులు సాలిన జగదీష్, నియోజకవర్గ సభ్యులు పైల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

24-4Pg10:Layout 1 4/24/23 12:28 AM Page 1



# రాజస్థాన్‌పై ఆర్సీబీ 'రాయల్' విక్టరీ

ఆట

## ఏడు పరుగుల తేడాతో రాజస్థాన్ ఓటమి



**బెంగళూరు:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 32వ మ్యాచ్‌గా బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ రాజస్థాన్‌రాయల్స్ పోటీలో చివరకు ఆర్సీబీ ఏడు పరుగుల తేడాతో విజయం సాధించింది. చివరి ఓవర్‌లో రాజస్థాన్ విజయానికి 20 పరుగులు అవసరం కాగా హర్షల్ పటేల్ బౌలింగ్‌కు వచ్చాడు. తొలి బంతికి అశ్విన్ ఫోర్ బాదాడు. రెండో బంతికి రెండు పరుగులు తీసాడు. మూడో బంతికి అశ్విన్‌మరో ఫోర్ బాదాడు. దాంతో రాజస్థాన్ విజయసమీకరణం మూడు బంతులకు పది పరుగులుగాచేరింది. నాలుగో బంతికి భారీ షాట్‌కువెళ్లిన అశ్విన్ క్యాచౌట్ అయ్యాడు. తర్వాత రెండు బంతులకు హర్షల్‌పటేల్ కేవలం రెండు పరుగులు మాత్రమే ఇచ్చాడు. దాంతో ఆర్సీబీ ఏడు పరుగుల తేడాతో విజయం అందుకుంది. 190 పరుగు లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో ఆరువికెట్లకు 182 పరుగులు చేసింది. దేవ్‌దత్ పడిక్కల్ 34 బంతుల్లో 52పరుగులుచలేసాడు.

ఏడుఫోర్లు ఒకసిక్స్ తన ఖాతాలో వేసాడు. యశస్విజైస్వాల్ 37 బంతుల్లో 47 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు రెండు సిక్సర్లతో రాణించాడు. చివరిలో ధ్రువ్ జురెల్ 16 బంతుల్లో 34పరుగులు చేయడంతో పాటు రెండు ఫోర్లు, రెండు సిక్సర్లు బాది విజయం కోసం ఒంటరిపోరాటంచేసాడు. మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీకెప్టెన్సీ అదిరినా గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరగడం ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. బౌలింగ్‌లోమార్పులుచేస్తూ రాజస్థాన్‌ను కట్టడిచేసాడు. టాస్‌ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ గ్లెన్ మాక్స్‌వెల్ 77 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో చెలరేగాడు. డుప్లెసిస్ 62 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లు, రెండు సిక్స్‌లతో ఇద్దరూ అర్ధసెంచరీలు బాదారు. రాజస్థాన్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్, సందీప్ చెరో రెండు వికెట్లు తీసారు. అశ్విన్, చాహల్ చెరో వికెట్‌తీసారు. ఆర్సీబీ టీమ్‌లో డుప్లెసిస్ సుయాస్ హసరంగాలరూపంలో ముగ్గురు రనౌట్ అయ్యారు. అలాగే చివరి ఏడు ఓవర్లలో ఏడు వికెట్లను బెంగళూరు టీమ్ నష్టపోయింది. అయినా కూడా 189 పరుగులుచేయగలిగిందంటే అది కేవలం డుప్లెసిస్, మాక్స్‌వెల్‌ల జోరుతోనేనని స్పష్టం అయింది. మొదటి బాల్‌కే కెప్టెన్ కోహ్లీ ట్రెంట్ బౌల్ట్ బౌలింగ్‌లో గోల్డెన్ డకౌట్ అయ్యాడు. తర్వాత వచ్చిన షబాజ్ అహ్మద్ రెండుకూడా ట్రెంట్‌బౌల్డ్ క్రీజులో నిలవనీయలేదు. కానీ నాలుగో నెంబరులో వచ్చిన గ్లెన్ మాక్స్‌వెల్‌తోకలిసి డుప్లెసిస్ ఒక్కసారిగా రాజస్థాన్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మాక్స్‌వెల్ స్విచ్‌హిట్‌తో రాజస్థాన్ స్పిన్నర్లని టార్గెట్‌చేయగా డుప్లెసిస్ ఫాస్ట్‌బౌలర్లపై ఫోకస్ పెంచాడు. 13.1 ఓవర్లు గడిచేసరికి రెండు వికెట్ల నష్టానికి 139 పరుగులతో తిరుగులేని స్థితిలో ఆర్సీబీ కనిపించింది. కానీ ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో లేనిపరుగుకోసం ప్రయత్నించి డుప్లెసిస్ రనౌట్ అయ్యాడు. మిడాఫ్‌లో బంతిని అడ్డుకున్న యశస్విజైస్వాల్ గురిచూసి వికెట్లపైకి బంతిని విసిరాడు. దాంతో 127 పరుగులతో మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత కాసేపటికే అశ్విన్‌బౌలింగ్‌లో మాక్స్‌వెల్ బ్యాక్‌టుబ్యాక్ స్విచ్‌హిట్ ఆడబోయి సింపుల్‌గా హోల్డర్‌కి క్యాచౌట్ అయ్యాడు. అక్కడినుంచి ఆర్సీబీ వెనుకబడింది. చివరిలో మహిపాల్ లూమర్ ఎనిమిది, హసరంగా ఆరు ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. ఫినిషర్ దినేశ్‌కార్తీక్ మాత్రం 13 బంతుల్లో రెండు ఫోర్లతో 16 పరుగులుచేసాడు. 200 పైచిలుకు పరుగులుచేయాలని భావించిన ఆర్సీబీ చివరకు 189 పరుగులకే పరిమితం అయింది. అయితే తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్‌జట్టును తమ బౌలింగ్‌తో కట్టడిచేయడంలో ఆర్సీబీ బౌలర్లు సఫలీకృతులయ్యారు. ఎట్టకేలకు ఏడుపరుగుల తేడాతో ఆర్సీబీ విజయం సాధించింది.



# గోగ్రీన్ మ్యాచ్‌లో కోహ్లీ మళ్లీ గోల్డెన్‌డక్!

**బెంగళూరు:** ఐపిఎల్‌లోప్రతిసీజన్‌లోను కనీసం ఒక్క మ్యాచ్‌లో రాయల్‌ఛాలెంజర్స్ జట్టు గ్రీన్ జర్సీతో ఆడటం ఆనవాయితీగా వస్తోంది. రాజస్థాన్ రాయల్స్‌తో ఆదివారం చిన్నస్వామి స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో గ్రీన్ జెర్సీలో ఆర్సీబీ ఆడుతోంది. ఈమ్యాచ్‌లో టాస్‌గెలిచిన రాజస్థాన్ ఫీల్డింగ్‌ఎంచుకోగా ఓపెనర్‌గా వచ్చిన తాత్కాలిక కెకెప్టెన్ విరాట్‌కోహ్లీ గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. అదికూడా మ్యాచ్‌లో మొదటి బంతికే ఆతడు ఎల్బీడబ్ల్యుగా ఔట్ అయ్యాడు. ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌వేసిన ఎడమచేతి వాటం ఫాస్ట్‌బౌలర్‌ట్రెంట్ బౌల్ట్ మొదటి బంతిని ఇన్‌స్వింగర్‌రూపంలో సంధించాడు. దాంతో బంతి నేరుగా వెళ్లి ప్యాడ్‌ణి తాకింది. ఈక్రమంలో ఎల్బీడబ్ల్యుకోసం రాజస్థాన్ రాయల్స్ అప్పీల్‌చేయగా ఫీల్డ్ అంపైర్‌వేలెత్తేశాడు. ఔట్ అయిన తీరుతు షాక్‌కి గురయిన కోహ్లీ కనీసం డిఆర్‌ఎస్‌కోరేసాహసంకూడా చేయలేదు. రిప్లేలో బంతినేరుగా వెళ్లి మిడిల్‌స్టంప్‌ను తాకేలా కనిపించింది. గ్రీన్‌జెర్సీలో మ్యాచ్ ఆడుతూ కోహ్లీ ఇలా గోల్డెన్‌డక్‌గా ఔట్ కావడం ఇది రెండోసారి.

# వేలంలో అన్‌సోల్డ్‌హీరో ఇపుడు గ్రేట్ ఐపిఎల్ క్రికెటర్!



**అహ్మదాబాద్:** టీమిండియా బౌలర్ మోహిత్‌శర్మ కెరీర్ ఆకస్మికంగా మలుపులు తిరిగింది. ఐపిఎల్‌లో అత్యధిక వికెట్లు తీసి పర్పుల్ క్యాప్‌సొంతంచేసుకున్న ఈపేసర్ తర్వాత వేలంలో ఎవరూ తీసుకోకూపోవడంతో నెట్‌బౌలర్‌గా అవతారం ఎత్తాడు. తన ప్రతిభతో మళ్లీ ఐపిఎల్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చి గుజరాత్ టైటాన్స్ విజయాల్లో కీలకపాత్రపోషిస్తున్నాడు. 2013నుంచి 2015వరకూ చెన్నైతరపున ఆడిన మోహిత్‌శర్మ ధోనీకి నమ్మకస్తుడైన బౌలర్‌గా మారాడు. 2014సీజన్‌లో 16 మ్యాచ్‌ల్లో 23 వికెట్లతో పర్పుల్‌క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. కానీ చెన్నై ఫ్రాంచైజీపై బిసిసిఐ రెండేళ్లపాటు నిషేధం విధించడంతో మోహిత్ పంజాబ్‌కు మారాడు. 2016:18 వరకూ ఆతడు పంజాబ్‌కింగ్స్ తరపున ఆడినా పెద్దగా రాణించలేకపోయాడు. 2019లో తిరిగి చెన్నై జట్టులోకి వెళ్లిన మోహిత్ గాయం కారణంగా ఒకే ఒక మ్యాచ్ ఆడాడు. 2020 సీజన్‌లో ఆతడు ఢిల్లీ కేపిటల్స్ తరపున ఆడాడు. తర్వాత ఫ్రాంచైజీలు వేలంలో మోహిత్‌శర్మను పట్టించుకోలేదు. సర్జరీచేయించుకుని క్రికెట్ ఆడాలనిచూస్తున్న మోహిత్‌శర్మకు షాక్‌తగిలింది. 2022లో గుజరాత్ టైటాన్స్ ఐపిఎల్‌లోకి ఎంట్రీ ఇవ్వగా ఆఫ్రాంచైజీ హెడ్‌కోచ్‌గా బాధ్యతలుచేపట్టిన ఆశిష్‌నెహ్రానుంచి మోహిత్‌శర్మకు పిలుపు వచ్చింది. తర్వాత గుజరాత్ మేనేజ్‌మెంట్ వేలంలో 50 లక్షల బేస్‌ప్రైస్‌కు కొనుగోలుచేసింది. మొదటి మూడు మ్యాచ్‌లు ఛాన్స్‌రాలేదు. పంజాబ్‌తోజరిగిన మ్యాచ్‌లోకి వచ్చిన మోహిత్ 18రన్స్‌మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. రాజస్థాన్‌తోమ్యాచ్‌లో రెండు ఓవర్లే బౌలింగ్‌చేసిన మోహిత్ ఏడు రన్స్‌మాత్రమే ఇచ్చాడు. లక్నోతో జరిగిన మ్యాచ్‌లోకూడా రెండు వికెట్లుతీసాడు.

# రిషబ్‌పంత్‌కు స్టార్ స్పోర్ట్స్ బంపర్ ఆఫర్



**న్యూఢిల్లీ:** రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సపొందుతూ ఆటకు దూరం అయిన టీమిండియా వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్‌పంత్‌కు బంపర్ ఆఫర్ వచ్చింది. ఐపిఎల్‌సహా క్రికెట్‌మ్యాచ్‌లు ప్రసారంచేస్తున్న స్టార్‌స్పోర్ట్స్‌నుంచి ఆఫర్ భారీగా వచ్చింది. దేశంలోక్రికెట్‌పాపులారిటీని పెంచేందుకు స్టార్ స్పోర్ట్స్ కొత్తకొత్త క్యాంపెయిన్లు చేపడుతోంది. ఇందుకోసం ప్రముఖ క్రికెటర్లతో బిలీవ్ అంబాసిడర్లుగా ఒప్పందంచేసుకుంటోంది. ఈ అంబాసిడర్లు దేశంలో వివిధప్రాంతాలనుంచి వస్తారు. వేరువేరు ఐపిఎల్ టీమ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు. విస్తృత ప్రచారంతో క్రికెట్, ఐపిఎల్‌పాపులారిటీపెంచడంతోపాటు ఫ్యాన్స్‌లో మరింతజోష్ తెచ్చేందుకు ప్రయత్నిస్తామని వెల్లడించింది. తమ ఫోకస్‌మొత్తం యంగ్‌టర్క్‌లపైనే ఉంటుందని వివరించింది. ప్రస్తుతం ఈతరహా అంబాసిడర్లు ఇద్దరుమాత్రమే ఉంటే ఇపుడు ఆ సంఖ్యను ఆరుగురికి పెంచింది. వీరిలో విరాట్‌కోహ్లీ, హార్దిక్‌పాండ్యా వంటి స్టార్‌ప్లేయర్లు ఉన్నారు. ఈ బృందంలోకి రిషబ్‌పంత్‌ను కూడా ఇపుడు ఎంపికచేసింది. పంత్ ఈసంస్థతో కలిసి పనిచేయడంవల్ల క్రికెట్‌పాపులారిటీ పెరుగుతుందని విశ్వసిస్తున్నట్లు స్టార్‌స్పోర్ట్స్ నిర్వాహకులు తెలిపారు. స్టార్‌స్పోర్ట్స్ బిలీవ్ అంబాసిడర్‌గా సంస్థతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందని పంత్ వెల్లడించాడు. క్రికెట్‌కు మరింత పాపులారిటీ తీసుకువస్తానని, కుర్రాళ్లలో ఈ క్రీడపట్ల క్రేజ్‌ను పెంచుతానని అన్నాడు.





# అర్షదీప్ బంతి వేగానికి బిసిసిఐకి 60 లక్షల నష్టం!

**ముంబయి:** వాంఖడే వేదికగా ముంబయి ఇండియన్స్‌తోజరిగిన ఉత్కంఠపోరులో పంజాబ్‌కింగ్స్ చివరి ఓవర్‌లో విజయం సాధించింది. చివరి ఓవర్‌లో అర్షదీప్‌సింగ్ అద్భుతంగా బౌలింగ్‌చేసి పంజాబ్‌ను గెలిపించాడు. చివరి రెండు ఓవర్లలో ముంబై విజయానికి 31 పరుగులు అవసరం అయితే 19వ ఓవర్‌లో 15 వచ్చాయి. చివరి ఓవర్‌లో ముంబయి విజయానికి 16 పరుగులకు చేరింది. దీనితో పంజాబ్‌కెప్టెన్ సామ్‌కరన్ అర్షదీప్‌చేతికి బంతిని ఇచ్చాడు. ఒత్తిడిమధ్య టీమిండియా తరపున ఫైనల్ ఓవర్‌వేసి గెలిపించిన అనుభవం ఉన్న అర్షదీప్ చివరి ఓవర్‌ను అద్భుతంగా బౌలింగ్‌చేసాడు. మొదటి రెండు బంతులకు ఒక్కపరుగుమాత్రమే ఇచ్చిన అర్షదీప్ మూడో బంతికి అద్భుత యార్కర్‌తో తిలక్‌వర్మను బౌల్డ్‌చేసాడు. అర్షదీప్ బంతి వేగానికి మిడిల్‌స్టంప్ విరిగిపోయింది. నాలుగోబంతికి అచ్చుగుద్దినట్లు అదేలావేసిన అర్షదీప్ నేహాల్ వదేరాలను బౌల్డ్‌చేసాడు. ఈసారి కూడా మిడిల్‌స్టంప్ రెండు ముక్కలయింది. దీనితో రెండు వికెట్లు నష్టపంచేయడమేకాకుండా పంజాబ్‌జట్టు 13 పరుగుల తేడాతో విజయం అందుకోడానికి అర్షదీప్ కీలకం అయ్యాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 13 వికెట్లు తీసిన అర్షదీప్ పర్పుల్‌క్యాప్‌ను సొంతంచేసుకున్నాడు. అర్షదీప్ విరగ్గొట్టిన ఎల్ఇడి స్టంప్స్ జత ధర వేలడార్లలో ఉంటుంది. కెమేరా, ఎల్ఇడి లైట్లు, జింగ్ బెయిల్స్ ఉండటంతో ఈ స్టంప్స్ ధర ఎక్కువ. ఒక్కటి దెబ్బతిన్నా సెట్‌మొత్తం మార్చాలి. ఎల్ఇడి స్టంప్‌ధర రూ.24 లక్షలనుంచి రూ.30 లక్షలవరకూ ఉండే అవకాశం ఉంది. రెండు స్టంప్‌లకు కలిపి అర్షదీప్‌కారణంగా బిసిసిఐకి రూ.60లక్షలవరకూ నష్టం వాటిల్లింది.

# 8 బ్యాంకులపై ఆర్‌బిఐ వేటు!

**ముంబై, ఏప్రిల్ 23:** గత కొన్నేళ్లుగా బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు కఠిన చర్యలు తీసుకుంటోంది. దీంతో కొన్ని బ్యాంకుల లైసెన్స్‌ను ఆర్‌బిఐ రద్దు చేసింది. ఇది మాత్రమే కాదు, సెంట్రల్ బ్యాంకు



కొన్ని పెద్ద బ్యాంలకుపై భారీ జరిమానాలు విధించింది. రిజర్వ్ బ్యాంకు ఈ చర్య వల్ల సహకార బ్యాంకులు గరిష్ట నష్టాలను చవిచూస్తున్నాయి. మరోవైపు సహకార బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను వేగంగా విస్తరించాయి. అయితే ఈ బ్యాంకుల్లో అక్రమాలు వెలుగులోకి రావడంతో ఆర్‌బిఐ కఠిన చర్యలు తీసుకుంది. మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఎనిమిది సహకార బ్యాంకుల లైసెన్స్‌ను ఆర్‌బిఐ రద్దు చేసింది. నిబంధనలు పాటించని బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు 114 సార్లు జరిమానా విధించింది. సహకార బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను వేగంగా విస్తరించాయి. అయితే ఈ బ్యాంకుల్లో అక్రమాలు వెలుగులోకి రావడంతో ఆర్‌బిఐ కఠిన చర్యలు తీసుకుంది. ఈ బ్యాంకుల ద్వంద్వ స్థితి, బల హీనమైన ఫైనాన్సింగ్ వ్యాపారం కారణంగా ఈ సహకార బ్యాంకులు స్థానిక రాజకీయ నాయకుల జోక్యంతో సమస్యను ఎదుర్కొంటున్నాయి. నిబంధనలను ఉల్లంఘిస్తున్న నేపథ్యంలో సహకార బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు చర్యలు ప్రారంభించింది. గత యేడాది ఎనిమిది బ్యాంకుల లైసెన్సులను రద్దు చేశారు. ముధోల కో-ఆపరేటివ్ బ్యాంకు, మిలాత్ కో-ఆపరేటివ్ బ్యాంకు, శ్రీ ఆనంద్ కో-ఆపరేటివ్ బ్యాంకు, రూపి కో-ఆపరేటివ్ బ్యాంకు, దక్కన్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు, లక్ష్మీ కో-ఆపరేటివ్ బ్యాంకు, సేవా వికాస్ కో-ఆపరేటివ్ బ్యాంకు, బాబాజీ డేట్ ఉమెన్స్ అర్బన్ బ్యాంకు వంటి బ్యాంకులపై కొరడా ఝులిపించింది. తగినంత మూలధనం లేకపోవడం, బ్యాంకింగ్ నియంత్రణ చట్టాన్ని పాటించకపోవడం వంటి కారణాలతో ఆర్‌బిఐ ఈ బ్యాంకుల లైసెన్స్‌లను రద్దు చేసింది. భవిష్యత్తులో ఆదాయం తగ్గేఅవకాశం ఉన్నందున ఈ బ్యాంకుల లైసెన్స్‌లు రద్దు చేసినట్లుగా ప్రకటించింది. గత కొన్నేళ్లుగా సహకార బ్యాంకింగ్ రంగంపై ఆర్‌బిఐ పటిష్ట పర్యవేక్షణ ఏర్పాటు చేసింది.

# విదేశీ కరెన్సీ ఖజానా కళకళ

**ముంబై, ఏప్రిల్ 23:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటాప్రకారం భారత్‌లో విదేశీ మారక నిల్వలు వరుసగా రెండవ వారం కూడా పెరిగాయి. ప్రస్తుతం విదేశీ మారక నిల్వలు మొత్తం 586.41 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతకుముందు వారం కంటే ఇది 1.65బిలియన్లు ఎక్కువ. గత వారంలో మొత్తం నిల్వలు 6.306 బిలియన్ డాలర్లు పెరిగి 584.755 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2021 అక్టోబర్‌లో భారత్ విదేశీ నిల్వలు 645 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరాయి. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయి విలువ పడిపోకుండా చూసే క్రమంలో రిజర్వ్ బ్యాంకు భారీగా డాలర్లు వ్యయం చేయడంతో గరిష్టస్థాయి నుంచి 100 బిలియన్ డాలర్లకుపైగా పడిపోయాయి. ఏప్రిల్ 14తో ముగిసినవారానికి యుఎస్ఇ 2.204 బిలియన్లు పెరిగి యుఎస్‌డి 516.635 బిలియన్లకు చేరుకుంది. యుఎస్-యేతర లాభం లేదా తరుగుదల విలువ విదేశీ మారక నిల్వలలో ఉన్న యూరో, పౌండ్, యెన్ వంటి కరెన్సీలు డాలర్‌పరంగా నిర్ణయించబడిన విదేశీకరెన్సీ ఆస్తులలోచేర్చారు. అపెక్స్ బ్యాంకు గణాంకాల ప్రకారం రిపోర్టింగ్ వారంలో ఐఎంఎఫ్‌తో భారత్



రిజర్వ్‌స్థానం యుఎస్‌డి 12 మిలియన్లు పెరిగి యుఎస్‌డి 5.19 బిలియన్లకు చేరుకుంది. భారతదేశం విదేశీ నిల్వలు వరుసగా రెండవ వారంలో పెరిగాయని కూడా వెల్లడించింది. దేశీయ కరెన్సీలో స్థిరత్వాన్ని కొనసాగించేందుకు విదేశీ మార్కెట్లలో ఆర్‌బిఐ జోక్యంతో ఏప్రిల్ 14, 2023న ఇది 584.76 బిలియన్ డాలర్ల నుంచి 1.657 బిలియన్ డాలర్లు పెరిగి 586.421బిలియన్లకు చేరిందన్నారు. విదేశీ నిల్వలు 9 నెలల్లో అత్యధికంగా పెరిగాయన్నారు. బంగారం నిల్వలు యుఎస్‌డి 521మిలియన్లు తగ్గి యుఎస్‌డి 46.125 బిలియన్లకు చేరుకున్నాయి. సెంట్రల్ బ్యాంకు ప్రకారం, స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ యుఎస్‌డి 38మిలియన్లు తగ్గి యుఎస్‌డి 18.412 బిలియ న్లకు చేరుకున్నాయి. మరో వైపు డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 81.77 నుంచి 82.09కు పడిపోయింది.

# యాక్సిస్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎంపిక చేసిన కాలవ్యవధులపై బ్యాంకు 5 బేసిస్ పాయింట్లు పెంచామని బ్యాంకు ఒక ప్రకటనలో వెల్లడించింది. రూ.2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై 9 నెలల నుంచి యేడాది, 24 నెలల కాలవ్యవధిపై 5బేసిస్ పాయింట్లు పెంచడంతో వడ్డీరేటు 6శాతానికి మార్చింది. మొత్తంగా 7 రోజుల నుంచి 10 యేళ్లలోపు ఎఫ్‌డిలపై బ్యాంకు 3.5శాతం నుంచి 7.20శాతం మధ్య వడ్డీ ఇస్తోంది. 2 యేళ్ల నుంచి 30 నెలల మధ్య డిపాజిట్లకు అత్యధికంగా 7.20 శాతం వడ్డీని బ్యాంకు ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజన్లకు 7.95శాతం వడ్డీని బ్యాంకు అందచేస్తోంది. బ్యాంకు అధికారం వెబ్‌సైట్ ప్రకారం, 7-45 రోజుల డిపాజిట్లకు 3.5శాతం, 46-60 రోజులకు 4శాతం, 61 రోజుల నుంచి 3 నెలలకు 4.5శాతం, 3-6నెలల మధ్య 4.75శాతం, 6-9నెలల మధ్య కాలానికి 5.75శాతం, యేడాది నుంచి యేడాది 24రోజులకు 6.8శాతం, యేడాది 24 రోజుల నుంచి 13 నెలలకు 7.1శాతం, 13 నెలల నుంచి 2యేళ్ల వరకు 7.15శాతం, 30 నెలల నుంచి 10యేళ్ల వరకు 7 శాతం వడ్డీ లభిస్తుంది. అన్ని కాలవ్యవధులపై సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.50 శాతం వడ్డీ వర్తిస్తుంది.



# ఐటిసి అరుదైన ఘనత

**ముంబై, ఏప్రిల్ 23:** భారత్ ఎఫ్ఎంసిజి దిగ్గజం ఐటిసి మార్కెట్ విలువపరంగా అరుదైన ఘనతను సాధించింది. దేశంలోనే 7వ అతిపెద్ద భారతీయ సంస్థగా నిలిచింది. ద్రవ్యోల్బణం, గ్రామీణ మార్కెట్లో బలహీన అమ్మ కాలు ఉన్నప్పటికీ కంపెనీ మెరుగ్గా రాణిస్తోంది. ఈ యేడాది ప్రారంభం నుంచే 21శాతం, గతేడాది కాలంలో 56శాతం మేర పుంజుకుంది. దాంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.5 లక్షల కోట్ల మార్కును కూడా దాటింది. ఈ మైలు రాయిని చేరిన 11వ కంపెనీగా మారిన అనంతరం, హెచ్‌డిఎఫ్‌సిని అధిగమించి ఏడవ అతిపెద్ద దేశీయ కంపెనీగా ఎదిగింది. గత మూడు



సెషన్లలోనే ఐటిసిలో పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్ల సంపద రూ.11,400 కోట్లకు పైగా పెరిగింది. ఇదే సమయంలో కంపెనీ 56 శాతం రాబడిని ఇవ్వగా, ఇది మరో దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ స్టాక్ 13శాతం రాబడిని ఇచ్చింది.

## వాణిజ్యం

# ట్యాక్స్ పేయర్లపై సైబర్ నేరగాళ్ల ఫోకస్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** మోసాలు చేసి బతికే వాళ్లకు ప్రతి దానిలోనూ అవకాశాలు కనిపిస్తూనే ఉంటాయి. పైగా ప్రస్తుతం డిజిటల్ యుగం విస్తృతంగా వ్యాప్తి చెందిన తరుణంలో అన్ని పనులు ఉన్న చోటు నుంచే పూర్తి చేసుకోవడం పెరిగింది. సైబర్ నేరగాళ్లు వీటిని అదునుగా తీసుకుని కొత్త మోసాలకు పాల్పడుతున్నారు. పాత ఆర్థిక సంవత్సరం ముగిసిన తరుణంలో చాలా మంది తమ టాక్స్ రిటర్న్లు ఫైల్ చేసే కంగారు లో ఉన్నారు. ఇప్పటి వరకు క్రెడిట్ కార్డులు, బ్యాంకు ఖాతాలు, ఆధార్ కెవైసి మోసాలకు పాల్పడిన సైబర్ కేటుగాళ్ల వలలో ఇప్పుడు టాక్స్ పేయర్స్ చిక్కుకుంటున్నారు. అలా డబ్బు పోగొట్టుకుంటున్న ఘటనలు తాజాగా వెలుగులోకి వస్తున్నాయి. పన్నులు చెల్లించే వారి వివరాలు తెలుసుకుంటున్న సైబర్ నేరగాళ్లు, వారికి ఫేక్ ఎస్ఎంఎస్, ఇ-మెయిల్స్ పంపుతున్నారు. పాన్, ఆధార్ వంటి వివరాలను వెంటనే అప్‌డేట్ చేయాలని లేకుండా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని నమ్మ బలుకుతున్నారు. పొరపాటున వారి మాటలు నమ్మిన వారు పంపిన మేసేజీల్లోని లింక్స్ క్లిక్ చేస్తే, ఒక యాప్ మీ స్మార్ట్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ అవుతుంది. అందులో మీ బ్యాంకు వివరాలు, ఆధార్ వంటి కీలక సమాచారానికి సంబంధించి వివరాలను అడుగుతున్నారు. పొరపాటున వాటిని నింపితే ఇక అంతే సంగతులు. విలువైన మీ పర్సనల్ సమాచారం సైబర్‌మోసగాళ్ల చేతిలోకి వెళ్లిపోతుంది. అందువల్ల వ్యక్తిగత వివరాలు,




సున్నితమైన బ్యాంకింగ్‌సమాచారం. ఫిన్‌నంబర్లు వంట వాటివివరాలను మోసగాళ్లకు అందకుండా జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. ఇందుకోసం ముందుగా అనుమానాస్పద లింక్స్, మెసేజీలకు దూరంగా ఉండడంచాలాముఖ్యం. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు అనుమానం వస్తే ముందుగా మీ బ్యాంకుకు సంప్రదించడం ఉత్తమం.

# రికరింగ్ డిపాజిట్లపై బ్యాంకుల సూపర్ వడ్డీ ఆఫర్..

**ముంబై, ఏప్రిల్ 23:** స్వల్ప కాలిక అవసరాల కోసం పెట్టుబడులు పెట్టేందుకు మనలో చాలా మంది రికరింగ్ డిపాజిట్లను ఎంచుకుంటుంటారు. ఇందులో యేడాది యేడాది నుంచి 10 యేళ్ల కాలానికి డబ్బు దాచుకునేందుకు వెసులుబాటు ఉంటుంది. రెగ్యులర్ ఇన్‌కమ్ ఉండేవారు వీటిలో మంచి వడ్డీ ఆదాయాన్ని పొందవచ్చు. రిజర్వ్ బ్యాంకు వరుసగా ఆరుసార్లు వడ్డీరేట్లను పెంచడంతో అనేక పెట్టుబడి సాధనాల వడ్డీరేట్లు పెరిగాయి. ఈ క్రమంలో 5యేళ్ల కాలానికి చేసే ఆర్డీలపై మంచి రేటు ఆఫర్ చేస్తున్న ఫైనాన్స్ సంస్థల జాబితాలో డిసిబి బ్యాంకు ముందు స్థానంలో నిలిచింది. రికరింగ్ డిపాజిట్లపై బ్యాంకు 7.60శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. ఇన్వెస్టర్లు ఐదేళ్లపాటు ప్రతి నెల రూ.5వేలు ఇన్వెస్ట్ చేస్తే చివర్లో రూ.3.66 లక్షలు పొందుతారు. ఇక సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐదేళ్ల కాలవ్యవధికి 7.5శాతంవడ్డీని అందిస్తుంది. చిన్నఫైనాన్స్ బ్యాంకుల్లో సూర్యోదయ్ ఉత్తమ రేటుతో ఐదేళ్లపాటు నెలకు రూ.5వేలు ఇన్వెస్ట్ చేస్తే రూ.3.65లక్షలు పొందవచ్చు. ఇక ప్రైవేట్ బ్యాంకర్ ఇండస్ ఇండ్ ఐదేళ్ల కాల వ్యవధి కోసం ఆర్‌డిలపై 7.25 శాతం వడ్డీని అందిస్తోంది. ఇందులో ఐదేళ్ల పాటు నెలకు రూ.5వేలు పొదుపు చేసే వారికి రూ.3.62 లక్షలు లభిస్తాయి. ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, ఉజ్జీవన్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐదేళ్ల కాలవ్యవధి ఆర్‌డిలపై 7.20శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. వీటిలో ఎవరైనా ఇన్వెస్టర్ నెలకు రూ.5వేలు పెట్టుబడి పెడితే, వారు డిపాజిట్ ముగిసే సమయంలో రూ.3.62 లక్షలు అందుకుంటారు.




చివరగా ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజాలైన యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకులతో సహా ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులు ఐదేళ్ల కాలానికి ఆర్‌డిలపై 7శాతం వడ్డీని అందిస్తున్నాయి. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు, ఆర్‌బిఎల్ బ్యాంకు, ఎస్ బ్యాంకులతో సహా ఇతర చిన్న ప్రైవేట్ బ్యాంకులు కూడా ఐదేళ్ల కాలానికి 7శాతం వడ్డీని అందిస్తామని హామీ ఇస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.